Pubilshed from Vijayawada

PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



మనిషి మనుగడలో
అతిముఖ్యమైనది
శాంతి, సుఖం,
సంతోషం, ఆర్థికాభివృద్ధి,
ఎదుగుదల ఇలాంటివి
సాధించుటకు ఎదురయ్యే సమస్యలు, గృహవాస్తు,
జాతక దోషాలు, విద్య, పూజలు, హోమాలు ఇలా అనేక సందేహాల
నివృత్తి కోసం చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.

79970 39039

బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ శర్మగారు

లలితాంబిక పీఠ వ్యవస్థాపకులు,
మహామంత్రోపాసకులు, వాస్తు, జ్యోతిష్య పండితులు

| విజయవాడ Vijayawada | సంపుటి : 14 | సంచిక : 141 | మంగళవారం | అక్టోబరు 14, 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 20 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No.14 | Issue No.141 | Tuesday | 14 October 2025 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 20 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



సమయాన్ని నిర్దేశించుకుని
## నిర్మాణాలు పూర్తి చేయాలి

- వీలైనంత వర్క్ ఫోర్స్ పెట్టండి... మిషనరీని తీసుకురండి
- సీఆర్డీఏ కార్యాలయంలో రాజధాని నిర్మాణాలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- సీఆర్డీఏ భవనం ప్రారంభం అనంతరం ప్రతిఫ్లోరును పరిశీలించిన సీఎం

2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : రాజధాని నిర్మాణాల పూర్తికి సమయాన్ని నిర్ధేశించుకుని పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సీఆర్డీఏ భవనాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు ప్రతి ఫ్లోర్‌ను పరిశీలించారు.

# అవినీతికి అగ్రస్థానం!

అక్రమాలకు అడ్డాగా తిరుపతి రూరల్



### ఆకాశమే హద్దుగా భవనాలు

- కాసులు ఇస్తే అనుమతులతో పనిలేదు
- కలెక్షన్ ల వేటలో అధికారులు

ప్రజాభూమి ప్రత్యేకప్రతినిధి (తురక అమరనాథ్) - తిరుపతి

తిరుపతి నగరం వేగంగా విస్తరిస్తున్న తరుణంలో రూరల్ మండలం అభివృద్ధి కేంద్రంగా మారాల్సింది. కాని ఆ ప్రాంతం ఇప్పుడు అవినీతికి అగ్రస్థానం గా, అక్రమాల అడ్డాగా మారిం దని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తిరుపతి అర్బన్ పరిధి తక్కువగా ఉండటం వల్ల భవిష్యత్తు నగర విస్తరణ రూరల్ ప్రాంతాలకే దారితీస్తోంది. ఈ అవకాశాన్ని అక్రమార్కుల మాఫియా, లంచగొండి అధికారుల కుమ్మక్కుతో దుర్వినియోగం చేస్తూ అనుమతులు లేకుండానే భవనాలు కట్టి, కోట్లలో లాభాలు గడిస్తున్నారు.



అధికారులే అక్రమాల శ్రేయోభిలాషులు : ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు, ప్రభుత్వ విభాగాలు ఈ అక్రమాలను అడ్డుకోవాల్సిన బాధ్యత కలిగి ఉన్నప్పటికీ, లంచగొండి అధికారులు వసూళ్లో మునిగిపోయాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పంచాయతీ, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఫైర్, పొల్యూషన్ లాంటి విభాగాల్లోని కొంతమంది అధికారులు కాసులు ఇస్తే చాలు,

2 పేజీలో..

## ఏపిలో మరో విడత విస్తార వర్షాలు



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం ప్రభావం వల్ల కొద్దిరోజులుగా ఏపీలో భారీ వర్షాలు కురిశాయి. పలు జిల్లాల్లో దంచికొట్టాయి. శ్రీకాకుళం నుంచి చిత్తూరు జిల్లా వరకు విస్తారంగా వర్షలు పడ్డాయి. ప్రత్యేకించి- కోస్తా జిల్లాలపై దీని తీవ్రత అధికంగా కనిపించింది. చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. ధవళేశ్వరం, ప్రకాశం బ్యారేజీ లక్షల క్యూసెక్కుల మేర వరద నీటిని డిశ్చార్జ్ చేశాయి. ఇప్పుడు తాజాగా బంగాళాఖాతంలో మరో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. దీని ఫలితంగా ఏపీలో మరో విడత విస్తారంగా వర్షాలు పడనున్నాయి.

2 పేజీలో..

అఖిల భారత పోలీస్
## పవర్ లిఫ్టింగ్ క్లస్టర్ పోటీలను ప్రారంభించిన హోం మంత్రి




- క్రీడలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుంది.
- పోలీసుల్లో క్రీడా స్పూర్తిని నింపేందుకే పోటీలు.
- పవర్ లిఫ్టింగ్‌తో పాటు, యోగా పోటీలను నిర్వహించటం చాలా సంతోషంగా ఉంది..హెూం మంత్రి అనిత.

2 పేజీలో..

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి : అఖిల భారత పోలీస్ పవర్ లిఫ్టింగ్ క్లస్టర్ పోటీలను రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఈరోజు (సోమవారం)ఏపీఎస్పీ 6వ బెటాలియన్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూంమంత్రి అనిత మాట్లాడుతూ..ఐదు రోజుల పాటు రెండు ప్రాంతాల్లో ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు.

## లిక్కర్ మాఫియా డాన్ జగన్

- మాఫియాను అరికట్టే యత్నంలో ప్రభుత్వం
- మంత్రి నిమ్మల రామానాయుడు



ప్రజాభూమి ప్రతినిధి,కర్నూలు : ప్రజాభూమి ఏపీలో లిక్కర్ మాఫియాను పెంచి పోషించింది జగనే అని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. కూటమి ప్రభుత్వం మాఫియాను అరికట్టే ప్రయత్నం చేస్తోందని చెప్పారు.

- మిగతా 2లో..

## వైద్య సేవలకు సుస్తీ!



ముత్యాల పవన్ కుమార్ / అమరావతి ప్రజా భూమి ప్రతి నిధి ) : రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య సేవలకు సుస్తీ చేసింది. ఒకవైపున ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పిహెచ్‌సి) డాక్టర్లు ఆందోళన చేస్తుండగా మరోవైపు ఎన్‌టిఆర్ వైద్య (ఆరోగ్యశ్రీ) సేవలను ఎపి స్పెషాలిటీ ఆస్పత్రి అసోసియేషన్ (ఆషా) నిలిపివేయడంతో ప్రజలకు వైద్య ఆరోగ్య కష్టాలు అధికమవుతున్నాయి. సీజనల్ జ్వరాలు, ఇతర రోగాలు పట్టిపీడిస్తున్న సమయంలో ఇటువంటి పరిస్థితి తలెత్తడం బాధాకరం.

ఆందోళనలో వున్నది వైద్యులు, సేవలు నిలిపేస్తామన్నది ఆషా అయినప్పటికీ ఈ స్థితి ఉత్పన్నం కావడానికి మాత్రం ప్రభుత్వమే కారణం. కాబట్టి పరిష్కరించే బాధ్యత కూడా ముమ్మాటికీ కూటమి సర్కారుదే! త్వరితగతిన చక్కదిద్దకపోతే రాష్ట్రం 'అనారోగ్యాంధ్రప్రదేశ్'గా దిగజారవచ్చు. ఆరోగ్యమే మహా భాగ్యం.

కాబట్టి గుంటూరు, విజయవాడ ఘటనల్లాంటి ప్రమాద ఘంటికలు మోగకముందే ప్రభుత్వాధినేత మేలుకోవడం ఎంతో అవసరం. పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలందించే ఎన్‌టిఆర్ వైద్య సేవ పథకం కింద ప్రైవేటు ఆసుపత్రులకు ఏడాది నుంచి బిల్లులు చెల్లించకపోవడంతో ఈ పథకం కింద వైద్య సేవలను

2 పేజీలో..

పెట్టుబడుల ఆకర్షణ

ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా

## విశాఖ సదస్సు

- సీఐఐ భాగస్వామ్య సదస్సు సన్నాహకాలపై సమీక్షలో సీఎం చంద్రబాబు
- నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో నిర్వహణ
- సదస్సును విజయవంతం చేసేందుకు ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తలకు లోకేష్ ఆహ్వానం
- ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించాలని సీఎం నిర్ణయం



2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : రాజధాని నిర్మాణాల పూర్తికి సమయాన్ని నిర్ధేశించుకుని పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సీఆర్డీఏ భవనాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు ప్రతి ఫ్లోర్‌ను పరిశీలించారు. ఏ అంతస్తుల్లో ఏయే కార్యాలయాలు ఏర్పాటు చేశారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల పదోన్నతులపై
## ప్రభుత్వం కసరత్తు

ప్రజాభూమి ప్రతి8నిధి,అమరావతి : గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల పదోన్నతులపై ఏపీ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. పదోన్నతుల కల్పనపై అధ్యయనానికి మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసింది. మొత్తం 10 మంది మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

2 పేజీలో..





సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగాగా
### కె.ఎస్. విశ్వనాథన్ బాధ్యతల స్వీకారం

విజయవాడ ప్రజా భూమి ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా కె.ఎస్. విశ్వనాథన్ సోమవారం ఉదయం ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ లో గల సమాచార పౌర సంబంధాల శాఖ రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. సమాచార శాఖ సంచాలకులుగా ఉన్న హిమాన్షు శుక్లా శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా నెల్లూరు కలెక్టర్ గా ప్రభుత్వం బదిలీ చేసిన అనంతరం ప్రఖర్ జైన్ కు సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు బాధ్యతలు అప్పగించారు.

- మిగతా 2లో..

నకిలీ మద్యం కేసు..
సిట్ ఏర్పాటు చేస్తూ
## ఉత్తర్వులు

ప్రజాభూమి ప్రతి8నిధి,అమరావతి : ములకలచెరువు నకిలీ మద్యం వ్యవహారంలో దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సమగ్ర దర్యాప్తునకు నలుగురు అధికారులతో సిట్‌ను ఏర్పాటు చేసింది. సిట్ అధిపతిగా ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్‌ను నియమించింది.

2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి,అనకాపల్లి : ప్రభుత్వ భూములు పక్కదారి పడుతుంటే పట్టించుకునే నాథుడు లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ స్థలాలో కొంతమంది పెద్దలు రాజకీయ పార్టీల అండదండలు, ఆమ్యామ్యా చేసుకుని అక్రమ నిర్మాణాలు చేపట్టిన తరువాత లోకాయుక్త కోర్టు ను ఆశ్రయించి ఓ వైపు విచారణలో ఉన్నా ఇక్కడ ఏ కోర్టు కూడా లెక్క చేయని కొంతమంది బడాబాబుల దర్జాగా బిల్డింగ్స్ నిర్మిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## పరవాడ పార్మాసిటీలో ఏం జరుగుతోంది..?





### బోనంగి ఫార్మాసిటీ కాలనీలలో దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా అవుతుందా..!

- లోకాయుక్త కేసులో ఉన్నా లోకల్ కోర్టు వేరే ఉందా...
- స్థానిక తహశీల్దార్ ప్రమేయం ఉన్నట్లేనా...?
- కొండపై కట్టడాల కథలో సూత్రధారి పాత్రదారెవరో...
- అడ్డుకట్ట వేయాల్సిన వారే అండగా ఉంటున్నారా...!

ఇందుకు సంబంధించిన వివరాలోకి వెళితే... పరవాడ బోసంగి పార్మ ప్లాట్ నెంబర్ 326 లో కొండపై చేపట్టిన భారీ నిర్మాణంకు అనుమతులు లేవన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీని మీదలో కాయుక్తలో కూడా విచారణ జరుగుతున్న సరే పట్టించుకోకుండా స్థానిక వీఆర్వోకు

- మిగతా 2లో..

ప్రజాభూమి



## సంపాదకీయం



ప్రైవేట్ రంగానికి దోచిపెట్టడమెందుకు ? ఆరోగ్యశ్రీ పేరుతో వేలకోట్లు తగులబెడుతున్న ప్రభుత్వాలు, ప్రజా వైద్యరంగాన్ని పటిష్టం చేసే ఆలోచనలు చేయడం లేదు. వైఎస్ హయాంలో ఉమ్మడి ఎపిలో మొదలైన ఈ పథకం ద్వారా ప్రైవేట్ ఆస్పత్రులు బాగుపడుతున్నాయి. ఈ పథకం కింద పెట్టే ఖర్చుతో జిల్లాకో పది ఆస్పత్రులను నిర్మించవచ్చు. కానీ ప్రైవేట్ మాఫియా గుప్పిట్లో ఉన్న ప్రభుత్వాలు ఈ పథకం కోసం తగలేస్తున్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ కూడా ఇలాంటిదే. ఈ రెండు పథకాలు రాష్ట్రాల ఖజానాను కొల్లగొడుతున్నాయి. ఇకపోతే ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ కింద వైద్యాన్ని సెకండ్ గ్రేడ్ సిటిజన్ల కింద అందిస్తున్నారు. ఆస్పత్రులకు వెళ్లిన పేషెంట్లకు గౌరవప్రదమైన వైద్యం అందడం లేదు. ఈ పథకం కింద వచ్చే వారికి బిల్లుల్లో మదింపు చేసి ఎక్కువ చూపుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అలాగే వీరిని నాసిరకం మనుషులుగా ట్రీట్ చేస్తున్నారు. ప్రత్యేక వార్డులు, ప్రత్యేకంగా ట్రీట్‌మెంట్ ఇస్తున్నారు. దీనిపై ఎవ్వరు కూడా అడగడం లేదు. డబ్బులు తీసుకోవడంలో ఏ మాత్రం తగ్గని ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యాలు, వైద్య చికిత్సలో మాత్రం డబ్బులున్న వారికి ఓ రకంగా, ఆరోగ్యశ్రీ కింద వచ్చే పేషెంట్‌లను మరోరకంగా ట్రీట్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రాల్లో వైద్యరంగాన్ని బలోపేతం చేయాల్సింది. జనాభాకు తగ్గట్లుగా ఆస్పత్రులను నిర్మించి, ఆరోగ్యశ్రీ భారాన్ని తగ్గించాల్సిన అసవరం ఉంది. ఈ డబ్బులతో వందలాది ఆస్పత్రుల నిర్మాణం చేయవచ్చు. ఇకపోతే తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను త్వరగా పూర్తి చేయాలి. ప్రైవేట్‌ను మంచి ఆస్పత్రులను అభివృద్ధి చేయాలి. ఎపిలో పిపిపి కింద ఆస్పత్రుల నిర్మాణం చేపట్టడం మంచి పరిణామం. వైద్య కళాశాలలను, ఆస్పత్రులను ఇదే తరహా అభివృద్ధి చేయాల్సిందే. దీనిపై నిజాలు తెలియకుండా విపక్ష వైసిపి నేతలు, దాని అధినేత జగన్ చేస్తున్న విమర్శల్లో అర్థం లేదు.ప్రభుత్వపరంగా వైద్య కళాశాలల ఏర్పాటుకు కేంద్రం నుంచి అనుమతులు తెస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిని పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యం పేరిట ప్రైవేటుపరం చేస్తోందని వైసీపీ కొన్ని రోజులుగా విమర్శలు చేస్తోంది. పేదలకు వైద్యం అందకుండా చేస్తున్నారని విమర్శలు కురిపిస్తోంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు కావలసిన వైద్య కళాశాలలను ప్రభుత్వ, ప్రైవేటు మోడల్‌లో నిర్మించాలన్న నిర్ణయం తీసుకునే ముందు అందుకు గల కారణాలను వివరించి ఉంటే ఈ పంచాయితీ వచ్చేది కాదు. నిజానికి వైద్య కళాశాలలు అందుబాటులో లేకపోవడంతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఏటా వేలాదిమంది విద్యార్థులు కోట్లాది రూపాయలను విదేశాలకు తగలేస్తున్నారు. అలా కాకుండా ఇక్కడే నాణ్యమైన వైద్యవిద్యను అందించగలిగితే డబ్బు వృధాకాదు. అంతేకాకుండా వాటికి అనుబంధంగా ఆస్పత్రులను బలోపేతం చేయాల్సి ఉంది. ఫ్యాకల్టీని, వైద్యులను కూడా సిద్ధం చేసుకోవాలి. ఈ రకమైన ప్రయత్నాలు కూడా ప్రత్యామ్నాయంగా సాగాలి. వైద్య విద్యను బోధించే సిబ్బందిని సమకూర్చుకోకుండా కళాశాలలను ఏర్పాటు చేయడం సమర్థనీయం కూడా కాదు. సంక్షేమం పేరిట దుబారా ఖర్చు చేస్తున్న తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విద్యా,వైద్యరంగాలను బలోపేతం చేసేందుకు అధిక నిధులను వెచ్చించాలి.. బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. విద్య, వైద్య రంగాలపై ప్రభుత్వాలు భారీగా ఖర్చు చేస్తున్నప్పటికీ ప్రజలు ప్రైవేటు రంగం వైపే ఆకర్షితులవుతున్నారు. దీనిని కూడా ప్రభుత్వాలు అధ్యయనం చేయాలి. ప్రైవేటు రంగంలోని ఆస్పత్రుల్లో వైద్యంపైనే ప్రజలు మక్కువ పడుతున్నారు. గాంధీ, ఉస్మానియా, వరంగల్ ఎంజిఎం లాంటి ఆస్పత్రలకు వెళ్లాలనుకోవడం లేదు. గుంటూరు, విజయవాడ, తిరుపతిల్లో కూడా ఇలాంటి దుస్థితి ఉంది. ఈ ఆస్పత్రులను ముందుగా బలోపేతం చేయాలి. ప్రవైట్ ఆస్పత్రలుకు పోటీగా అన్నిరకాల వైద్యసేవలు, వైద్య సర్వీసులను అందుబాటులోకి తీసుకుని రావాలి. ప్రైవేట్ గుత్తాధిపత్యానికి తావు లేకుండా చేయగలిగితే పోటీతత్వం వల్ల ప్రజలకు మేలే జరుగుతుంది. విద్యా రంగంలో కూడా పోటీతత్వం పెరిగింది. తమ పిల్లలను పేరొందిన ప్రైవేటు విద్యా సంస్థల్లో చేర్చడానికే ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు బడుగు బలహీన వర్గాల పిల్లలకే పరిమితం అవుతున్నాయి. నిజానికి ప్రైవేటు రంగంలోని పాఠశాలల్లో ఇరుకు గదుల్లో చదువు చెబుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు విశాలమైన క్రీడా మైదానాలు కూడా ఉన్నా ఆసక్తి కనిపించడం లేదు. అధిక జీతాలతో ఉపాధ్యాయులను నియమిస్తున్నా..కూడా ఫలితం కానరావడం లేదు. ఈ క్రమంలో ప్రైవేట్‌లో చదివే విద్యార్థులకు ఇంజనీరింగ్‌లో ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వడం న్యాయనం కాదు. దీనిపై ప్రభుత్వాలు ఆలోచనలు చేయాలి. విద్య, వైద్య రంగాలపై వేల కోట్లు ఖర్చు చేస్తున్నప్పటికీ ఫలితం మాత్రం అంతంత మాత్రంగానే ఉంటోంది. అంటే సక్రమంగా నిధుల వెచ్చింపు జరగడం లేదని గుర్తించాలి. అరకొర సౌకర్యాలే ఉన్నప్పటికీ ప్రైవేటు విద్యా సంస్థల వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారు. మెరుగైన విద్య, వైద్యం ఇతర సౌకర్యాల కోసం ప్రభుత్వాలు తమ ప్రాధాన్యం పెంచాలి. విద్య, వైద్య రంగాలలో కూడా ప్రభుత్వ సంస్థలు ప్రైవేటు రంగంతో పోటీ పడేలా చేయాలి. ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం పోతోందనడానికి ప్రైవేట్ పోటీ పెరగడమే. ప్రభుత్వ రంగంలో ఆస్పత్రులను తీర్చిదిద్దితే ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు అవసరం ఉండదు. ప్రభుత్వ విద్యా,వైద్యరంగంలో జవాబుదారీతనం కూడా తీసుకుని రావాలి. వీటిపై అజమాయిషీ కూడా పెంచాలి. అరకొర సౌకర్యాలు ఉన్న ప్రైవేటు ఆస్పత్రులు కూడా బాగానే నడుస్తున్నాయి. అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆస్పత్రులు ప్రజల్లో విశ్వాసం కల్పించలేకపోతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం సిబ్బందిలో జవాబుదారీతనం లేకపోవడమే. ఆస్పత్రులైనా, కళాశాలలైనా నిపుణులైన ఫ్యాకల్టీ ఉన్నప్పడే వాటిపై ప్రజలకు నమ్మకం కలుగుతుంది. పేరొందిన డాక్టర్లతోనే వైద్యం చేయించుకోవాలని ఎవరైనా కోరుకుంటారు. అలానే సరైన ఫ్యాకల్టీ ఉన్న వైద్య కళాశాలల్లో చేరడానికే విద్యార్థులు ఆసక్తి చూపుతారు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పడు తీసుకువచ్చిన ఫీజుల చెల్లింపు పథకం ఫలితంగా ఇంజనీరింగ్ కళాశాలలు పుట్టగొడుగుల్లా ఏర్పడ్డాయి. ఫలితంగా రెండు రకాలుగా నష్టం జరిగింది. ఇంజనీరింగ్ విద్య నాణ్యత దెబ్బతింది. ఆయా కళాశాలలు మూతపడ్డాయి. నాణ్యతలేని ఇంజనీరింగ్ విద్యను అభ్యసించిన వేల, లక్షల మంది ఇంజనీరింగ్ పట్టభద్రులు నిరుద్యోగులుగా మన కళ్ల ముందే కనిపిస్తున్నారు. ఇంజనీరింగ్ విద్యతో పోలిస్తే వైద్య విద్యలో ఫ్యాకల్టీ ప్రాధాన్యం అధికంగా ఉంటుంది. ఇదే విషయాన్ని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి పదేపదే చెబుతున్నారు. దీనిని సాకారం చేయాల్సి ఉంది. తెలుగునాట ఇద్దరు సిఎంలు కూడా ఈ రెండు రంగాలను పట్టాలకెక్కించాల్సిందే. ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్‌మెంట్‌లతో పనిలేకుండా చేయగలగాలి. అప్పడే రాష్ట్రాలు పురోగమిస్తాయి.



## అఖిల భారత పోలీస్ పవర్ లిఫ్టింగ్ క్లస్టర్ పోటీలను ప్రారంభించిన హోం మంత్రి



పోలీసుల క్రీడా స్ఫూర్తిని నింపేందుకు గత ఏడాది ఈ పోటీలు ప్రారంభించామని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత మొదటి సారిగా పోటీలు జరగటం శుభ పరిణామమన్నారు. పవర్ లిఫ్టింగ్‌తో పాటు, యోగా పోటీలను నిర్వహించటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. యోగాలో రాష్ట్రం గిన్నిస్ బుక్ సాధించిన సంగతి తెలిసిందే అని అన్నారు. రాజధానిలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. క్రీడలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందన్నారు. అన్ని రాష్ట్రాల నుంచి 1011 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొననున్నారని మంత్రి అనిత పేర్కొన్నారు.

# అవినీతికి అగ్రస్థానం !



అనుమతి అవసరమే లేదు అనే స్థాయికి దిగజారిపోయారు. సంబంధిత శాఖ సిబ్బంది రోజువారీగా అక్రమ వసూళ్లు చేస్తూ పెద్దవారికి వాటాలు చేరవేస్తున్నారని లోతట్టు వర్గాలు చెబుతున్నాయి. ఈ లంచాల చక్రంలో అధికారులు, కాంట్రాక్టర్లు, మధ్యవర్తులు అందరూ ఒకే గొలుసులో కట్టుకుపోయారు.

**అనుమతి మూడు, నిర్మాణలు ఆరు**

తిరుపతి–తిరుచానూరు ప్రధాన రహదారిపై కేఎన్ఎం పెట్రోల్ బంక్ ఎదురుగా, స్టార్ బక్స్ హెూటల్ పక్కన ఉన్న భవనం ఈ అవినీతి రాజ్యానికి నిదర్శనం. శ్రీనివాసపురం పంచాయతీ ద్వారా మూడు అంతస్తులకే అనుమతి పొందినా, కాసులు కవర్ చేయడంతో ఆరు అంతస్తులకుపైగా నిర్మాణం జరిగిందని సమాచారం. గాంధీపురం పంచాయతీ చదలవాడ పెట్రోల్ పంప్ పక్కన ఇలా చెప్పుకుంటూ పోతే రహదారిపైనే అనేక అక్రమ భవనాలు వెలిసాయి. ఈ భవనం కళ్ల ముందే పెరిగినా, అధికారులు చూడనట్లు నటించడం ప్రజల్లో చర్చనీయాంశమైంది. ఇంకొంచెం ముందుకెళ్తే తిరుచానూరు సింధు పార్క్ (ఏటుబీ) హెూటల్ ఎదురుగా, పక్కన మరో రెండు భవనాలు కూడా ఇలాంటి అక్రమ నిర్మాణాలే. వర్నా విశ్వనాథ్ నగర్‌లోనూ పెద్ద భవనం అనుమతులు లేకుండానే కట్టబడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రతి ప్రధాన రహదారిపైనే ఇలాంటి భవనాలు స్పష్టంగా దర్శనమిస్తూనే ఉన్నాయి. అయినా సంబంధిత శాఖలు ఏమీ చూడనట్లే వ్యవహరిస్తున్నాయి.

**ప్రభుత్వం కళ్ళు మూసుకుందా? ప్రజల ప్రశ్న**

ఈ పరిస్థితులు ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తున్నాయి. ఇంత అవినీతి, ఇంత బహిరంగ అక్రమాలు కళ్ల ముందే జరుగుతున్నా, కూటమి ప్రభుత్వం కళ్ళు మూసుకుందా? అనే ప్రశ్న ఇప్పుడు ప్రతి చర్చలో వినిపిస్తోంది. విమర్శకులు కూడా ఇదే ప్రశ్నను లేవనెత్తుతున్నారు. తిరుపతి వంటి ఆధ్యాత్మిక నగరంలో చట్టాలను, భవన నిబంధనలను ఈ స్థాయిలో ఉల్లంఘించడం తీవ్రంగా పరిగణించాల్సిన అంశమని నిపుణులు సూచిస్తున్నారు. నగర అభివృద్ధి పేరుతో రూరల్ ప్రాంతాలను మాఫియా రాజ్యంగా మారనివ్వకూడదని వారు హెచ్చరిస్తున్నారు.

**సంబంధిత శాఖలపై దృష్టి పెట్టాలన్న ప్రజా డిమాండ్**

తిరుపతి రూరల్ అభివృద్ధి చెందాలి కానీ అక్రమాల అడ్డాగా కాకూడదు. ఈ లంచగొండి వ్యవస్థపై ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని, లేదంటే భవిష్యత్తులో తిరుపతి నగరం పేరు అక్రమాల కేంద్రంగా మారిపోవడం ఖాయమని పలువురు హెచ్చరిస్తున్నారు. ఈ ఘటనలపై జిల్లా కలెక్టర్, తిరుపతి స్మార్ట్ సిటీ అధికారులు తక్షణమే దర్యాప్తు చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. లంచాలు, అక్రమ భవనాలు, అనుమతి మోసాలపై ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ప్రజలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

**అవినీతి అధికారుల నేరాలపై పూర్తి వివరాలు ప్రజాభూమి దినపత్రిక రేపటి సంచికలో**

# వైద్య సేవలకు సుస్తీ!

మొదటి పేజీ తరువాయి

ఎన్‌టిఆర్ వైద్యసేవల నెట్‌వర్క్ ఆస్పత్రులు శుక్రవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిలిపివేశాయి. రూ.3000 వేల కోట్ల బిల్లుల బకాయిలు ఏడాది నుంచి పేరుకుపోయాయని, బకాయిల చెల్లింపు విషయంలో ప్రభుత్వం కనీస స్పష్టత ఇవ్వడం లేదని కూడా ఆషా వాపోయింది. 2005 నుంచి రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం అమలవుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్‌టిఆర్ వైద్యసేవ నెట్‌వర్క్ కింద 894 ప్రయివేటు ఆస్పత్రులున్నాయి. గతంలో వున్న వైద్య ఖర్చుల పరిమితిని రూ.25 లక్షలకు పెంచుతామనీ యూనివర్సల్ హెల్త్ కవరేజ్ తీసుకొస్తామనీ టిడిపి కూటమి ప్రభుత్వం గొప్పగా చెప్పింది. ఈ మేరకు ఇన్సూరెన్స్ కంపెనీల నుండి టెండర్లనూ ఆహ్వానించారు. కానీ ఇప్పుడున్న ఐదు లక్షల కవరేజికే ముప్పు ఏర్పడడం ఓ విషాదం. అయితే బకాయిలపై స్పష్టతనిచ్చి పరిష్కరించవలసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి బకాయిల పాపం గత ప్రభుత్వానిదేనని తప్పించుకోవడం సబబు కాదు. అధికారంలో ఎవరున్నా అది రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతగానే అందరూ భావిస్తారు. రాజ్యాంగం, చట్టాలు అదే చెబుతున్నాయి. కాబట్టి నెపాలు మోపడం కాకుండా ప్రజలకు వైద్య సేవలు ఆటంకం లేకుండా ఉచితంగా అందించేందుకు చర్యలు చేపట్టాలి.వైద్య విద్య పిజి కోర్సుల్లో ఇన్ సర్వీస్ కోటా 15 నుంచి 20 శాతం అన్ని విభాగాల్లో ఐదేళ్లపాటు కొనసాగించాలని, కొన్ని దీర్ఘ కాలిక సమస్యల పరిష్కారాన్ని కోరుతూ పిహెచ్‌సి వైద్యులు ఇప్పటికే ఆందోళన చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న వైద్యులవి గొంతెమ్మ కోర్కెలు కావు. గత ఇరవయ్యేళ్లుగా పదోన్నతులు లేక కొంతమంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లుగానే కొనసాగుతున్నారన్న వారి ఆవేదన సర్కారు పట్టించుకోవాల్సిందే! పిజి కోటా విషయం ఈ ఏడాది మాత్రమే కొనసాగిస్తామని, అనంతరం ఖాళీలను బట్టి కోటాను నిర్ణయిస్తామని చర్చల్లో అధికారులు చెప్పడం సమంజసం కాదు. గత మూడేళ్లలో పిజి వైద్యులను అవసరానికంటే అధికంగా నియమించుకున్నట్లు, ఇన్ సర్వీసు కోటా ఏళ్ల తరబడి అమలుకు సాధ్యం కాదనడం ధర్మం కాదు. 20 శాతం ఇన్ సర్వీసు కోటా ఇస్తే ప్రభుత్వ అవసరానికి మించి పిజి వైద్యులు అందుబాటులోకి వస్తారని, వీరి సేవలు వినియోగించుకోవడానికి ఖాళీ పోస్టులు లేవంటే ఎలా? అనేది వారి వాదన. ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలందించడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో అగ్రస్థానాన లేదు. మానవాభివృద్ధి సూచికల్లోనూ మనం దిగువనే ఉన్నాం. ఇంకా డోలీ మోతలు సాగుతున్న రోజుల్లో ఖాళీ వైద్య పోస్టులు లేవంటే ఎలా? ఇప్పటికే ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పిపిపి విధానం తెచ్చినందుకు టిడిపి కూటమిపట్ల ప్రజలు కోపంగా ఉన్నారు. సీజనల్ వ్యాధుల పెరుగుదల నేపథ్యంలో పిహెచ్‌సి వైద్యుల ఆందోళన, ఆరోగ్యశ్రీ సేవల నిలుపుదల వంటి చర్యలతో వైద్య ఆరోగ్య రంగంలో రాష్ట్ర ప్రభుత్వంపట్ల ప్రజాగ్రహం మరింతగా పెరగవచ్చు.

# పెట్టుబడుల ఆకర్షణ-ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా విశాఖ సదస్సు

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :** రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకట్టుకోవడం, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచుకోవడంతో పాటు సరికొత్త ఆలోచనలకు సీఐఐ భాగస్వామ్య సదస్సు వేదిక కావాలని అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ఆంధ్రప్రదేశ్‌ను భారత ఆర్థిక, సాంకేతిక ప్రగతిలో అగ్రగామిగా ప్రతిష్ఠించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. విశాఖపట్నంలో నవంబర్ 14, 15 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించతలపెట్టిన సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ సన్నాహకాలపై సచివాలయంలో సోమవారం అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సీఐఐ సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించాలని నిర్ణయించినట్టు సీఎం తెలిపారు. అలాగే వివిధ దేశాల వాణిజ్య మంత్రులను, లీడింగ్–గ్లోబల్ సీఈవోలను ఆహ్వానించాలని నిర్దేశించారు. దేశ, విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు, పాలసీ థింకర్లు, అకడమిక్స్‌కు సదస్సులో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్లోబల్ టెక్ ట్రాన్స్‌ఫర్మేషన్, గ్లోబల్ ట్రస్ట్ పెంచుకోవడం, గ్లోబల్ ట్రేడ్‌లో దేశం వాటా పెరగడం సదస్సు లక్ష్యంగా ఉండాలని సూచించారు. అతిథులకు అన్ని సౌకర్యాలతో ఆతిథ్యం ఇచ్చేలా ఏర్పాట్లు చేయాలని, విశాఖ నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దాలని చెప్పారు.


**రాష్ట్ర ఆకాంక్షలు ప్రతిబింబించాలి :** 'గ్రీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. అలాగే గూగుల్ వంటి అంతర్జాతీయ సాంకేతిక దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయి. రాష్ట్రం త్వరలోనే కృత్రిమ మేధస్సు, ఇన్నోవేషన్ హబ్‌గా మారనుంది. సదస్సులో ఈ అంశాలు, రాష్ట్ర ఆకాంక్షలు ప్రతిబింబించాలి. సదస్సు ఏర్పాట్లకు సమయం తక్కువ ఉన్నందున... వేగంగా పనులు పూర్తి చేయాలి. అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**విశాఖలో 4వ సారి సీఐఐ సదస్సు :** సీఐఐ భాగస్వామ్య సదస్సు నవ్యాంధ్రప్రదేశ్‌లో నిర్వహించడం ఇది 4వ సారి. గతంలో 2016, 2017, 2018లో మూడు సార్లు విశాఖలోనే నిర్వహించారు. ఇప్పుడు విశాఖనే సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈసారి సీఐఐ సదస్సు 'టెక్నాలజీ, ట్రస్ట్, ట్రేడ్–నావిగేటింగ్ ది జియోఎకనామిక్ ఆర్డర్' థీమ్‌తో మొత్తం 13 సెషన్లుగా జరగనుంది. 29 మంది వాణిజ్య మంత్రులు, 80 మంది దేశ, విదేశీ సీఈవోలు, 40 దేశాల నుంచి ప్రతినిధులు, అలాగే 13మంది కేంద్ర మంత్రులు ఈ సదస్సుకు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. జీ20 దేశాలు, మిడిల్ ఈస్ట్, యూరప్, ఆసియా, పశ్చిమాసియా తదితర ప్రాంతాల నుంచి ప్రతినిధులు పాల్గొనే అవకాశం ఉంది.

**ఇవీ సెషన్లు :** ట్రేడ్, జియోఎకనామిక్ ఫ్రేమ్ వర్క్, టెక్నాలజీ–ఇన్నోవేషన్, డిఫెన్స్, ఏరోస్పేస్, హెల్త్ కేర్, బయోటెక్నాలజీ, స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్, లాజిస్టిక్స్–సప్లయ్ చైన్, సస్టెయినబిలిటీ–క్లీన్ ఎనర్జీ, లెవరేజింగ్ టెక్నాలజీ అంశాలపై సెషన్లు జరుగుతాయి. అయితే ఈ సమ్మిట్‌ను విజయవంతం చేసేందుకు ఇప్పటికే పలుదేశాల్లో పర్యటించి పారిశ్రామికవేత్తలను మంత్రి లోకేష్ ఆహ్వానించడంతో రోడ్‌షోలు నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు నారా లోకేష్, నారాయణ, ప్రధాన కార్యదర్శి విజయానంద్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ పాల్గొన్నారు.

# పరవాడ పార్మా సిటీలో ఏం జరుగుతోంది...?

ఓ పార్టీ నేత కాసులు వర్షం కురిపించి నిర్మాణం చేపడుతున్నారనే విమర్శలు వచ్చిపడుతున్నాయి.అయితే ప్లాట్ నెంబరు 326 లోకాయుక్తా కోర్టులో రద్దు పరచినట్లుగా తెలుస్తోంది. సదరు పట్టా నిబంధనలకు విరుద్ధంగా పొందిన పట్టా క్యాన్సిలేషన్ చేయబడిన స్థానిక రెవిన్యూ అధికారులు కుమ్మక్కై 500 కోట్లు విలువ చేసే భూమిని దగ్గరుండి నిర్మాణం చేపడుతున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.కొత్తగా వచ్చిన తాసిల్దార్ హయాంలో ఎన్నో ప్రభుత్వ భూములలో నిర్మాణాలు జరిగినప్పటికీ. అవి చాలదనట్లు గా ప్రభుత్వ భూములలో ఆక్రమణ యథేచ్ఛగా సాగిస్తున్నా ,రియల్ ఎస్టేట్ బ్రోకర్ తో డీల్ కుదుర్చుకొని.కొండను అనకొండ లాగా మింగేస్తున్న పట్టి పట్టనట్లు ఉంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రియల్ ఎస్టేట్ బ్రోకర్లు కొండను ఆక్రమించినా తమకు అన్ని విధాల అండదండలు ఉన్నాయనే ధీమాతో పేట్రేగిపోతున్నట్లు అక్కడ ప్రజలలో చర్చ నడుస్తోంది. అధికార అంగబలమే ఆసరాగా చూసి మరి భూములు ఆక్రమించి దర్జాగా అక్రమార్కులు నకిలీ డాక్యుమెంట్లతో తమ ఆధీనంలో ఉంచుకుని. వేరే ఒకరికి అమ్మేస్తూ ఇదే ప్లాట్ నెంబరు 326 లో సుమారు 200 సెంట్లు స్థలంలో భారీగా నిర్మాణం కబ్జా చేసి నిర్మిస్తున్నారనే వాదన కూడ అక్కడ లేక పోలేదు. దీనిపై స్థానికులు రెవెన్యూ అధికారులకి ఫిర్యాదులు.చేసినప్పటికీ పట్టించుకోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. 200 సెంట్లు కొండ స్థలాన్ని ఆక్రమించుకొని జెసిబి తో చదును చేసి భారీగా రేకుల షెడ్ చేపట్టారు అయితే ఈ స్థలంలో పేదవారి పేరు వాడుకొని అధికారి పార్టీ నాయకుడు దగ్గరుండి మరీ





నిర్మాణం చేపట్టాడని . స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే దీని మీద ప్లాట్ నెంబర్ ఎవరికి ఇవ్వకుండా ప్రజల్ని మభ్యపెడుతున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి పార్టీ అడ్డం పెట్టుకొని అంతా తానే నంటూ పెత్తనం చెలాయించి, అక్రమ నిర్మాణాలకు చేపట్టిస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు . విఆర్వోలు కు కాసులు వర్షం కురిపించి వారు నోరెత్తకుండా చేస్తున్నరనేది ఇక్కడ చర్చ జరుగుతోంది ఈ నిర్మాణంపై రెవెన్యూ అధికారులు భూమి అక్రమణపై విచారణచేసి, కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురికాకుండా అనకాపల్లి జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల పదోన్నతులపై ప్రభుత్వం కసరత్తు

(గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ (జీవోఎం)లో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత, నారాయణ, డీఎస్‌బీవీస్వామి, అనగాని సత్యప్రసాద్, పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్, గొట్టిపాటి రవికుమార్, సంధ్యారాణి సభ్యులుగా ఉన్నారు.(గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది పదోన్నతులపై అధ్యయనం చేయాలని సబ్‌కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. ఇంటర్‌మీడియేటరీ పోస్టుల సృష్టిపై చర్చించాలని, ఒక వేళ పోస్టులను సృష్టించాలనుకుంటే.. పే స్కేల్ నిర్ణయించాలని ఆదేశించింది. ఇతర విభాగాల్లో ప్రమోషన్ ఛానల్ అంశంపై అధ్యయనం చేయాలని ఆదేశించింది. పదోన్నతుల ఖరారుకు ఆయా విభాగాలకు సూచనలు జారీ చేయాలని కోరింది. పదోన్నతుల తర్వాత ఖాళీలు భర్తీ చేసే పద్ధతిపైనా చర్చించాలని సూచించింది. వీలైనంత త్వరగా అధ్యయనం చేసి.. సిఫార్సులతో నివేదించాలని పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఎపిలో మరో విడత విస్తార వర్షాలు

దీని ప్రభావంతో సోమవారం అల్లూరి సీతారామరాజు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కడప, అన్నమయ్య రాయచోటి, చిత్తూరు జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఉరుములు, మెరుపులతో వర్షాలు పడేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈరోజు రాత్రికి శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లోని కొన్నిప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. పిడుగుల పడే సమయంలో చెట్ల కింద ఎవ్వరూ నిలబడకూడదని సూచించారు. భారీ వర్షాలు పడేటప్పుడు, ఈదురుగాలులు వీచేటప్పుడు హెూర్డింగులు, శిథిలావస్థలో ఉన్న భవనాలు, గోడల వద్ద తలదాచుకోవద్దని కోరారు.

## సమయాన్ని నిర్దేశించుకుని నిర్మాణాలు పూర్తి చేయాలి

ఏ అంతస్తుల్లో ఏయే కార్యాలయాలు ఏర్పాటు చేశారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత సీఆర్డీఏ భవనంలో రాజధాని నిర్మాణ పనులపై ముఖ్యమంత్రి సమీక్షించారు. పనులు ప్రారంభించిన చోట నిర్మాణానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై సీఎం ఆరా తీశారు. పనులకు ఎలాంటి ఇబ్బంది కలగని విధంగా నిర్మాణాల వద్ద మౌలిక సదుపాయాలను కల్పించామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.."ప్రస్తుతం వర్షాల కారణంగా నిర్మాణ పనులకు ఏమైనా ఇబ్బందులు వచ్చినా... వర్షాకాలం పూర్తి అయిన తర్వాత పూర్తిస్థాయిలో పనులు పరుగులు పెట్టించాలి. ఆర్థిక పరమైన ఇబ్బందులు లేవు. ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ఆర్థిక శాఖకు కూడా చెబుతాను." అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సమీక్షలో కేంద్ర మంత్రి పెమ్మసాని, మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, ధూళిపాళ నరేంద్ర, కొలికపూడి శ్రీనివాస్, మున్సిపల్ శాఖ, సీఆర్డీఏ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగాగా

### కె.ఎస్. విశ్వనాథన్ బాధ్యతల స్వీకారం

విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ గా ఉన్న కె.ఎస్. విశ్వనాథన్ ను సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు గా నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. గతం లో ఆయన అనంతపురం అసిస్టెంట్ కలెక్టర్ గా, నరసాపురం సబ్ కలెక్టర్ గా, ప్రకాశం, విశాఖపట్టణం జిల్లాల జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో సోమవారం బాధ్యతలు స్వీకరించిన విశ్వనాథన్ కు సమాచార శాఖ ఉన్న తాధికారులు, అధికారులు, సిబ్బంది అభినం దనలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనం తరం శాఖ కార్యకలాపాలు, నిర్వర్తిస్తున్న విధులపై అధికారు లతో నూతన సంచాలకులు సమీక్షించారు.

## నకిలీ మద్యం కేసు..

### సిట్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు

సిట్ సభ్యులుగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్‌శర్మ, సీఐడీ ఎస్పీ కె.చక్రవర్తి, పోలీసు సాంకేతిక విభాగం ఎస్పీ మలికా గర్గ్ ఉండనున్నారు. నకిలీ మద్యం కేసుపై ఎక్సైజ్ పోలీసులు ప్రాథమిక దర్యాప్తు నివేదిక ఇచ్చారు. అక్రమ తయారీ, సరఫరా, పంపిణీపై సమగ్ర దర్యాప్తు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. దర్యాప్తుపై 15 రోజులకోసారి పురోగతి నివేదిక ఇవ్వాలని పేర్కొంది.

## లిక్కర్ మాఫియా డాన్ జగన్

**నకిలీ మద్యాన్ని అరికట్టేందుకు సీఎం చంద్రబాబు కఠిన చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. కర్నూలులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సక్సెస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి కోరారు. ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్లు తెలిపారు. అమరావతి నిర్మాణంతో పాటు పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేశామన్నారు. రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ప్రధాన మంత్రి మోదీ పర్యటన కోసం రాయలసీమ ప్రజలు ఎదురు చూస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. జీఎస్టీలో మార్పులు చేయడం వల్ల పేద మధ్య తరగతి కుటుంబానికి ఏడాదికి 20 నుంచి 40 వేలు ఆదా అవుతుందని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం మీద దాదాపుగా 8 వేల కోట్ల రూపాయల వరకు ఆదా అవుతుందని చెప్పకొచ్చారు. దేశ చరిత్రలో ఎప్పడు ధరలు పెరగడం చూశాం. జీఎస్టీ సంస్కరణ వల్ల ధరలు తగ్గడం కూటమి ప్రభుత్వంలోనే చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీలో మార్పుల వల్ల మందులు, దుస్తులు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వాహనాల ధరలు భారీగా తగ్గాయని ఆయన స్పష్టం చేశారు. రాయలసీమకు హంద్రీనీవా ప్రాజెక్టు గుండెకాయ అని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ప్రాజెక్టును గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. అతి తక్కువ సమయంలో హంద్రీనీవా ప్రాజెక్ట్ కాలువను విస్తరణ పనులు చేపట్టి, చివరి ఆయకట్టుకు నీరు అందించిన అపర భగీరథుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని మంత్రి నిమ్మల కొనియాడారు. వైసీపీ అబద్ధాలను నమ్ముకొని మనుగడ సాగిస్తోందని ఆరోపించారు. నాసిరకం మద్యానికి ఆద్యుడు మాజీ సీఎం జగనే అని విమర్శించారు. మొలకలచెరువులో నకిలీ మధ్యం స్కామ్ బయట పెట్టిందే కూటమి ప్రభుత్వమని గుర్తు చేశారు. ఇందులో సొంత పార్టీ నాయకుల ప్రమేయం ఉందని వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఇది తమ చిత్తశుద్ధి అని ధీమా వ్యక్తం చేశారు. సిట్ విచారణలో అన్ని విషయాలు త్వరలోనే బయటపడతాయని ఆయన అన్నారు.**

# ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా 3

మంగళవారం ,అక్టోబరు 14, 2025




# జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ఎంతో మేలు జరిగింది..

## మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ఎంతో మేలు జరిగిందని, ప్రజల ఆదాయం పెరిగిందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లురవీంద్ర పేర్కొన్నారు. సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమాలలో భాగంగా సోమవారం ఉదయం స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బందర్ బొనాంజా షాపింగ్ ఫెస్టివల్ ను మంత్రి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ తదితరులతో కలిసి షాపింగ్ ఫెస్టివల్ ను ప్రారంభించారు. అనంతరం మంత్రి, కన్వెన్షన్ హాల్లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోల్డ్ గోల్డ్ ఆభరణాలు, అదేవిధంగా ఆఫ్కో, కలంకారి వస్త్రాలు, వ్యవసాయ డ్రోన్లు, పిచికారి యంత్రా లు, ఔషధాలు, రిఫ్రిజిరేటర్లు, ఏసీలు, టెలివిజన్లు, వాషింగ్ మిషన్లు, స్టేషనరీ, హెల్త్ ఇన్సూరెన్స్, నిత్యవసర సరుకులు తదితర స్టాళ్లను వారు సందర్శించి, ఆయా వస్తువులు గతంలోని ధరలకు, ఇటీవల జీఎస్టీ తగ్గింపుతో వచ్చిన ధరల వ్యత్యాసాలను అమ్మకందారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. కన్వెన్షన్ హాల్ వెలుపల వరి కోత యంత్రాలు, ట్రాక్టర్లు, కార్లు, ద్విచక్ర వంటి వాహనాలు ప్రదర్శనగా ఉంచగా వాటిని సందర్శించి ధరల వివరాలపై ఆరా తీశా రు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మం త్రి మాట్లాడుతూ గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎన్డీఏ ప్రభుత్వం వస్తు సేవల పన్ను (జిఎస్టి) తగ్గించి ప్రజల కు పన్నుల భారం నుంచి ఉపశమనం కలిగించిందన్నారు. గతంలో కమర్షియల్, సెంట్రల్, స్టేట్, వ్యాట్ వంటి అనేక పన్నులు ఉండేవని, అయితే 2014లో ఒకే దేశం ఒకే పన్ను విధానంతో నాడు కేంద్ర ప్రభుత్వం జిఎస్టి అమలు చేసింద ని ఆయన గుర్తు చేశారు. ఈ విధానంలో కేంద్ర ప్రభుత్వమే పన్నులను వసూలు చేసి రాష్ట్రాలకు వాటాలను పంపిణీ చేస్తుందని మంత్రి తెలిపారు. జీఎస్టీ విధానం వల్ల బ్లాక్ మార్కెట్ అరికట్టడం జరిగిందని, దానివల్ల దేశ ఆదాయం పెరిగిందన్నారు. పెరిగిన ఆదాయాన్ని ప్రజలకు పంచాలనే ఉద్దేశంతోనే జీఎస్టీ సంస్కరణలు చేపట్టి సూపర్ జిఎస్టితో సూపర్ సేవింగ్స్ అందించామన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 8 వేల కోట్ల ఆదాయాన్ని కోల్పోతున్నప్పటికీ అది ప్రజల ఆదాయంగా చేరింద న్నారు. నిత్యావసర వస్తువులపై జీఎస్టీ పూర్తిగా ఎత్తివేయ డం శుభపరిణామన్నారు. ఔషధాలపై 18 శాతం నుండి శాతానికి తగ్గింపు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల మందులపై 12 శాతం నుండి సున్నా శాతానికి జీఎస్టీ తగ్గింపు పేదలకు మరింత తోడుగా నిలుస్తుంద న్నారు. హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్లపై 18 శాతం జీఎస్టీని పూర్తిగా రద్దు చేయడం ప్రజల జీవన ప్రమాణాలను మరింతగా పెంచుతుందన్నారు. గతంలో లక్ష రూపాయల పాలసీ తీసుకుంటే రూ.18 వేలు ట్యాక్స్ పోయేది, ఇప్పుడు ఆ మొత్తమంతా ప్రజల చేతిలోనే మిగిలిపోతోంద న్నారు.వ్యవసాయ పరికరాలపై కూడా ఈ ప్రభావం భారీగా ఉంటుందన్నారు. ట్రాక్టర్లలో రూ.40 వేల నుండి రూ.80 వేల వరకు ఆదా అవుతుందని, డ్రోన్లపై రూ.10 లక్షల విలువ ఉన్నప్పుడు దాదాపు రూ.60 వేల వరకు తగ్గింపు లభిస్తోందన్నారు. ఏసీలు, ఫ్రిజ్లపై 10 శాతం వరకు ఆదా అవుతుందని తెలుపుతూ, కార్లపై జీఎస్టీని 28 శాతం నుండి 18 శాతానికి తగ్గడంతో సామా న్యులకు సొంత కారు కల సులభతరం అవుతోందన్నారు. జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలపై పట్టణ స్థాయి నుంచి గ్రామాల స్థాయి వరకు విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేస్తున్నామన్నారు. ఆ ప్రచారంలో భాగంగా జెడ్పీ కన్వెన్షన్ హాల్లో వారం రోజుల పాటు షాపింగ్ ఫెస్టివల్ ఏర్పాటు చేసి ఏ వస్తువులపై ఎంతమేర ధరలు తగ్గాయని అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అక్టోబర్ 13వ తేదీ నుంచి 19వ తేదీ వరకు వారం రోజులు పాటు ఈ షాపింగ్ ఫెస్టివల్ జరుగుతుందని, ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ప్రజలను కోరారు.ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్డీఏ ప్రభుత్వం పన్నులను తగ్గించి ప్రజల ఆదాయాన్ని పెంచిందని అన్నారు. ప్రపంచంలో పన్నులు తగ్గించిన దేశం భారతదేశం అని పేర్కొంటూ, దేశంలో మొట్టమొదటిసారిగా జిఎస్టి తగ్గించి వ్యవసాయ పనిముట్ల దగ్గర నుంచి బీమా వరకు ధరలు తగ్గించి ప్రజలకు ఎంతో మేలు చేశారని అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో దేశ ఆదాయం తగ్గినప్పటికీ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ ప్రతి సామాన్యుడు ఆనందకరమైన జీవితం గడపాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జిఎస్టి తగ్గించి లబ్ధి చేకూర్చిందన్నారు. వాటి ప్రయోజనాలు ప్రతి ఒక్కరికీ అందాలనే లక్ష్యంతో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం ద్వారా వాటిపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో నగరంలో బందర్ బొనాంజా షాపింగ్ ఫెస్టివల్ కార్యక్రమం వారం రోజులు పాటు నిర్వహిస్తున్నామని తెలుపుతూ, తగ్గిన జిఎస్టి ధరల ప్రయోజనాన్ని పొందే విధంగా అవగాహన కల్పించాలని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. జిఎస్టి ధరల తగ్గింపు ద్వారా ప్రజలు వస్తువుపై చేసే ఖర్చు తగ్గటంతో పాటు పొదుపు పెరుగుతుందని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు.కార్యక్రమంలో జీఎస్టీ ప్రచార కమిటీ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ కల్పన, అడిషనల్ కమిషనర్ బాబురావు, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, మెప్మా పీడీ సాయిబాబు, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ తదితర కూటమి నాయకులు, వివిధ వ్యాపార సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# యువజనోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలి



## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
యువతలో కళా నైపుణ్యం, జాతీయభావం పెంపొందించడంలో భాగంగా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23న జిల్లాస్థాయి యువజనోత్సవాలు జరగను న్నాయని.. వీటిని యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి యువజనోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజయ వాడ కొత్తపేట కేబీఎన్ కళాశాలలో యువజనోత్సవాలు జరగనున్నాయని.. 2025, సెప్టెంబర్ 1 నాటికి 15-29 ఏళ్ల వయసు కలిగిన, జిల్లా నికత ఉన్న యువత పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. వికసిత్ భారత్ జిల్లా స్థాయి - కల్చరల్ అండ్ ఇన్నొవేషన్ ట్రాక్ విభాగంలో ఫోక్ డ్యాన్స్, స్టోరీ రైటింగ్, పెయింటింగ్, పొయెట్రీ, డిక్లమేషన్, ఇన్నొవేషన్ అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన సంక్షేమాధికారి యు.శ్రీనివాసరావు తెలిపారు. ఔత్సాహికులు https://short-url.org/1gYpz లింక్ ద్వారా ఈ నెల 22లోపు పేర్లు నమోదు చేసుకోవాలని లేదా వేదిక వద్ద 23వ తేదీ ఉదయం పేర్లను నమోదు చేసుకోవచ్చన్నారు. జిల్లాస్థాయి విజేతలు రాష్ట్రస్థాయికి, రాష్ట్రస్థాయి విజేతలు, జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. పూర్తి వివరాలకు 9949522694, 9032115987 నంబర్లలో కార్యాలయ పనివేళల్లో సంప్రదించవచ్చని తెలిపారు.

# అర్జీదారులకు సంతృప్తికర పరిష్కారం చూపాలి

- అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు
- పీజీఆర్ఎస్‌కు గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు హాజరైన అర్జీదారులకు సంతృప్తికర పరిష్కారం లభించేలా కృషి చేయాలని అధికారులకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ సూచిం చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... పీజీఆర్ఎస్ అర్జీదారులతో సంబంధిత అధికారులు నేరుగా మాట్లాడాలని చెప్పారు. సరైనవిధంగా ఎండార్స్మెంట్లు ఇవ్వాలని, అర్జీదారులతో అధికారుల ప్రవర్తన విషయం లో మంచి ఫీడ్‌బ్యాక్ వచ్చేలా చిత్తశుద్ధి, క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. మార్గదర్శకాలు పాటించడంలో ప్రవర్తన పరంగా కొందరు అధికారులలో లోపాలు కనిపిస్తున్నాయని వీటిని సరిదిద్దుకోవాలన్నారు. వీటిని సరిదిద్దుకోకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫిర్యాదుల ఆడిటింగ్ సక్రమంగా పూర్తి చేయాలని, సమస్య పరిష్కార అధికారి (గ్రీవెన్స్ రెడ్రెస్సల్ అథారిటీ) స్వయంగా ఎండార్స్మెంట్ ఇవ్వాలని చెప్పారు. అర్జీదారుల నుంచి వచ్చిన ప్రతి ఫీడ్ బ్యాక్ ను నిశితంగా పరిశీలించి సంబంధిత అధికారికి సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మక పీజీఆర్ఎస్ కార్యక్రమానికి గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. పీజీఆర్ఎస్‌కు మొత్తం 153 అర్జీలు: సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో మొత్తం 153 అర్జీలు అందాయి. వీటిలో రెవెన్యూ శాఖ కు సంబంధించి అత్యధికంగా 52 అర్జీలు, విజయవాడ నగరపాలక సంస్థకు 19, పోలీస్ 18, డీఆర్‌డీఏ 10, పంచాయతీరాజ్ శాఖ 9, రవాణాశాఖకు 8, ఆరోగ్యశాఖకు ఏడు అర్జీలు వచ్చాయి.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎం. లక్ష్మీ నరసింహం, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్యాన్సర్ పరీక్షల సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:
శ్రీ పింగళి వెంకయ్య వైద్య కళాశాల, ప్రభుత్వ బోధన సర్వజన ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ అవగాహన నెల-పింక్ అక్టోబర్ సందర్భంగా సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ వీసీ హాల్ లో ఏర్పాటుచేసిన ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్షల శిబిరాన్ని, అడ్వాన్సుడ్ మొబైల్ డయాగ్నస్టిక్ యూనిట్ వాహనాన్ని జిల్లా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని అంటూ కుటుంబంలో మహిళలు ఆరోగ్యంగా ఉంటే వారి కుటుంబమంతా ఆరోగ్యంగా ఎలా ఉండేలా చూసుకుంటారన్నారు. మహిళల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం మహిళలకు రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కలిగిస్తూ అక్టోబర్ నెలను పింక్ అక్టోబర్ నెలగా పాటించడం జరుగుతుందన్నారు. మహిళలు అల్ట్రాసౌండ్, మామోగ్రామ్ వంటి పరీక్షల కోసం వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు.

మహిళల కోసం ప్రత్యేకంగా ఈ పరీక్షలను కలెక్టరేట్లో ఎలాంటి ఖర్చు లేకుండా ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ వైద్య పరీక్షలు ప్రతి సోమవారం, గురువారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మహిళలకు ఎలాంటి ఖర్చు లేకుండా ఉచితంగా నిర్వహిస్తారన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం క్షేత్రస్థా యిలో సంచార వాహనం ద్వారా వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు.ఈ అవకాశాన్ని మహి ళలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.పరీక్షలు చేయించుకున్న వారికి సంబంధించిన వివ రాలను ఎవరికి తెలియకుండా రహస్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సం యుక్త కలెక్టర్ ఎం నవీన్, కలెక్టరేట్ డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, కలెక్టరేట్ ఏవో రాధిక, డాక్టర్ బి పద్మావతి, డాక్టర్ ఇంద్రజ, రేడియోలజిస్ట్ అంజన్ కుమార్ పలువురు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# యుటిఎఫ్ ఆధ్వర్యంలో నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్ ల బహూకరణ



ప్రజాభూమి, ధర్మవరం
ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ధర్మవరం పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని సుందరయ్య నగర్ లో గల శ్రీ గణేష్ మున్సిపల్ ఉన్నత పాఠశాల డీఎస్సీ - 2025 ద్వారా ఎంపికైై నూతన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. అనంతరం యుటిఎఫ్ పక్షాన నూతన ఉపాధ్యాయులకు సేవా పుస్తకాలు (సర్వే రిజిస్టర్లు) , యుటిఎఫ్ బ్యాగులను రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రా రెడ్డి, జిల్లా కార్యదర్శి రామకృష్ణ నాయక్ బహూకరించారు. ఈ సందర్భంగా జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ.. లక్ష్యాలతో రాష్ట్రంలో ఒక లక్షకు పైగా ఉపాధ్యాయ సభ్యత్వం కలిగిన అతిపెద్ద ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్ అని, విద్యా, ఉపాధ్యాయుల సమస్యల పట్ల రాజీలేని పోరాటాలు కొనసాగిస్తున్న యుటిఎఫ్ సంఘంలో నూతన ఉపాధ్యాయులు సభ్యులుగా చేరి సంఘాన్ని బలపరచాలని కోరారు. అలాగే మున్సిపాలిటీ ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని, డీఎస్సీ ద్వారా భర్తీ కాకుండా మిగిలి ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, అవసరమైతే వర్క్ అడ్జస్ట్మెంట్ ద్వారా అయినా ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలకు ఉపాధ్యాయులను కేటాయించాలని, అర్బన్ ఎంఈఓ పోస్టులను కొత్తగా ఏర్పాటు చేసి వాటిని మున్సిపల్ ప్రధానోపాధ్యాయుల ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పెండింగ్ డి ఎ లను విడుదల చేయాలని, పిఆర్సి కమిటీ వేసి, మధ్యంతర భృతి వెంటనే 30 శాతం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ధర్మవరం పట్టణ శాఖ నాయకులు లక్ష్మయ్య, డా. రామకృష్ణ, రాంప్రసాద్, సాయి గణేష్, రామాంజనేయులు, మండలం అధ్యక్షులు ఆంజనేయులు, నూతన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నారా వారి కల్తీ సారా పాలన నశించాలని డిమాండ్

- ❖ జగ్గయ్యపేట లో వైయస్సార్ కాంగ్రెస్ పోరుబాట...
- ❖ ఎక్సైజ్ స్టేషన్ వద్ద నిరసన తెలిపి వినతి
- ❖ పత్రం అందించిన జగ్గయ్యపేట నియోజక వర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

ప్రజాభూమిప్రతినిధి,జగ్గయ్యపేట
నారా వారి కల్తీ సారా పాలన నశించాలని డిమాండ్ చేస్తూ జగ్గయ్యపేట లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం చేపట్టారు. వైయస్ఆర్సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు సోమవారం కల్తీ మద్యంపై జగ్గయ్యపేట పట్టణంలోని తొర్రగుంట పాలెం లో గల ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం వద్ద జగ్గయ్యపేట నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బైటాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా జగ్గయ్యపేట పట్టణం లోని వైయస్ఆర్ సీపీ కార్యాలయం నుండి తొర్రగుంట పాలెం ఎక్సైజ్ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎక్సైజ్ స్టేషన్ ముందు నిరసన చేపట్టారు.ఈ సంధర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో నకిలీ మద్యంతో కూటమి ప్రభుత్వం అమాయక ప్రజల ప్రాణాలను బలి తీస్తుందని మండిపడ్డారు. నకిలీ మద్యం తయారీని చంద్రబాబు సర్కార్ కుటీర పరిశ్రమలా మర్చిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కల్తీ లిక్కర్ వ్యవహారం వెలుగుచూసినా అందులో నిందితులంతా తెలుగుదేశం పార్టీ నాయకులే ఉంటున్నారని అందుకే లిక్కర్ షాపులు, బెల్ట్ షాపుల్లో ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించకుండా చూసీచూడనట్టు వదిలేస్తున్నారని ఆరోపించారు. కల్తీ లిక్కర్ తయారు చేస్తూ ఆధారాలతో సహా అడ్డంగా దొరికిపోయి కూడా ఎల్లో మీడియాను అడ్డం పెట్టుకుని వైయస్ఆర్సీపీ మీద నిందలు మోపడం సీఎం చంద్రబాబు దిగజారుడుతనానికి నిదర్శనం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిలీ మద్యం గుట్టు పూర్తిగా తేల్చేందుకు వెంటనే రాష్ట్రవ్యాప్తంగా వైన్‌షాప్‌లు, పర్మిట్‌రూమ్‌లు, బార్లు, బెల్టుషాపుల్లో ఎక్సైజ్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేసి, దీని వెనక ఎంత పెద్దవారున్నా అరెస్టుచేయాలని, నకిలీ మద్యంపై తక్షణమే సీబీఐ దర్యాప్తు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. నకిలీ, కల్తీ మద్యంవల్ల చనిపోయిన వారిని గుర్తించి, వారి కుటుంబాలను ఆదుకునేలా కూడా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం జగ్గయ్యపేట ప్రొహిబిషన్ & ఎక్సైజ్ కార్యాలయ అధికారులకు స్థానిక నాయకులు, మహిళలతో కలిసి వినతిపత్రం సమర్పించారు._

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఫిరోజ్ ఖాన్ , మండల పార్టీ అధ్యక్షులు బూడిద నర్సింహారావు, వత్సవాయి పెనుగం చిల్లకల్లు మండలాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు రాష్ట్ర , జిల్లాల అనుబంధ విభాగాల నాయకులు, నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





# గూగుల్ రాకతో దేశంలో శరవేగంగా పెరిగిన క్రైమ్ రేటు



- పోర్నోగ్రఫీని ఇండియాలో నిషేధించాలని డిమాండ్
- 18 సంవత్సరాల లోపు పిల్లలను స్మార్ట్ ఫోన్లుకు దూరం చేయాలి
- మీడియాను ఇస్తాను సారం వార్తలు ప్రచారం చేయకుండా కట్టడి చేయాలి

ప్రజాభూమి ప్రతినిది - పాలకొల్లు

గూగుల్( అంతర్జాలం) వచ్చిన తర్వాత క్రైమ్ రేటు భారతదేశంలో విపరీతంగా పెరిగిపోయిందని విశ్లేషకులు తెలియజేస్తున్నారు.. మూడు దశాబ్దాల క్రితం గూగుల్ లేకపోవడంతో భారతదేశంలో క్రైమ్ రేటు మిగిలిన దేశాల కంటే చాలా తక్కువగా ఉండేది. సేఫస్ట్ దేశంగా ఉండేది.గడిచిన రెండు దశాబ్దాల నుంచి గూగుల్ రాకతో క్రైమ్ రేటు విపరీతంగా పెరిగిపోయింది. హత్యలు, అత్యాచారాలు, మోసాలు, ఆత్మహత్యలు దారుణంగా పెరిగాయి. మూడేళ్ల పిల్లవాడు నుంచి వృద్ధుల వరకు గూగుల్‌తో కూడిన మొబైల్ ఫోన్లుకు బానిసైపోవడంతో ఇండియాలో క్రైమ్ రేటు పెరిగిపోవడానికి కారణమని విశ్లేషకులు సైతం చెబుతున్నారు. హత్యలు మార్గాలు, ఆత్మహత్య మార్గాలు, మోసాలు మార్గాలు గూగుల్లో చెప్పడం ఏంటని పలువురు దుమ్మెత్తి పోస్తున్నారు. 1990లో గూగుల్, మొబైల్ ఫోన్ లేని సమయం లో ఇండియా లో క్రైమ్ రేట్ 2% ఉంటే ఇపుడు 20రెట్లు పెరిగి పోయింది అంటే అంతర్జాలం హాని కరం ను అర్థం చేసుకోవచ్చు.తెల్లవారితే భారతదేశంలో ఎక్కడ ఏ మూల చూసినా హత్యలు, అత్యాచారాలు, మోసాలు, ఆత్మహత్యలు వార్తలే అత్యధికంగా రావడం దురదృష్టకరమని అంటున్నారు. మహిళ విదేశీయులు సైతం మన దేశం రావాలంటే భయపడుతున్నారంటే మన భారతదేశంలో నెలకొన్న భయంకర పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

**పోర్ణగ్రఫీని నిషేధించాలని డిమాండ్**

మన దేశంలో మైనర్ల నుంచి, వృద్ధుల వరకు గూగుల్ నుంచి పోర్ణగ్రఫీని తిలకించే వారి సంఖ్య ఎక్కువైపోవడం, తద్వారా పసికొందుల నుంచి పండు ముసలి వరకు అత్యాచారాలకు గురవడం జరుగుతోందని పలువురు అంటున్నారు. అందువల్ల ఈ వెబ్సైట్ను నిషేదించాలని డిమాండ్ పెరుగుతుంది. ఇప్పటికే జపాన్, సింగపూర్ తదితర దేశాల్లో పూర్ణగ్రఫీని నిషేధించారు. మన దేశంలో కూడా ఈ వెబ్సైట్ను నిషేధించాలని ప్రజల నుంచి డిమాండ్ పెరుగుతుంది. స్వచ్ఛంద సంస్థ లు కూడా దీనికోసం ఆందోళన చేయాలి ప్రజలు కోరుతున్నారు.

**18 సంవత్సరాల లోపు పిల్లలను స్మార్ట్ ఫోన్లుకు దూరం పెట్టాలి**

గూగుల్ తో కూడిన స్మార్ట్ ఫోన్ లను 18 ఏళ్ల లోపు పిల్లలకు ఇవ్వకుండా దూరం చేయాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. దీనివల్ల గేములు వంటి వ్యసనాలకు బానిసవ్వడం, హత్యలు, ఆత్మహత్యలు, అత్యాచారాలు వంటి దారుణాలకు పాల్పడకుండా నిరోధించవచ్చు అని పలువురంటున్నారు. విద్యకు సంబంధించిన ఆన్లైన్ పాఠాలు అవసరమైతే ట్యాబుల ద్వారా తరగతి గదులకే పరిమితం చేసి బోధించాలని కోరుతున్నారు.

**మీడియాను ఇస్తాను సార ప్రచారాలకు కట్టడి చేయాలి**

భారతదేశంలో హింసాత్మక చర్యలు, తద్వారా క్రైమ్ రేటు పెరిగిపోవడానికి మీడియా కూడా ఒక కారణమైందని పలువురు అంటున్నారు. గతంలో హత్యలు, అత్యాచారాలుకు సంబంధించి వార్తలను నిబంధన మేరకు మాత్రమే రాసేవారు. ఇప్పుడు సోషల్ మీడియా కూడా దీనికి తోడైంది. దినపత్రికలు, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా లో యధాతథంగా హత్యలు, ఆత్మహత్యలు, అత్యాచారాలు, మోసాలు కు సంబంధించి వార్తలు యధావిధిగా రేటింగ్ కోసం పోటీ పడి ప్రచురించడంతో ఆ వార్తలన్నీ అదే సమస్యతో బాధపడుతున్న వారికి స్ఫూర్తిదాయకంగా మారి మరిన్ని హత్యలు, అత్యాచారాలు, మోసాలకు పాల్పడుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. అందువల్ల ఇలాంటి వార్తలను ప్రచురించకుండా, టీవీలు, సోషల్ మీడియాలో ప్రచారం చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధించాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని గతంలో పాత నిబంధనలను అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ



ప్రజా భూమి - ఏలూరు

స్థానిక 15వ డివిజన్‌కి చెందిన కాకర్ల రాంబాబు క్యాన్సర్ సమస్యతో బాధపడుతున్న నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులు ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి)ని కలవగా ఆయన వెంటనే స్పందించి సీఎం సహాయ నిధి ( ఎల్ ఓ సి ) ద్వారా 3,00,000 మంజూరు చేయించటం జరిగింది. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ ప్రజలకు తన పరిధిలో ఏ విధమైన సమస్యలు ఉన్న పరిష్కరిస్తానని తన ద్వారా కాని పనిని ముఖ్యమంత్రి దగ్గరకు తీసుకువెళ్లి ఆ విషయాన్ని పరిష్కారం చేసే విధంగా పాటూపడతానని ప్రజలకు తెలియపరిచారు.

# ప్రభుత్వాలు మారిన పట్టని పుంత రోడ్లు పరిస్థితి



ప్రజా భూమి - జీలుగుమిల్లి

- రైతుల పరిస్థితి రోజురోజుకు దిగజారుతుంది
- మార్కెటింగ్ శాఖ నిధులతో రోడ్లు బాగుపడేది ఎప్పుడు
- కిలోమీటర్ రోడ్డు పోస్తే మూడు కిలోమీటర్ల కలిసొస్తుంది

రైతుకు వెన్నుదన్నుగా ఉండి ఆదుకుంటామని ప్రభుత్వ ప్రకటనలకే తప్ప ఆచరణలో అసాధ్యంగా కనిపిస్తుంది. సన్నా చిన్నకారు రైతులకు మేలు కలిగిస్తామని ప్రకటన గుర్తించడమే తప్ప రైతుకు ఒకంత ఉపయోగపడే పని నేటి వరకు చేయకపోవడం శోచినియం. గ్రామాలు ఏర్పడినప్పుడు పోయడమే తప్ప రోడ్లు మళ్లీ పుంతు రోడ్లకి జోలికి వెళ్ళింది పాపాన పోలేదు. పొలాల నుండి వ్యవసాయ ఫలం ఇంటికి తెచ్చుకోవాలంటే ప్రాణాలు అర చేతిలో పెట్టుకుని తెచ్చుకోవడమే. అయినా బ్రతుకు జీవుడు అంటూ వ్యవసాయం చేయడమే తప్ప మరో మార్గం లేకపోయే ఈ ప్రాంతపు గిరిజనులకు. వ్యవసాయంలో విప్లమాతకు మీద మార్పులు వచ్చినప్పటికీ రైతులు పరిస్థితి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉంది. వివరాలలోకెళ్తే జీలుగుమిల్లి మండలంలోని స్వర్ణ వారి గూడెం పంచాయతీ, ములగలంపల్లి పంచాయతీ సరిహద్దులోని కిలోమీటర్ రోడ్డు పోస్తే మూడు కిలోమీటర్లు రైతన్నకి కలిసి వస్తుంది. ఈ పుంత రోడ్డును బాగు చేసి పుష్కరాల మీద పుష్కరాలు అవుతుంది తప్ప ఒక్క మట్టి పెడ్డ ఏసిన పాపని పోలేదు. పోలవరం ఏఎంసీలు నిధులు పుష్కలంగా ఉన్న, గ్రామీణ ప్రాంతాల రోడ్లు బాగు చేసే సమస్యలు డబ్బులు ఉన్న, పంచాయతీరాజ్ విభాగంలో డబ్బులు ఉన్న ఏ ఒక్కరు కూడా ఈ రోడ్డుని పట్టించుకోలేదని పలువురు వాపోతున్నారు. రోడ్డు మీద వాహనదారులు, బాటసారిలు, వివిధ ట్రాక్టర్లు కూడా అనేక పర్యాయాలు ప్రమాదాలకు గురయ్యాయి. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఈ పుంత రోడ్డును పట్టించుకోని రైతుల కష్టాలను తీర్చాలని పలువురు గిరిజనులు కోరుతున్నారు. పాములు వారి గూడెం నుండి, టీ గంగన్నగూడెం అడ్డ రోడ్డు, దిబ్బగూడెం, దాదా నగరు, ఈ దిమ్మ చెరువు, సైదుల దెబ్బ నుండి ములగలంపల్లి గ్రామంలోని జీరో బై జీరో వరకు ఈ రోడ్డు మూడు





కిలోమీటర్ల పైబడి వస్తుంది. పాముల వారి గూడెం నుండి, ములుగులంపల్లి అడ్డరోడ్డుగా వెళితే కిలోమీటర్ల లోపే వస్తుంది. దీంతో ప్రయాణికులు, పగలనకా రాత్రులనక, దగ్గరిదారి అవడంతో ఆప చాపాలు పడుతూ ఈ రోడ్డునే వెళుతూ ఉంటారు. చెరువు కట్టల పైన వర్షం పడితే ఏ వాహనమైన భరత నాట్యం చేయవలసింది. ఇప్పటికైనా ఈ రోడ్డును బాగు చేయడానికి రాజకీయ నాయకులు ముందుకు వస్తారని, స్థానిక శాసనసభ్యులైనా ఈ విషయాన్ని పట్టించుకుంటారని పలువురు ఎదురుచూస్తున్నారు.

# డ్రైన్లలో వేసే వ్యర్ధాలే వర్షాల సమయంలో రోడ్ల మంపునకు కారణం

## ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజాభూమి - ఏలూరు

ఏలూరు నగరంలోని డ్రైన్లలో వేసే వ్యర్థాలే వర్షాల సమయంలో రోడ్ల ముంపునకు ప్రధాన కారణమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఇటువంటి పరిస్థితులు పదేపదే పునరావృతం కాకుండా ప్రజలు బాధ్యతతో వ్యవహరించి డ్రైన్లను పరిశుభ్రంగా ఉంచే విషయంలో భాగస్వా ములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఏలూరు నగరంలోని పాత బస్టాండ్ మినీ బైపాస్ రోడ్‌లో ఉన్న దెయ్యాల తూము డ్రైన్‌లో పేరుకుపోయిన వ్యర్థాలను, వాటి కారణంగా నెమ్మదిం చిన నీటి ప్రవాహాన్ని ఎమ్మెల్యే బడేటి చంటి సోమవారం పరిశీలించారు. వ్యర్థాల తొలగింపును యుద్ధప్రాతిపదికన చేపట్టాలని కార్పొరేషన్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. వర్షంలో తడుస్తూనే దెయ్యాల తూము డ్రైన్ వాస్తవ పరిస్థితిని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఎడతెరిపి లేని వర్షాలతో నగరంలోని ప్రధాన వీధులు నీటమునగడానికి ప్రధాన కారణం కొంతమంది నగరవాసులు బాధ్యతారాహిత్యంగా డ్రైన్లలో వేసే ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారాలేనని చెప్పారు. సోమవారం కూడా ఇదేపరిస్థితి పునరావృతం కావడంతో శాశ్వత చర్యలపై దృష్టిపెట్టామన్నారు. ప్రజలు కూడా కనీస బాధ్యతగా వ్యవహరించి డ్రైన్ శుభ్రతకు సహకారం అందించాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను డ్రైన్లలో వేయకుండా ఉండాలని ఆయన హితవు పలికారు. అప్పుడే ఇటువంటి ముంపు ప్రభావ పరిస్థితులు తలెత్తకుండా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. కొంతమంది భవనాలు నిర్మించేటప్పుడు సరైన రీతిలో డ్రైన్ల వ్యవస్థను ఏర్పాటు చేయకపోవడంతో కూడా పలు సమస్యలు ఎదురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. రోజురోజుకూ నగర జనాభా విస్తరిస్తున్నందున ప్రజలు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కార్పొరేషన్ అధికారులు తీసుకునే చర్యలుకు తమవంతు సహకారం అందించాల్సిన బాధ్యత ఉందని ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. భారీ వర్షాలు కురిసిన సమయంలో ఏలూరు నగరంలోని పలు ప్రాంతాలు జలమయం అవుతున్న పరిస్థితులపై అధికారులతో పలు పర్యాయాలు చర్చలు జరిపామన్న ఎమ్మెల్యే చంటి భవిష్యత్తులో ఈ పరిస్థితులు మళ్ళీమళ్ళీ తలెత్తకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎ.భానుప్రతాప్, కో - ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు ఉన్నారు.

# నేటి నుండి 15 వరకు పల్స్ పోలియో స్పెషల్ డ్రైవ్



ప్రజా భూమి - జీలుగుమిల్లి

ప్రతి ఒక్కరూ బాధ్యతగా అప్పుడే పుట్టిన పిల్లలనుండి ఐదు సంవత్సరాలు లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్నట్లు డాక్టర్ సందీప్ తెలిపారు. 0-5 ఏళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలియో డ్రైవ్. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఇతర ప్రముఖ ప్రదేశాలతో పాటు ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయనున్న వైద్య సిబ్బంది. ఆయా గ్రామాలలో ప్రతి ఒక్కరు పల్స్ పోలియోను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# విదేశాలలో మూలుగుతున్న లక్షల కోట్ల మూలధనాన్ని తిరిగి తీసుకురావాలి

**విదేశాలలో మూలుగుతున్న లక్షల కోట్ల మూలధనాన్ని తిరిగి తీసుకురావాలి**






ప్రజాభూమి - కామవరపుకోట

సమాచార హక్కు చట్టం (ఆర్ టి ఐ ఏ సిటీ) 2005 అక్టోబర్ 12వ ఆవిర్భావ దినోత్సవం నాటి చట్టాన్ని అనుసరించి బ్యాంకులో ములుగుతున్న అక్రమ సంపాదన స్వదేశానికి తీసుకురావాలి అని టీం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షులు కమ్మ శివరామకృష్ణ అన్నారు. అనేక విదేశీ విదేశీ బ్యాంకుల్లో మూలుగుతున్న లక్షల కోట్లు స్వదేశానికి తీసుకురావాలి. స్వదేశీ బడా బాబులకు రాజకీయవేత్తలకు కోట్లు రుణమాఫీలు చేయడం దురదృష్టకరం. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి నేటికీ 20 సంవత్సరాలు పూర్తయి 21వ సంవత్సరంలోకి అడుగెడుతున్న సందర్భంగా సోమవారం ఏలూరు శ్రీరామ్‌నగర్‌లో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా టీం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షులు కమ్మ శివరామకృష్ణ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమల్లో అమల్లోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తయినప్పటికీ భారతదేశంలోని కేవలం 20% ప్రజలకు మాత్రమే సమాచార హక్కుచట్టంపై అవగాహన ఉందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకాసమాచారహక్కు చట్టంపై అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని మా సంఘం తరపున విస్తృతంగా అవగాహన కల్పించడం జరిగినది. సుప్రీం కోర్టును కూడా సమాచార హక్కు చట్టం పరిధిలోకి తీసుకురావడం జరిగినది. ఏలూరు జిల్లా అధ్యక్షులు ఉప్పలపాటి నాగ వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ ఇంకా సమాచారహక్కు చట్టం గురించి అర్థమయ్యే రీతిలో ప్రజల్లోకి తీసుకువెళ్లి మంచి అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమా నికి విచ్చేసిన వారందరూ ప్రతి ప్రజలను చైతన్యవంతుల్ని చేయడం కోసం సహకరించాలని కోరారు. జాతీయఅధ్యక్షులు కమ్మశివరామకృష్ణ,ఏలూరు జిల్లాఅధ్యక్షులు ఉప్పలపాటి నాగ వెంకట సత్యనారాయణ, కామవరపుకోట మండల అధ్యక్షులు అబ్బూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గ్రామాలలో చైతన్యవంతం చేయడం కోసం. త్వరలో గ్రామసభలు ఏర్పాటు చేస్తానని అన్నారు. పార్టీ అయిపోయిన గ్రామాలలో కూడా కొంతవరకు చైతన్యం వచ్చిందని, ఈ చట్టం ప్రతి ఒక్కరికి తెలియజేసే బాధ్యత మన అందరిపై ఉందని ఆయన గుర్తు చేశారు. సెక్రటరీ అయినాలా శ్రీనివాసరావు. జాయింట్ సెక్రటరీ నరసింహారావు, ఏలూరు అధ్యక్షులు యుగంధర్ శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.

# బాణా సంచా అక్రమ నిల్వలు పరిశీలించిన డీఎస్పీ



ప్రజాభూమి - (చింతలపూడి) ఏలూరు జిల్లా ప్రతినిధి

అనధికారంగా బాణాసంచా తయారీ గాని,నిల్వ చేసిన యెడల చర్యలు తీసుకుంటాం అని జంగారెడ్డిగూడెం డీఎస్పీ యూ.రవి చంద్ర తెలిపారు. జిల్లా ఎస్పీ ప్రతాప శివ కిశోర్ ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలో అక్రమంగా తయారీ,నిల్వ ఉంచిన బాణా సంచా కేంద్రాలపై పోలీసులు దాడులు చేశారు. చింతలపూడి మండలంలో ప్రగడవరం గ్రామంలో అక్రమంగా తయారీ,నిల్వ ఉంచిన సుమారు ఐదు లక్షల రూపాయలు బాణాసంచా కేంద్రాలపై చింతలపూడి సిఐ క్రాంతి కుమార్,ఎస్సై సతీష్ కుమార్ లు రెవెన్యూ సిబ్బంది తో కలసి తనిఖిలు చేసి స్వాధీనం చేసుకున్నట్లు డి ఎస్ పి రవిచంద్ర తెలిపారు. ఈ తనిఖీల్లో అనధికారికంగా తయారు చేసి నిల్వచేయబడిన ప్రగడవరం గ్రామంలో మూడు స్థలాల్లో సుమారు ఐదు లక్షల రూపాయల విలువకు సమీపంగా ఉన్న క్రాకర్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలకు పలు సూచనలు తెలిపారు ఎక్కడైనా,ఎవరైనా అనధికారికంగా క్రాకర్లు తయారు చేయడం గాని లేదా నిల్వ చేయకూడదు అని ,అది అత్యంత ప్రమాదం అని హెచ్చరించారు.

# చైన్ స్నాచింగ్ ముఠా అరెస్ట్




ప్రజాభూమి - (చింతలపూడి) ఏలూరు జిల్లా ప్రతినిధి

చెడు మార్గాలకు, వ్యసనాలకు బానిసై దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురు యువకుల ముఠాను సోమవారం అరెస్ట్ చేసినట్లు జంగారెడ్డిగూడెం డీఎస్పీ రవి చంద్ర తెలిపారు. డి ఎస్పీ రవి చంద్ర తెలిపిన వివరాల ప్రకారం గత నెల సెప్టెంబర్ ఇరవై మూడవ తేదీన బాపిరాజు గూడెం నుండి ధర్మాజీ గూడెం కు ఒడ్డుకట్ట చెరువు మీదుగా బి.నాగ లక్ష్మి , ఆమె భర్త చంద్రరావు లు వెళ్తుండగా,ఇద్దరు యువకులు ఎదురుగా వచ్చి నాగలక్ష్మి మెడలో ఉన్న బంగారావు నాన్తాడు,నల్ల పూసల గొలుసు ను బలవంతంగా లాక్కొని పారి పోయారు అని ధర్మాజీగూడెం పోలీస్ స్టేషన్ లో నాగలక్ష్మి,ఆమె భర్త చంద్రరావులు ఫిర్యాదు చేశారు అని డిఎస్ పి రవిచంద్ర తెలిపారు.జిల్లా ఎస్ పి ప్రతాప శివ కిశోర్ ఆదేశాల మేరకు డి ఎస్ పి రవిచంద్ర ఆదేశాల మేరకు చింతలపూడి సిఐ క్రాంతి కుమార్,ఎస్సై లు సతీష్ కుమార్,వెంకన్నలు దర్యాప్తు ప్రారంభించి నిందితులను సోమవారం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా డి ఎస్ పి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు తెలిపారు. చెడు వ్యసనాలకు బానిసైన ఏలూరు కు చెందిన ఐదుగురు యువకులు పలు నేరాలకు పాల్పడినట్లు ,అందులో ఒడ్డుకట్ట చెరువు మీద చేసిన నేరం కుడా ఉందని తెలిపారు వీరి వద్ద నుండి దొంగిలించిన బంగారం యనబై గ్రాములు,నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు డి ఎస్ పి రవిచంద్ర తెలిపారు. కేసు దర్యాప్తు లో పాల్గొన్న సీఐ క్రాంతి కుమార్, ఎస్సై లు సతీష్ కుమార్,వెంకన్న ,ధర్మజింగుడెం పోలీస్ స్టేషన్ సిబ్బంది పి సిలు వెంకటేశ్వరరావు,సీత దేవయ్య,హనుమంతరావు, సత్యనారాయణ, విష్ణు కుమార్, సతీష్ లను జిల్లా ఎస్ పి ప్రతాప శివ కిశోర్ అభినందించారు.

# పిజిఆర్ యస్ లో అందిన ప్రతి అర్జీకి పారదర్శకత, నాణ్యతతో పరిష్కారం చూపాలి

## కలెక్టర్ కె.వెట్రిసెల్వి



ప్రజాభూమి - ఏలూరు జిల్లా ప్రతినిధి

జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయీ అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, కెఆర్ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.భాస్కరరావు, డిప్యూటీ కలెక్టర్ యల్. దేవకిదేవి, జడ్పీ సిఇవో యం.శ్రీహరి, జిల్లా పంచాయతీ శాఖ అధికారి కె.అనురాధ, సర్వే ఏడి అన్సారీలు అర్జీలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడు తూ, ప్రజా సమస్యలు పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. అధికారులు వారి వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా అధ్యయనం చేసి తమ సిబ్బందితో నిర్ణీత గడువు లోపుగానే పరిష్కారం చూపాలన్నారు. పిజిఆర్ యస్ లో వచ్చిన అర్జీలలో కొన్ని దెందులూరు మండలం సానిగూడెంకు చెందిన తోట పోతురాజు నా పంట భూమికి రీ సర్వే చేయించి, ఆన్లైన్ చేయించాలని అర్జీ ఇచ్చారు. చింతలపూడి మండలం పొనుకుమాడు గ్రామానికి చెందిన చిట్టూరి రవీంద్ర బాబు మా గ్రామంలో దేవుడి మాన్యం భూమిని కబ్జా చెయ్యాలని కొందరు నకిలీపత్రాలు సృష్టించి ప్రయత్నం చేస్తున్నారు. ముసునూరు మండలం గోపవరంకు చెందిన కె.వెంకటేశ్వరమ్మ నా భర్త చనిపోయారు. ఇద్దరు పిల్లలుతో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాము. ఏ బ్యాంకులో ఏటువంటి ఋణాలు లేవు కాని జాతీయ బ్యాంకులో మూడు రకాలు ఋణాలు ఉన్నాయని బ్యాంకు నుండి కబురు చేశారు. విచారణ చేసి ఈ సమస్యను పరిష్కారం చేయాలని కోరారు. జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెంకు చెందిన వీరంకి సురేష్ ఆర్ & ఆర్ ప్యాకేజీలో నాపేరుకు బదులు వేరేవారికి నష్టపరిహారం ఇవ్వడం జరిగింది, విచారణ చేసి నాకు పరిహారం ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేటు సూపర్డెంట్లు, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ,కోనసీమ 5
మంగళవారం 14 ,అక్టోబర్ 2025

## నకిలీ మద్యాన్ని అరికట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలంటూ కొత్తపేటలో వైఎస్సార్సీపీ ఆందోళన

**నారా వారి సారా మాకొద్దు బాబోయ్ అంటూ నినాదాలు చేసిన కొత్తపేట నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు**

ప్రజాభూమి ప్రతినిధి -కొత్తపేట

కొత్తపేట - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యాన్ని ఒక కుటీర పరిశ్రమ లాగా తయారుచేసి ప్రజల ప్రాణాలను హరిస్తున్నటువంటి కూటమి ప్రభుత్వ విధివిధానాలను వ్యతిరేకిస్తూ మాజీ అమూడా చైర్మన్,అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి డేవిడ్ రాజు ఆధ్వర్యంలో కొత్తపేటలో ఉన్న ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు పాటి శివకుమార్ పాల్గొన్నారు. గొల్లపల్లి డేవిడ్ రాజు ఇంటి వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి ఎక్సైజ్ కార్యాలయం వద్దకు వెళ్లి ఎక్సైజ్ సిఐకి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎక్సైజ్ సిఐ కి రాష్ట్రంలో విచ్చలవిడిగా జరుగుతున్న నకిలీ మద్యం విక్రయాల గురించి అలాగే బెల్ట్ షాపుల గురించి ముఖ్య నాయకులు క్లుప్తంగా వివరించి వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తంటికొండ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా బదిరెడ్డి అచ్చన్న దొరను నియమిస్తూ ప్రభుత్వం జీవో విడుదల

**మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను కలిసిన చైర్మన్ అచ్చన్న దొర.**

ప్రజాభూమి ప్రతినిధి-గోకవరం



జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం తంటి కొండ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా నియమిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. సోమవారం జగ్గంపేట లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూను, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా అచ్చన్న దొర మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గారి సహకారంతో తంటికొండ దేవస్థానం పునర్నిర్మాణం చేస్తామని వచ్చే భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలక్కుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని ప్రతి శనివారం దేవస్థానం కొచ్చే భక్తులకు అన్న ప్రసాదం అందిస్తున్నామని కార్తీకమాసం నెల రోజులు ప్రతిరోజు అన్నదానం నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి సీతారామకృష్ణ, మలిరెడ్డి సిరి, గోకవరం టౌన్ టిడిపి అధ్యక్షులు పైలా శ్రీను, తంటికొండ దేవస్థానం బోర్డు సభ్యులుబొట్టారామకృష్ణ,చప్పిడి పెంటరాజు, చింతల నాగేశ్వరరావు పాల్గొన్నారు

### ఇర్రి పాకలో దేశం కోసం ధర్మం కోసం

## స్వయం సహాయక సంఘం (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాలు

ప్రజాభూమి ప్రతినిధి-జగ్గంపేట

రాష్ట్రీయ స్వయంసేవక సంఘం (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాలు జగ్గంపేట మండలం ఇర్రి పాకలో ఘనంగా జరిగాయి. నియోజవర్గ స్థాయిలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, భారతీయ ధర్మ పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, పాలచర్ల నాగేంద్ర చౌదరి ముఖ్య అతిథిగా హాజరై స్వయం సేవకులకు ఉత్సాహాన్ని నింపే దేశం కోసం ధర్మం కోసం ఆర్ఎస్ఎస్ అంటూ ఉత్తేజ భరిత మాటలతో ప్రసంగం చేశారు, నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ రానున్న రోజుల్లో జగ్గంపేట పరిసర ప్రాంతాల్లో స్వయం సేవకులను, కుల బేధం లేకుండా ఒకటే కులం హిందూ కులం అన్న భావంతో ప్రతి ఊరు నుంచి కూడా అధిక సంఖ్యలో దేశానికి ధర్మానికి సేవ చేసే వారిని తీసుకువచ్చి ఆర్ఎస్ఎస్ లో జాయిన్ చేస్తామని ఆర్ఎస్ఎస్ సేవలు ప్రతి పల్లెటూర్లు కూడా ఇంటింటికి ప్రచారం చేస్తామని తెలియజేశారు. ఆర్ఎస్ఎస్ దేశంలోనే అతిపెద్ద సంస్థని ఎంతోమంది మహనీయులు కుటుంబాలను కూడా వదులుకొని ఆర్ఎస్ఎస్ కి సేవలందించారని నాగేంద్ర చౌదరి కొనియాడారు, గల్లీ నుంచి ఢిల్లీ దాకా కూడా ఆర్ఎస్ఎస్ హిందూ మతాన్ని ప్రోత్సహిస్తూ హిందూ ధర్మాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్తూ గో సంరక్షణ, రైతులకు, విద్యార్థులకు, డాక్టర్లకు, వ్యాపారస్తులకు, బడుగు బలహీన వర్గాలకు, ఎన్నో అనుబంధ సంస్థల ద్వారా ఆర్ఎస్ఎస్ సేవలందిస్తుందని తెలియజేశారు. అయోధ్యలో రామ్ మందిర్ నిర్మాణానికి ఆర్ఎస్ఎస్ ఎంతో శ్రమించి విజయం సాధించారని అలాగే మన ఆంధ్రప్రదేశ్లో జరిగిన హైందవ శంఖారావం కార్యక్రమం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిందని మహా కుంభమేళా కొన్ని కోట్ల మంది ప్రజలు వస్తున్న సరే అక్కడ స్వయం సేవకులు ప్రత్యేక సేవలు అందించాలని విపత్తుల సమయంలో కూడా ఆర్ఎస్ఎస్ ఎన్నో సేవలు అందిస్తుందని తెలియజేశారు, ఎన్నో ఆధ్యాత్మిక హిందూ కార్యక్రమాలు చేస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఆర్ఎస్ఎస్ చాలా నిబద్ధంతో క్రమశిక్షణతో కూడిందని ఎంతోమంది దేశ నాయకులుగా, దేశాన్ని పరిపాలిస్తున్నారంటే వారందరూ కూడా ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన వారే అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో, ఏనుగు సుబ్రహ్మణ్యం, కోరుమిల్లి నాగేశ్వర రావు, నాగం శ్రీనివాస్, వి, రాఘవరావు, బండారు అనిల్ కుమార్, గంగ శివ నారాయణ, అధిక సంఖ్యలో ఆర్ఎస్ఎస్ సేవకులు పరిసర ప్రాంత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






## దళిత కుటుంబానికి అండగా... దేగల నాగేంద్ర ఫౌండేషన్

- **ఉచితంగా గృహం నిర్మించి లబ్ధిదారునికి అందజేసిన నాగేంద్ర.**
- **15 రోజుల్లోనే అన్ని సౌకర్యాలతో గృహ ప్రవేశం.**
- **నాజీవితంలో ఇలాంటి ఇల్లు కడతామనుకోలేదు.**
- **నాగేంద్ర దాతృత్వాని ఫిదా అవుతున్న ప్రజలు.**

ప్రజాభూమి ప్రతినిధి -కాజులూరు

జనసేన యువనేత, డిఎన్ఎఫ్ ఫౌండేషన్ అధినేత ,దేగల నాగేంద్ర ఆర్యావటంలో ఒక తాటాకిల్లు అగ్ని ప్రమాదానికి గురై సర్వం కోల్పోయిన ఆ కుటుంబానికి పక్కా గృహం ఉచితంగా నిర్మించి ఇస్తానన్న హామీ మేరకు ఆయన తల్లిదండ్రులు తిరుమలవేణి సత్యనారాయణలతో కలిసి అన్ని సౌకర్యాలతో పూర్తిచేసిన నూతన గృహప్రవేశం లబ్దిదారులకు అందజేశారు. ఈమేరకు కాజులూరు మండలం ఆర్యవటం గ్రామంలోఇటీవల ఎస్ సిపేటలో దళిత కుటుంబానికి చెందిన భవానీ దంపతు ఇల్లు అగ్నికి ఆహుతై సర్వం కోల్పోయి కట్టు బట్టలతో ఆకుటుంబ రోడ్డునపడ్డ విషయం పాఠకులకు విదితమే.దీంతో ఆ కుటుంబంలో భార్యాభర్తలతోపాటు ముగ్గురు చిన్నారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారడంతో నాగేంద్ర నెలరోజుల్లో ఇంటినిర్మాణం పూర్తిచేసి ఇస్తానన్న మాట ప్రకారం కేవలం 15 రోజుల్లోనే నిర్మాణం పూర్తి చేసి నాగేంద్ర తాను ఇచ్చిన మాటను పోషించుకున్నారు.దీంతో నూతన గృహానికి ప్లాస్టింగ్ చేయించడం తోపాటు ఆల్టెక్, టైల్స్,వంటి అధునాతన సౌకర్యాలతో పూర్తిచేసి భవాని దంపతులకు తన డిఎన్ఎఫ్ ఫౌండేషన్ ద్వారా అందజేశారు. అనంతరం నాగేంద్ర, ఆయన తల్లిదండ్రులను శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.దీంతో నాగేంద్ర ప్రజలకు చేస్తున్న సేవలను ఈసందర్భంగా పలువురు. కొనియాడంతోపాటు నియోజకవర్గంలో ప్రజలు ఫిదా అవతున్నారు.ఇప్పటికే నాగేంద్ర నియోజకవర్గంలో కష్టం అంటే నేనున్నానంటూ ముందుకు వచ్చి పలువురుకి తాను చేస్తున్న సహాయ సహకారాలు ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నాయనటంలో సందేహం లేదు.




**జీవితంలో ఇలాంటి ఇల్లు కడతామని అనుకోలేదు**

అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన తమ కుటుంబ పరిస్థితి తలచుకుంటూ భయంతో కుమిలి పోతున్న తాము జీవితంలో ఇలాంటి ఇల్లు కడతామని అనుకోలేదని గృహ లబ్దిదారులు భవాని అన్నారు. నాగేంద్ర నూతన గృహప్రవేశం చేసిన అనంతరం భవాని మీడియాతో మాట్లాడుతూ తాము ఇల్లుని కోల్పోయి అయోమయ పరిస్థితిలో ఉన్న సందర్భంలో నాగేంద్ర సేవా దృక్పథంతో ముందుకు వచ్చి తమకు పక్కా గృహం నిర్మిఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నాని ఈసందర్భంగా నాగేంద్ర, ఆయన తల్లిదండ్రులు తిరుమలవేణిసత్యనారాయణలకు రుణపడి ఉంటామని ఈ సందర్భంగా భావాని దంపతులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తోట కృష్ణ ,సందాల బాబి, రాగం పోలరాజు,సత్యనారాయణ, వనుం ఈశ్వర రావు, ఎం.సత్యవతి , డిఎన్ఎఫ్ ప్రతినిధులు స్థానిక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సేవా గుణంతో ముందుకు వెళ్లాలి:డాక్టర్ చప్పిడి



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

ప్రతీ ఒక్కరూ సేవగుణంతో ముందుకు వెళ్లాలని సేవను అలవాటుగా చేసుకోవాలని ఎదుటి వారికి సహాయపడటం లోని తృప్తి ఉంటుందని అప్పుడే భగవంతుడు కూడా హర్షిస్తాడని హెల్త్ అవేర్స్ సంస్థ అధ్యక్షులు అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ పాస్ట్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 106 గవర్నర్ పెంకే గోవిందరాజు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విచ్చేసి మాట్లాడుతూ ఒక క్లబ్ లో ఉన్న స్నేహితురాలు రజిని గౌరీ వివాహ సందర్భంగా ఆ సభ్యురాలికి మంచం పరుపు దిండ్లు బీరువా డ్రెస్సింగ్ టేబుల్ వగైరా సామాన్లను సారిగా వారికి అందించడం జరిగింది ఈ సందర్భంగా గోవిందరాజు మాట్లాడుతూ మన క్లబ్స్ చేసే సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కాకినాడలో ఉన్న క్లబ్స్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సభ్యులను కోరారు కార్యక్రమంలో అలయన్స్ సౌత్ ఇండియా మల్టిపుల్ కౌన్సిల్ కోశాధికారి వనం శ్రీనివాసరావు క్యాబినెట్ కార్యదర్శి పెంకే శివ ప్రసాద్ కాకరపల్లి శ్రీనివాసరావు మేము సైతం మీకోసం అధ్యక్షులు గణేష్ శెట్టి బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే వెంకటేష్ బాబు తదితరులు పాల్గొన్నారు

## హాసన్ బాధలో ఘనంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వ్యవస్థాపక దినోత్సవం

- **సంఘ్ వ్యవస్థాపకులు చిత్రపటాలకు నివాళులు.**
- **మొక్కలు నాటి,గ్రామస్తులతో భార్య ర్యాలీ.**

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం



రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో రామచంద్రపురం ఖండ సహ కార్యవాహ బి.వి.బి.ఎల్. నారాయణ నిర్వహణలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా విజయ దశమి ఉత్సవం,అదేవిధంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా సంఘ్ వ్యవస్థాపకుల చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఆయుధ పూజ చేసి,యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా చోడిశెట్టి వీరభద్రరావు, ముఖ్య వర్తగా పుల్లెల రామమూర్తి పాల్గొన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్థంగా దేశం కోసం సేవ చేస్తున్న గొప్ప సంస్థ ఆరెస్సెస్ అని పేర్కొన్నారు.ముఖ్య వర్త రామమూర్తి మాట్లాడుతూ ఆరెస్సెస్ దేశం కోసం 100 సంవత్సరములుగా చేస్తున్న అనేక సేవలు గురించి, ఆరెస్సెస్ చరిత్ర గురించి, ఆరెస్సెస్ లో సేవ చేయాల్సిన ఆవశ్యకత గురించి గ్రామస్థులకు వివరించారు.ఆత్మనిర్భర్ సంకల్ప్ అభియాన్ గురించి వివరిస్తూ గ్రామస్థులందరిచేత గ్రామ వీధులలో ర్యాలీ నిర్వహించి సర్పంచ్ వారిచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆరెస్సెస్ నాయకులు మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఖండ ప్రచార ప్రముక్ గుబ్బల మురళీ కృష్ణ, రామచంద్రపురం ఖండ కుటుంబ ప్రబోధన్ ప్రముక్ కోటి సత్య సూర్యనారాయణ,విద్యార్థులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.


## మాగంలో కొండముచ్చుల బెడదతో బంబేలెత్తుతున్న జనం

**ఫారెస్ట్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం**

ప్రజాభూమి ప్రతినిధి-అయినవిల్లి

మండలంలోని మాగం గ్రామంలో కొండముచ్చులు సంచరిస్తూ ప్రజలను బెదిరిస్తూ, గాయపరుస్తూ హడలెత్తిస్తోంది. రైతులు జనాలు కూలీలు రోజువారీ పనుల్లోకి వెళ్లాలంటే భయం భయంగా వెళుతున్నారు. కోతులు , కొండముచ్చులు పిల్లలు, పెద్దలు, వృద్ధుల పై దాడి చేస్తూ గాయపరుస్తున్నాయి. వీటి గాయాలకు గురైన ప్రజలు మూడు రోజులకు ఒక సారి టీకాలు తీసుకోవడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల చుట్టూ తిరుగుతూ నొప్పులు ,వాపులతో బాధపడుతున్నారు.

గ్రామాల్లో సాధారణ ప్రజలు కిరాణా సామాన్లు ఉప్పు, పప్పు కొనుక్కోవడానికి వెళ్లాలన్న కూడా భయపడుతూ వెళ్తున్నారు. అంతేకాకుండా వరి పంట మొక్కలను పొట్టలను కొరికి వేసి విధ్వంసం చేస్తుండడంతో రైతులు చాలా నష్టపోతున్నామని వాపోతున్నారు.రెండు సంవత్సరాలుగా మగం గ్రామంలో కొండముచ్చి హల్ చల్ చేస్తుందిని గ్రామస్థులు తెలిపారు.గేదెలు, మేకలు, పిల్లలు ,పెద్దవాళ్ళను కరుస్తున్న కూడా గ్రామానికి చెందిన అధికారులు గానీ, పాలకులు గానీ పట్టించుకోవటం లేదని గ్రామస్థులు తెలుపుతున్నారు.కొండముచ్చుల బెడదపై ఫారెస్ట్ అధికారులకు ఫిర్యాదు చేసినా నిమ్మకునీరెట్టినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.పంటలను రక్షించేందుకు ప్రయత్నం చేస్తున్న రైతుల పైన కొండముచ్చులు దాడులు చేస్తున్నాయి. గ్రామానికి చెందిన బి.సత్యనారాయణ (40)పై కొండముచ్చు విచక్షణారహితంగా దాడిచేసి తీవ్రంగా గాయపరిచింది.దీంతో సత్యనారాయణను



మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.చివరికి ఇండ్లల్లో చొరబడి అన్నం, కూరలు తింటున్నాయని అడ్డు బోయిన ఇంటి యజమానుల మీదపడి దాడులు చేస్తున్నాయని ఆ గ్రామస్థులు వాపోతున్నారు.ఇప్పటికే సుమారు 20 పైగా పశువులపై దాడిచేసి గాయపరిచిందని రైతులు చెబుతున్నారు.ఇప్పటికైనా కోతులు , కొండముచ్చుల విధ్వంసం, దాడుల నుంచి పంటలను, ప్రజలను కాపాడాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## జాతీయస్థాయి వుషూ పోటీలకు ఎంపికైన విద్యార్థి

ప్రజాభూమి ప్రతినిధి-ఆలమూరు



జాతీయస్థాయి వుషూ పోటీలకు మండలంలోని జొన్నాడ గ్రామానికి చెందిన విద్యార్థి ఎంపికై నట్లు మాస్టర్ కే సత్తిబాబు తెలిపారు. వివరాలు ప్రకారం ఇటీవల రాజమహేంద్రవరం ఎస్ కే వి టి కాలేజీలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ గవర్నమెంట్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి వుషూ పోటీలలో జొన్నాడ గ్రామానికి చెందిన క్రీ నాగ సంతోష్ పాల్గొని 60 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి,అత్యంత ప్రతిభ కనపరిచారన్నారు. గ్రామంలో పదో తరగతి చదువుతున్న నాగ సంతోష్ ఈనెల 28వ తేదీన శ్రీనగర్ జమ్మూ కాశ్మీర్లో జరగబోయే జాతీయస్థాయి వుషూ పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ మేరకు సోమ వారం గ్రామ టీడీపీ నాయకులు తాడి శ్రీనివాస్ రెడ్డి(బట్టి శ్రీను),గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబి) కలిసి గెలుపొందిన విద్యార్థిని ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి గత పది సంవత్సరాలనుంచి మార్షల్ ఆర్ట్స్ ద్వారా జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతులు తీసుకొస్తున్న మాస్టారుకు, విద్యార్థులకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పు డు ఉంటాయని, అలాగే చిన్నారులను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్స్పెక్టర్ సూర్య తేజ రెడ్డి, కోచ్ పి నాని బాబు పాల్గొని అభినందించారు.

## గ్రామ కంఠం భూములను కాపాడండి

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.



రేఖపల్లి గ్రామంలోని గ్రామ కంఠం భూములు, ప్రభుత్వ భూములను రేవేన్యూ అధికారులు కాపాడండి అని, స్తానిక తహసిల్దార్ సరస్వతి కి ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం, రేకపల్లి పీసా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చిక్కాల బాల కృష్ణ, సారా పాండు రాజు, వెటకాని సూరిబాబు రేకప ల్లి గ్రామపెద్దలు వెటకాని రాముడు, బేతి, సరయ్య, వీర్ల శ్రీనివాసరావు, గ్రామస్తులు ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం జిల్లా అధ్యక్షులు చిట్కాల బాలకృష్ణ రేకపల్లి పీసా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సారా పాండురాజు వేటకాని సూరిబాబు మాట్లాడుతూ 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి, గ్రామకంఠం భూముల్లో కట్టినటువంటి అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని, రేకపల్లి శ్రీ కోట మైసమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణం చుట్టూ ప్రక్కల వెనక భాగంలో ఉన్నటువంటి మహా వృక్షాలను జెసి బి మిషన్ తో తొలగించి, భూమిని చదును చేసి గ్రామకంఠ భూమిని మరియు ప్రభుత్వ భూములను ఈ మధ్యకాలంలో కొంతమంది గిరిజనేతరులు ఆక్రమించుకొని ఇంటి స్థలాలుగా విభజించి ఒక్కొక్క స్థలం లక్ష రూపాయలుకు అమ్ముకుంటూ ఆక్రమలకు పాల్పడుతున్నారని, అటువంటి వారిపై ఎల్ టి ఆర్ కేసులు నమోదు చేసి గ్రామ కంఠం భూములు ప్రభుత్వ భూములు కాపాడాలని కోరారు. అలానే రేకపల్లి గ్రామంలో గ్రామ కంఠం భూములు ప్రభుత్వ భూమిని గుర్తించి సర్వే చేసి ఇంటి స్థలాలు లేని నిరుపేద గిరిజనులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బేతి సారాయ్య, వెటకాని రాముడు, మాజీ సర్పంచ్ బేతి నాగేశ్వరావు, కొట్టి ముత్యాల రావు, వీర్ల శ్రీనివాసరావు, బేతి రాజు, బేతి నరసింహారావు, గంగుల నాగేశ్వరావు, వెటకాని బాలు, నూతి దినేష్, బేతి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ రెవెన్యూ సహాయకుల ధర్నా కార్యక్రమంపై తహసిల్దార్‌కు వినతిపత్రం

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యల పరిష్కారం కొరకు, రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అక్టోబర్ 13, 14 తారీఖులలో దీక్షలు, 15వ తారీఖున ధర్నా కార్యక్రమం విజయవాడ అలంకార్ సెంటర్ వద్ద చేపడతామని, తెలియచేస్తూ గ్రామ రెవెన్యూ సహాయకులు సోమవారం స్తానిక తహసిల్దార్ సరస్వతి కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ సహాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ వ్యవస్థలో సుమారు 19,359 వేల మంది గ్రామ రెవెన్యూ, 'సహాయకులుగా పనిచేస్తున్నామని, రెవెన్యూ శాఖలో సుదీర్ఘకాలం నుండి చాలా తక్కువ వేతనంతో పనిచేస్తున్నామనీ, రెవెన్యూ డిపార్టెమెంటులో దిగువ స్థాయిలో పనిచేస్తూ, ప్రజలతో నిత్య సంబంధాలు కలిగి ఉన్నామన్నారు. డిపార్ట్మెంటు ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. గ్రామంలో నివసిస్తూ, అనునిత్యం ప్రజా సమస్యలు పరిష్కరించడంలో మరియు ప్రజలకు అందుబాటులో ఉంటున్నాము, గ్రామ రెవెన్యూ సహాయ కులు పార్ట్ టైం ఉద్యోగులు అయినా రాత్రి పగలు తేడా లేకుండా పనిచేస్తున్నామన్నారు. 2018 లో నాడు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.6,500/-నుండి రూ.10,500/-లకు వేతనం పెంచారనీ, డి.ఏ. రూ.300/- రూపాయలు ఇచ్చారనీ, గత వై.సి.పి ప్రభుత్వం డి.పి.ని కూడా ఉపసంహరించి రికవరీ చేశారనీ అన్నారు. అందుకే గ్రామ రెవెన్యూ సహాయకుల న్యాయమైన సమస్యల సాధనకోసం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అక్టోబర్ 13, 14 తారీఖులలో దీక్షలు, 15వ తారీఖున ధర్నా కార్యక్రమం విజయవాడ అలంకార్ సెంటర్ వద్ద చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ప్రసాద్, గడ్డం రవిబాబు, ముయ్యన శ్రీను, పెద పెట్ల సీతారాములు, బుడుగుల పొట్టిట్టియ్య, చుంచు రవి, సాయమ్మ, గంగమ్మ, పోసి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, ధర్మవరం





ధర్మవరం పట్టణంలోని 9వ వార్డు లింగిశెట్టి పాలెంలో గల శ్రీ లింగేశ్వర దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పుట్టినరోజు వేడుకలను వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు రవి కుమార్ శర్మ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పేరుమీద ప్రత్యేక పూజలు చేశారు. వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్ మాట్లాడుతూ..అభివృద్ధి అంటే రాష్ట్రం మొత్తం ధర్మవరం వైపు చూసే విధంగా పాలన సాగిస్తూ గుడ్ మార్నింగ్ ధర్మవరం ప్రోగ్రాంతో నిత్యం ప్రజలతో మమేకం అయ్యి రోల్ మోడల్ గా నిలిచిన జన హృదయనేత మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అని అన్నారు. పట్టణం ప్రజలకు నీటి కొరత లేకుండా చేసిన నాయకుడు, బడుగు బలహీన వర్గాల కోసం, ముస్లిం మైనార్టీల కోసం, బీసీ సంఘాల కోసం కష్టపడినటువంటి వ్యక్తి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా పట్టణంలో నూతన ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ ను, ప్రజలు ప్రయాణం కొరకు ఇబ్బందులకు గురవుతున్నారని రోడ్లు వెడల్పులు చేశారు. నూతన కాయగూరల మార్కెట్, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్, పేద ప్రజలకు 12 వేలు ఇళ్ల స్థలాలను పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పుట్టినరోజు వైసిపి నాయకులు, కార్యకర్తలు, కేతిరెడ్డి అభిమానులు ఒక పండుగలా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్, సూరి, ఓం ప్రకాష్, గొట్లూరూ తిమ్మన్న, జ్యోతి మల్లికార్జున, వెంకటేష్, గొట్లూరూ రామాంజి, కుళ్లాయప్ప, చాపల దాము, రాజు, కాశప్ప, చుక్కలూరి రామకృష్ణ, రాము, కుమార్, తలారి గోవర్ధన్, రమణ తదితరులు పాల్గొన్నారు

## నేడు పుట్లూరు మండలంలో పర్యటించనున్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలంలోని కందికాపుల గ్రామంలో మంగళవారం సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పర్యటిస్తున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వారు తెలిపారు. మండల పరిధిలోని చింతకుంట, కంది కాపుల గ్రామాలలో జేసినాగిరెడ్డి త్రాగునీటి సరఫరా పథకం, సీసీ రోడ్లు, మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తో కలిసి పాల్గొంటారని అనంతరం మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహిస్తారని వారు తెలిపారు

## డీఎస్సీ 2025లో మున్సిపల్ పాఠశాలలకు తీరని అన్యాయం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ- 2025 మున్సిపల్ పాఠశాలలకు తీవ్ర నిరాశను మిగిల్చిందని మున్సిపల్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. పోస్టుల కేటాయింపులో మున్సిపల్ పాఠశాలలకు అన్యాయం జరిగిందని సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, పురపాలక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండడం వల్ల అధిక సంఖ్యలో మోడల్ ప్రైమరీ పాఠశాలలుగాను, ఉన్నత పాఠశాలలుగాను ఉన్నతీకరించబడ్డాయని తెలిపారు. ఉన్నతికరించబడిన పాఠశాలలో సబ్జెక్ట్ టీచర్ల కొరత తీవ్రంగా వేధిస్తోందని పేర్కొన్నారు. డీఎస్సీలో నూతన ఉపాధ్యాయులు వస్తారని ఎంతో ఆశగా ఎదురు చూసినప్పటికీ చివరికి ఆశ ఎండమావిగానే మిగిలిందన్నారు. కేవలం హిందూపురం పురపాలక సంఘంలో ఉర్దూ విభాగంలో ముగ్గురు ఎస్జీటీలు, తెలుగు విభాగంలో ఐదు మంది ఎస్జీటీలు మాత్రమే నియమించబడ్డారని, మిగిలిన ఉన్నత పాఠశాలలకు ఒక్క పోస్టు కూడా రాకపోవడం ఆందోళన కలిగించిందని వాపోయారు. అదేవిధంగా ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో సబ్జెక్ట్ టీచర్ల నియామకానికి సాధ్యమైనంత త్వరలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి పాఠశాలల్లో విద్యార్థుల భవిష్యత్తుకు దోహదం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీ ఫెడరేషన్ హిందూపురం శాఖ అధ్యక్షులు మహమ్మద్ అన్సర్, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్, బాలకృష్ణ, శివ గంగిరెడ్డి, జిల్లా కార్యదర్శి జనార్దన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చొరవ తీసుకుని ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్ల కొరత తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా నూతనంగా నియమితుల ఉపాధ్యాయులను ఎంటిఎఫ్ ఆధ్వర్యంలో అభినందించి స్వాగతం పలికారు.

## ఇసుక ట్రాక్టర్స్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి... సిపిఐ ముసుగు మధు



ప్రజాభూమి,ధర్మవరం

ధర్మవరం నియోజకవర్గంలోని ఇసుక ట్రాక్టర్స్ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముసుగ మధు మాట్లాడుతూ.. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీనగర్, ఎన్టీఆర్ సర్కిల్, కళాజ్యోతి సర్కిల్, కాలేజ్ సర్కిల్, ఆర్డీవో కార్యాలయం వరకు ఇసుక ట్రాక్టర్ల కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించామన్నారు. గతంలో ఇసుక మట్టిని ప్రభుత్వమే అందించడంతో కార్మికులు ఉపాధి కోల్పోవడం జరిగింది. ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం ఉచిత ఇసుక ఇవ్వడం జరిగింది. తద్వారా సొంత ఇంటి నిర్మాణం, గుడి నిర్మాణాలకు



ఇసుకను తీసుకొస్తుంటే ట్రాక్టర్లను సీజ్ చేస్తున్నారు. ఈ ప్రాంతం నుండి టిప్పర్ల ద్వారా ఇతర ప్రాంతాల్లో తరలిస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలని, మేమంతా ఇదే ప్రాంతంలో ఉన్నటువంటి భవన నిర్మాణాలకు, వారితో పాటు భవనకార్మికులకు కూడా ఉపాధినిస్తున్నామన్నారు. కావున ట్రాక్టర్స్ కార్మికుల సమస్యల ను పరిష్కరించాలని తెలిపారు. అనంతరం ట్రాక్టర్స్ కార్మికుల సమస్యల గురించి ఆర్డిఓ మహేష్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, వెంకటనారాయణ, వెంకటస్వామి, ఆదినారాయణ, మహిళా సమాఖ్య లీడర్స్ లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ, ట్రాక్టర్ కార్మికులు రవికుమార్ రెడ్డి, చంద్రమౌళి, మహేష్,లోకేష్, నాగభూషణ నిఖిల్, తేజ, కొండప్ప తదితరులు పాల్గొన్నారు.

# చెప్పిన హామీలే కాదు.. చెప్పనవి కూడా అమలు చేస్తున్నాం

- సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
- నగర పాలక సంస్థ, కార్మిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలో బైక్ ర్యాలీ
- జీఎస్టీ తగ్గింపునకు మొదట మద్దతు పలికింది ముఖ్యమంత్రి చంద్రబాబేనన్న ఎమ్మెల్యే

ప్రజాభూమి, అనంతపురము






"ఎన్నికల ముందు చెప్పిన హామీలే కాకుండా... చెప్పనివి కూడా అమలు చేస్తున్న ప్రభుత్వం ఇది" అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా సోమవారం అనంతపురం నగరంలో భారీ ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. నగరంలోని ఎస్.ఎస్.బి.ఎన్. కళాశాల నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ సప్తగిరి సర్కిల్, టవర్ క్లాక్, జిల్లా పరిషత్ వరకు ప్రధాన వీధుల మీదుగా సాగగా, ర్యాలీని ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, నగర పాలక సంస్థ, కార్మిక శాఖ అధికారులు బైక్ నడిపారు. ఈ ర్యాలీలో అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ, ఎన్నికల ముందు తాము జీఎస్టీ తగ్గిస్తామని ఎక్కడా హామీ ఇవ్వలేదని గుర్తు చేశారు. అయినప్పటికీ పేద, మధ్య తరగతి వర్గాలకు మేలు చేయాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి మోదీ ఈ నిర్ణయం తీసుకున్న తర్వాత మొట్టమొదట మద్దతు పలికింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనని అన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై 8 వేల కోట్ల రూపాయల భారం పడిందన్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల కోసం ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు జీఎస్టీ తగ్గింపు వల్ల మేలు జరుగుతోందన్నారు. ముఖ్యంగా గతంలో ఉన్న నాలుగు స్లాబ్ లను రెండు స్లాబులుగా మార్చారన్నారు. కేవలం 5, 18 స్లాబులు మాత్రమే ఉన్నాయన్నారు. దీని వలన ఇప్పటికే ఎలక్ట్రానిక్ వస్తువులు, కార్లు, వ్యవసాయ రంగ పరికరాలు భారీగా ధరలు తగ్గాయన్నారు. వైద్యరంగంలో ఇన్సూరెన్స్ పూర్తిగా జీఎస్టీ నుంచి మినహాయించారని.. మందుల ధరలు కూడా తగ్గాయన్నారు. ఇది ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం అని రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు ఇలాంటివి చూస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ డిసి లక్ష్మీ నరసయ్య, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డిప్యూటీ కమిషనర్ పావని, ఏసీఎల్ లావణ్య, లేబర్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీకాంత్ నాయక్, లేబర్, చాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ సెక్రెటరీ రంగారెడ్డి, నగరపాలక సంస్థ అధికారులు, ఉద్యోగులు, గిగ్ వర్కర్స్, అమెజాన్, ఫ్లిప్కార్ట్, రాపిడో, జొమోటో, సిప్లాన్, తదితర కంపెనీల సిబ్బంది, వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మా స్కూలుకు టీచర్లు వచ్చారోచ్..

- ఏడేళ్ల తర్వాత ప్రభుత్వ పాఠశాలలకు కొత్త ఉపాధ్యాయులు
- ఉపాధ్యాయుల జాయినింగ్ సందర్భంగా పలు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- నూతన ఉపాధ్యాయులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన ఎమ్మెల్యే
- విధి నిర్వహణలో బాధ్యతగా ఉండాలని సూచించిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- వైసిపి ప్రభుత్వం ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ కూడా లేదన్న ఎమ్మెల్యే

ప్రజాభూమి అనంతపురము ప్రతినిధి




మా పాఠశాలకు కొత్త ఉపాధ్యాయులు వచ్చారంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయ బృందం సంబరపడిపోతున్నారు. మెగా డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన నూతన ఉపాధ్యాయులు సోమవారం పాఠశాలలకు తొలిసారిగా వచ్చారు. ఈ సందర్భంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అనంతపురం నగరంలోని పలు పలు పాఠశాలలను సందర్శించి నూతన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో ఏడేళ్ల తర్వాత ప్రభుత్వ పాఠశాలలకు కొత్త ఉపాధ్యాయులు వచ్చారని ఎమ్మెల్యే అన్నారు. నగరంలోని పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాల, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఉన్నత పాఠశాలలకు ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగా వెళ్లారు. వారిని పలకరిస్తూ ఆల్ ది బెస్ట్ చెప్పారు. నూతన ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. నూతన యువ ఉపాధ్యాయులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సత్కరించారు. రాష్ట్రంలో 2018 తర్వాత ఇప్పటివరకు ఒక్క డీఎస్సీ కూడా రాలేదన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో 2019 లోనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి.. మాట తప్పారన్నారు. ఆ తర్వాత కూటమి ప్రభుత్వ అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీ పైన పెట్టారన్నారు. కేవలం ఐదు నెలల్లోని ప్రక్రియను పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు మాత్రమే దక్కుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 16,347 మంది కొత్త పాఠశాలలకు వెళ్లారన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 57 మంది కొత్త ఉపాధ్యాయులు వచ్చారన్నారు. ప్రస్తుతం వారిలో చాలా ఆనందం కనిపిస్తోందని, రానున్న రోజుల్లో మరిన్ని డీఎస్సీలు ఉంటాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 10 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడింది తీసుకొచ్చారని.. 10 లక్షల ఉద్యోగాలు కూడ వస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తోందన్నారు. కార్యక్రమంలో అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, ఎంఈఓ వెంకటస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కసాపురం దేవస్థానాన్ని మా హయాంలో కనీ విని ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తాం..!

- గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:



గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలసిన శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానాన్ని తమ హయాంలో గతంలో కనీ వినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తామని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం స్పష్టం చేశారు. ఈ మేరకు ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించి కసాపురం గ్రామ ప్రజలు, పెద్దలతో సోమవారం ఆలయ ప్రాకారం లోపల స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆలయ డిప్యూటీ కమిషనర్, ఈఓ మేడిరాజు విజయరాజుతో కలిసి సమావేశం నిర్వహించారు. కసాపురం గ్రామంలో వెలసిన శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రధాన రాజగోపురం మినహా ఇతర నాలుగు గోపురాలు నిర్మించి దాదాపు 20 సంవత్సరాలు పైగా కావస్తోంది. వీటిపై నేటికీ కలశ ప్రతిష్ట చేయని విషయం అందరికీ తెలిసిందే. ఆలయ డిప్యూటీ కమిషనర్, ఈఓగా మేడిపల్లి విజయరాజు బాధ్యతలు చేపట్టినప్పటినుండి ఆలయ అభివృద్ధి దృష్ట్యా కసాపురం గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం శ్రీశ్రీశ్రీ జగద్గురు చిన్న జీయర్ స్వామి వారిని సంప్రదించి ఆయన సూచనల మేరకు దాతల సహకారంతో ఈ నెల 29, 30,31 తేదీల్లో కన్నుల పండువుగా కలశ ప్రతిష్ట కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించి ఇందులో భాగంగా సోమవారం స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, ప్రజలతో సమావేశం నిర్వహించారు. అంతకుముందు ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అనంతరం గ్రామ ప్రజలు, పెద్దలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన సుప్రసిద్ధ ఆంజనేయ స్వామి దేవస్థానాలలో కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం ప్రప్రథమంగా నిలుస్తుందన్నారు. ఈ ఆలయాన్ని దర్శించుకునేందుకు ఒక్క ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుండి కూడా వేలాదిగా శ్రావణమాసం, కార్తీక మాసాల్లోనే కాకుండా విడిదినాల్లో కూడా భక్తులు దర్శించుకునేందుకు వస్తుంటారన్నారు. ఇదివరకు ఉన్న ఆలయ రూపురేఖలను పూర్తిగా మార్చివేసి కని విని ఎరుగని రీతిలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ఆలయం ముందున్న షాపులను తొలగిస్తామని చెప్పినప్పుడు గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరిస్తున్నారని కొనియాడారు. అలాగే ఆలయంలో మాడవీధులను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈనెల 29, 30, 31 తేదీల్లో అంగరంగ వైభవంగా కలశ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. మూడు రోజులపాటు జరిగే ఈ కలశ ప్రతిష్ట కార్యక్రమంలో కసాపురం గ్రామ ప్రజలు, ప్రతి కుటుంబం నుండి వారి బంధుమిత్రుల కలయికతో ఒక పండుగ వాతావరణంలో జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు, గుంతకల్లు టిడిపి ఇంచార్జి గుమ్మనూరు నారాయణస్వామి, ఆలయ అనువంశిక ధర్మకర్త సుగుణమ్మ, గుంతకల్లు టిడిపి పట్టణ మాజీ కన్వీనర్ బండారు ఆనంద్, సింగిల్ విండో అధ్యక్షుడు తలారి మస్తానప్ప, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్,ఆలయ ఏఈఓ ఓంకారేశ్వరుడు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్ట్ లో పాంచజన్య చిన్నారి ప్రతిభ

-అభినందించిన యాజమాన్యం

ప్రజాభూమి, హిందూపురం టౌన్




హిందూపురం పట్టణంలోని పాంచజ న్య పాఠశాలలో యూకేజీ చదువుతున్న చిన్నారి ఎన్.ఆర్. నిషిత టాలెంట్ టెస్ట్ లు ఉత్తమ ప్రతిభ కనబరిచింది. జాన్స న్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ చిన్నారి నిషిత అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ ఎంసిఆర్ ఇన్స్టిట్యూట్లో జరిగిన టాలెంట్ టెస్టులో పద్య పోటీల్లో నిషిత రాణించి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతులమీదుగా ప్రశంసా పత్రం, షీల్డ్ పొందినట్లు పాఠశాల అధ్యక్షులు బాధ్యతలు శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు సోమవారం చిన్నారిని శ్రీనివాసులుతో పాటు ప్రధానోపాధ్యాయులు గాయత్రి తదితరులు అభినందించారు.

## గుంతకల్లు న్యాయవాదులతో సమావేశమైన బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ వైస్ చైర్మన్ రామిరెడ్డి

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:



గుంతకల్లు బార్ అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ వైస్ చైర్మన్ ఏ.రామిరెడ్డి స్థానిక న్యాయవాదులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయనను బార్ అసోసియేషన్ అధ్యక్షులు జయరాం, సభ్యులు సాదరంగా ఆహ్వానించారు. అనంతరం న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు, స్టేట్ బార్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాలు న్యాయవాదులకు వివరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృష్ణారెడ్డి, భాస్కర్ గౌడ్, రజాక్ వలి,చెన్నకేశవులు యునిస్ అహ్మద్,ఆర్.బడే సాబ్, గోపాల్ కృష్ణ,ప్రతాప్ నాయుడు, జిపి తిమ్మారెడ్డి, చంద్రశేఖర్, తదితర న్యాయవాదులు ఆలూరు రామి రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బార అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

మంగళవారం 14, అక్టోబర్ 2025

# "నకిలీ మద్యం - ప్రజల ప్రాణాలను పణంగా పెట్టిన కూటమి ప్రభుత్వం!"

## - వైఎస్సార్సీపీ నేత డి.వి. శశికాంత్ రెడ్డి ఆగ్రహం



ప్రజా భూమి తొండూరు:

ప్రజల ప్రాణాల కోసం వైఎస్సార్సీపీ ఉద్యమం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యం విక్రయాలు అతి వేగంగా పెరిగిపోతున్నాయని వైఎస్సార్సీపీ కడప జిల్లా ఉపాధ్యక్షులు డి.వి. శశికాంత్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన నేతృత్వంలో పులివెందుల పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం ఎదుట పార్టీ కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. శశికాంత్ రెడ్డి మాట్లాడుతూ "ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి కూటమి ప్రభుత్వం నాయకులు అక్రమ మద్యం వ్యాపారం చేస్తూ కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు," అని ఆరోపించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రతి నియోజకవర్గంలో ఎక్సైజ్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించి, సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు.

**స్వతంత్ర సిబిఐ విచారణకు డిమాండ్**

నకిలీ మద్యం విక్రయాలపై ప్రభుత్వం తక్షణం స్పందించి స్వచ్ఛందంగా సిబిఐ విచారణ కోరాలని ఆయన డిమాండ్ చేశారు. ఎక్సైజ్ శాఖ కూడా "మొద్దు నిద్ర" విడిచి ప్రజల భద్రత కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. పల్లెలు, పట్టణాలు తేడా లేకుండా ప్రతి వీధిల బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి నకిలీ మద్యం విక్రయించడం వల్ల నిరపరాధ ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**నకిలీ మద్యం మరణాలపై ఆగ్రహం**

పత్తికొండ నియోజకవర్గం మద్ది కేర మండలం యదవలి గ్రామానికి చెందిన పెద్దన్న అనే వ్యక్తి, అనంతపురం జిల్లా గుంతకల్ పట్టణంలోని టిడిపి నాయకుడు బార్‌లో తాగిన నకిలీ మద్యం వల్ల మరణించిన ఘటనపై ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. టిడిపి నాయకులు నకిలీ మద్యం తయారీని ఒక పరిశ్రమలా మార్చారని, చిత్తూరు జిల్లా ములకలచెరువు, విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నం వద్ద దొరికిన భారీ నకిలీ మద్యం డంపులు దీనికి ప్రత్యక్ష ఉదాహరణ అని తెలిపారు. "పవన్ కళ్యాణ్, నారా లోకేష్ నకిలీ మద్యం అంశంపై మౌనం పాటించడం దారుణం," అని ఆయన అన్నారు. "జగనన్న ప్రభుత్వంలో నకిలీ మద్యం పై ఉక్కు పాదం మోపి ప్రజల ప్రాణాలను కాపాడిన ఘనత మా వైఎస్సార్సీపీదే," అని గర్వంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్సీపీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, మండల కన్వీనర్లు, మహిళా నాయకులు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు మరియు పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# పులివెందుల మార్కెట్లో ఈ -నామ్ విధానాన్ని అమలు చేస్తాం

## ఈ-నామ్ పద్ధతి వల్ల రైతులకు మంచి ధరలు వస్తాయి - పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మార్కెట్లో ఈ నామ్ పద్ధతి అమలు చేస్తామని మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ అన్నారు. సోమవారం మార్కెట్ యార్డు లోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నామ్ పద్ధతి వలన రైతులకు ఎంతో మేలు జరుగుతుం దని ఆయన అన్నారు. దేశంలో ఉన్న మార్కెట్లో ఏ ధరలు వస్తాయో వాటి వివరాలు రైతులకు డిస్ప్లే పైఏ రోజుకు ఆ రోజు వేసి చూపించడం జరుగుతుం దన్నారు. దేశంలో ఏ మార్కెట్లో ఉన్న వ్యక్తి అయినా పులివెందుల మార్కెట్లో కాయలు ఈ నామ్ పద్ధతి ద్వారా కొనవచ్చు అన్నారు. ఈ-నామ్ పద్ధతిపై రైతులకు అపోహగా ఉంది అది రైతులకు మంచి చేసేది తప్ప చెడు చేసేది కాదన్నారు. ఈనామ్ విధానం అమలు చేస్తే రైతులకు అధిక ధరలు వచ్చే అవకాశం ఉంటుంది అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర అందించడానికి ఈ నామ్ విధానాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు మద్దతు ధర అందించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు కృషి చేస్తున్నాడు అన్నారు. పులివెందుల మార్కెట్లో చీని రైతులు మద్దతు ధర కోసం బీటెక్ రవి ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ కృషి చేస్తుంది అన్నారు. పులివెందుల మార్కెట్ కు చీని కాయలు తీసుకొచ్చే ప్రతి రైతుకు భరోసానిస్తాం అన్నారు. కొంతమంది అపోహలు కల్పిస్తున్నారని వాటిని రైతులు నమ్మవద్దని ఆయన తెలిపారు. వేలంపాట వలన దళారులు కుమ్మక్క అయ్యే అవకాశం ఉందని ఈ నామ్ పద్ధతి ద్వారా కుమ్మక్కు అయ్యే అవకాశం లేదన్నారు. రైతులు తెచ్చిన చీనీ కాయ లను డిస్ప్లే ద్వారా వ్యాపారస్తులు చూసి ఈ నామ్ పద్ధతిలో రేటు ఫిక్స్ చేయడం జరుగుతుందన్నారు. ఎక్కడో ఉన్న వ్యాపారస్తుడు చీనీ కాయలు డిస్ప్లేలో చూసి కాయలు ఫస్ట్ క్వాలిటీ అయితే దానికి తగ్గ ధరను అప్పుడే నిర్ణయించడం జరుగుతుందన్నారు. ఈ నామ్ పద్ధతి ముద్దు దళారులు వద్దు అనే విధంగా రైతులు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నేతల కనుసన్నల్లో నే అక్రమ మద్యం తయారు

- ప్రజల ప్రాణాలను తీస్తున్న నకిలీ మద్యాన్ని అరికట్టాలి
- నకిలీ మద్యంపై పవన్ కళ్యాణ్ నారా లోకేష్ నోరు మెదపకపోవడం దారుణం
- నకిలీ మద్యం కుంభకోణంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పులివెందులలో భారీ నిరసన ర్యాలీ
- సీఐ చెన్నారెడ్డికి వినతి పత్రాన్ని అందించిన వైకాపా నాయకులు



ప్రజాభూమి, పులివెందుల

అన్నమయ్య జిల్లాలో వెలుగులోకి వచ్చిన నకిలీ మద్యం తయారీ కుంభకోణంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారంపులివెందుల పట్ట ణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలోని పాత ఎమ్మెల్యే కార్యాలయం నుండి పాత ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీని కొనసాగింపజేసి పగలగొట్టిన బస్టాండ్ వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహాని కి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజా ప్రతినిధులు పూలమాలవేసి నివాళులర్పించారు. అక్కడ నుండి అంబకపల్లి రోడ్డు లోని మినీ సెక్రటేరియట్ లో ఉన్న ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో సిఐ చెన్నారెడ్డికి వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు డివి. శశికాంత్ రెడ్డి, చంద్ర ఓబుల రెడ్డి, మాజీ చైర్మన్ చిన్నప్ప, శ్రీకాంత్ రెడ్డి, సైదాపురం సురేష్ రెడ్డి, సాంబశివారెడ్డి, అంబకపల్లె బాబు రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ, బిదనంచర్ల బ్రహ్మం రెడ్డి, మాజీ చైర్మన్ రసూల్, మాజీ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ సి డి ఎస్ అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి నాయకుల కనుసన్నల్లోనే అక్రమ మద్యం తయారవుతుందని,నకిలీ మద్యం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రజల ఆరోగ్యాలనుపణంగా పెట్టి డబ్బులు సంపాదించే ఈ వ్యవస్థను ప్రభుత్వం అరికట్టడంలో పూర్తిగా విఫలమైంది అన్నారు. పరిశ్రమలు తెస్తామన్నారు కానీ ఇప్పుడు ఈ కల్తీ మద్యం తయారీ కేంద్రాలే కూటమి ప్రభుత్వంలో కుటీర పరిశ్రమలుగా మారాయి అన్నారు. ఇంత భారీ కుంభకోణం జరుగుతుంటే ప్రభుత్వానికి తెలియకపోవడం అసాధ్యం, దీని వెనక అంతా టిడిపి నాయకులు ఉన్నారన్నారు. ఇంత జరుగు తున్నా ప్రభుత్వం మౌనంగా ఉండడం అంటే ఈ అక్రమాలలో కూటమి ప్రభుత్వానికీ భాగస్వామ్యం ఉందని ప్రజలు నమ్ముతున్నారు అన్నారు. ఈ కుంభకోణంపై సీబీఐ దర్యాప్తు జరిపి నిజాలను వెలుగులోకి తేవాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామ న్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుకుంటే వైకాపా పార్టీ చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో, పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ 40 మందికి 19,24,559 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారంఅందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య చికిత్స ల అత్యవసరాల కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం వల్ల లబ్ధిదారుల కుటుంబాలకు కొంత ఊరట లభిస్తుందన్నారు. ప్రజల కష్టసుఖాల ను అర్థం చేసుకుని ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ సహాయం అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కు లబ్ధిదారులు హృదయపూర్వ క కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పులివెందుల ప్రజల సమస్యలను నిరంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సహాయం అందేలా కృషి చేస్తున్న పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి కి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుంగభద్ర హైలెవెల్ కెనాల్ పనులు వేగవంతం చేయాలి



ప్రజాభూమి, పులివెందుల

తుంగభద్ర హైలెవెల్ కెనాల్ ఆధునికీకరణ పనుల పురోగతిని వేగవంతం చేయాలని తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి అమరావతిలో ని జలసౌధలో జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ బి. శ్యామ్ ప్రసాద్ కలిసి పులివెందుల నియోజకవర్గ రైతులు ఎదుర్కొంటు న్న సాగునీటి సమస్యలపై ఆయన దృష్టికి తీసుకె ళ్లారు. అలాగే హెచ్ ఎల్ సి కాలువ,తుంగభద్ర హైలెవెల్ కెనాల్ ఆధునికీకరణ పనుల పురోగతిని వేగవంతం చేయాలని, దీని ద్వారా కాలువ చివరి భూములకు కూడా సక్రమంగా నీరు అందించే అవకాశం ఉంటుందని విజ్ఞప్తి చేశారు. పులివెందుల పరిధిలోని ఆయకట్టుకు అవసరమైన నీటి కేటా యింపులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవా లని కోరారు. కాలువ నిర్వహణలో తలెత్తుతున్న లోపాలు,తద్వారా నీరు వృథా అవుతున్న అంశాల ను ఈఎన్సీ దృష్టికి తీసుకువచ్చారు. ?పులివెందుల నియోజకవర్గ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, అసంపూర్తిగా ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని మారెడ్డి జోగిరెడ్డి ఈఎన్సీని కోరారు. ఇందుకు స్పందించిన శ్యామ్ ప్రసాద్ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# విచ్చలవిడిగా ఎరువుల దుకాణాలలో ప్రభుత్వ నిషేధిత గ్లైసిల్ అమ్మకాలు

## -చోద్యం చూస్తున్న అధికారులు




ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని ఎరువుల దుకాణాలలో విచ్చలవి డిగా ప్రభుత్వాన్ని నిషేధిత గ్లైసిల్ క్రిమి సంహారకమందును విచ్చలవిడిగా దుకాణదారులు అమ్ముతున్నారు. దుకాణదారులు అమ్ముతున్నార ని వ్యవసాయ అధికారులకు తెలిసినా కానీ చోద్యం చూస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఇదొక కలుపు నివారణ మందు గ్లైసిల్ అన్ని మందుల లాంటిది కాదిది భస్మాసుర హస్తం కలుపు మొక్కలే కాదు ఇది పడినచోట పచ్చ గడ్డి మాడి మసి అయిపోవాల్సిందే. కలుపు తో పాటు మానవాళికి మేలు చేసే క్రిమికీటకాదులు కూడా కనిపించకుండా పోతాయి. పిచికారి చేసే వాళ్లకు కూడా ఈ గ్లైసిల్ తీవ్ర నష్టం కలిగిస్తుంది. అనారోగ్యా ల పాలు చేస్తుంది. వాస్తవానికి ఇది ప్రభుత్వ నిషేధిత పురుగుమందుల జాబితాలో ఉంది. అయినా సరే పులివెందులలో విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నట్లు రైతులు చెప్పుతున్నా రు. సంబంధిత అధికారులు మాత్రం చూసి చూడన ట్లు వివరిస్తున్నారని పలువురు మండిపడుతున్నా రు. గ్లైసిల్ నిషేధిత పిచికారి మందు కాబట్టి ఎరువుల దుకాణ యాజమానులు రైతుల దగ్గర నుంచి డబ్బులు అధికంగా వసూలు చేసి విచ్చల విడిగా విక్రయాలు చేసి దండుకుంటున్నారు. ఈ గ్లైసిల్ మందును ప్రభుత్వము నిషేధించినప్పటికీ ఎరువుల దుకాణం వారు కర్ణాటక నుండి తెప్పించి ఇక్కడ ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని రైతన్నలంటున్నారు. ప్రాణాలను హరింపజేసే ఈ గ్లేసిల్ మందును అమ్మే ఎరువుల దుకాణాలను అధికారులు సీజ్ చేయాలని రైతులు కోరుతున్నారు.

## ప్రైవేటు ఆసుపత్రిలో నిలిచిన వైద్య సేవలు పునరుద్ధించాలి

### -మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న ఆరోగ్యశ్రీ సేవలను జిల్లాలోని నెట్వర్క్ ఆసుపత్రులు నిలిపివేశాయి. వాటిని వెంటనే పునరుద్వించాలని మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. జిల్లాలో 42 ప్రైవేటు వైద్యశాలలో సేవలందిస్తుండగా వాటిలో 30 ఆసుపత్రుల్లో నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాల, పొద్దుటూరులోని జిల్లా వైద్యశాల ఇతర ప్రభుత్వ వైద్యశాలలో యధావిధిగా కొనసాగుతున్నాయి. ప్రైవేటు వైద్యశాలలో వివిధ ఆరోగ్య కారణాలతో ఆసుపత్రిలో చేరిన రోగులకు అప్రూవల్ వస్తే చికిత్స అందిస్తున్నారు. కొత్త రోగులకు ఓపి ఇవ్వడం లేదున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ హాస్పిటల్లో సేవలు నిలిచాయని అందులో భాగంగా జిల్లాలోని 30 వైద్యశాలలో ఆపేసారని చెప్పారు అత్యవసర కేసులను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి తరలించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వెంటనే కూటమి ప్రభుత్వం స్పందించి వైద్య సేవలను పునరుద్ధించాలని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి కోరారు.

## 3 దశబ్దాలుగా పూజలు అందుకోని శివాలయం ఒక పిలుపుతో పునర్ వైభవం



ప్రజాభూమి పోరుమామిళ్ల :

కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణం బలిజ కోట వీధిలో దాదాపు 8వ శతాబ్దపు ప్రసిద్ధిగాంచిన పడమర ముఖం కలిగిన శివాలయం 30 సంవత్సరాలుగా నిరాధారంగా పూజలు అందుకోకుండా దీనా వ్యవస్థలో ఉంది. శివాలయ ప్రాంగణం చుట్టూ చెట్లతో జంతువులు మూత్రంతో శిథిలావస్థకు చేరుతుంది . గత 5 రోజుల క్రితం గుడి యొక్క పరిస్థితి చూసి తటుకోలేక పోరుమామిళ్ల సోషల్ మీడియా పేజీలో వీడియోనీ అప్‌లోడ్ చేయడం జరిగింది .ఆ వీడియో యు.ఆర్.ఎ. ఫోటో లైఫ్ యుగంధర్ వరకు చేరడంతో సమాచారాన్ని సేకరించి ఒక వీడియో ద్వారా పిలుపునివ్వడం జరిగింది దానికి స్పందించిన ప్రజలు పోరుమామిళ్ల గ్రామస్థులు చుట్టుపక్కల ప్రాంతాల వారు . చిన్నపిల్లల నుంచి స్త్రీ పురుషుల, పోరుమామిళ్ల ప్రజల సహకారంతో పురాతన ఆలయానికి పునర్ వైభవం తీసుకురావడం జరిగింది. మన పోరుమామిళ్ల యువత బృందం . పోరుమామిళ్ల సర్పంచ్ మరియు విశ్వహిందూ పరిషత్తు ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ బృందం అందరూ కలుసుకొని ఈ గుడిని పునర్ వైభవం తెచ్చినందుకు పేరుపేరునా గ్రామ ప్రజలు ధన్యవాదాలు చెబుతున్నారు.



## తెలుగు యువత ఉపాధ్యక్షుడిగా గంగధర్ రెడ్డి



ప్రజాభూమి,వేంపల్లె

తెలుగు యువత వేంపల్లె మండల ఉపాధ్యక్షుడిగా గంగాధర్ రెడ్డికి టిడిపి అధిష్టానం ఎంపిక చేసింది. టిడిపి పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఇటివల ఆయా విభాగాల్లో మండల కమిటీని నియమించడం జరిగింది. ఈ నేపథ్యంలో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటు గుర్తింపు తెచ్చుకున్న స్థానిక బిడాల మిట్ట కు చెందిన గంగధర్ రెడ్డిని తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడిగా నియమించడం జరిగింది. పార్టీకి పని చేసిన యువతకు గుర్తించి పార్టీ పదవులు ఇవ్వడం సంతోషంగా ఉందని గంగధర్ రెడ్డి తెలిపారు. పదవికి వన్నె తెవడంతో పాటు పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేస్తామని చెప్పారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డి,టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామముని రెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా యాసిన్



ప్రజాభూమి, వేంపల్లె

తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ వేంపల్లె మండల అధ్యక్షుడుగా ఎస్.యాసిన్ ను టిడిపి అధిష్టానం ఏకగ్రీవంగా నియమించింది. స్థానిక ఇమామ్ నగర్ కు చెందిన యాసిన్ గత ఎన్నికల్లో టిడిపి పార్టీ కోసం కష్టపడి చురుకుగా పని చేయడంతో పాటు టిడిపి పార్టీ కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ఇటీవల తెలుగుదేశం పార్టీ కమిటీ నియామకం చేపట్టింది. ఈ నేపథ్యంలో యాసిన్ ను మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడిగా నియమిస్తూ పార్టీ అధిష్టానం నుండి ఆదేశాలు వచ్చాయి. తనపై నమ్మకం ఉంచి టిడిపి అధిష్టానం ఈ పదవి ఇచ్చినందుకు కష్టపడి పనిచేసి పార్టీ కోసం కృషి చేస్తానని యాసిన్ తెలిపారు. తనకు ఈ పదవి వచ్చేందుకు సహకరించిన పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామముని రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ మరియు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు యాసిన్ కృతజ్ఞతలు తెలిపారు.

## జనసేన నాయకుడు జగదీష్ జన్మదిన వేడుకలు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని జనసేన పార్టీ నాయకు డు ఆలూరు ముని జగదీష్ బాబు రాయల్ 35వ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా పట్టణంలోని జగదీష్ బాబు జన్మదిన వేడుక సంబంధించి జనసేన పార్టీ నాయకుడు వేలూరు మహేశ్వర్ రెడ్డి భారీ కేకును ఏర్పాటు చేశారు. మహేశ్వర్ రెడ్డి ఏర్పాటు చేసిన కేకును జగదీష్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జగదీష్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో హరీష్ రాయల్, విజయ్ రాయల్, విద్య రాయల్, ప్రసాద్, నవీన్, పఠాన్, భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# అరిగిలవారిపల్లెలో 2025 డిఎస్సి ఉపాధ్యాయులకు ఘన సన్మానం..!

ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:

చంద్రగిరి మండలం,పనపాకం పంచాయతి,అరిగిలవారిపల్లెలో 2025 డిఎస్సీలోఎంపిక అయిన ఉపాధ్యాయులు ఎనిమిది మందిని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అరిగిల రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.వివరాలు ఇలాఉన్నాయి. ఎపి మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గా బి.లిషా నందని గంగాధర్, స్కూల్ అసిస్టెంట్ గా దళవాయి సూర్య లోకనాధం, పిడి(పిఇటి)గా బొజ్జా సుమలత చిరంజీవి,యస్ జిటి (ఉపాధ్యాయులు)గా కె.డిలీప్ కుమార్,దళవాయి సురేంద్ర,ఆవుల కళ్యాణి,అరిగెల బానుప్రకాష్, డి.మహేష్,ఎంపికైన ఎనిమిది మందికి ఘనంగా సత్కరించారు.పనపాకం పంచాయతీలోని పాతపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అరిగెల రామచంద్రయ్య,ఉపాధ్యాయ వృత్తిపై గౌరవంతో,గ్రామంలోని మిగిలిన వారు కూడా ఇలాగా ఉద్యోగాలు సాధించాలని లక్ష్యంతో అరిగిలవారిపల్లె గ్రామంలో ఎంపికైన ఎనిమిది మందికి శాలవాకప్పి,సర్వేపల్లి రాధాకృష్ణ ఫోటో, స్వీట్ బాక్స్ లను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే గ్రామంలో ఎనిమిది మంది 2025 డీఎస్సీలో ఉపాధ్యాయ వృత్తిలో ఎంపిక కావడం గ్రామానికే కాదు జిల్లాకే గర్వకారణమని ఆయన అన్నారు.డియస్సీలో ప్రయత్నం చేసి ఆఫ్ మార్కు,ఒక మార్కు తో అర్హత సాధించలేని అభ్యర్థులు కూడా ఈగ్రామంతో ఉన్నారంటే అతిశయోక్తి కాదన్నారు.వచ్చే డీఎస్సీలో మిగిలిన వారందరూ కూడా ఉపాధ్యాయులుగా ఎంపిక అవ్వాలని ఆశిస్తున్నానన్నారు. ప్రతి విద్యార్థి తమ లక్ష్యాన్ని సాధించే విధంగా లక్ష్యసాధనలో ముందుకెళ్లాలన్నారు. మీ తల్లిదండ్రుల పడిన కష్టాలను మీరు పడకుండా మంచిగా చదువుకొని ప్రయోజకుల అవ్వాలని ఆయన ఆకాంక్షించారు.ఇంతమంది ఉపాధ్యాయులను సన్మానిస్తా ఉంటే తనకు గర్వంగా ఉందని అన్నారు. తాను రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులుగా ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పానని అందులో ఎందరో ప్రయోజకులయ్యారన్నారు. నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులందరూ మీ సారథ్యంలో ఎందరో విద్యార్థులను సన్మార్గంలో విద్యను నేర్పి వారు మంచి ప్రయోజకులుగా అయ్యేందుకు మీరు కృషి చేస్తారని ఆశిస్తున్నాను అన్నారు.ఈ సన్మాన కార్యక్రమం లో ఆవుల క్రిష్ణయ్య(గార్డు)గేనే సుబ్బయ్య, జూ పార్క్ మాజీ డైరెక్టర్ మణి యాదవ్,అరిగిల కృష్ణ,బీమరాజు,స్థానిక ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# చంద్రగిరి శ్రీ కోదండరామస్వామి వారికి వైభవంగాపవిత్ర సమర్పణ..!

ప్రజా ప్రతినిధి ,చంద్రగిరి:



చంద్రగిరి శ్రీ కోదండరామ స్వామి వారి ఆలయ పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం పవిత్ర సమర్పణ వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం 6 గంటలకు స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి కొలువు నిర్వహించారు. అనంతరం సీతాలక్ష్మణ సమేత శ్రీరాములవారి ఉత్సవర్లను యాగశాలకు వేంచేపు చేశారు. అక్కడ ద్వార పూజ, కుంభారాధన, హెూమం, లఘు పూర్ణాహుతి నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి యాగశాలలో పవిత్రమాలలకు ఉపచారాలు నిర్వహించి ప్రదక్షిణగా సన్నిధికి వేంచేపు చేశారు. అనంతరం మూలవర్లకు, ఉత్సవర్లకు, 12 మంది ఆళ్వార్లు, శ్రీ భక్త ఆంజనేయస్వామివారు, శ్రీ విష్వక్సేనులవారికి, శ్రీ గరుడాళ్వార్కు, యాగశాలలోని హెూమగుండాలకు, బలిపీఠానికి, ధ్వజస్తంభానికి, విమానగోపురానికి పవిత్రాలు సమర్పించారు. సాయంత్రం ఆలయంలోని యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెంట్ జ్ఞానప్రకాష్, టెంపుల్ ఇన్స్పెక్టర్ ముని హరిబాబు, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పద్మలత కనకరాజన్ లను సన్మానించిన పాకాల మండల మొదలియార్ సంఘం..!



ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:

నియోజకవర్గం పరిధిలోని పాకాల మండలంకు చెందిన టిడిపి నేత,పాకాల ప్రభుత్వ ఆసుపత్రి మాజీ కమిటీ చైర్మన్ కనకరాజన్ సతీమణి పద్మలత కాణిపాకం దేవస్థానం బోర్డు మెంబర్ గా నియమితులయ్యారు.ఈ సందర్భంగా పాకాల మండల మొదలియార్ సంఘం అధ్యక్షుడు మరియు సభ్యులు కలిసి కాణిపాకం దేవస్థానం బోర్డు మెంబర్ గా నియమితులైన పద్మలత కనకరాజన్ ను సన్మానించి అభినందనలు తెలియజేశారు.పద్మలతనుబోర్డు మెంబర్ గా నియమించడానికి కృషిచేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి,టీడీపీ మహిళ నేత పులివర్తి సుధా రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు,దేవదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి కి మొదలయర్ సంఘం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఫార్మాకో విజిలెన్స్ తో ఉజ్వల భవిష్యత్తు

## -ప్రొఫెసర్ కృష్ణ ఉండేలా

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం



రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రాంగణంలో సోమవారం నాడు “ఫార్మాకోవిజిలెన్స్



ఇన్ ఇండియా: రోల్ ఇన్ డ్రగ్ సేఫ్టీ అండ్ కేరీర్ అవకాశాలు అనే అంశం పై ఒక రోజు జాతీయ వర్క్ షాప్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా కృష్ణ ఉండేలా, అసిస్టెంట్ ప్రొఫెసర్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫార్మసీ ప్రాక్టీస్, నైపర్ (గువాహటి) మరియు ఇండియన్ ఫార్మకోపియా కమిషన్ (ఐపిసి), ఘజియాబాద్ సైంటిఫిక్ ఆఫీసర్ తోట ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణ ఉండేతా మాట్లాడుతూ ఫార్మకోవిజిలెన్స్ భారత దేశంలో ఎంతో అభివృద్ధి చెందిందని, ఈ కోర్సులతో విద్యార్థులు అపార అవకాశాలు అందిపుచ్చుకోవచ్చునని తెలిపారు . ఈ కార్యక్రమంలో తోట ప్రసాద్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఈ రంగంలో ఉన్న అవకాశాలను తెలియచేసారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యం. నిరంజన్ బాబు మాట్లాడుతూ ఇటువంటి జాతీయ వర్క్ షాప్ల విద్యార్థులకు కొత్త పరిజ్ఞానం, పరిశోధనా దృష్టి, మరియు వృత్తి దిశలోమార్గదర్శకతను అందిస్తాయి” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, వివిధ కళాశాలల నుండి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు. చివరగా వక్తలకు స్మారక చిహ్నాలు అందజేసి పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# స్త్రీనిధి రుణ వాయిదా వివరాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:



తిరుపతి జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ సోమవారం తన కార్యాలయ ఛాంబర్లో స్త్రీనిధి రుణ వాయిదా వివరాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ద్వారా స్త్రీనిధి సభ్యులు తమ రుణ వాయిదాలను సులభంగా అర్థం చేసుకొని, యాప్ ద్వారా డిజిటల్ పేమెంట్ చేయడం ద్వారా సమయానుసారంగా చెల్లింపులు పూర్తి చేయవచ్చని సూచించారు. ఈ సందర్భంగా డి ఆర్ డి ఏ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ డా. ప్రభావతి మాట్లాడుతూ “స్త్రీనిధి ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన మరింత బలోపేతం కావాలంటే రుణ వాయిదాలను సమయానికి చెల్లించడం అత్యవసరం. పోస్టర్లో చూపిన సూచనలను అనుసరించి ప్రతి సభ్యురాలు యాప్ ద్వారా డిజిటల్ చెల్లింపులు చేయాలని అన్నారు. ఈ పోస్టర్ లు ప్రతి గ్రామంలో సచివాలయం మరియు జన సంచారం ఎక్కువగా ఉండే చోట అంటించేలా సి సి, మండల ఏ పి ఎం లు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి ఏ జి ఎం హేమంత్ కుమార్, ఎల్ డి ఎం రవి కుమార్, స్త్రీనిధి మేనేజర్లు పాల్గొన్నారు.

# గుండెపోటు వస్తే సీపీఆర్ పై అవగాహన

- సిపిఆర్ అవగాహన బ్యానరను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా. ఎస్.వేంకటేశ్వరులు
- కార్యక్రమంలో డిఎంహెచ్ఓ వి.బాలకృష్ణ నాయక్
- 13నుండి అక్టోబర్ 17వ తేదీ వరకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాలు

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:




గుండెపోటు వస్తే సీపీఆర్ పై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి వుండాలనిజిల్లా కలెక్టర్ డా. ఎస్.వేంకటేశ్వరులు కోరారు. సోమవారం సీపీఆర్ అవేర్నెస్ వీక్ పై బ్యానర్ను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీపీఆర్ అవేర్నెస్ వీక్ కార్యక్రమాలు అక్టోబర్ 13నుండి అక్టోబర్ 17వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధి లో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. సీపీఆర్ అనే ప్రక్రియ గురించి విద్యార్థి దశలో ఉన్నప్పుడే అవగాహన కల్పించడం ద్వారా ఆసుపత్రికి వెళ్లేలోపు వారికి గుండె కొట్టుకునే విధంగా చేయడం సాధ్యమవుతుందన్నారు. ఇది గుండె ఆగిపోయినప్పుడు చేసే ఒక అత్యవసర చికిత్స దీనివలన గుండెపోటు నీటిలో మునిగిపోవడం లేదా ఉక్కిరి బిక్కిరి కావటం వంటి సందర్భాలలో ఈ ప్రక్రియ వలన ప్రాణాలను కాపాడవచ్చన్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ వి.బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ సీపీఆర్ అనే ఆయుధంతో గుండె పోటు వచ్చిన వారిని బ్రతికించే అవకాశం ఉందనన్నారు. సిపిఆర్ అనేది ముఖ్యమైన నైపుణ్యం ఇది జీవ విధానంలో ఎంతో ముఖ్యమైనదన్నారు. గుండెపోటు ప్రస్తుత పరిస్థితుల్లో జనాలు ఎక్కువగా ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్య.ఈ మధ్య కాలంలో గుండెపోటు కేసులు విపరీతంగా పెరిగిపోయాయి. చిన్న,పెద్ద అనే తేడా లేదు, ఎలాంటి జబ్బులు లేకుండా ఆరోగ్యంగా ఉన్న వారు సైతం గుండెపోటు బారిన పడుతున్నారు. సడెన్గా హార్ట్ ఎటాక్తో కుప్పకూలిపోతున్నారు. చికిత్స అందించడం ఏ మాత్రం ఆలస్యం అయినా ప్రాణాలు గాల్లో కలిసిపోతాయి. ఇలాంటి పరిస్థితుల్లో గుండెపోటు బాధితులను కాపాడేందుకు ఉన్న తక్షణ మార్గం సీపీఆర్. ఈ అత్యవసర చికిత్స ద్వారా బాధితుల ప్రాణాలను కాపాడేందుకు ఎక్కువగా అవకాశాలు ఉన్నాయన్నారు. ఉన్నట్టుండి గుండె ఆగిపోవడాన్ని కార్డియాక్ అరెస్ట్ అంటారు. కొన్నిసార్లు ఇతర గుండె జబ్బులు, ఆక్సిజన్ తగ్గిపోవడం, కరెంట్ షాక్, పాము కాటు, భయం లాంటి కారణాలు కూడా కార్డియాక్ అరెస్ట్ కు దారితీస్తాయన్నారు. గుండె ఆగిపోయినప్పుడు పక్క వాళ్ళు అందించే ప్రాథమిక చికిత్స సీపీఆర్ వల్ల ఆ వ్యక్తి ప్రాణాలు కాపాడొచ్చన్నారు. కావున ప్రతి ఒక్కరూ సీపీఆర్ పై అవగాహన కలిగివుండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమినైజేషన్ అధికారి డాక్టర్ శాంత కుమారి, డి పి హెచ్ ఎన్ ఓ మంజుల, డిప్యూటీ డెమో షేక్ ఖాజావలి, మురళి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ 25 వ రాష్ట్ర మహాసభలు లోగో ఆవిష్కరణ

- లోగో ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్.
- కార్యక్రమంలో టెంకాయల దామోదరం, ప్రసన్న కుమార్




ప్రజాభూమి ప్రతినిధి -తిరుపతి కలెక్టరేట్:

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 25వ రాష్ట్ర మహాసభల లోగో ఆవిష్కరణ సోమవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమం లో జిల్లా విద్యా శాఖ అధికారి నాగేంద్ర కుమార్, ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రాంతీయ అధికారి రాజశేఖర్ రెడ్డి, మహాసభల ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు టెంకాయల దామోదరం, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న కుమార్, బీసీ వెల్ఫేర్ ఉప సంచాలకులు భరత్ కలిసి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కేంద్రంగా ఉన్న తిరుపతి నగరం లో 38 సంవత్సరాల తరువాత ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 12,13,14 తేదీలలో జరుగుతున్నాయన్నారు. అందరికీ విద్యా, వైద్యం, ఉపాధి అవకాశలు దక్కాలని, స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలు సాధన కోసం ఎస్ఎఫ్ఐ పని చేస్తుందన్నారు. విద్యార్థుల లో పెరుగుతున్న డ్రగ్స్, ర్యాగింగ్, దూరలావాటులకు వ్యతిరేకంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు అక్బర్, రవి, జిల్లా ఉపాధ్యక్షులు వినోద్, నగర కార్యదర్శి తేజ, జిల్లా నాయకులు శ్రీనివాస్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 290 అర్జీలు

## - ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:



ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, సుదూర ప్రాంతం నుండి వచ్చు ప్రజలకు టి సౌకర్యం, మెడికల్ క్యాంప్ తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డి ఆర్ ఓ నరసింహులు తో పాటు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, రోజ్ మాండ్, సుధా రాణి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన



అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు: రెవెన్యూ -162, పంచాయతీ రాజ్ -19, కుటుంబ సంక్షేమ శాఖ -6, సెర్ప్ -17, పోలీస్ శాఖ -14, సర్వే శాఖ -13, అటవీ శాఖ -1, వ్యవసాయ శాఖ- 1, పౌర సరఫరాలు - 7, గ్రంథాలయ శాఖ -2, పాఠశాల విద్యా శాఖ -10, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్- 6, సమగ్ర శిక్ష అభియాన్ -1, తుడా- 1, హౌసింగ్ -3, టిటిడి- 4, జల వనరుల శాఖ -3, గ్రామ/వార్డు సచివాలయ శాఖ- 1, ఏపీఐసీసీ -1, గిరిజన సంక్షేమ శాఖ - 3, వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ -2, సాంఘిక సంక్షేమ శాఖ -2, రుయా -1, విద్యుత్ శాఖ- 3, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ -1, రూరల్ డెవలప్మెంట్- 3, ఆర్టీసీ- 1, మార్కెటింగ్ శాఖ -1, లీడ్ బ్యాంక్ -1 మొత్తం 290 అర్జీలు వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం..!

- అక్టోబరు 10 నుంచి నవంబరు 22 వరకు రచ్చబండ..
- అక్టోబరు 28న నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు..
- నవంబరు 24న జిల్లా కేంద్రాల నుంచి విజయవాడకు తరలింపు..
- చంద్రగిరిలో నేతలకు దిశ, నిర్దేశం చేసిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి..





ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి: గత ప్రభుత్వంలో నిర్మించిన కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ, యథేచ్ఛగా సాగుతున్న కల్తీ మద్యం విషయాలను ప్రజల్లోకి లోతుగా తీసుకెళ్లడానికి పార్టీ కేంద్రకార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు చేపట్టే ప్రజా ఉద్యమంకు ప్రతి ఒక్కరు సన్నద్ధం కావాలని చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సూచించారు. చంద్రగిరి పట్టణంలోని వైఎస్ఎంఆర్ కల్యాణమండపం లో సోమవారం జరిగిన ప్రజా ఉద్యమ సన్నాహక సభకు హాజరైన పార్టీ శ్రేణులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు, అన్యాయాలతో పాటు వైద్య విద్యను పేద ప్రజలకు దూరం చేసిన విధా నాలను ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేలా కృషి చేయాలన్నారు. కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరించి, గవర్నర్‌కు సమర్పిం చనున్నట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించారన్నారు. అందులో భాగంగా ప్రతి నియోజకవర్గం నుంచి 60వేల సంతకాలు సేకరించాల్సి ఉందని, అందులో చంద్రగిరి నియోజకవర్గం గడువు లోపల పూర్తి చేయడానికి అందరూ సన్నద్ధం కావాలన్నారు. పేద వారికి మెరుగైన వైద్యం, పేద విద్యార్థులకు వైద్య విద్యను అందించే అవకాశం వున్న ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రయివేటీకరణ చేయడం దారుణమన్నారు. జగనన్న పాలనలో బడుగు, బలహీన వర్గాలతో పాటు ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉచితంగా వైద్యవిద్య అభ్యసించేందుకు వీలుగా 17 మెడికల్ కాలేజీలను కట్టించారన్నారు. అందులో 5 కళాశాలలను ప్రారంభించి తరగతులు నిర్వహిస్తుండగా మరో 12 కాలేజీలు నిర్మాణంలో వివిధ దశల్లో ఆగిపోయాయన్నారు. ఆ పనులు పూర్తి చేసి అందరికీ అందుబాటులోకి తీసుకువస్తే పేద విద్యార్థులకు మెడికల్ సీట్లు లభిస్తాయని, ఆ కాలేజీలకు అనుబంధంగా నడిచే ఆసుపత్రుల్లో నెలకు ఒక లక్ష మంది వైద్యం చేసుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. అలాంటి కళాశాలలను ప్రయివేటు వ్యక్తులకు అప్పగించి పేదలకు అన్యాయం చేస్తున్న ఈ ప్రభుత్వంపై పోరాడేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో పటు ప్రజలను భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. అందుకే కోటి సంతకాల సేకరణతో ప్రతి పంచాయతీ, ప్రతి గ్రామంలోకి వెళ్లి 500 నుంచి 600మందిని కలసి మెడికల్ కాలేజీలు ప్రయివేటు పరం చేయడం వల్ల కలిగే నష్టాలను వివరించి సంతకాలు సేకరించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ ఏ కార్యక్రమం చేపట్టినా చంద్రగిరి నుంచి ముందుగా పూర్తి చేసేవారమని, ఈ కోటి సంతకాల విషయంలో కూడా ఇచ్చిన గడువు కంటే ముందే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.

**ప్రజా ఉద్యమం షెడ్యూల్ ఇదీ...**

మెడికల్ కాలేజీల అంశంపై ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ చేపడుతున్న ప్రజా ఉద్యమంకు వైఎస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయం షెడ్యూల్ విడుదల చేసింది. అందులో భాగంగా అక్టోబరు 10 నుంచి నవంబరు 22 వరకు దశల వారీగా నిరసనలు చేపట్టాలని సూచించా రు. ప్రతి రోజు కోటి సంతకాల సేకరణ చేయడంతో పాటు అక్టోబరు 28న నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు, నవంబరు 12న జిల్లా కేంద్రాల్లో ర్యాలీల నిర్వహణ, నవంబరు 23నజిల్లా కేంద్రాలకు సంతకాల సేకరణ పత్రాలు తరలించడం, నవంబరు 22న జిల్లా కేంద్రాల నుంచి విజయవాడకు తరలించడం వంటి కార్యక్రమాలను చేయాలని క్యాడర్‌కు సూచించారు. ఈ విషయాను చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చంద్రగిరి పార్టీ నాయకులు, కార్యకర్తలకు తెలియపరిచారు.

**పోస్టర్ల ఆవిష్కరణ..**

ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పోస్టర్‌ను చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆవిష్కరించారు. వైసిపి అధినేత జగన్ సూచనల మేరకు ప్రతి పంచాయతీలో సంతకాల సేకరణ జరగాలన్నారు. మెడికల్ కాలేజీల విషయంలో ప్రభుత్వం చేస్తున్న తప్పుడు విధానాన్ని అందరికీ అర్థమయ్యేలా వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని ఆరు మండాలలకు చెందిన మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా పార్టీ నాయకులు, రాష్ట్ర పార్టీ నాయకులు, పలువురు ఎంపీపీలు, వైస్ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్తీ సారా నియంత్రణకై కదం తొక్కిన వైఎస్ఆర్‌సీపీ నేతలు..!

- ర్యాలీగా ఎక్సైజ్ కార్యాలయం వద్దకు చేరుకున్న పార్టీ నేతలు..
- నకిలీ మద్యం, బెల్టుషాపుల నియంత్రణకై వినతి పత్రం సమర్పణ..
- ప్రజల ఆరోగ్యంతో చెలగాటం వద్దని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హితవు..






ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గ కేంద్రంలో కల్తీ సారా నియంత్రణకై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కదం తొక్కారు. కల్తీసారా, బెల్టు షాపుల నిర్వహణ, గుడి, బడి అన్న తేడాలు లేకుండా 24 గంటలు మద్యం అమ్మకాలు సాగించడాన్ని వ్యతిరేకిస్తూ చంద్రగిరిలోని ఎక్సైజ్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేశారు. అంతకు ముందు ర్యాలీగా వెళ్లిన చంద్రగిరి నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎక్కడెక్కడ నకిలీ మద్యం బయటపడింది, అందులో పాత్రదారులైన టీడీపీ నేతలు ఎవ్వరు అన్న విషయాలను ప్రజలందరికీ తెలిసేలా ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించారు. ఎక్సైజ్ కార్యాలయం వద్దకు చేరుకున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కొంత సేపు ప్రభుత్వ తీరుకు వ్యతిరేఖంగా నిరసన వ్యక్తం చేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడవద్దని హితవు పలికారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలోని ములకలచెరువులో పెద్ద ఎత్తున నకిలీ మద్యం మూలాలు బయటకు రావడం, అదంతా చేసిన వ్యక్తులు అధికార టీడీపీకి చెందిన వారు కావడం చూస్తుంటే ఇలాంటి నకిలీ మద్యం తయారీ కేందాలు ఇంకా ఎక్కడెక్కడ వున్నాయో అన్న విషయాలు బయటకు రావాలంటే ఈ వ్యవహారాన్ని సీబీఐకు అప్పగించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో బెల్టు షాపులు పర్మిట్ రూమ్‌లకు అవకాశం లేకుండా ప్రభుత్వమే మద్యం దుకాణాలు నడిపించిందన్నారు. అంతేకాక 3శాతం దుకాణాలు మాత్రమే ఏర్పాటు చేయడం వల్ల మద్యం విక్రయాలు కూడా బాగా తగ్గించడం జరిగిందన్నారు. అలా చేయడం వల్ల చాలా వరకు మద్యాన్ని ప్రజలకు దూరం చేయడం జరిగిందని, తద్వారా క్రైం రేటు కూడా భారీగా తగ్గించే అవకాశం కలిగిందన్నారు. అయితే ఈ ప్రభుత్వం గద్దెనెక్కిన తరువాత గత మద్యం పాలసీలను రద్దు చేసి ప్రయివేటు వ్యక్తులకు మద్యం అమ్మకాలు చేసుకునే అవకాశం కల్పించడం, విచ్చలవిడిగా మద్యం దుకాణాలు, బార్లు ఏర్పాటు చేసుకునే వెసులుబాటు కల్పించడం వల్ల మద్యం ఏరులై పారుతోందన్నారు. గుడి, బడి అని లెక్క లేకుండా ఎక్కడ పడితే అక్కడ మద్యం దుకాణాలు ఏర్పాటు చేశారని, కోట్ల రూపాయలు సంపాదనే లక్ష్యంగా పెట్టుకుని మద్యం దుకాణాలకు అడ్డ గోలుగా అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. ప్రతి గ్రామంలో, ప్రతి వీధిలో ఒక బెల్టు షాపు పెట్టి మద్యంను నిత్యావసర సరుకుగా మార్చేశారన్నారు. మద్యం దుకాణాలకు అనుబంధంగా బెల్టు షాపులు పెట్టించి అధిక ధరలకు అమ్ముతూ పేదల జేబులు గుల్ల చేస్తున్నారన్నారు. అంతేకాక నకిలీ మద్యంతో మందు బాబుల ప్రాణాలకు అపాయం తెచ్చిపెడుతున్నారని విమర్శించారు. ఇప్పటికే చంద్రగిరి నియోజక వర్గంలో వంద బెల్టు షాపులను గుర్తించడం జరిగింది. ఆ వివరాలు అన్నీ ఎక్సైజ్ అధికారులకు ఇవ్వడం జరిగింది. కల్తీ మద్యం, బెల్టు షాపులు నియంత్రణకై వైఎస్ఆర్ కాంగ్రెస్ తరపున పోరాడుతూనే ఉంటామన్నారు. చివరగా ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం పై వైయస్సార్సీపీ పోరుబాట

## -మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య







ప్రజా భూమి ప్రతినిధి – నాయుడుపేట రూరల్ నకిలీ మద్యం తయారీని ఒక కుటీర పరిశ్రమలా మార్చి..రాష్ట్రమంతా సరఫరా చేస్తూ..ప్రజల ప్రాణాలు హరిస్తున్న అధికార తెలుగుదేశం పార్టీ నాయకుల వైఖరి కూటమి ప్రభుత్వ మద్యం విధానాలకు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్సీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు డాక్టర్ కాకాని గోవర్ధన్ రెడ్డి సూచనలు మేరకు సూళ్లూరుపేట నియోజకవర్గంలోని నాయుడు పేట పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం ఎదుట వై.యస్.ఆర్.సీ.పీ రాష్ట్ర, జిల్లా, పట్టణ, మండల నాయకులు అనుబంధ విభాగాల నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులకు వినతి పత్రం అందజేసిన సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు, వై.యస్.ఆర్.సీ.పీ సూళ్లూరు పేట నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ..నకిలీ మద్యం గుట్టు పూర్తిగా తేల్చేందుకు వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వైన్ షాపులు, పర్మిట్ రూములు, బార్లు మరియు బెల్ట్ షాపులలో ఎక్సైజ్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేసి దీని వెనుక ఎంత పెద్ద వారు ఉన్నా అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నకిలీ మద్యం పై తక్షణమే సిబిఐ దర్యాప్తు జరిగేలా చూడాలని నకిలీ మరియు కల్తీ మద్యం వల్ల చనిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబాలను ఆదుకునేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వైన్ షాపుల కేటాయింపుల్లో జరిగిన అక్రమాలు గుర్తించి అనర్హులను తొలగించాలని అన్నారు. మద్యం షాపులను మళ్ళీ ప్రభుత్వమే నిర్వహించేలా చొరవ చూపాలని మద్యం విక్రయ వేళలు కూడా తగ్గించాలని పాఠశాలలు, కాలేజీలు, ప్రార్ధన స్థలాలు, పబ్లిక్ ప్లేసులలో ఏర్పాటు చేసిన వైన్ షాపులు మరియు బార్ లైసెన్సులను రద్దు చేయమని ఎక్సైజ్ శాఖ ప్రభుత్వానికి సిఫారసు చేయాలని వైఎస్ఆర్సీపీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కల్తీ లిక్కర్ తాగి ఇప్పటికే ఎంతో మంది అమాయకులు చనిపోయారు. తాళిబొట్లు తెగిపోయి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఈ కల్తీ లిక్కర్ వ్యవహారాన్ని ఎంత మాత్రం సాధారణ విషయంగా చూడకూడదు. తూతూ మంత్రంగా కమిటీలు వేసి నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తే వైయస్సార్సీపీ చూస్తూ ఊరుకోదు. బాధితుల కుటుంబాలకు న్యాయం జరగాలంటే సీబీఐ విచారణ జరపాలి. రాష్ట్రంలోని బెల్ట్ షాపులు, పర్మిట్ రూమ్‌లు రద్దు చేసేదాకా ఉద్యమిస్తాం. రాష్ట్ర మహిళలు సైతం తమ తోబుట్టువులు, భర్తల ప్రాణాలు కాపాడేందుకు వైయస్సార్సీపీతో చేతులు కలపాలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, సూళ్లూరుపేట ఎంపీపీ మరియు పార్టీ మండల అధ్యక్షులు అల్లూరు.అనిల్ రెడ్డి, పార్టీ జిల్లా నాయకులు మద్దాలి సోమశేఖర్ రెడ్డి, పార్టీ నాయుడుపేట మండల అధ్యక్షులు ఓట్టూరు.కిషోర్ యాదవ్, పార్టీ ఓజిలి మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, పార్టీ సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులు కృపాకర్ రెడ్డి, పార్టీ దొరవారిసత్రం మండల అధ్యక్షులు రాహుల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దేశిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఎంపీపీలు గడ్డం అరుణ రెడ్డి, కురుగొండ్ల ధనలక్ష్మి, పెళ్లకూరు జడ్పిటిసి సన్నం ప్రిస్కిల్లా, పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు ఈదా.రత్నశ్రీ, స్థానిక సంస్థల మహిళా ప్రజా ప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైయస్సార్సీపీ మహిళా విభాగం నాయకులు, పార్టీ అనుబంధం విభాగాల నాయకులు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# చెన్నై నుంచి ఎటువంటి లైసెన్స్ లేకుండా అక్రమంగా టపాసులు తరలింపు

**సుమారు 5 లక్షల రూపాల టపాసులు పట్టుకున్న తిరుచానూరు పోలీసులు**



ప్రజా భూమి – ప్రతినిధి తిరుపతి నేర విభాగం తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తనపల్లి గ్రామం సమీపం లో 12వ తరికన రాత్రి కొల్లు దామోదరరెడ్డి ఒక రేకుల షెడ్ ను బాడుగకు తీసుకొని షెడ్ నందు అక్రమముగా ఎటువంటి లైసెన్స్ లేకుండా తమిళనాడు నుండి టపాసులు తీసుకువచ్చి ఇక్కడ ఎలాంటి అనుమతులు లేకుండా నివాస సముదాయాల మధ్యన ఉంచి ఎటువంటి ప్రమాద నివారణ చర్యలు తీసుకోకుండా టపాసులు తీసుకొనివచ్చి అక్రమంగా టపాసులు అమ్ముతున్నారు అని సమాచారం మేరకు తిరుచానూరు పోలీసులు డి.ఎస్పి బేతపూడు ప్రసాదరావు ఆదేశాల మేరకు రైడ్ చేసి అతని వద్ద సుమారు 5,00,039/– రూపాయల విలువ గల టపాసులను స్వాధీనామ్. తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేస్తున్నాము అని మీడియా వారికి తెలిపారు...

# మా కాలనీ సమస్యలను త్వరగా పరిష్కరించండి



ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్ తిరుపతి జిల్లా గూడూరు మున్సిపల్ పరిధిలోని చెన్నూరు గ్రామంలో రామలింగయ్య కాలనీ వద్ద ఉన్న జగనన్న లేఔట్ లోని సమస్యలు విపరీతంగా ఉన్నాయి. జగనన్న కాలనీలో రోడ్లు డ్రైనేజీ కాలువలు, అక్కడక్కడ స్ట్రీట్ లైట్లు లేనందున మా కాలనీ వాసులకు పరిష్కారం చూపాలని ఎల్లసరి శ్రీనివాసులు రెడ్డిని వేడుకున్నారు. స్పందించిన ఎల్లసిరి శ్రీనివాస్ రెడ్డి మీ సమస్యలను మేం పరిష్కరిస్తాం. అని కాలనీ వాసులకు ధైర్యం ఇచ్చారు. కాలనీ వాసులు మాట్లాడుతూ..మాకు రోడ్లు డ్రైనేజీ కాలువలు అక్కడక్కడ వీధి దీపాలు లేనందున చాలా ఇబ్బందికరంగా మారింది ఎటు చూసినా ఎక్కువగా పాములే అని కాలనీ వాసులు వాపోయారు. మెయిన్ వీధిలోనే పైప్ లైన్ లేనందున 20 కాపురాలు ఉన్న వాళ్లకి చాలా ఇబ్బందికరంగా మారుతుంది. 50 పైగా ఇళ్ళు పైగా జీవనం సాగిస్తున్నాము 70 పైగా ఇల్లు పనులు జరుగుతున్నాయి. ఇళ్ల నిర్మాణం కోసం ట్రాక్టర్లు ఈ వీధిన రావాలన్నా చాలా ఇబ్బందికరంగా మారుతుంది. కాలనీలో జీవనం సాగిస్తున్న పిల్లలు స్కూల్ కి పోవాలన్నా బురదలో పోవాలి అంటున్నారు. ఇకనైనా మా సమస్యలను పరిష్కరించండి అని కాలనీ వాసులు వేడుకుంటున్నారు. ఎల్లసిరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కాలనీ వాసులకు మేము అండగా ఉన్నామంటూ ధైర్యం చెప్పారు. వర్షా కాలం రాకముందే త్వరలోనే పూర్తి చేస్తాం అని హామీ ఇచ్చారు. గతంలో కూడా వర్షాకాలంలో ఇళ్లల్లోకి నీళ్లు చేరటంతో కాలనీ వాసులు ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి కి తెలపగా వెంటనే జేసిబి సహాయంతో ఇళ్లలోకి నీరు చేరకుండా పరిష్కరించారు అని కాలనీ వాసులు విన్నవించుకున్నారు. మీ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కారం చేస్తాం అని ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి కాలనీ వాసులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్లసిరి.శ్రీనివాసులు రెడ్డి, శికిరెడ్డి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ శివ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు...

# నాయి బ్రాహ్మణ కాలనీ వాసులుకు అండగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్ తిరుపతి జిల్లా గూడూరు అర్బన్ పరిధిలోని గాంధీ నగర్ నాయి బ్రాహ్మణ కాలనీ అంగన్వాడి స్కూల్ నందు కొన్ని సంవత్సరాలుగా బురదమైనవి పూర్తిగా గుంటలో ఉన్నటువంటి అంగ న్వాడీ భవనం ప్రాంగణంలో ఐదో వీధిలోని స్టార్ వీధిలో మురికి డ్రైనేజీ నిలిచి ఉన్నందున ఈ విషయమై స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించి ఈ రోజు గూడూరు శాసన సభ్యులు మన ప్రియతమ నాయకులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ చొరవతో వారి యొక్క ఆదేశాల మేరకు ఆయన సొంత నిధులతో 50 ట్రిప్పులు గ్రావెల్ తోలించి చదును చేసి అంగన్వాడి ప్రాణం మొత్తం లెవెలింగ్ చేసి స్టార్ వీధి నుండి నాయి బ్రాహ్మణ అడ్డవీధి వరకు గ్రావెల్ రోడ్డు నిర్మించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు యేసుపాక పెంచలయ్య తెలుగుదేశంపార్టీ దివి పాలెం పంచాయితీ అధ్యక్షులు రావూరు సురేంద్ర, ఐదవ యూనిట్ ఇన్చార్జి అంకిరెడ్డి రమేరెడ్డీ, తెలుగు యువత అధ్యక్షులు పాదం.ఉదయ్ కుమార్, దివి పాలెం పంచాయితీ కార్యనిర్వాహన కార్యదర్శి బట్టేపాటి.వెంకట కృష్ణయ్య, బూత్ కన్వీనర్ దానం.శ్యాంబాబు, మాతంగి.పటాస్, వర్ధన్ రెడ్డి, పులి సుబ్బయ్య, ఎన్.సీనయ్య, పి.వేణు, గోవిందయ్య , బుజ్జమ్మ, తదితర నాయకులు పాల్గొన్నారు...

# నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

## - సిపిఐ డిమాండ్



ప్రజా భూమి ప్రతినిధి – తొట్టంబేడు తొట్టంబేడు మండలంలో ఉన్న ఎల్ఐసి కాలనీ రౌతు సూరమాల శివనాథపాలెం తదితర గ్రామాలలో ఈ రోజు స్థానిక తాసిల్దార్ భారతి సిపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సిపిఐ నాయకులు ఎం.శివకుమార్, ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. మండలంలో ఇంటి స్థలాలు, ఇల్లు లేక గుడిసెల్లో ఉంటూ బాడుగ ఇళ్లలో పాసి పని చేసుకుంటూ ఉన్నారని కొంత మంది అప్పు చేసి ఇల్లు కట్టుకొని 20 సంవత్సరాలు పై కావస్తున్న వారికి పట్టాలు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పై అధికారులు స్పందించి పట్టాలో మంజూరు చేయాలని పట్టా గృహాలకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుబ్బమ్మ, పరశురామయ్య, ధనలక్ష్మి, వెంకటమ్మ, అమరావతి, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు...

# తిరుపతికి శ్రీకాళహస్తికి నాయుడుపేట నుంచి బస్సుల కోసం ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు




ప్రజాభూమి ప్రతినిధి - నాయుడుపేట పట్టణం

నాయుడుపేట నుంచి తిరుపతి, శ్రీకాళహస్తి వైపు బస్సులు కొరత తక్కువ సర్వీసులు, రద్దీ, టికెట్ ధరలు పెరుగుదల వంటి సమస్యలతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఆర్డినరీ సర్వీసులు లేనందున రద్దీ తట్టుకునే వారు నిలబడి ప్రయాణించాల్సిన పరిస్థితి ఉంది. ప్రభుత్వం చెప్పే ఉచిత ప్రయాణం ప్రత్యేకంగా మహిళలకు కూడా కొన్ని నిబంధనలు, పరిమితుల మధ్య మాత్రమే ఉండటం వల్ల ప్రయాణికుల్లో మిక్స్‌డ్ స్పందన ఉంది. ప్రస్తుతం ఉన్న బస్సు సర్వీసుల పరిస్థితి నాయుడుపేట నుంచి శ్రీకాళహస్తికి రోజూ 20–30 వరకు ప్రైవేటు, ప్రభుత్వ బస్సులు నడుస్తున్నట్లు ఆన్‌లైన్ టికెట్ వెబ్‌సైట్లు చూపిస్తున్నాయి. కొన్ని ముఖ్య డిపోల నుండి మాత్రమే బస్సులు నడవడం, కొంత సమయంలో స్వల్ప విరామాల్లోనే బస్సులు ఉండడం వల్ల వెయిటింగ్ ఎక్కువగా ఉంటోంది. బస్సు టికెట్ ధరలు కూడా ఎక్కువగా ఉండటం, సీట్ల ఉండక సమస్యలు ఉండటం ప్రయాణికులకు పెను భారమే. ముఖ్యంగా ఎక్స్‌ప్రెస్, ప్రైవేట్ బస్సుల్లో టికెట్ ఖర్చు ఎక్కువగా ఉండటం వల్ల పలువురు ప్రయాణికులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. మహిళలకు ఎదురవుతున్న ప్రత్యేక సమస్యలు ఘాట్ రూట్ బస్సుల్లో ఉచిత ప్రయాణం వర్తించదని బోర్డులు పెట్టడం వల్ల మహిళలకు మరింత ఇబ్బందిగా మారింది. ఇంటర్ స్టేట్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణానికి అనుమతించకపోవడం వల్ల మహిళలు ఫ్రీ బస్సు ప్రయోజనం పూర్తిగా పొందలేకపోతున్నారు. ప్రయాణికుల డిమాండ్లు ప్రభుత్వానికి సర్వీసులు పెంచాలని పదునైన మెనేజ్‌మెంట్ కావాలని గడిచిన రెండేళ్లుగా మారిన షెడ్యూల్స్‌ను పునఃసమీక్షించాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఉచిత ప్రయాణం అందించేటప్పుడు అన్ని రూట్లలో బస్సుల లభ్యత, సీట్ల తగిన సంఖ్యలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నాయుడుపేట - శ్రీకాళహస్తి రోడ్డు పై ప్రయాణించే వారి ఇబ్బందులు, వారు ఎదుర్కొంటున్న సమస్యలు ను పత్రికలు మీడియా వాళ్ళు ఎత్తి చూపుతున్న ప్రభుత్వం చూసి చూడనట్లు వుంది...

# నాయుడు పేట సామాజిక ఆరోగ్య కేంద్రం నేమ్ బోర్డు మీద దృష్టి పెట్టండి




ప్రజాభూమి ప్రతినిధి - నాయుడుపేట పట్టణం

తిరుపతి జిల్లా నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన అభివృద్ధి, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. హాస్పిటల్‌ను 100 పడకల వైద్యశాలగా విస్తరించేందుకు చర్యలు చేపడుతున్నారు. ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలకు నేమ్ బోర్డు మాత్రం అమర్చడం లేదు. ప్రభుత్వ అధికారులను అభివృద్ధి పరచడంలో ప్రభుత్వ నిర్లక్ష్యమా..లేక వైద్య అధికారుల నిర్లక్ష్యమా..రాష్ట్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి, కొత్త పథకాల అమలు, మరియు మెరుగైన వైద్య సేవల కల్పనపై కూటమి ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో అదునాతం అయినా పరికరాలను కూడా రాష్ట్రములో ప్రతి ప్రభుత్వ వైద్యాశాలకి సరఫర చేయడం జరుగుతుంది.కానీ డాక్టర్ల నిర్లక్ష్యం వలన ప్రభుత్వ వైద్యశాలకు నేమ్ బోర్డ్ కూడా పెట్టలేని దుస్థితిలో వున్నారని స్థానికులు వాపోయారు. నాయుడుపేట కేంద్రం కూడా అవసరాల మేరకు మరింత మెరుగైన సరఫరాలు కలుగజేయబడినట్లు అంచనా.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఆరోగ్యరంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారు. మానసిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి, టెలీ మానస్ ద్వారా సేవల రాష్ట్రంలో 173 సామాజిక ఆరోగ్య కేంద్రాల వసతులు మెరుగుపరచడం. అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్ సేవలు అందించడం వంటి చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు. వీటిలో రక్తపరీక్ష, డయాగ్నోస్టిక్స్, అదనపు వార్డులు, ప్రసూతి గదులు, ట్రామా కేర్ ఇలా అన్ని కల్పించబడుతున్నాయి. విస్తరణ వంటి ప్రణాళికలు కూడా రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థలో భాగంగా ఉన్నాయి. ఇలా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్తున్నారు కానీ నాయుడుపేటలో ఎలాంటి అభివృద్ధి జరగటలేదని రోగులు స్థానికులు ఆపోతున్నారు కనీసం ప్రభుత్వ వైద్యశాల బోర్డును కూడా పెట్టకపోవడం గమనార్హం...

# పాఠశాల నందు వర్షాల్లో నిలిచే నీటి సమస్యకు పరిష్కారం



ప్రజా భూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలం పి.వి.కండ్రిగ పంచాయతీ పరిధిలోని కృష్ణాపురం ఎస్టి కాలనీలో టి.డబ్ల్యూఎస్. పాఠశాల నందు విద్యార్థులకు వర్షాకాలం వచ్చింది అంటే భయం కూడా



వెంటనే వచ్చేది. పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిలిచిపోవడంతో పిల్లలు చదువుకి రావడం కష్టంగా మారేది. పిల్లలు జారిపడే ప్రమాదం కూడా ఉండేది. ఈ సమస్యను స్వయంగా పరిశీలించిన పంచాయతీ సర్పంచ్ యన మల కోటమ్మ , తక్షణమే చర్యలు తీసుకున్నారు. పంచాయతీ నిధులను వినియోగించి స్కూల్ ఆవరణలో గ్రావెల్ తో నింపి చదును చేయించారు. ఈ పనుల వల్ల వర్షపు నీరు నిలిచే పరిస్థితి ఉండదని గ్రామస్థులు చెబుతున్నారు. గ్రామస్థుల అనేక అభ్యర్థనల పై స్పందించిన సర్పంచ్ సంబంధిత అధికారులతో సంప్రదించి పనులను వేగంగా పూర్తి చేయించారు. ఇప్పుడు స్కూల్ ఆవరణం పూర్తిగా శుభ్రంగా చదునుగా మారిందన్నారు. ఇలాంటి అభివృద్ధి పనులు గ్రామాల నుండి ప్రారంభమవ్వాలని ప్రతి సమస్య పై స్పందించే నాయకత్వం అవసరమని స్థానికులు అభినందనలు తెలిపారు. కోటమ్మ నాయకత్వం గ్రామ అభివృద్ధికి దిక్సూచి అని పేర్కొన్నారు...

# శ్రీకాళహస్తి పట్టణంలో మరాఠీ పాలెం మురికీగా మారిన విది రోడ్లు

ప్రజా భూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలో గత కొద్ది రోజులుగా డి.ఆర్ ఆసుపత్రి బత్తినాయుడు ఆసుపత్రి పక్కన మరాఠీ పాలెం కాలవ నందు మురికీ మట్టి క్లీన్ చేసి దానినీ అలాగే వదిలేశారు. దిని వలన దాంట్లో నుంచి దోమలు, పురుగులు వస్తున్నాయి. అవి చుట్టు పక్కల ఉన్న ఇళ్లల్లో వాళ్ళు వచ్చే పోయే దారి చిన్న పిల్లలు స్కూల్లు, కాలేజీలు ఉన్నాయి. అధికారుల స్పందించి త్వరగా క్లీన్ చేయవలసిందిగా మరాఠీ కాలనీవాసులు కోరుచున్నారు...




# ఏడేళ్ల తర్వాత ప్రభుత్వ పాఠశాలలకు కొత్త ఉపాధ్యాయులు వచ్చారు

**● ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఘనత.. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ● నూతన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే విజయశ్రీ ● విధి నిర్వహణలో బాధ్యతగా ఉండాలని సూచించిన ఎమ్మెల్యే విజయశ్రీ ● ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచన ● కూటమి ప్రభుత్వ అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీ పై సంతకం చేశారు**

**● నోటిఫికేషన్ ఇచ్చిన ఐదు నెలల్లోనే ప్రక్రియ పూర్తి చేశారు ● 2018లోనే రాష్ట్రంలో చివరి డీఎస్సీ**

**వైసిపి ప్రభుత్వం ఒక్క మెగా డీఎస్సీ కూడా విడుదల చేయలేదు ● ఇచ్చిన మాట ప్రకారం 16,347 మంది కొత్త ఉపాధ్యాయులను తీసుకొచ్చాం ● పాఠశాలల్లో ఇక నుంచి ఉపాధ్యాయుల కొరత ఉండదు ● రానున్న రోజుల్లో మరికొన్ని డీఎస్సీ నోటిఫికేషన్లు చూస్తారు**

**● మాట చెబితే దానిమీద నిలబడే ప్రభుత్వం ఎన్.డి.ఏ ● 10లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడి ఇప్పటికే రాష్ట్రానికి వచ్చాయి**

**● పది లక్షల ఉద్యోగులు కూడా తీసుకొస్తున్నారు**



ప్రజాభూమి ప్రతినిధి - నాయుడుపేట రూరల్

మొత్తం డీఎస్సీ ప్రకారం 16,000 పైగా కొత్త ఉపాధ్యాయులు ఈ సంవత్సరం నియామకం పొందారు. ఇలాంటి కొత్త ఉపాధ్యాయుల నియామకాల వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే అవకాశం పెరుగుతుందని భావిస్తున్నారు. ఇదే సమయంలో కొన్ని ప్రాంతాల్లో పార్ట్ టైమ్ ఉపాధ్యాయులు జీతాలు సకాలంలో లేక ఈ పరిస్థితులు దారుణంగా ఉన్నాయని కూడా ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కార అవసరం ఉందని సూచిస్తున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ కొత్త ఉపాధ్యాయులు ఈ రోజు వారి వారి పాఠశాలల్లో విధుల్లో చేరుతున్నారు. ఈ విషయం గురించి విద్యాశాఖ, విద్యా మంత్రి నారా లోకేష్ కూడా స్పందించారు. ఆండ్రాయిడ్ లీప్ యాప్ ద్వారా పోస్టింగ్ ఉత్తర్వులు జారీ చేయబడినాయి. ఈ సందర్భంలో నూతనంగా ఎంపికయి విధుల్లో చేరుతున్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు...

# శ్రీసిటీలో ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ

## - శ్రీ తులసి ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణం




ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేదు:

శ్రీసిటీలో నూతన ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణానికి సోమవారం ఉదయం భూమి పూజ జరిగింది. శ్రీ తులసి ఆయుర్వేద ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎన్.శివ ప్రసాద్ ఆధ్వర్యంలో లాంఛనంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి శ్రీసిటీ డైరెక్టర్ (సిఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్ హాజరయ్యారు. మొదటి దశలో రూ.75 లక్షల పెట్టుబడితో 10 పడకలు, ప్రత్యేక అవుట్‌పేషెంట్ సేవలతో వచ్చే ఉగాది నాటికి ఈ ఆసుపత్రి కార్యకలాపాలు ప్రారంభమవుతాయని డా. శివ ప్రసాద్ తెలిపారు. ఈ ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చడమే కాకుండా, జాతీయ లక్ష్యమైన 'స్వస్థ భారత్' చొరవను ఇది ముందుకు తీసుకువెళ్తుందని పేర్కొన్నారు. ఈ ఆసుపత్రిలో పంచకర్మ, ప్రసూతి తంత్ర (ప్రసూతి %ూ% స్త్రీసంబంధిత వ్యాధులు), కాయచికిత్స (సాధారణ వైద్యం) వంటి ప్రత్యేక విభాగాలు ఉంటాయన్నారు. భవిష్యత్తులో అవసరాన్ని బట్టి డయగ్నస్టిక్ ల్యాబ్, పంచకర్మ %ూ% క్షారసూత్ర చికిత్స, యోగా మరియు వెల్‌నెస్ సౌకర్యాలు, సంతానోత్పత్తి, రుమటాలజీ, లైఫ్‌స్టైల్ సంబంధిత వ్యాధులు, చర్మ %ూ% సౌందర్య చికిత్సల విభాగాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా నిరీషా మాట్లాడుతూ, సాంప్రదాయ ఆయుర్వేద జ్ఞానాన్ని ఆధునిక వైద్య విధానాలతో సమన్వయం చేస్తూ శ్రీ తులసి ఆయుర్వేద ఆసుపత్రి శ్రీసిటీలో సమగ్ర ఆరోగ్య కేంద్రంగా ఎదుగుతుందని వ్యాఖ్యానించారు. శ్రీసిటీ సహజ సిద్ధ అనువైన వాతావరణం దీనికి అత్యంత అనుకూలంగా ఉంటుందని చెప్పారు.

# ఔషధ మొక్కలతో మెరుగైన అవకాశాలు - సీఈఓ ఆవుల చంద్రశేఖర్ వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

ఔషధ మొక్కల పెంపకం ద్వారా ఉపాధి అవకాశాలను మరింత మెరుగుపరచుకోవచ్చని ఆంధ్రప్రదేశ్ ఔషధ మొక్కలు, సుగంధ ద్రవ్యాల బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆవుల చంద్రశేఖర్ అన్నారు. శ్రీవెంకటేశ్వర ఆర్ట్స్ కాలేజీ (అటానమస్) బోటనీ విభాగంలో సోమవారం ఆయన అతిథి ఉపన్యాసమిచ్చారు. "ఔషధ మొక్కలు - ఉపాధి అవకాశాలు" అనే అంశంపై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఔషధ మొక్కల ప్రాముఖ్యతను గురించి చక్కగా వివరించారు. ఈ రంగంలో విద్యార్థులు, పరిశోధకులకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని సిఈఓ ఆవుల చంద్రశేఖర్ తెలిపారు. కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ - ప్రిన్సిపాల్ డాక్టర్ వై. మల్లికార్జునరావు, బోటనీ విభాగాధిపతి ఏ. సురేఖ, పూర్వ అధిపతి డాక్టర్ ఎం. నాగరాజు, ఫ్యాకల్టీలు డాక్టర్ ఎం. సుధాకర్, డాక్టర్ కె. సుజాత, ఎస్.వి ఆయుర్వేద కళాశాల






సహాయ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. పవన్ కుమార్, శ్రీకాళహస్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కె. సాయి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరంఔషధ మొక్కల పెంపకానికి అనువైన స్థలాన్ని కాలేజీ ప్రాంగణంలో సీఈఓ ఆవుల చంద్రశేఖర్ పరిశీలించారు. హెర్బల్ గార్డెన్ ను కూడా ఇక్కడ అభివృద్ధి చేయవచ్చని సూచించారు. ప్రాంగణంలో ఇప్పటికే ఉన్న మొక్కలను గుర్తించి వాటికి సంఖ్యలు కేటాయించాలని, రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయాలన్నారు. ఔషద మొక్కలు, హెర్బల్ నర్సరీ ఏర్పాటుకు తగిన ప్రతిపాదనలను పంపితే, ఆ ప్రాజెక్టుకు రూ. 6.25 లక్షల నిధులను మంజూరు చేయడానికి సీఈవో హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఏపీ ఔషధ మొక్కలు, సుగంధ ద్రవ్యాల బోర్డు సీఈవో ఆవుల చంద్రశేఖర్ అతిథి ప్రసంగం ఎంతో విలువైందన్నారు. ప్రత్యేకించి బోటనీ విభాగానికి, విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఔషధ మొక్కల విలువను గుర్తించేలా, ఆధునిక విజ్ఞానాన్ని ఉపాధి అవకాశాలను వివరించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 11

మంగళవారం 14, అక్టోబర్ 2025

# జి.ఎస్.టి 2.0 సంస్కరణల ప్రయోజనాలు






ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్: జి.ఎస్.టి 2.0 సంస్కరణల ప్రయోజనాల భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు "సూపర్ జి.ఎస్.టి – సూపర్ సేవింగ్స్" అనే ఒక నెలపాటు సమగ్ర అవగాహన కార్యక్రమం కొనసాగుతోంది. ఈ అవగాహన కార్యక్రమం మూడవ వారపు భాగంగా, బాలాజీ తిరుపతి జిల్లాలోని 6 సర్కిళ్లలోని కమర్షియల్ టాక్స్ శాఖ అధికారులందరూ, జిల్లా సమన్వయకర్త, జి.ఎస్.టి చాంపియన్‌షిప్ సంరక్షకుడైన తిరుపతి జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో, జిల్లా పర్యవేక్షణాధికారి అయిన అదనపు కమిషనర్ (ఎస్.టి) సమన్వయంతో, జిల్లా స్థాయి అధికారులు, ఎం.పి.డి.ఓలు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ / వార్డు సచివాలయ సిబ్బంది సహకారంతో, ముఖ్యంగా ఈ రోజు కార్మికశాఖ, పరిశ్రమలు , వాణిజ్యశాఖల సహకారంతో క్రింది కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

**ద్విచక్రవాహన ర్యాలీలు:**

ఈ రోజు తిరుపతి నగరంలో గిగ్ వర్కర్లు పాల్గొన్న ద్విచక్రవాహన ర్యాలీలు నిర్వహించబడ్డాయి. అదేవిధంగా గూడూరు, శ్రీకాళహస్తి, సుళ్లూరుపేట పట్టణాలలో, అలాగే తిరుపతి జిల్లాలోని కొన్ని మండల కేంద్రాలలో కూడా ర్యాలీలు నిర్వహించబడ్డాయి. ఈ ర్యాలీల ద్వారా వ్యాపారులు మరియు ప్రజలకు జి.ఎస్.టి 2.0 సంస్కరణల ప్రయోజనాలు, ధరల తగ్గింపుపై వాటి ప్రభావం, వినియోగదారులకు లభించే ఆదా గురించి అవగాహన కల్పించబడింది. ఇక ఈ సంస్కరణలు ఈ–కామర్స్ రంగం, గిగ్ ఎకానమీ వృద్ధికి దోహదపడతాయని, ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ ఉత్పత్తులపై డిమాండ్ పెరగడం ద్వారా డెలివరీ పార్ట్‌నర్లు, ప్యాకర్లు, డిజైనర్లు, క్లీనర్లు, ఎలక్ట్రీషియన్లు, బ్యూటీషియన్లు, కుక్స్ వంటి సేవా రంగ ఉద్యోగాలు పెరుగుతాయని, అలాగే డిజిటల్ ఫ్రీలాన్సర్లు – గ్రాఫిక్ డిజైనర్లు, కోడర్లు, వీడియో ఎడిటర్లు, సోషల్ మీడియా మేనేజర్లు వంటి వృత్తులకు కూడా కొత్త అవకాశాలు ఏర్పడతాయని వివరిస్తూ ప్రజలను చైతన్యపరిచారు.

**సెమినార్లు:**

ఈ రోజు తిరుపతిలోని సీ.టి. శాఖ కార్యాలయ సముదాయం హాల్లో చార్టర్డ్ అకౌంటెంట్లు, అలాగే చైతన్య కళాశాల ప్రాంగణంలో ఆర్థికవేత్తలు, వ్యాపారవేత్తలు, నిపుణులు పాల్గొన్న సెమినార్లు నిర్వహించబడ్డాయి.అలాగే జిల్లాలోని కొన్ని మండల కేంద్రాల్లో కూడా ఈ సెమినార్లు జరిగాయి. ఈ చర్చల్లో జి.ఎస్.టి 2.0 సంస్కరణల ప్రయోజనాలు, భవిష్యత్ ఆర్థిక ధోరణులు గురించి చర్చించబడింది. ఈ సంస్కరణలు వినియోగ ఆధారిత వృద్ధి, ఎంఎస్ఎంఈ మరియు గ్రామీణ సాధికారత, డిజిటల్ మరియు టెక్ ఆధారిత విధానాలు, కొత్త రంగాల అభివృద్ధికి మార్గం సుగమం చేస్తాయని నిపుణులు తెలిపారు.

ప్రధానంగా లాభపడే రంగాలు – టెక్స్టైల్స్, నిర్మాణం, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, వ్యవసాయం – పాడి, ఎఫ్ఎంసీజీ – ప్యాకేజ్డ్ ఫుడ్స్.ఈ సంస్కరణలు వ్యాపారవేత్తలకు ఆర్థిక, ఆపరేషనల్ అడ్డంకులను తగ్గించి, ఆవిష్కరణకు ప్రోత్సాహమిస్తూ, మార్కెట్ విస్తరణకు అవకాశం కల్పిస్తాయని, తద్వారా సమగ్ర ఆర్థిక వృద్ధి సాధ్యమవుతుందని హైలైట్ చేశారు.

**స్వదేశీ ఉత్పత్తుల ప్రదర్శన:**

ఈ రోజు పద్మశాలి మ్యారేజ్ హాల్, వెంకటగిరిలో స్వదేశీ ఉత్పత్తుల హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్ , అలాగే తిరుపతిలోని భవానీ నగర్‌లో త్యాగరాజ స్వామి మండపంలో జిల్లా స్థాయి షాపింగ్ ఫెస్టివల్, స్వదేశీ హ్యాండీక్రాఫ్ట్ మరియు ఇమిటేషన్ జ్యువెలరీ ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి. ఇది తిరుపతి జిల్లాలోని కొన్ని మండల కేంద్రాల్లో కూడా జరిగింది. ఈ ప్రదర్శనల ఉద్దేశం స్థానికంగా తయారైన ఉత్పత్తులను ప్రోత్సహించడం, స్వయం ఆధారితతను పెంపొందించడం, చిన్న , మధ్య తరహా పరిశ్రమలను ఆదుకోవడం. ప్రదర్శనలో భారతీయ ఉత్పత్తుల నాణ్యత, వైవిధ్యం, సృజనాత్మకతను ప్రదర్శిస్తూ, దిగుమతి ఉత్పత్తులపై ఆధారపడకుండా దేశీయ వస్తువులను వినియోగించాలనే అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలు మేక్ ఇన్ ఇండి యా, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలను బలపరుస్తూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా దేశీ కౌశల్యంపై గర్వాన్ని కలిగిస్తున్నాయి.

**డాక్యుమెంటేషన్ కార్యక్రమం:**

ఈ రోజు జి.ఎస్.డబ్ల్యూ.ఎస్. చాంపియన్లు జిల్లా వ్యాప్తంగా గ్రామ / వార్డు మరియు మండల స్థాయిలలో జి.ఎస్.టి 2.0 సంస్కరణలు మరియు సూపర్ జి.ఎస్.టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమాల మొదటి, రెండవ మరియు మూడవ వారాల కార్యక్రమాల షెడ్యూలింగ్, డాక్యుమెంటేషన్ పనులను పూర్తి చేశారు.

## నకిలీ మద్యం నిరసిస్తూ వైకాపా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

నాగలాపురం ప్రజాభూమి ప్రతినిధి : నాగలాపురం





కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యం తయారీలో పాలు పంచుకుని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సత్యవేడు నియోజకవర్గం సమన్వయకర్త నూక తోటి రాజేష్ విమర్శించారు. వైకాపా అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం 11 గంటలకు నాగలాపురం మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు వద్ద నుండి నూక తోటి రాజేష్ ఆధ్వర్యంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అక్రమ మద్యం తయారీదారులపై చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమ మద్యం తయారీదారులను ప్రోత్సహిస్తున్న కూటమి ప్రభుత్వం అక్రమ్ మద్యం వ్యాపారంతో ప్రజల ప్రాణాలను బలికుంటున్నారని నూక తోటి రాజేష్ అన్నారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బీరేంద్ర వర్మ, అపరంజి రాజు, చిన్న దొరై, జేబీఆర్ మునిరత్నం, శ్యామ్, నారాయణవనం ఎంపీపీ దివాకర్ రెడ్డి, జిల్లా వైకాపా కార్య నిర్వాహక కార్యదర్శి రాకేష్ కిరణ్, జిల్లా వాణిజ్య విభాగ సంయుక్త కార్యదర్శి అన్నాదొరై, కేవీబి పురం, సత్యవేడు, వరదయ్యపాలెం, నాగలాపురం మండల నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# సస్పెన్షన్‌లతో సాగిన అటవీ అధికారి కెరీర్

- ఆర్టి యాక్ట్ దుర్వినియోగం - ఉన్నతాధికారులను బ్లాక్ మెయిల్
- అనేక అవినీతి ఆరోపణలు శాఖ కుదేలైందని సిబ్బంది ఆవేదన

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి



2013 బ్యాచ్‌కు చెందిన అటవీ రేంజ్ అధికారి ఎఫ్ఓఆర్ పై వరుసగా అవినీతి, అధికార దుర్వినియోగం, ఆర్టి యాక్ట్ దుర్వినియోగం, శాఖ ప్రతిష్టను దెబ్బతీసే చర్యల పై సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. దూలపల్లి హైదరాబాద్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం కర్నూల్ ఫ్లయింగ్ స్క్వాడ్‌లో మొదటి పోస్టింగ్ పొందారు. అక్కడి నుంచే అక్రమ వసూళ్ల ఆరోపణలు మొదలయ్యాయని విచారణ అనంతరం ఆయన్ని సస్పెండ్ చేసినట్లు సమాచారం. తరువాత కడప సోషల్ ఫారెస్ట్రీ డివిజన్‌కు బదిలీ అయిన అక్కడ కూడా ఆర్థిక లావాదేవీల్లో అవకతవకల కారణంగా మరోసారి సస్పెండ్ అయినట్లు శాఖ వర్గాలు పేర్కొన్నాయి. అనంతరం తిరుపతి రేంజ్‌లో పదవి లభించగా అక్కడ ఎర్రచందనం అక్రమ రవాణా వ్యవహారంలో పాల్గొన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ కేసులో ఆయన్ని సస్పెండ్ చేయడంతో పాటు సంబంధిత ఫారెస్ట్ సెక్టార్ ఆఫీసర్ ఎఫ్ఎస్ఓ పై కూడా ఛార్జ్‌షీట్ జారీ చేసినట్లు సమాచారం. ఆ ఘటనతో ఎఫ్ఎస్ఓ అధికారి భవిష్యత్తు గందరగోళంలో పడింది. ప్రమోషన్ నిలిపివేయబడటంతో ఆమె హైకోర్టును ఆశ్రయించగా చివరికి కోర్టు ఆదేశాల మేరకు డిప్యూటీ రేంజర్‌గా పదోన్నతి పొందినట్లు తెలిసింది. అదే సమయంలో ఒక బీట్ గార్డ్ కు పింఛన్ నిరాకరించడం వల్ల ఆయన ఆవేదనలోనే మరణించారని సమచారం. అధికారి పలు సందర్భాల్లో ఆర్టిఐ చట్టాన్ని దుర్వినియోగపరుస్తూ 100కి పైగా ఫైల్స్ కోరడంతో శాఖాధికారులు, న్యాయ స్థానాలు కూడా సమయాభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని సహోద్యోగులు చెబుతున్నారు. తిరుపతిలోనే పోస్టింగ్ రావాలంటూ భార్య ప్రభుత్వ ఉద్యోగి అని తప్పుడు సమాచారాన్ని సమర్పించి కోర్టు ఆర్డర్ తెచ్చుకున్నాడని కూడా ఆరోపణలు ఉన్నాయి. జూ పార్క్‌లో జాయిన్ అయిన వెంటనే ఉన్నత అధికారిని బెదిరించి సుమారు 60 లక్షలు వసూలు చేసినట్లు ఆ డబ్బుతో స్వగృహ నిర్మాణం జరిపినట్లు వర్కర్లను వ్యక్తిగత పనులకే వాడుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జూ వాహనాలను వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించి నెలకు రూ.15 నుండి 17 వేల వరకు డీజిల్, ఆయిల్ ఖర్చులు చెల్లించినట్లు సిబ్బంది వివరించారు. జూ ఫీడ్ కాంట్రాక్టర్లతో పేచీలు పెట్టి నెలకు ఒక్కొక్కరి పై రూ.25 నుంచి 30 వేల వరకు బాధితులు తీసుకున్నట్లు కూడా తేలిందని సమాచారం. ఇలాంటి ఆరోపణలు వరుసగా ఎదురైనా ఆయనే కోర్టుల ద్వారా తిరిగి విధుల్లో చేరినట్లు తెలిసింది. ప్రస్తుతం ఆయన పై పలు కేసులు ఇంకా హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. తన సహోదరుడు ఒక లాయర్ కావడంతో తన పై ఉన్న అనేక కేసులను ప్రారంభ దశలోనే ఉండేటట్లు చూసుకుంటూ తన ఉద్యోగానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆయన అక్రమాల పర్వాలు కొనసాగిస్తున్నారు. ఈయన అవినీతి బ్లాక్ మెయిల్ తో ఉన్నతాధికారులే కాదు ప్రభుత్వాన్ని సైతం బ్లాక్మెయిల్ తో కోట్లు గడించారనేది అక్షర సత్యం ఉదాహరణకు కొన్ని కేసుల వివరాలు – క్రైమ్ నెంబర్ 722–2021 ప్రభుత్వం పైన క్రైమ్ నెంబర్ డబ్ల్యు పి 11–464–2019 ద ప్రిన్సిపాల్ చీఫ్ కన్జర్వేటర్ ఇలా చెప్పుకుంటూ పోతే 40 కేసులు



| | | | |
|---|---|---|---|
| 17 | WP/1945/2021 | M. Jagadeesh Chandra Prasad Versus The State of Andhra Pradesh | View |
| 18 | WP/19794/2020 | M JAGADEESH CHANDRA PRASAD Versus The State of Andhra Pradesh | View |
| 19 | WP/8724/2020 | M.Jagadeesh Chandra Prasad Versus The State of Andhra Pradesh | View |
| 20 | CC/736/2019 | M JAGADEESH CHANDRA PRASAD Versus DR MOHD. ILYAS RIZVI, IFS, PCCF | View |
| 21 | WA/325/2019 | The Pri. Chief Conservator of Forests Versus M.Jagadeesh Chandra Prasad, | Viewdetails for case number WA/325/2019 |
| 22 | WP/16245/2019 | M.Jagadeesh Chandra Prasad Versus The State of Andhra Pradesh | Viewdetails for case number WP/16245/2019 |
| 23 | WP/11464/2019 | M.Jagadeesh Chandra Prasad Versus The Principal Chief Conservator | |



| | | | |
|---|---|---|---|
| 1 | CC/2727/2025 | M. JAGADEESH CHANDRA PRASAD Versus G. ANANTHA RAMU, IAS | Viewdetails for case number CC/2727/2025 |
| 2 | CC/391/2025 | M JAGADEESH CHANDRA PRASAD Versus CHIRANJIV CHOUDARY,IFS | View |
| 3 | CC/3216/2024 | M JAGADEESH CHANDRA PRASAD Versus SMT P N ADILAKSHMI | Viewdetails for case number CC/3216/2024 |
| 4 | CC/3213/2024 | M JAGADEESH CHANDRA PRASAD Versus SMT P N ADILAKSHMI | Viewdetails for case number CC/3213/2024 |
| 5 | CC/1930/2024 | M Jagadeesh Chandra Prasad Versus Chiranjiv Choudary, | View |
| 6 | WP/10063/2024 | M JAGADEESH CHANDRA PRASAD Versus THE STATE OF ANDHRA PRADESH | Viewdetails for case number WP/10063/2024 |
| 7 | WP/9880/2024 | M JAGADEESH CHANDRA PRASAD Versus THE STATE OF ANDHRA APRADESH | Vie |
| 8 | CRLP/10591/2022 | M. JAGADEESH CHANDRA PRASAD Versus THE STATE OF ANDHRA PRADESH | Viewdetails for case number CRLP/10591/2022 |

వరకు అనేక అధికారులను చీప్ ఆఫీసర్లను, రాష్ట్ర ప్రభుత్వాన్ని సైతం బెదిరించుకుంటూ కోట్లు గడిస్తూ తన అవినీతి సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటున్నారని అనేక ఆరోపణలు వెల్లి వెతుతున్నాయి. ఇకనైనా ప్రభుత్వం చొరవ తీసుకొని ఇలాంటి అక్రమార్కుల పైన చర్యలు తీసుకొని వెంటనే ఉద్యోగం నుండి తొలగించడమే కాక అతని అవినీతి సొమ్మును రికవరీ చేయాలని పలువురు ప్రజా సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి...

# పేదల ప్రాణాల మీద కూటమి ప్రభుత్వం లాభాలు

- ఎన్- బ్రాండ్ కల్తీ మద్యంతో ప్రజలారా తస్మాత్ జాగ్రత్త
- శ్రీకాళహస్తి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వరకు నిరసన ర్యాలీ
- కల్తీ మద్యం అరికట్టాలి అంటూ నినాదాలు
- నారా వారి సారా అరికట్టాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు
- నకిలీ లిక్కర్ కేసులో ఉన్న కూటమి నేతల్ని ప్రభుత్వం వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్




నారా వారి నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ ఎత్తున నిరసన తెలియజేశారు. శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి నిరసన ర్యాలీ చేస్తూ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఎక్సైజ్ శాఖ వారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కల్తీ లిక్కర్ తాగి ఇప్పటికే ఎంతో మంది అమాయకులు చనిపోయారు. తాళిబొట్లు తెగిపోయి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఈ కల్తీ లిక్కర్ వ్యవహారాన్ని ఎంత మాత్రం సాధారణ విషయంగా చూడకూడదు. తూతూమంత్రంగా కమిటీలు వేసి నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తే వైయస్సార్సీపీ చూస్తూ ఊరుకోదు. బాధితుల కుటుంబాలకు న్యాయం జరగాలంటే సీబీఐ విచారణ జరపాలి. శ్రీకాళహస్తిలో మహిళలు సైతం తమ తోబుట్టువులు, భర్తల ప్రాణాలు కాపాడేందుకు వైయస్సార్సీపీతో చేతులు కలపాలి. శ్రీకాళహస్తిలోని బెల్ట్ షాపులు, పర్మిట్ రూమ్‌లు రద్దు చేసేదాకా ఉద్యమిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు.తారక శ్రీనివాసులు, వైయస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి ఓడూరు.గిరిధర్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం.వాసుదేవ నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వయ్యాల.కృష్ణారెడ్డి, జడ్పీటీసీ సంధ్య రాణి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఏర్పేడు మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, తొట్టంబేడు మండల అధ్యక్షుడు కోగిలి సుబ్రహ్మణ్యం, రేణిగుంట మండల అధ్యక్షుడు గంగారి.రమేష్, ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి, కోవి.చంద్రయ్య నాయుడు, రేణిగుంట సర్పంచ్ నగేష్, రేణిగుంట టౌన్ ప్రెసిడెంట్ ప్రభాకర్, మున్నా రాయల్, యువజన విభాగం అధ్యక్షుడు సురావారి సురేష్ ,గోర, ఉత్తరాజి శరవణ కుమార్, కంట.ఉదయ్ కుమార్, బుల్లెట్.జయశ్యామ్ రాయల్, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పటాన్ ఫరీద్, డాక్టర్ వింగ్ ప్రెసిడెంట్ శంకర్, యువజన విభాగం టౌన్ ప్రెసిడెంట్ ముని కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పసల కృష్ణయ్య, ఫజల్, నారాయణ, శివ కుమార్ యాదవ్, గఫూర్, ముద్దుమూడి రవి, సురేంద్ర యాదవ్, కొత్తపాటి.శ్రీనివాస్ రెడ్డి, పులి.రామచంద్ర, కంచి.గురవయ్య, ముత్తు, కుమార్, అస్లాం, సుమతమ్మ, సాగిరబి, షర్మిల ఠాగూర్, భారతమ్మ, చెంచయ్య నాయుడు, భాస్కర్ ముదిరాజ్, గంగాధరం, జనార్దన్ యాదవ్, మునిశేఖర్ రెడ్డి, వయ్యాల మనోహర్ రెడ్డి, మనోహర్, రంగయ్య, టైలర్.శ్రీను, విజయ భాస్కర్ రెడ్డి, జీవీకే రెడ్డి, జై కృష్ణారెడ్డి, కేశవ, సతీష్, సూర్యా, దినేష్ తదితరులు పాల్గొన్నారు...



# 138 జీవో ప్రకారం జీతాలు చెల్లించాలి - ఏఐటియుసి

- జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా
- రాష్ట్ర వ్యాప్త ఆందోళనలలో భాగంగా మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్‌కి వినతి పత్రం

ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు

ఏఐటియుసి అనుబంధ కార్మిక సంఘమైన మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి రాధాకృష్ణ లు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 138వ నెంబర్ జీవో ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు కానీ అలాగే సెక్యూరిటీ కార్మికులకు నెలకు 18,600 రూపాయల వేతనం చెల్లించాలని అందులో ఈఎస్ఐ పిఎఫ్ పోను ప్రతి కార్మికునికి 16 వేల రూపాయల వేతనం ఇవ్వాల్సి ఉండగా పది వేలు 11వేల రూపాయలతో అరాకొర జీతాలతో కార్మికులను దోపిడీ చేస్తున్నారని అలాగే సూపర్వైజర్లకు 21,600/- అందులో ఈఎస్ఐ పిఎఫ్ పోను ప్రతి కార్మికునికి 18600/- వేతనం ఇవ్వాల్సి ఉండగా పది వేలు 11 వేల రూపాయలతో అరాకొర జీతాలతో కార్మికులను దోపిడీ చేస్తున్నారని దీనికి వ్యతిరేకంగా ఏఐటీయూసీ గత కొంత కాలంగా పెద్ద ఎత్తున పోరాటాలు సాగిస్తున్నదని వారు అన్నారు. గతంలో కాంట్రాక్టును నిర్వహించిన ఏ వన్ కాంట్రాక్టర్ కార్మికులను నిలువు దోపిడీ చేసి కార్మికుల వద్ద నుండి ఈఎస్ఐపిఎఫ్ డబ్బులు జమ చేయకుండా కార్మికులను అనేక ఇబ్బందులకు గురి చేశారని ఇప్పటికి కార్మికులకు చెల్లించవలసిన పాత బకాయిలు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నారని పద్మావతి కాంట్రాక్టర్ కూడా కార్మికులకు 138వ జీవో ప్రకారం జీతాలు చెల్లించాలని ఖాళీలను భర్తీ చేయాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యంతో కూడిన జీతాలు చెల్లించాలని డి.ఎం.హెచ్.ఓ సంతకంతో అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కార్మికులు రెస్ట్ తీసుకోవడానికి రెస్ట్ గదిని ఏర్పాటు చేయాలని వారు అన్నారు. ఈ మహా ధర్నాలో ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఎన్.డి రవి మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్రలు మాట్లాడుతూ.. కార్మికుల సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి అని కాంట్రాక్టర్లు కార్మిక దోపిడీఏ ప్రధమ కర్తవ్యంగా భావించి కార్మిక దోపిడీ ని కార్మికుల కనీస సౌకర్యాలు కూడా ఇవ్వటం లేదని గతంలో కూడా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని సమస్యలను పరిష్కరించాలని ప్రయత్నం చేసిన అది అమలు జరగలేదని అందుకే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన కాంట్రాక్టర్ ద్వారా అయినా జీవో ప్రకారం జీతాలు సాధించడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నామని కూటమి ప్రభుత్వం అయినా కార్మికుల దోపిడీని అరికట్టడం కోసం కాంట్రాక్టర్లను నిరోధించాలని కార్మికులకు న్యాయం జరగాలని వారు అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కి నాయకులు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐసీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఉదయ్ కుమార్ నగర ఆఫీస్ బేరర్స్ వెంకటేష్ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నరసింహులు మరియు నాయకులు కిషోర్, వరలక్ష్మి, పద్మ, నాగభూషణం, సుశీల, సులోచన, సునీల్, వనజ, పార్వతి, తదితరులు పాల్గొన్నారు...



## వేలాది ఎకరాలు ఆక్రమించుకున్న భూ కబ్జాదారుల రాజకీయ నాయకులపై చర్యలేవీ

### వ్యవసాయ కార్మిక సంఘం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



మండల పరిధిలోని నాయన పల్లె 217.129 సర్వే నెంబర్లలో అదేవిధంగా పొలంలో వందలాది ఎకరాలు చేతుల్లో ఉందని దానిని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకొని పేదలకు పంపిణీ చేయాలని ఈ విషయంపై వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముందు రిలే.నిహార దీక్షలు చేపట్టారు ఈ యొక్క కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వేలాది ఎకరాలు రాజకీయ నాయకులు భూ కబ్జాదారులు అక్రమంగా రాత్రులకు రాత్రులు భూమి చదును చేసుకుని దొంగ ట్రాన్సుర్లు బిగించి దొంగ కరెంటు లైన్లు లాగించుకుని పేదల కడుపు కొట్టారని ఇదంతా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ భూములను పేదలకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు వారం రోజుల్లో రిలే నిరాహార దీక్ష లు చేపడుతున్న పేదలకు కచ్చేతమైన రెవెన్యూ అధికారులు హామీ ఇవ్వకపోతే ఈనెల 20వ తేదీ సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు అక్కేమ్ గుండ్ల రెవెన్యూ పొలంలో మండలంలోని ఆమగంపల్లె ఇటుకలపాడు వరికుంట్ల సావిశెట్టిపల్లె నాయన పల్లె కోడిగుడ్లపాడు బాలాయపల్లె గ్రామాల పేద ప్రజలు గత పది సంవత్సరాల నుండి భూమి సాగు చేసుకుంటున్నారు వాటికి కూడా పట్టాలు ఇవ్వమంటే రెవెన్యూ అధికారులు నిర్లక్ష్య ధోరణి వహిస్తున్నారని ఆయన అన్నారు రెవెన్యూ అధికారులు ఇలానే నిర్ల నిర్లక్ష్యం చేస్తే ఈనెల 20వ తేదీ ముట్టడి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ జిల్లా కమిటీ సభ్యులు పోలయ్య, వీరయ్య, సుదర్శన్ బాబు, వెంకటేష్, కిరణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన టీచర్లకు ఎస్టియు అభినందనలు

ప్రజాభూమి పోరుమామిళ్ల :




నూతన ఉపాధ్యాయులుగా మండలంలోని వివిధ పాఠశాలల యందు విధులలో చేరిన వారిని ఎస్టియు నాయకులు కలిసి అభినంద నలు తెలియజేశారు.డీఎస్సీ 2025 ద్వారా నియామకాలు పొంది కలసపాడు జడ్పీ బాయ్స్ హైస్కూల్, ఎగువరామాపురం జడ్పీ హైస్కూల్, బ్రాహ్మణ పల్లె రాజుపాలెం ప్రాథమిక పాఠశాలల యందు స్కూల్ అసిస్టెంట్లుగా ఎస్జీటీలుగా విధులలో చేరిన సుబ్బరాయుడు, గుర్రప్ప,శ్రావణి, బాలయ్య,నాయబ్ రసూల్,వైష్ణవి,శివశంకర్, రంగనాయకులు,శివశంకర్ రెడ్డి లను ఎస్టీయూ కలసపాడు మండల శాఖ ఆధ్వర్యంలో కలిసి శాలువాతో అభినందనలు తెలియజేయడంతో పాటు,వారికి అవసరమైన సర్వీస్ రిజిస్టర్లు,వివిధ రకాల అప్లికేషన్లు, ప్రొఫార్మాలతో కూడిన సమాచారదర్శినిలను అందజేయడమైనది. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యాయులను ఉద్దేశించి ఎస్టియు రాష్ట్ర,జిల్లా నాయకులు పి.రమణారెడ్డి,ఎం.శేఖర్ బాబు, ఎస్.వి.సత్య నారాయణలు మాట్లాడుతూ అన్ని వృత్తులలో కల్లా ఎంతో విలువైన ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన మీరు ధన్యులని, మన వంతు బాధ్యతగా వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేద్దామన్నారు.మన న్యాయమైన డిమాండ్లు,సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయడానికి కూడా ఎస్టీయూ తో కలిసి ముందుకు సాగాలన్నారు. స్వాతంత్ర్యం రాకమునుపే ఆవిర్భవించిన నాటి నుండి ఉపాధ్యాయ,విద్యారంగ సంక్షేమమే ధ్యేయంగా,హక్కులు బాధ్యతలను రెండు కళ్ళుగా భావించి పనిచేస్తున్న ఎస్టీయూలో సభ్యులుగా చేరాలని కోరారు.మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సి.వెంకటరెడ్డి, బి.ఎన్.వి.ప్రసాద్ లు మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులకు సర్వీసు అందించడంలోనూ ఉద్యమాలు చేయడంలోనూ అదే విధంగా సామాజిక సేవలో సైతం ఎస్టియు అహర్నిశలు పనిచేస్తుందన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం నిరంకుశ ధోరణిలతో ఉపాధ్యాయ విద్యారంగం ఎన్నో సమస్యలను ఎదుర్కొంటుందని ఆ సమస్యల పరిష్కారం కోసం ఎస్టియుతో కలిసి నడవాలన్నారు. సంఘ నాయకులుగా ముందుకు రావాలనుకునే వారికోసం ఎస్టీయూ ఒక మంచి వేదిక,అవకాశం కల్పిస్తుందన్నారు.నూతన ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్.వి.రమణయ్య, జె మెర్సీ మాలిని సంఘ నాయకులు కె.వి.సత్యనారాయణ,కే.శ్రీనివాసులు,ఎం.వి రమణ,కమాల్, శివారెడ్డి,బ్రహ్మారెడ్డి, బాలరాజునాయక్, విజయభాస్కర్ రెడ్డి వినోద్ కుమార్ నాగిరెడ్డి, వీరారెడ్డి పాల్గొన్నారు.

## లంకమల అటవీప్రాంతంలో వన్యప్రాణుల సంరక్షణకు గట్టి చర్యలు

### నిత్యపూజేశ్వర ఆలయం పరిసరాలలో ప్లాస్టిక్ పునరుద్ధరణపై చర్యలు

ప్రజాభూమి ఒంటిమిట్ట:



సిద్దవటం మండలం వంతాటిపల్లి గ్రామం సమీపంలో ఉన్న లంకమల అటవీ ప్రాంతంలోని శ్రీ నిత్యపూజేశ్వర కోన పంచలింగాల ఆలయం పరిసరాలలో వన్యప్రాణుల సంరక్షణ దృష్ట్యా ప్లాస్టిక్ రహిత చర్యలు చేపట్టినట్టు ఆలయ ఇన్‌చార్జ్ ఈవో శ్రీధర్ తెలిపారు సోమవారం నాడు ప్రత్యేక కార్యక్రమంగా, ఆలయం చుట్టూ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్లాస్టిక్, పొలిథిన్ వంటి హానికర పదార్థాలను కూలీలతో సహాయంతో పూర్తిగా తొలగించారని తెలిపారు. భక్తులు ఆలయ దర్శనానికి వస్తున్నపుడే ప్లాస్టిక్ సామగ్రిని తీసుకురాకూడదని, అది వన్యప్రాణుల జీవనానికి ప్రమాదకరమని ఈవో శ్రీధర్ స్పష్టంగా పేర్కొన్నారు "శ్రీ నిత్యపూజేశ్వర కోన ఆలయం లంకమల అటవీ ప్రదేశంలో నెలకొన్న అనిర్వచనీయ దైవికత కలిగిన ప్రదేశం. ఇక్కడి వన్యజీవుల పరిరక్షణ మనందర బాధ్యత. భక్తులు తమ కర్తవ్యాన్ని గుర్తించి సహకరించాలని కోరుతున్నాం," అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ శాఖ సిబ్బంది చంద్ర, ఇతర అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, భక్తులు ఈ చర్యను ప్రశంసించారు. భవిష్యత్‌లో ఇలాంటి చర్యలు ముమ్మరంగా కొనసాగుతాయని ఆలయ అధికారులు తెలిపారు.

## బాలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలంటూ అభిమానులు ప్లకార్డుల ప్రదర్శన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలంటూ అభిమానులు శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం రూరల్ మండలం కిరికెర వద్ద బాలయ్య కాన్వాయ్ ముందు ప్ల కార్డులు ప్రదర్శించారు. సోమవారం రూరల్ మండలం కిరికెర పంచాయతీ పరిధిలోని బసవనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తరగతి గదులను ప్రారంభించి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి రూ. 1 కోటితో బసవనపల్లి నుండి భరత్ నగర్ వరకు నూతనంగా నిర్మాణం చేసిన బీటి రోడ్ ప్రారంభానికి వెళ్లే సమయంలో బాలయ్య అభిమానులు తన కాన్వాయ్ ఎదురుగా ప్ల కార్డులు ప్రదర్శిస్తూ బాలకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలని నినాదాలు చేశారు. ఇది గమనించిన బాలకృష్ణ కారులో నుంచి దిగి అభిమానులకు సర్ది చెప్పారు. ఇది ఇలా ఉండగా సూపర్ జీఎస్టి పై పట్టణంలో బాలకృష్ణ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ తో పాటు అభిమానులు బాలకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలంటూ అంబేద్కర్ సర్కిల్ లో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ అభిమానుల సంఘం జాతీయ కన్వీనర్ సతీష్ కుమార్, మాజీ సర్పంచ్ రాము, వందలాదిమంది అభిమానులు పాల్గొన్నారు. కాగా స్వయానా అభిమానులే బాలకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలంటూ ప్ల కార్డులు ప్రదర్శించడం చర్చనీయాంశమవుతోంది.

## భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం: తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు

### ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భరోసా

ప్రజా భూమి ఒంటిమిట్ట:



భూ సమస్యల పరిష్కారంలో నిరంతరం కృషి చేసి అర్హులకు న్యాయం చేస్తానని సిద్ధవటం మండల తాసిల్దార్ శ్రీ ఆకుల తిరుమల బాబు హామీ ఇచ్చారు. సోమవారం నాడు మండల కేంద్రమైన తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూ అన్యాయాలపై ప్రజలు సమర్పించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, ఆయా సమస్యలకు పరిష్కార మార్గాలు చూపి, అర్హులైన వారికి న్యాయం చేయడమే తన ప్రధాన కర్తవ్యమని చెప్పారు. సోమశిల ముంపు బాధితులకు ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలు కొంతమంది అనధికారికంగా ఆక్రమించారని, పెద్దపల్లి, శాఖరాజుపల్లి రెవిన్యూ పరిధిలోని మాధవరం, ఉప్పరపల్లి గ్రామాల నుంచి దాదాపు 15 పైగా ఫిర్యాదులు వచ్చినట్టు తెలిపారు ఈ ఫిర్యాదులన్నింటినీ పరిశీలించి, భూ ఆక్రమణలను తొలగించి అసలైన లబ్ధిదారులకు హక్కులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు స్పష్టంచేశారు. ప్రభుత్వ డీకేటి భూములు, నిరుపేదల ఇండ్ల స్థలాలపై అన్యాక్రమణలు జరిగితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారులు ముందుకు తీసుకొచ్చి పరిష్కారం పొందేలా ఏర్పాటు చేసిన వేదికలు మరింత ఫలప్రదం కావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## టిడిపి మండల కన్వీనర్ ను సన్మానించిన జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మండల కన్వీనర్ గా ఎన్నికైనా సింగారెడ్డి రామముని రెడ్డిని, టిడిపి పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన వేమకుమార్ లను పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు డా.దాసరి రవిశంకర్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ రాజకీయాలు ప్రజాసేవకు ప్రతీక అని, పార్టీకి కష్టపడి పనిచేసిన సీనియర్, యువ నాయకులకు ఈ పదవులు రావడం ఆనందకరమైన విషయమని అన్నారు. రామముని రెడ్డి, వేమకుమార్ ల నాయకత్వం లో వేంపల్లె మండలంలో పార్టీ మరింత బలపడుతుందనే విశ్వాసం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులలో, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి నడిపించాలని దాసరి రవిశంకర్, మండల కన్వీనర్ రామముని రెడ్డిని కోరారు. అనంతరం టిడిపి మండల కన్వీనర్ సింగారెడ్డి రామముని రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి కృషి చేస్తానని, మండలంలోని ప్రతి గ్రామానికి చేరుకుని ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేస్తామనీ, స్థానిక సమస్యలు, తాగునీరు, విద్యుత్, రైతు సంక్షేమం వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటామని అన్నారు. అలాగే మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం మా ప్రధాన ధ్యేయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కూటమి నాయకులు మహమ్మద్, శ్రీనివాసులు, పీరాసాహెబ్, ఫయాజ్, జబిబుల్లా, సుధాకర్ రెడ్డి, శివసాగర్ రెడ్డి, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన కలిగించిన వ్యవసాయ విద్యార్థులు

### ప్యాలకుర్తిలో గ్రామీణ ఔత్సాహిక అవగాహన అభివృద్ధి కార్యక్రమం

ప్రజాభూమి ఒంటిమిట్ట:



కర్నూలు జిల్లా కుడుమూరు మండలానికి చెందిన ప్యాలకుర్తి గ్రామంలో సోమవారం నాడు గ్రామీణ ఔత్సాహిక అవగాహన అభివృద్ధి కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, మహానంది క్యాంపస్‌కు చెందిన విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా విద్యార్థులు ప్రధాన పంటలపై వచ్చే కీటకాలు, వ్యాధులపై రైతులకు అవగాహన కలిగించారు. ముఖ్యంగా పత్తి, మిరప, అరటి, పసుపు, వెల్లుల్లి, వరి, జొన్న పంటలపై ఆశించే తెగుళ్లు, వాటి నివారణ చర్యలపై వివరమైన సమాచారాన్ని అందించారు. వ్యవసాయంలో సమకాలీన సాంకేతికత, జైవిక నియంత్రణ విధానాలు, సమర్థవంతమైన ఉల్లేఖనం వంటి అంశాలపై రైతులకు స్పష్టతనిచ్చేలా సదస్సు సాగింది ఈ సందర్భంగా గ్రామంలో ప్లే కార్డులతో గ్రామీణ రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. పంటల పట్ల మెలుకువలు, నూతన సాగు పద్ధతులపై అవగాహన కలిగించారు. ఇక సచివాలయం సమీపంలోని ప్రాంగణంలో విద్యార్థులు వివిధ పంటల ఆకృతులను ముగ్గుల రూపంలో చిత్రీకరించి, వాటిపై వివరణాత్మక పోస్టర్లను ప్రదర్శించారు గ్రామస్థులు, రైతులు విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. వ్యవసాయ విద్యార్థులు నేరుగా భూమిలోకి దిగడం, రైతులతో ప్రత్యక్షంగా మమేకమవడం అభినందనీయమని పేర్కొన్నారు.

## స్వచ్ఛమైన గాలి సుస్థిర అభివృద్ధికి సంకేతం - ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర




ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా జరిగిన ర్యాలీలో సుస్థిర అభివృద్ధికి- స్వచ్ఛమైన గాలి ప్రాముఖ్యమైనదని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర తెలియజేశారు. ఈ ర్యాలీ కళాశాల నుండి ప్రారంభమై గాంధీ రోడ్డు మీదుగా మరలా కళాశాలకు చేయడం జరిగినది. ఈ సమయంలో విద్యార్థిని, విద్యార్థులు పచ్చని చెట్లు- ప్రగతికి మెట్లు, ఆరోగ్యకరమైన దేశం - అదే సంపన్న దేశం, పర్యావరణ ప్రగతి- సుస్థిర అభివృద్ధి వంటి స్లోగన్స్ తో పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎం ఓబులరెడ్డి, అధ్యాపకులు వినోద్, డా.సుధాకర్, రాజారెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి మండల కన్వీనర్ ను సన్మానించిన జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్



ప్రజాభూమి, వేంపల్లె

తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మండల కన్వీనర్ గా ఎన్నికైనా సింగారెడ్డి రామముని రెడ్డిని, టిడిపి పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన వేమకుమార్ లను పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు డా.దాసరి రవిశంకర్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ రాజకీయాలు ప్రజాసేవకు ప్రతీక అని, పార్టీకి కష్టపడి పనిచేసిన సీనియర్, యువ నాయకులకు ఈ పదవులు రావడం ఆనందకరమైన విషయమని అన్నారు. రామముని రెడ్డి, వేమకుమార్ ల నాయకత్వం లో వేంపల్లె మండలంలో పార్టీ మరింత బలపడుతుందనే విశ్వాసం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులలో, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి నడిపించాలని దాసరి రవిశంకర్, మండల కన్వీనర్ రామముని రెడ్డిని కోరారు. అనంతరం టిడిపి మండల కన్వీనర్ సింగారెడ్డి రామముని రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి కృషి చేస్తానని, మండలంలోని ప్రతి గ్రామానికి చేరుకుని ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేస్తామనీ, స్థానిక సమస్యలు, తాగునీరు, విద్యుత్, రైతు సంక్షేమం వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటామని అన్నారు. అలాగే మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం మా ప్రధాన ధ్యేయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కూటమి నాయకులు మహమ్మద్, శ్రీనివాసులు, పీరాసాహెబ్, ఫయాజ్, జబిబుల్లా, సుధాకర్ రెడ్డి, శివసాగర్ రెడ్డి, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

ప్రజాభూమి,పులివెందుల



పులివెందులకాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి ఆదేశాల మెరకు పట్టణ అధ్యక్షులు బోనాల ఖాదర్ వల్లి నేతృత్వం లో ఓటర్ల జాబితాలోని అవకతవకలను నిరసిస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రచారం సోమవారం వారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు పులివెందుల కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షులు బోనాల ఖాదర్ వల్లి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న ఎన్డీఏ కూటమిపై విమర్శలు చేస్తూ, ప్రజల ఓట్లను దోచి మూడోసారి అధికారంలోకి వచ్చినట్టు కాంగ్రెస్ పార్టీ ఆవేదన వ్యక్తం చేస్తుందన్నారు. ఓటర్ల జాబితాల్లో లేని ఓట్లను ఉన్నట్లుగా చూపించడం, నిజమైన ఓట్లను తొలగించడం వల్ల ప్రజాస్వామ్యం అవమా నించబడిందని, ఆయన అన్నారు. నిజమైన ఓటర్లు తమ హక్కులను వినియోగించలేకపో తున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రమేష్,మహిళా నాయకులు విజయ,నాయకులు చంద్రబాబు,ఆదిల్ పాల్గొన్నారు.

## రైతులను రాజులుగా చూడాలన్నదే పులివెందుల టిడిపి ఇన్చార్జ (బీటెక్ రవి) లక్ష్యం

### మార్కెట్ యార్డ్ చైర్మన్ ను సన్మానించిన ఎస్సీ సెల్ నాయకులు

ప్రజాభూమి,పులివెందుల



ఈ-నామ్ విధానం అమలు పరుస్తున్న పులివెందు ల మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్ కు సోమవారం ఆయన కార్యాలయంలో ఎస్సీ సెల్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కడప జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి అంబకపల్లి మునెయ్య పులివెందుల ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలుడు టిడిపి ఎస్సీ సెల్ తొండూరు మండల అధ్యక్షులు మిద్దె. మురళి లు మాట్లాడుతూ రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించడానికి ప్రభుత్వం ఈ-నామ్ విధానం తీసుకొచ్చింది అన్నారు. ఈ- నామ్ ద్వారా రైతులకు కలిగేప్రయోజనాలుదేశవ్యాప్తంగా ఉన్న కొనుగోలుదారులతో నేరుగా అనుసంధానం కావచ్చు అన్నారు.మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతులకు మంచి ధర లభించేలా చేస్తుంది అన్నా రు.రైతుల తమ చీనీకాయలను తమ తోటలోనే గ్రేడింగ్ చేసుకొని మార్కెట్ యార్డుకు తీసుకుని వస్తే మంచి ధర లభిస్తుందన్నారు. అంతకుముందుగా మార్కెట్ యార్డ్ చైర్మన్ ను వారు దుశ్శాల్వాతో పూలహారంతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# రాజధాని అభివృద్ధి యాత్ర ఆరంభం: రైతుల ఇబ్బందులు పోగొట్టి రెట్టింపు గౌరవం వచ్చేలా చేస్తాం

**రాజధాని ఏర్పాటుకు దారి చూపింది అమరావతి రైతులే**
**-ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**
**సీఆర్డీఏ భవనాన్ని ప్రారంభించిన సీఎం**
**రైతు సమస్యల పరిష్కార బాధ్యతను పెమ్మసాని, నారాయణ, శ్రావణ్ కుమార్‌లకు అప్పజెప్పిన ముఖ్యమంత్రి**

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి



రాజధాని అభివృద్ధి యాత్ర ఆరంభమైందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జీం7 విధానంలో నిర్మించిన సీఆర్డీఏ భవనాన్ని సోమవారం ఉదయం 9.55 గంటలకు సీఎం చంద్రబాబు రాజధానికి భూములు ఇచ్చిన రైతులతో కలిసి ప్రారంభించారు. సీఆర్డీయే, ఏడీసీఎల్‌తో పాటు మున్సిపల్ శాఖకు సంబంధించిన అన్ని విభాగాలు ఒకే చోట నుంచి కార్యకలాపాలు నిర్వహించేలా ప్రభుత్వం భవన నిర్మాణాలు చేపట్టింది. ఈ కార్యాలయంలో ప్రారంభం అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రాష్ట్ర విభజన తర్వాత రాజధాని లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. రాజధాని ఎక్కడ పెట్టాలనే అంశాన్ని కూడా చెప్పకుండా విభజన చేశారు. రాజధాని కోసం జాగా కూడా లేని పరిస్థితుల్లో రాష్ట్ర విభజన చేశారు. రాజధాని విషయంలో నాటి యూపీఏ ప్రభుత్వం లేనిపోని పంచాయితీ పెట్టింది. రాష్ట్రం మధ్యలో రాజధాని పెడితే అందరికీ బాగుంటుందని అమరావతిలో ఏర్పాటు చేశాం. రాజధాని నిర్మాణానికి భూమి కావాలి... ప్రణాళికలకు అనుగుణంగా రాజధాని నిర్మించగలరా అని అనుమానపడ్డారు. సైబరాబాద్ నిర్మించిన అనుభవంతో అమరావతి నిర్మాణం ప్రారంభించాం. భూమి కోసం ఎదురుచూస్తున్న సమయంలో అమరావతి రైతులు నాకు దారి చూపారు. రాజధాని నిర్మాణానికి భూ సమీకరణ అనే కొత్త విధానాన్ని తెచ్చాం. సమీకరణ విధానాన్ని విజయవంతం చేసిన చరిత్ర అమరావతి రైతులదే. ప్రపంచంలో ఎక్కడా ల్యాండ్ పూలింగ్ విధానం లేదు...మనమే ఈ విధానాన్ని తెచ్చాం... సక్సెస్ చేశాం. అమరావతి పనుల రీ-స్టార్ట్ తర్వాత మొదటిగా సీఆర్డీఏ బిల్డింగ్ ప్రారంభమైంది.. నాకు సంతోషంగా ఉంది. సీఆర్డీఏ భవన ప్రారంభం రాజధాని అభివృద్ధి యాత్రకు ఆరంభం."అని ముఖ్యమంత్రి వివరించారు.

**రాజధాని పోరాటంలో జోలె పట్టాను**

"రాజధాని కోసం అమరావతి మహిళా రైతులు రోడ్డెక్కి పోరాడారు...గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేశారు. రైతుల ఉద్యమానికి మద్ధతుగా నేను కూడా జోలె పట్టాను...ఉద్యమానికి అండగా నిలిచాను. కష్టాలు మరిచిపోవద్దు... రైతులు చేసిన త్యాగాల ఫలితాలను రైతులే అనుభవించాలి.. నేను దానికి పూర్తిగా కట్టుబడి ఉన్నాను. ఫేజ్-1లో ల్యాండ్ పూలింగ్ కింద భూములిచ్చారు. భూములిచ్చినందుకు గత పాలకులు మిమ్మల్ని నానా హింసలు పెట్టారు. రాజధాని ఎడారి అన్నారు... వేశ్యల రాజధాని అన్నారు. ఎంతో అపహాస్యం చేశారు. రైతులకు రెట్టింపు గౌరవం దక్కేలా... రెట్టింపు ఫలాలు అనుభవించేలా చేస్తాం. అమరావతి ఓ మునిసిపాలిటీగా మిగిలిపోకూడదంటే అందుకు తగ్గ మౌలిక సదుపాయాలు అవసరం. అమరావతి పరిపాలనకు కేంద్ర బిందువుగా ఉంటుంది. రైతులు వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటే అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు. ఇంటికో పారిశ్రామికవేత్త విధానం అమరావతి నుంచే ప్రారంభం కావాలి. అమరావతి అభివృద్ధికి ఆటంకాలు లేవు. అమరావతిని క్వాంటం వ్యాలీ చేస్తున్నాం... విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. ఒకప్పుడు ఐటీ.. ఇప్పుడు క్వాంటం, డేటా సెంటర్, ఏఐ వంటి టెక్నో రంగాలదే హవా. అమరావతి రైతుల అభివృద్ధికి అండగా ఉంటాం... చేయూతనిస్తాం. రాజధాని అమరావతి పునాదులు చాలా బలంగా ఉన్నాయి. దేశంలోని పవిత్ర దేవాలయాలు, మసీదులు, చర్చీల నుంచి మట్టి, జలాలు తెచ్చి శంకుస్థాపన చేశాం.

**రాజధాని రైతుల సమస్యల పరిష్కార బాధ్యత ఆ ముగ్గురిదే**

"రాజధాని రైతులకు ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూస్తాం. రైతులకు ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం. రాజధాని రైతుల సమస్యలు పరిష్కరించే బాధ్యతను కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తీసుకోవాలి. రైతులతో నిరంతరం మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యతను ఈ ముగ్గురు తీసుకుంటారు. అప్పటికీ ఇంకా పరిష్కారం కాని సమస్యలేమైనా ఉంటే నేను బాధ్యత తీసుకుంటాను. హైటెక్ సిటీ నిర్మాణం మొదలు పెట్టే నాటికి అక్కడ ఎకరం రూ.లక్ష ఉండేది...ఇప్పుడు రూ.177 కోట్లకు చేరింది. అమరావతి ప్రాజెక్టు సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో నిర్మిస్తున్నాం... విమర్శలు చేసే వారంతా ఈ విషయాన్ని గమనించాలి. ఒకసారి జరిగిన తప్పుకు రైతులతో పాటు రాష్ట్రం ఎంత నష్టపోయిందో అందరికీ తెలుసు. మళ్లీ అలాంటి తప్పులు జరగకూడదు. కూటమి ప్రభుత్వం శాశ్వతంగా ఉండాలి. పవన్ కళ్యాణ్, బీజేపీలతో కలిసి ముందుకెళ్తున్నాం. విశాఖ కూడా అద్భుతంగా అభివృద్ధి అవుతోంది. దేశానికి వచ్చిన అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విశాఖకు వస్తోంది. నా ఆలోచన ఎప్పుడూ ప్రజల కోసమే... వారి భవిష్యత్ కోసమే' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, ధూళిపాళ నరేంద్ర, కొలికపూడి శ్రీనివాసరావు, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కురుపాం దుర్ఘటనపై ఎన్‌హెచ్చార్సీకి వైయస్సార్సీపీ ఫిర్యాదు

- సిట్ తో విచారణ జరిపించాలని ఎన్‌హెచ్చార్సీ చైర్మన్‌కి విజ్ఞప్తి
- అరకు ఎంపీ తనూజా రాణి నేతృత్వంలో చైర్మన్ ని కలిసిన వైయస్సార్సీపీ ప్రతినిధుల బృందం
- సానుకూలంగా స్పందించారన్న వైయస్సార్సీపీ నేతలు
- మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్

న్యూఢిల్లీ:ప్రజాభూమి ప్రతినిధి,

ఆంధ్రప్రదేశ్ లోని పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం గురుకుల పాఠశాలలో హెపటైటిస్-ఏ ఇన్ఫెక్షన్ కారణంగా ఇద్దరు విద్యార్థినులు మృతి చెందిన ఘటనపై అరకు ఎంపీ తనూజా రాణి నేతృత్వంలో వైయస్సార్సీపీ ప్రతినిధుల బృందం ఢిల్లీలో జాతీయ మానవ హక్కుల సంఘాన్ని కలిసి ఫిర్యాదు చేసింది. ఎన్‌హెచ్చార్సీ నేతృత్వంలో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌ను ఏర్పాటు చేసి దర్యాప్తు నిర్వహించాలని వారు కమిషన్ చైర్మన్ ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు అనంతరం వైయస్ఆర్‌సీపీ ప్రతినిధి బృందం మీడియాకు వెల్లడించింది. ఎంపీ తనూజ రాణి ఆధ్వర్యంలో తిరుపతి ఎంపీ గురుమూర్తి, అరకు ఎమ్మెల్యే రేగ మత్స్యలింగం, మాజీ ఉప ముఖ్యమంత్రులు పాముల పుష్ప శ్రీవాణి, రాజన్నదొర, మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి, విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సుభద్ర, ఇచ్ఛాపురం మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతీ దివ్య, మన్యం-పార్వతీపురం జిల్లా వైయస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు పరీక్షిత్ రాజు తదితరులు మానవ హక్కుల సంఘం చైర్మన్‌ని వైయస్ఆర్‌సీపీ ప్రతినిధి బృందంగా వెళ్ళి కలిశారు. . అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని, గురుకుల పాఠశాలతోపాటు పక్కనే ఉన్న ఏకలవ్య పాఠశాలలో విద్యార్థులకు స్క్రీనింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఇద్దరు విద్యార్థులు మృతిచెందారని, ఈ ఘటన జరిగి వారం రోజులవుతున్నా ప్రభుత్వంలో కనీసం చీమ కుట్టినట్టు కూడా లేదని ధ్వజమెత్తారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే వైయస్సార్సీపీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి మాట్లాడుతూ"
కూటమి ప్రభుత్వం వచ్చాక సంక్షేమ హాస్టళ్లలో ఉండే విద్యార్థుల పరిస్థితి దయనీయంగా మారింది. కురుపాం గురుకుల పాఠశాలలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కల్పన, అంజలి అనే ఇద్దరు విద్యార్థినులు చనిపోయారు. విద్యార్థులకు ఆరోగ్యం బాలేదని తెలిసినా వారిని ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించకుండా ఇంటికి పంపించి స్కూల్ యాజమాన్యం చేతులు దులిపేసుకుంది. యాజమాన్యం పట్టించుకోకుండా ఇంటికి పంపించడంతో ఇంటికెళ్లిన ఐదు రోజుల్లోనే అంజలి అనే విద్యార్థిని మరణించింది. జ్వరం వచ్చినప్పుడే స్కూల్ సరిగ్గా వ్యవహరించి వైద్యం చేయించి ఉంటే ఆ బాలిక బతికేది. మరో మృతురాలు కల్పన పరిస్థితి మరీ దారుణం. జ్వరంతో బాధపడుతున్న కల్పనను ఆమె తల్లి గత నెల 22న కురుపాం సీహెచ్‌సీ తీసుకెళ్లింది. అక్కడ నయం కాకపోవడంతో రెండు రోజుల తర్వాత పార్వతీపురంకి, అక్కడి నుంచి విజయనగరం మహారాజా ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడా ఆరోగ్యం నయం కాకపోవడంతో విశాఖ కేజీహెచ్‌కి తరలించారు. దాదాపు పది రోజులపాటు నాలుగు ఆస్పత్రులు తిరిగి సరైన వైద్యం అందక గిరిజన బాలిక కల్పన అక్టోబర్ 1న చనిపోయింది. వైద్యుల పర్యవేక్షణలో ఉన్న బాలిక సరైన వైద్యం అందక మృతిచెందింది. స్కూల్లో ఉన్నప్పుడే ఐదు రోజులుగా తన కుమార్తెకు పచ్చకామెర్లు సోకినా స్కూల్ యాజమాన్యం ఆస్పత్రికి తీసుకెళ్లకుండా నిర్లక్ష్యం వహించిందని కల్పన తల్లి చెబుతోంది. అభంశుభం తెలియని ఇద్దరు గిరిజన బిడ్డలను ఈ ప్రభుత్వం తన నిర్లక్ష్యంతో పొట్టనపెట్టుకుంది. రెండు నెలలుగా ఆర్వో వాటర్ ప్లాంట్ పనిచేయడం లేదని తెలిసినా రిపేర్ చేయించకపోవడం వల్లే ఇద్దరు విద్యార్థినుల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. ఇప్పటికీ విద్యార్థులకు స్క్రీనింగ్ నిర్వహించే ఏర్పాటు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. దీనిపై విచారణ జరిపించాలని జాతీయ మనవహక్కుల సంఘాన్ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. కలుషితమైన తాగునీటి కారణంగా 170 మంది విద్యార్థులకు హెపటైటిస్ ఇన్ఫెక్షన్ సోకిన విషయాన్ని కమిషన్ చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లాం. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.25 లక్షల చొప్పున పరిహారం ఇచ్చి అండగా నిలబడాలని మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి డిమాండ్ చేశారు.



# పర్యటాక రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలుపుతాం

## పర్యాకట శాఖ మంత్రి కందుల దుర్గేష్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి

దేశంలో పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించిన కేంద్ర బడ్జెట్ 2025-26 ప్రకటనల అమలుపై రాష్ట్ర విజన్‌ను సమర్పించేందుకు అక్టోబర్ 14, 15 తేదీల్లో రాజస్థాన్ లోని ఉదయ్‌పూర్‌లో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన జరుగనున్న జాతీయ మిషన్ లో మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్, ఎండీ ఆమ్రపాలి కాట పాల్గొననున్నారు. దేశంలో ప్రపంచవ్యాప్తంగా పోటీపడగల 50 పర్యాటక గమ్యస్థానాల అభివృద్ధి, పనితీరు ఆధారిత ప్రోత్సాహకాల కల్పన కోసం ఉద్దేశించిన జాతీయ మిషన్ పై చర్చించేందుకు ఏపీ ప్రభుత్వం తరపున ప్రతినిధిగా మంత్రి కందుల దుర్గేష్ బృందం హాజరుకానుంది. ఈ సందర్భంగా జాతీయ మిషన్ క్రింద ఆంధ్రప్రదేశ్ తరపున పర్యాటక ప్రతిపాదనలను మంత్రి దుర్గేష్ వివరించనున్నారు. ఈ చారిత్రాత్మక సమావేశంలో జాతీయ మిషన్ లక్ష్యాల సాధనకు చేయనున్న కృషి, ప్రైవేట్ పెట్టుబడులు, స్థానిక ఆర్థిక వృద్ధికి అందించే ప్రోత్సాహం, యువతకు ఉపాధి కల్పన, రాష్ట్ర పర్యాటక శాఖలో అవలంభిస్తున్న విధానాలు, పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లకు అందిస్తున్న ప్రోత్సాహకాలు తదితర అంశాలపై కూటమి ప్రభుత్వం తీసుకోనున్న చర్యలను వెల్లడించనున్నారు. అంతేకాదు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడం, పర్యాటకులకు అద్భుత అనుభవాలను కల్పించే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం పని చేస్తున్న తీరుపై ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. 2030 నాటికి ఆసియాలోనే అత్యంత ఆకర్షణీయమైన పర్యాటక గమ్యస్థానాలలో ఏపీని ఒకటిగా నిలిపేందుకు తీసుకోనున్న చర్యలను సమావేశంలో వివరించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లో ఎంపిక చేసిన ప్రధాన పర్యాటక గమ్యస్థానాలను రాష్ట్రాల భాగస్వామ్యంతో 'ఛాలెంజ్ మోడ్' లో కేంద్రం అభివృద్ధి చేయనుంది. పర్యాటక సౌకర్యాలు, పరిశుభ్రత, మార్కెటింగ్ ప్రయత్నాలతో సహా సమర్థవంతమైన గమ్యస్థాన నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పనితీరు ఆధారిత ప్రోత్సాహకాలు అందించనుంది. ఈ సందర్భంగా పర్యాటక ప్రాంతాల మౌలిక సదుపాయాల నిర్మాణానికి అవసరమైన భూమిని రాష్ట్రాలు అందించాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ సహకారం, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో ఇప్పటికే దాదాపు రూ.12,000 కోట్ల పర్యాటక పెట్టుబడులు ఆకర్షించామని, రెండు రోజుల ఉదయ్ పూర్ సమావేశం అనంతరం కేంద్రం ఆమోదంతో మరో రెండు, మూడు పర్యాటక ప్రాజెక్టులు ఏపీకి వచ్చే అవకాశం ఉందని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తో పాటు అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులు, అధికారులు పాల్గొననున్నారు.

# కంటి వైద్య శిబిరాన్ని ప్రారభించిన జూనియర్ సివిల్ జడ్జి లంక గోపినాధ్

## ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయంతి ఐ కేర్ ఆసుపత్రి శిబిరం ఏర్పాటు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు




ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ హాలులో కాకినాడ జయంతి ఐ కేర్ కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వంకమామిడి శ్రీకాంత్ వారి వైద్య సిబ్బంది సౌజన్యంతో ఆధునిక పరికరాలతో కంటి వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు.ఈ కంటి వైద్య శిబిరాన్ని జూనియర్ సివిల్ జడ్జి లంక గోపీనాథ్ ప్రారంభించి న్యాయవాదుల కంటి సంరక్షణ నిమిత్తం కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం వల్ల న్యాయవాదులకు,న్యాయవాదుల కుటీంబీకులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు.ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసిన బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజాల చిట్టిబాబు,జనరల్ సెక్రటరీ సోము గౌరీశంకర్,జాయింట్ సెక్రటరీ గెద్దం కామేశ్వరరావు, ట్రెజరర్ పలివెల నాగేంద్ర రాజు,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ మంచికంటి శ్రీనివాస భారతిలను శిబిరం ఏర్పాటు చేసిన బార్ అసోసియేషన్ సభ్యులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు చెలంకూరి రామకృష్ణ,బుగత శివ,సీనియర్ న్యాయవాదులు ఆడారి సుగుణ, బొంగుహూరి వం ద,ˇం బాబం, ంాంుు శ్రీనివాసరావు,అవసరాల దేవి,మర్రి రత్నకుమారి,పోతుల జోగేష్, కలవపల్లి సుజన,మాదాల మంజూష,రెడ్నం వెంకట రెడ్డి, రాయి అచ్యుత రామారావు,కందా వెంకట్రాజు,బెహారా లక్ష్మీ ప్రసన్న,ఆరుగోళ్ళ అశోక్, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# రియల్టర్ల స్వార్థానికి నేలకొరుగుతున్న చింత చెట్లు.

**ఫలవృక్షాలను తొలగించేందుకు అనుమతులు ఇస్తున్న అధికారులు.**
**ప్రభుత్వ లక్ష్యాలను తుంగలో తొక్కుతున్న అటవీశాఖ అధికారులు.**

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రానికి సమీపంలో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న చింత తోపులోని చెట్లను సోమవారం అడ్డంగా రియల్టర్లు కోసి వేస్తున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంపొందిస్తామని ఎన్ని ఆదేశాలు జారీ చేసినా అటవీశాఖ అధికారులు ప్రభుత్వ నియమ, నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. సర్వసాధారణంగా చింత చెట్లను కొట్టు కొనేందుకు అటవీశాఖ అధికారులు అనుమతులు ఇచ్చేటప్పుడు పలు నియమ నిబంధనలు పాటిస్తారు. పచ్చదనాన్ని ఇచ్చే చెట్లను కొట్టుకునేందుకు అనుమతి ఇవ్వరు. చింత మానులు కాపు లో ఉండగా అనుమతులు ఇవ్వకూడదు. అలాంటిది పచ్చని చెట్లతోపాటు చింతఫలాన్ని ఇస్తున్న చెట్లను కొట్టుకునేందుకు అటవీశాఖ అధికారులు అనుమతులు మంజూరు చేశారో ఆ శాఖ అధికారులే సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికే మండలంలో పలుచోట్ల చింత ఫలాన్నిస్తున్న చెట్లను కొట్టుకునేందుకు పలు గ్రామాల్లో అనుమతులు ఇవ్వడం జరిగింది. ఆ చెట్లను రాత్రికి రాత్రే నరికి ఇతర ప్రాంతాలకు ఎగుమతులు చేసినా సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఇప్పటికైనా లేపాక్షి లో కొట్టుతున్న చెట్లను ఆపాలని పలువురు పేర్కొంటున్నారు. అటవీ శాఖ అధికారులు అనుమతులు ఇచ్చారని అందుకే తాము చింత చెట్లను తొలగిస్తున్నామని సంబంధిత వ్యాపారులు బహిరంగంగా పేర్కొంటున్నారు. ఉన్న కొద్దిపాటి చెట్లనైనా ఆపేందుకు అటవీశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పచ్చదన ప్రేమికులు పేర్కొంటున్నారు.

# పెద శంకర్లపూడి లో జీఎస్టీ నూతన స్లాబ్ విధానం పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు మండలంలోని పెద శంకర్లపూడి గ్రామంలో ఎమ్మెల్యే సత్యప్రభ జీఎస్టీ 2.0 నూతన స్లాబ్ విధానం పై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, కొత్త పన్ను విధానం గురించి అవగాహన చేసుకుని, ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే సత్యప్రభ మహిళలతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ప్రజలకు అందుబాటులో ఉండే సరుకులపై జీఎస్టీ 2.0 ప్రభావం, కొత్త స్లాబ్‌ల ప్రకారం పన్ను శాతం తగ్గిన విషయాలను స్పష్టంగా స్థానికులకు తెలియజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూజీఎస్టీ 2.0 విధానం ద్వారా సాధారణ ప్రజలపై ఆర్థిక భారం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం. సబ్బు, షాంపూ, నిత్యావసర వస్తువులు, గృహోపకరణాలపై పన్ను శాతం తగ్గడం వలన మార్కెట్ ధరలు కూడా గణనీయంగా తగ్గాయి. దీని వల్ల ఒక్కో కుటుంబానికి నెలకు సుమారు 15 వేల రూపాయలు రూపాయల వరకు ఆదా అవుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు.అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు కరపత్రాలు పంచుతూ, కొత్త విధానం ఎలా ఉపయోగపడుతుందో వివరించారు. మహిళలు కూడా ఈ కార్యక్రమానికి ఉత్సాహంగా స్పందించి, ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ నూతన పన్ను విధానం తమ కుటుంబ ఆర్థిక పరిస్థితికి ఊరటనిస్తుందని సంతోషం. వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రచ్చబండ కార్యక్రమం ద్వారా ప్రజల్లకు మరింత చేరువ కావాలి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తూర్పుగోదావరి జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ల సమావేశం సోమవారం బొమ్మూరులోని జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. రచ్చబండ కార్యక్రమం ప్రతి నియోజకవర్గంలో షెడ్యూల్ ప్రకారం నిర్వహింలని ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ,జిల్లా పరిశీలకులు తిప్పల గురు మూర్తి రెడ్డి, మాజీ హెూం మినిస్టర్ తానేటి వనిత,మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్,మాజీ శాసన సభ్యులు జక్కంపూడి రాజాసత్తి సూర్యనారాయణ రెడ్డి తలారి వెంకట్రావు,రాజమండ్రి పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ సభేళ్ళ కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఒమ్మంగి లో సంగం డైరీ పాల ఉత్పత్తుల దుకాణం ప్రారంబించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకురాలు సుంకర భవాని సంగం డైరీ పాల ఉత్పత్తుల దుకాణంను ఎమ్మెల్యే సత్యప్రభ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి ,దుకాణాన్ని ప్రారంభించారు. అనంతరం భవానిని అభినందిస్తూ, వ్యాపార అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. దుకాణ యజమాని భవాని మాట్లాడుతూ మా దుకాణంలో పాల ఉత్పత్తులు, స్వీట్స్, పాలు, పెరుగు, ఎస్సీ, పాల ఉత్పత్తులు, రాగి, జొన్న లడ్డులు మలయ్ లడ్డూ వంటి నాణ్యమైన వస్తువులు అందుబాటులో ఉంటాయి" అని తెలిపారు. కార్యక్రమంలో మండల కూటమి శ్రేణులు పాల్గొన్నారు



# కలిసి కట్టుగావైసీపీ, టిడిపి మద్యం మాఫియా నడుపుతున్నారు

- పెద్దిరెడ్డితో చంద్రబాబుకు రహస్య మిత్రత్వం
- చంద్రబాబు సహకారంతోనే యుఎన్ఎ ఎంపిల బృందంలో మిథున్ రెడ్డికి స్థానం
- అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ పెద్దిరెడ్డికి మేలు చేస్తున్న చంద్రబాబు
- మాట తప్పడంలో చంద్రబాబు రికార్డు సాధించారు
- బిసిలకు చంద్రబాబు చేసింది శూన్యం
- రాష్ట్రాన్ని అప్పుడు వైసిపి, ఇప్పుడు టిడిపి లిక్కర్ రూపంలో దోచుకుంటున్నాయి
- బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ఆగ్రహం



**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:**

ఆంధ్రప్రదేశ్ లో వైసిపి, టిడిపిలు కలిసికట్టుగా మద్యం మాఫియాను నడుపుతున్నాయని బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మంగళగిరిలోని బిసివై పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. సాధారణంలో ఏదైనా రాష్ట్రం గురించి మాట్లాడాలంటే అభివృద్ధి, సంక్షేమం గురించి చర్చిస్తారని, కానీ ఎపి గురించి మాత్రం ఎక్కడికి వెళ్లినా నకిలీ మద్యం, మద్యం కుంభకోణాల గురించి మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం నకిలీ మద్యం ద్వారా ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటోందన్నారు. చంద్రబాబు నాయుడు రెండు రోజుల క్రితం శాంతి భద్రతలు, నకిలీ మద్యం గురించి మాట్లాడారన్నారు. చంద్రబాబు మాటలు విన్న ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వంలో జరుగుతున్న అన్ని అంశాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. చంద్రబాబు మాటలకు, చేతలకు సంబంధం లేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక డ్రగ్స్ అరికట్టామని చెబుతున్న చంద్రబాబు... ఎన్నికల ముందు విశాఖలో డ్రగ్స్ కంటైనర్ పట్టుబడిందని నానా హండామా చేశారని చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆ కంటైనర్ ఏమైందో కనీసం పట్టించుకోలేదన్నారు. దానికి సమాధానం కూడా చెప్పలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా దొరుకుతోందని, ఆయుర్వేదం చాక్లెట్ల రూపంలో అమ్ముతున్నా పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు.

**ఐక్యరాజ్య సమితి ఎంపిల బృందంలో మిధున్ రెడ్డి... చంద్రబాబు సహకారం**

ఐక్యరాజ్య సమితికి వెళ్లే ఎంపిల బృందంతో పెద్దిరెడ్డి మిధున్ రెడ్డిని పంపడం వెనుక చంద్రబాబు సహకారం ఉందని రామచంద్రయాదవ్ విమర్శించారు. ఓ లిక్క స్కామ్ లో అరెస్టయి జైలుకు వెళ్లి వచ్చిన వ్యక్తిని ఐక్యరాజ్యసమితికి వెళ్లేందుకు ఎలా అనుమతిస్తారన్నారు. కేంద్రంలో కీలకంగా ఉన్న చంద్రబాబే మిధున్ రెడ్డిని పంపడంలో కీలకపాత్ర పోషించారన్నారు. నిజంగా చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే మిధున్ రెడ్డి యుఎన్ కు వెళ్లకుండా ఆపాలని సవాల్ విసిరారు. మిధున్ రెడ్డిని తప్పని సరి పరిస్థితిల్లో అరెస్ట్ చేయాల్సి వచ్చిందని, లేకపోతే ఆ అరెస్ట్ కూడా జరిగేది కాదన్నారు. అరెస్ట్ చేసినందుకు ప్రతిఫలంగా మిధున్ రెడ్డిని ఎంపిల బ్రుందంతో కలిపి ఐక్యరాజ్యసమితికి పంపడానికి చంద్రబాబు సహకరించారని దుయ్యబట్టారు.

**పెద్దిరెడ్డితో చంద్రబాబుకు రహస్య మిత్రత్వం**

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో చంద్రబాబు నాయుడికి రహస్య మిత్రత్వం ఉందని రామచంద్రయాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ఏదో ఒక రూపంలో తన మిత్రుడు పెద్దిరెడ్డికి మేలు చేస్తూనే ఉంటాడన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక భూ కబ్జాలు, మదనపల్లి ఫైల్స్ ఇలాంటి ఎన్నో ఆరోపణలు వచ్చినా పెద్దిరెడ్డిపై కేసు నమోదు చేయలేదన్నారు. మిధున్ రెడ్డిని కూడా అరెస్ట్ చేసే ఆలోచన లేదని, పార్టీ నుంచి ఒత్తిడి పెరగడంతోనే అరెస్ట్ చేశారన్నారు. పెద్దిరెడ్డి అధికారంలో ఉన్నప్పుడు చేసిన అవినీతి, అరాచకాలపై చర్యలు తీసుకోకపోవడానికి కారణం అదేనన్నారు. పెద్దిరెడ్డి, చంద్రబాబు ఇద్దరూ రహస్య స్నేహితులని ఎద్దేవా చేశారు.

**పెద్దిరెడ్డి కోసమే జయచంద్రారెడ్డికి తంబళ్లపల్లి టిక్కెట్**

పెద్దిరెడ్డి కుటుంబ సభ్యుడు, సోదరుడు తంబళ్లపల్లిలో గెలవడం కోసమే పెద్దిరెడ్డి బినామీ అయిన జయచంద్రారెడ్డికి చంద్రబాబు టిక్కెట్టు ఇచ్చారని రామచంద్రయాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దిరెడ్డికి విదేశాల్లో లిక్కర్ వ్యాపారాలకు బినామీగా ఉన్న జయచంద్రారెడ్డికి టిక్కెట్టు ఇవ్వవద్దని టిడిపి నేతలు, కార్యకర్తలు ఆందోళనలు చేసినా చంద్రబాబు నాయుడు ఆయనకే టిక్కెట్టు ఇచ్చారన్నారు. పెద్దిరెడ్డి తమ్ముడి గెలుపు కోసమే ఆయనకు సీటు ఇచ్చి చంద్రబాబు పెద్దిరెడ్డికి సహకరించారన్నారు. కల్తీ మద్యంలో కర్త, కర్మ, క్రియా అన్నీ జయచంద్రారెడ్డే అని అందరికీ తెలుసన్నారు. ఇప్పటి వరకు ఈ నకిలీ మద్యంపై పెద్దిరెడ్డి ఎందుకు నోరు విప్పలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చీకటి ఒప్పందాల ద్వారా పంపకాల్లో తేడాలు రావడంతోనే ఇప్పుడు ఈ అంశం బయటికి వచ్చిందని, పెద్దిరెడ్డి, చంద్రబాబు కలిసి చేసిన కుట్రను బయటపెట్టాలని రామచంద్రయాదవ్ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో తయారు చేసిన మద్యానికి జె బ్రాండ్ అని పేరు పెట్టి ప్రజలను మభ్య పెట్టిన చంద్రబాబు నాయుడు... ఇప్పుడు అదే కంపెనీల నుంచి పేర్లు మార్చి మద్యాన్ని ఎలా కొనసాగిస్తున్నారని ప్రశ్నించారు. ఇదంతా చూస్తూ ఉంటే మద్యం ముసుగులో రాష్ట్రంలో ఏదో జరుగుతుందనే ఆందోళన వ్యక్తమవుతోందన్నారు.

**బిసిల రక్షణ చట్టం గుర్తుందా? చంద్రబాబు**

అధికారంలోకి వచ్చిన ప్రతి సారీ బిసిలను మోసం చేయడంలో చంద్రబాబు నాయుడు చరిత్ర సృష్టించారని రామచంద్రయాదవ్ ఎద్దేవా చేశారు. బిసిలకు రక్షణ చట్టం కల్పిస్తామని చెప్పిన చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఎందుకు చట్టం తీసుకురాలేదని ప్రశ్నించారు. బిసిలకు 44 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని 1983లో ఎన్టీ రామారావు ఏర్పాటు చేసిన మురళీధరన్ కమిషన్ ఇచ్చిన నివేదికను ఎందుకు బయట పెట్టడం లేదన్నారు. బిసిలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారే తప్ప బిసిలకు టిడిపితో ఒరిగిందేమీ లేదన్నారు. చంద్రబాబుకు బిసి పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే బిసి రక్షణ చట్టం తీసుకురావాలని సవాల్ విసిరారు. కూటమి అధికారంలోకి వచ్చాక ప్రతి రోజూ ఏదో ఒక చోట బిసిలపై దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**చాగంటి వారితో టిడిపి ఎమ్మెల్యేలు, మంత్రులకు నైతిక విలువలు నేర్పించండి**

విద్యార్థుల్లో నైతిక విలువలను పెంచడం కోసం చాగంటి కోటేశ్వరరావును ప్రభుత్వ సలహాదారుగా నియమించారని, విద్యార్థుల కంటే ముందు టిడిపి ఎమ్మెల్యేలు, మంత్రులకు నైతిక విలువలు నేర్పించాలని రామచంద్రయాదవ్ సూచించారు. కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు నైతిక విలువలను మరిచి ప్రవర్తిస్తున్నారని వారికి చాగంటి వారి చేత నైతిక విలువల పాఠాలు చెప్పించాలన్నారు. నైతిక విలువలు నేర్చుకుంటే ప్రజా సమస్యలు తెలుస్తాయని ముందు ఆ పని చేయండిని చంద్రబాబుకు సూచించారు రామచంద్రయాదవ్.

## విద్యతోనేసమాజాభివృద్ధి

### -అదనపు తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



విద్య ద్వారా మాత్రమే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తూ అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ పర్యటన లో భాగంగా సోమవారం కిరికెర పంచాయతీ, హిందూపురం పట్టణంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బసవనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోఅదనపు గదులు, బి.టి. రోడ్డు ను రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రారంభించారు. అదే విధంగా హిందూపురం పట్టణంలో కస్తూరి బా గాంధీ బాలికల పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ, భావి తరాల భవిష్యత్తుకు విద్య ఎంతో విలువతో కూడుకున్నదని తెలిపారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల విద్యాభివృద్ధిలో రాణించాలని సూచించారు.

విద్యాభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి రూ. 15 వేలు అందజేయడం జరిగిందన్నారు. దీనికి తోడు ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే మాదిరి దుస్తులు, పాఠ్యపుస్తకాలు తదితర విద్యా సామాగ్రి ఉచితంగా అందజేస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వాలు అందజేస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఉపాధ్యాయులు సైతం విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో లక్ష్యాన్ని చేరుకుని సమాధాభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## చేనేతలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**-ఎమ్మెల్యేకు విన్నవించిన చేనేతలు**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



చేనేతల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని చేనేత ఐక్యవేదిక ప్రతినిధులు కోరారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు చేనేతలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం చేనేత ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేతన్న భరోసా పథకం, చేనేత కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రభుత్వ హామీ సత్వరమే అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కొరకు మార్చి నెలలో క్యాబినెట్ ఆమోదించి విడుదల చేసినప్పటికీ అమలుకు నోచుకోలేదని వాపోయారు. చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంవత్సరానికి రూ.25 వేలు అందించే నేతన్న భరోసా పథకం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ చేనేతల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. వీలైనంత త్వరగా సంబంధిత మంత్రితో సంప్రదించి చేనేతలకు ఇచ్చిన హామీ నెరవేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక సభ్యులు దేవరాజు, బాబు, సుభద్ర భాయ్, అశ్వత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక వాసి దారుణ హత్య

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం మండలం సంతేబిదనూరు సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో డీఎస్పీ మహేష్ స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. అక్కడ లభించిన ఆధారాల మేరకు హతుడు కర్ణాటక రాష్ట్రం గౌరిబిదనూరుకి చెందిన పెయింటర్ నవీన్ గా గుర్తించారు. గత రాత్రి నవీన్ తన పనిని ముగించుకొని తన గ్రామానికి వెళుతుండగా గ్రామం సమీపంలో దారుణంగా హత్య చేసి పెట్రోల్ పోసిని నిప్పు పంపించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు. హత్యకు గల కారణాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ శిషకుడిగా బాబాద్దిన్!

**ప్రజాభూమి, హిందూరం ప్రతినిధి**



వివిధ రంగాల్లో ఎంతో పేరుగాంచిన ఇంపాక్ట్ సంస్థకు ఇంటర్నేషనల్ శిక్షకుడిగా ఎంపికయ్యాడు. ఆ సంస్థ 241వ బ్యాచ్ నందు 28 రోజులపాటు ఆన్ లైన్ మరియు 2 రోజులపాటు సికింద్రబాద్ లోని కేట్రియ హోటల్ లో వర్క్ షాప్ నిర్వహించారు. పఠాన్ బాబాదీన్ ఖాన్ చాతుర్యత ను మెచ్చుకుని.. బాబా ను ఇనర్నేషనల్ శిక్షకుడిగా ఆ సంస్థ ప్రతినిధులు ఇంపాక్ట్ ఎంపిక చేశారు. సంస్థ వ్యవస్థా పకులు గంప నాగేశ్వర రావు చేతుల మీదుగా మెడల్, సర్టిఫికెట్ ను అందచేశారు. అదేవిధంగా బాబా టీం కూడా ఈ వర్క్ షాప్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో ప్రత్యేక బహుమతులు అందచేశారు. లేపాక్షి మండలం పులమతి జడ్పి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బాబుద్ధిన్ వ్యక్తిత్వ వికాసం తదితర అంశాల్లో ప్రముఖ ట్రైనర్ గా పేరు గాంచారు బాబా. 2025 మెగా డియస్సి లో ఎంపికయిన నూతన ఉపాధ్యాయుల శిక్షణ తరగతులకు అకాడమిక్ ఇంచార్జ్ గా వ్యవహారించారు. ఉద్యా వ్యవస్థ పై బాబా అకాడమీ ని నిర్వహిస్తూ ఎంతో తోడ్పాటును అందిస్తున్నారు.

# 50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు లక్ష్యం

### ధాన్యం కొనుగోలు పై రైతులకు భరోసా కల్పించాలి

### రైతులకు నష్టం జరుగరాదు, రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

### మంత్రి నాదేండ్ల మనోహర్



**ప్రజాభూమి ప్రతినిధి,శ్రీకాకుళం:**

2025-26 ఖరీఫ్ సీజన్ లో రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యమని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఖరీఫ్ సీజన్ - 2025-26 ధాన్యం కొనుగోలు పై ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ సమావేశానికి సంబంధించి జాయింట్ కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో ఆయన పౌర సరఫరాల శాఖ కమీషనర్ సౌరబ్ గౌర్, పౌర సరఫరాల సంస్థ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ మనజిర్ జిలాని సమూన్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ లతో కలిసి ఆయన సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నష్టం జరుగకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు.

కష్ట కాలంలో రైతులకు అండగా ఉండి, రైతులకు భరోసా కల్పించాలన్నారు. టార్పాలిన్స్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల నుంచి 48 గంటల్లోనే ప్రభుత్వం రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నట్లు పేర్కొన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే జిల్లా యంత్రాంగం కలెక్టర్, జెసిలతో మాట్లాడాలని, రాష్ట్ర కార్యాలయం సమస్యలుపై వెసులుబాటు కల్పిస్తుందన్నారు.

జెసిలు దృష్టి సారించి హాట్ స్పాట్ లు గుర్తించాలని ఆదేశించారు. సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని, ఎప్పటికప్పుడు టెలీకాన్ఫరెన్స్ లు ఏర్పాటు చేయాలన్నారు. గోనె సంచులు, రవాణాల పై దృష్టి సారించి జిపియస్ తప్పకుండా ఉండాలని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలును ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని ఆదేశించారు. భారత దేశంలో లేని విధంగా రైతు వాట్సాప్ ద్వారా ధాన్యం విక్రయాలు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులకు నష్టం కలుగ కుండా చూడాలని, తూకంలో ఏలాంటి తప్పులు జరుగరాదని స్పష్టం చేశారు. మిల్లర్లు తప్పులు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్వరలోనే రాష్ట్ర స్థాయి సమావేశం జరుగుతోందన్నారు. రైతు సేవా కేంద్రాలు వద్ద తేమ చూసే మిషన్ లను ముందుగానే ఏర్పాటు చేసుకోవాలన్నారు.. రైతులకు టార్పాలిన్స్ 50 శాతం పై సరఫరా చేయాలని పేర్కొన్నారు. అకాల వర్షాలు వస్తే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, రైతులకు నష్టం జరుగరాదని తెలిపారు. రైతులకు భరోసా కల్పించి మద్దతు ధరలు కల్పించాలన్నారు. ఎన్ ఫోర్స్ మెంట్ చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. గోనె సంచులపై జెసీలు దృష్టి సారించాలని ఆదేశించారు. రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే తక్షణమే మా దృష్టికి తీసుకురావాలని చెప్పారు. పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ మాట్లాడుతూ రైతులు పండించే పంటలు రైతు సేవా కేంద్రాల్లో కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. రైతు సేవా కేంద్రాల్లో తప్ప చేస్తే వేరే ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యం తరలించేందుకు ఒక్కో జిల్లాకు 5 వేల వాహనాలు ఏర్పాటు చేసుకోవాలని, రైతు సేవా కేంద్రాలు వారీగా టార్ఫలీన్లు సరఫరా చేయనున్నట్లు చెప్పారు. గోనె సంచులు అవసరాన్ని అంచనా వేసుకొని గోనెసంచులు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లు పై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గోనె సంచులు, రవాణాలపై దృష్టి సారించాలన్నారు.

మనజీర్ జిలానీ సమూన్ మాట్లాడుతూ గత యేడాది చేసిన ధాన్యం సేకరణలో ఉన్న సమస్యలు పునరావృత్తం కారాదన్నారు. జిపియస్ వాహనాలు ద్వారా మాత్రమే తరలించాలన్నారు. రవాణా, గోనె సంచులు, సమస్యలు ఏమైనా ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించాలన్నారు. సమస్యలు పునరావృత్తం రాకుండా చూడాలని చెప్పారు. గోనె సంచులు పై దృష్టి సారించాలని చెప్పారు. వాహనాల సమస్య లేకుండా చూడాలని జెసిలు ఆదేశించారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ధాన్యం సేకరణ పై వివరించారు.

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ గత యేడాది జిల్లాలో అకాల తుఫానులు సంభవించినట్లు చెప్పారు. ఆ సమయంలో కొంత మేర రైతులు పంట నష్టపోయినట్లు చెప్పారు. టార్పాలిన్స్ పంపిణీ చేసినట్లు చెప్పారు. ప్రస్తుత ఏర్పాట్లను వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్లు గత సీజన్ లో ఉన్న అనుభవాలు, ఈ ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణకు చేసిన ఏర్పాట్లు, ధాన్యం సేకరణ పై సిబ్బందికి శిక్షణ, అకాలంగా వచ్చే వర్షాల ఏర్పాట్లు పై మంత్రికి వివరించారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ డేటా ఎంట్రీ ఆపరేటర్లు, టెక్నికల్, తదితర సిబ్బందికి జీతభత్యాలు కోసం మంత్రి దృష్టికి తీసుకురాగా మంత్రి సానుకూలంగా స్పందించారు.

ఈ సమావేశంలో పాలకొండ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ, రాష్ట్ర పౌర సరఫరాలు, ఆహార, వినియోగదారుల వ్యవహారాల శాఖ సంచాలకులు ఆర్. గోవిందరావు, శ్రీకాకుళం జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఎఎస్ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ పూజిత, అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, విశాఖపట్నం కె. మయూర్ అశోక్, విజయనగరం ఎస్. సేధు మాధవన్, పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, వ్యవసాయ, రవాణా, కోపరేటివ్, లీగల్ మెట్రాలజి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపీ పాలనలో కళింగ వైశ్యులకు మంచి గుర్తింపు

### కళింగవైశ్యులంతా ఏకతాటిపైకి వచ్చి వైఎస్సార్సీపీ గెలుపునకు సైనికుల్లా పనిచేద్దాం : అందవరపు సూరిబాబు

**ప్రజాభూమి ప్రతినిధి,శ్రీకాకుళం:**



స్థానిక గ్రాండ్ హోటల్ లో జరిగిన నగర కళింగ వైశ్య వైయస్సార్సిపి పార్టీ సభ్యులు సమావేశంలో రాష్ట్ర కలింగ వైశ్య బిసి విభాగం రాష్ట్ర అధ్యక్షులు సూరన్న పిలుపు మేరకు వందల సంఖ్యలో వైఎస్ఆర్సిపి కలింగవైశ్య సభ్యులు పాల్గొనడం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ డిసిసిబి చైర్మన్, శ్రీకాకుళం, ఆమదాలవలస నియోజక వర్గం పరిశీలకులు కరిమి రాజేశ్వరరావు, పాల్గొని వైయస్సార్ చిత్రపటాన్ని పూలమాలవేసి నివాళులర్పించారు వైయస్సార్ సిపి కళింగ వైశ్య బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు అందవరపు సూరిబాబు మాట్లాడుతూ కళింగవైశ్యులంతా ఏకతాటిపైకి వచ్చి వైఎస్సార్సీపీ గెలుపునకు సైనికుల్లా పనిచేద్దా మన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వర్యులు రాజశేఖరరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డిలతోనే కళింగవైశు ్యలకు తగిన గుర్తింపు లభించిందన్నారు. 56 కార్పొరేషన్లు ఏర్పాటుచేసి చైర్మన్ పదవులిచ్చి బీసీలకు పెద్దపీట వేశారని గుర్తు చేశారు. పేదలకు నాణ్యమైన వైద్య విద్య అందించాలన్న ఆలోచనలతో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీలను నిర్మించి 5 కాలేజీలను ప్రారంభిస్తే మిగిలిన వాటిని చంద్రబాబునాయుడు ప్రయివేటువ్యక్తులకు అప్ప గించడం సరికాదన్నారు. వైఎస్సార్సీపీ ఐదేళ్ల పాలనలో ఏ ఒక్క వ్యాపారికీ ఇబ్బందులు కలగలేదన్నారు. ప్రజలందరి వద్ద డబ్బులు ఉండటంతో వ్యాపారాలు సక్రమంగా జరిగేవన్నారు. ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. కళింగవైశ్యులంతా చాలా శక్తి వంతులని, ప్రతి ఒక్కరు బాగా పనిచేసి భవిష్య త్లో వైఎస్సార్సీపీ గెలుపులో కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. పార్టీకోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ కళింగవైశ్యకుల ఉత్తరాంధ్ర నాయకులు, విశాఖ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు సకలాభక్తుల ప్రసాదరావు, పొట్నూరు మధుసూదన్ రావు, తంగుడు నాగేశ్వరరావు, పి.వి.మల్లా గుప్తా, ఎరుకోల వెంకటరావు, తండుగు జోగారావు, యుగంధర్, తాళాసు సాయిమోహన్, కొంచాడ రాజాశ్రీకాంత్, గుడ్ల శ్రీనివాసరావు, కింతలి తిరుమలకుమార్, పొట్నూరు సాయిప్రసాద్, పి.వి.సతీష్, సూరు సాయిరాం, అంధవరపు బాలకృష్ణ, కార్యక్రమంలో వైఎస్సార్సీపీ కాళింగ కుల బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు దుంప లక్ష్మణ రావు, వెలమ కుల రాష్ట్ర అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు, వైఎస్సార్సీపీ గ్రీవెన్ససెల్ జిల్లా అధ్యక్షుడు రౌతు శంకరరావు, కళింగవైశ్యకుల నాయకులు అంధవరపు రమేష్, బరాటం సంతోష్, వడ్డీ ఉదయ్, గుడ్ల దామోదరరావు, మల్లా గుప్తా, సూరి సాయిరాం, వారణాసి శ్రీనివాసరావు, కిల్లం శెట్టి రంగనాథం, ఉత్తరాంధ్ర నలుమూలల నుంచి వచ్చిన వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు అందరూ పాల్గొన్నారు.

## జిల్లాలో వివిధ ఫ్యాక్టరీల భద్రతా ప్రమాణాలపై సమీక్ష

**ప్రమాద నివారణకు సమగ్ర చర్యలు - మాక్ డ్రిల్లులు, భద్రతా మాన్యువల్ తప్పనిసరి**

**ఫ్యాక్టరీల భద్రతా ప్రమాణాల పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు, నోడల్ ఏజెన్సీస్ ఏర్పాటు చేయాలి**

**తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచనలు**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన సోమవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి పారిశ్రామిక భద్రతా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశాన్ని ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ ఆధ్వర్యంలో కమిటీ నిర్వహించింది. సమావేశంలో ఎం ఏ హెచ్ (మేజర్ ఆక్సిడెంట్ హాజర్డ్ ) ఫ్యాక్టరీలు %-% పెద్ద ప్రమాదాల సంభావ్యత ఉన్న కర్మాగారాలు సమీక్షకు వచ్చాయి. జిల్లాలో మొత్తం 35 ఎంఏ హెచ్ ఫ్యాక్టరీలు ఉన్నాయి, ఇందులో ఏ -కేటగిరీ 9, బి 1-కేటగిరీ 13, బి 2-కేటగిరీ 13 ఉన్నాయి. గత సమావేశం తర్వాత తీసుకున్న భద్రతా చర్యలను సమీక్షించారు. కలెక్టర్ కీర్తి చేకూరి నేతృత్వంలో ప్రతి ఫ్యాక్టరీ తప్పకుండా భద్రతా అధికారి నియమించి, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన భద్రతా చర్యలను అమలు చేయాలని, రొటీన్ గా మాక్ డ్రిల్‌లు నిర్వహించాలన్నారు. భద్రతా వృత్తాలు/జోన్లు ఏర్పాటు చేయాలని, ప్రజలు కూడా ప్రమాదాలు జరిగే సమయంలో అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. వార్షిక భద్రతా శిక్షణ క్యాలెండర్ విడుదల చేయడం, భద్రతా మాన్యువల్, భద్రతా బుక్‌లెట్ ద్వారా కార్మికులకు అవగాహన కల్పించడం, ప్రక్రియ భద్రతా నిర్వహణను కచ్చితంగా పాటించడం, ఎమర్జెన్సీ అలారం సిస్టమ్ సజావుగా పనిచేయడం, సెన్సర్ యాక్టివేషన్ ద్వారా జిల్లా అధికారులను అప్రమత్తం చేయడం వంటి అంశాలను అమలు చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచనలు చేశారు.



**భద్రతా చర్యలు** పై ప్రతీ ఫ్యాక్టరీ 45 రోజుల్లో పూర్తి రిపోర్ట్ సమర్పించాలనీ కలెక్టర్ తెలియ చేశారు. ,ఇందులో ఆన్-సైట్ మరియు ఆఫ్-సైట్ భద్రతా చర్యలు, మాక్ డ్రిల్ ఫలితాలు, హెచ్చరిక వ్యవస్థ పనితీరుపై సమీక్షించారు. ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఆటోమేటిక్ అలారం మరియు ఎస్ ఎమ్ ఎస్ సిస్టమ్ ద్వారా సంబంధించిన అధికారులు వెంటనే అప్రమత్తం కావలసిన వ్యవస్థను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ద్వారా హాజరు కాకపోవడంపై ప్రశిస్తు, ఇటువంటివి పునరావృతం కారాదన్నారు. భవిష్యత్తులో అన్ని ప్రధాన భద్రతా, పరిశ్రమలకు సంబంధించిన సమావేశాలలో అన్ని శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. ఈ సమావేశం ద్వారా జిల్లాలోని ఎం ఏ హెచ్ ఫ్యాక్టరీల భద్రతా ప్రమాణాలను మరింత పెంపొందించి, అత్యవసర పరిస్థితులలో సమర్థవంతమైన ఏర్పాటు చేయడం ప్రధాన లక్ష్యంగా పనితీరు ఉండాలన్నారు. ఈ సమావేశం లో జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె. కృష్ణ మూర్తి, ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, డి ఐ సి జిల్లా పరిశ్రమల అధికారి శ్రీవనిధర్ రామన్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవ రావు, జిల్లా అగ్ని మాపక అధికారి ఎమ్. మార్టిన్ లూథరన్ కింగ్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కే వెంకటేశ్వర రావు, ఏపీ ఈ పి డి సి ఎల్ ఎస్ ఈ కె. తిలక్ కుమార్, సహాయ్ సుమారు 60 కి పైగా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాణసంచా అమ్మకాల్లో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**అనుమతి పొందిన ప్రదేశాల్లోనే దుకాణాలు తప్పనిసరి**

**ఆర్డీవో దేవరకొండ అఖిల.**

ప్రజాభూమి,రామచంద్రపురం.






రానున్న దీపావళి దృష్ట్యా మందుగుండు సామగ్రి అమ్ముకునేందుకు అధికారులు అనుమతి ఇచ్చిన చోటే తప్పనిసరిగా దుకాణాలు వేయాలని నిబంధనలు అతిక్రమించినచో చర్యలు తప్పవని రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ నరాచించారు. ఈ మేరకు రామచంద్రపురం రెవెన్యూ డివిజినల్ అధికారి, కార్యాలయము నందు ఆర్డీవో దేవరకొండ అఖిల, డిఎస్పీ బి.రఘువీర్,అధ్యక్షతన దీపావళి పండుగ దృష్ట్యా మందుగుండు సామగ్రి విక్రయములపై తీసికోవలిసిన తగు జాగ్రత్తలు , భద్రతా చర్యలు నిమిత్తం డివిజన్ పరిధిలో గల తహసిల్దార్ లు, మండల పరిషత్ అభివృధి అధికారులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ , స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, అగ్నిమాపక అధికారులు, వాణిజ్య పన్ను శాఖ అధికారులు సహాయ లేబర్ అధికారులు తదితర అధికారులతో సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో ఆర్డవో అఖిల మాట్లాడుతూ రాబోవు దీపావళి పండుగ దృష్ట్యా మందుగుండు సామగ్రి విక్రయముల కొరకు దరఖాస్తుదారులకు ఇచ్చు నిబంధనలకు అనుగుణంగా పరిమితులతో కూడిన తాత్కాలిక లైసెన్సు ఇవ్వబడునని, అనుమతించబడిన ప్రదేశాలలో మాత్రమే దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని, ఒక దుకాణానికి మరొక దుకాణానికి మధ్య కనీసం మూడు మీటర్ల దూరం ఉండాలని, దుకాణానికి ఎదురుగా మరొక దుకాణం ఉండరాదని నిబంధనలు అతిక్రమినిచినచో చర్యలు తెసుకోబడునని తెలియజేసారు. డిఎస్పీ బి.రఘువీర్, మాట్లాడుతూ మందుగుండు సామగ్రి విక్రయ దుకాణాలలో చిన్న పిల్లలు, వృద్దులు, వికలాంగులు పని చేయరాదని, విక్రయాల అనంతరం మిగిలిపోయిన స్టాక్ ని గృహాములలో నిల్వ చెయ్యరాదని, ఊరు చివర అనుమతులతో కూడిన గోదాము నందు భద్రపరుచుకోవలని సూచించారు . విక్రయదారులను పోలీస్ శాఖా వారి కి బైన్డోవర్ చెయ్యబడునని తెలిపారు .అగ్నిమాపక అధికారులు మాటాడుతూ మందుగుండు సామగ్రి విక్రయ దుకాణం నందు 200 లీటర్ల నీటి నిల్వతో కూడిన డ్రమ్ము, ఇసుక బకిట్లు మరియు ఫైర్ ఎక్స్టింగ్యూషర్ మొదలగు బద్రత పరమైన ఏర్పాట్లు ఉండాలని సూచించారు . అదే విధంగా సంబదిత అధికారులు ఆయా శాఖ పరమైన బద్రత సూచనలు తెలియజేశారు.

## రోడ్ల పనులు పునః ప్రారంభం- జనసేన నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె





అర్ధాంతరంగా ఆగిపోయిన వేంపల్లె పట్టణంలోనీ ప్రధాన రోడ్ల పనులు పునః ప్రారంభమైనట్లు జనసేన నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. సోమవారం పనులను సంబంధిత కాంట్రాక్టర్ తో కలిసి పరిశీలించారు. పనులు ప్రారంభంపై ప్రజలు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. గత కొన్ని నెలల నుంచి పనులు ఆగిపోయి, ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ కార్యక్రమంలో సంబంధిత కాంట్రాక్టర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు ప్రజాభిమాని కాళ్ళ దొంగబాబు-ఎమ్మెల్యే నెహ్రూ

**-దొంగబాబు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**-పార్టీలకతీతంగా హాజరైన రాజకీయ ప్రముఖులు,నాయకులు**

ప్రజా భూమి కిర్లంపూడి




ప్రజాభిమాని స్వర్గీయ కాళ్ళ దొంగబాబు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా ఏర్పాటు చేసిన కాళ్ళ దొంగబాబు విగ్రహాన్ని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కుటుంబం సమేతంగా హాజరై దొంగబాబు విగ్రహన్ని ఆవిష్కరించి ఘన నివాళులర్పించారు.కిర్లంపూడి సొసైటీ అధ్యక్షులు కుర్ల చినబాబు,జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ సభ్యుడు చదరం చంటిబాబు,టీడీపీ నాయకులు తూము కుమార్,జగపతినగరం సర్పంచ్ గుడాల శ్రీలతా రాంబాబు పర్యవేక్షణలో కాళ్ల దొంగబాబు కుమారులు కాళ్ల వెంకటేష్,కాళ్ల భద్రాచలం,కాళ్ల చంటి,కాళ్ల దుర్గాప్రసాద్,కాళ్ల గోవిందరాజుల



ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ చిల్లంగి,కిర్లంపూడి జగపతినగరం గ్రామాలతో పాటు మండలంలోని పలు గ్రామాల ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఘనత ప్రజా అభిమాని కాళ్ళ దొంగబాబుకే దక్కుతుందన్నారు.దొంగబాబు లేని లోటు మూడు గ్రామాల ప్రజలకే కాకుండా వ్యక్తిగతంగా నాకు తీరని లోటన్నారు.దొంగ బాబు విగ్రహ ఆవిష్కరణ పురస్కరించుకొని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,జిల్లా టిడిపి అధ్యక్షుడు,జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ సొంత ఖర్చులతో సుమారు పదివేల మందికి భోజనాలు ఏర్పాటు చేశారు.త్వరలో కిర్లంపూడికి రాబోయే డిగ్రీ కాలేజీకి దొంగబాబు పేరు పెడతానని ఎమ్మెల్యే ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత తోట నవీన్,జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, ఏలేరు ప్రాజెక్ట్ చైర్మన్ బస్వా వీరబాబు కిర్లంపూడి ఎంపిపి తోట రవి,తోట గాంధీ,కిర్లంపూడి, జగ్గంపేటమండలాల టిడిపి అధ్యక్షులు వీరంరెడ్డి కాశీబాబు,జీను మణిబాబు,మండల తెలుగు యువత అధ్యక్షుడు గండే కాశీ విశ్వనాధ్,పాలచర్ల నాగేంద్ర చౌదరి,తోట వరుణ్,పట్టు చంటిబాబు,బొజ్జపు శ్రీనివాస్,గరగ గోవింద్,గొడే బాల,మాదిరెడ్డి సూరిబాబు,ఆళ్ల నానాజీ,ఆళ్ల నానాజీ,మద్దాల మణికంఠస్వామి,నంది బాలకృష్ణ,పెనగంటి బాబ్జి,సూరిశెట్టి వెంకటశివ,అధిక సంఖ్యలో కూటమి నాయకులు,కిర్లంపూడి,చిల్లంగి,జగపతినగరం గ్రామాలతోపాటు చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన ప్రజలు,దొంగబాబు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైయస్ఆర్ సీపీ పార్టీకి యువత కృషి చేయాలి బర్రి.హేమభూషణ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్



వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి యువత కృషి చేయాలని శ్రీకాళహస్తి మండలం వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు మాజీ అధ్యక్షులు బర్రి. హేమభూషణ్ రెడ్డి పేర్కొన్నారు. యువకులు ఉత్సాహవంతులు పెద్దలంటే అపారమైన అభిమానంతో నడుచుకునే వ్యక్తి భగవద్గీత మహా గ్రంధాన్ని ప్రమాణంగా తీసుకొని ముందుకు వెళ్తున్న మల్లెంబాకం మునికృష్ణారెడ్డిని యువత అధ్యక్షులుగా నియమించటం చాలా సంతోషంగా ఉందన్నారు. మునికృష్ణారెడ్డిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా హేమభూషణ రెడ్డి మాట్లాడుతూ..మన మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి బాటలో చేపట్టబోయే ప్రజా ఉద్యమ కార్యక్రమంలో యువత చురుగ్గా పాల్గొనాలని వైఎస్ఆర్సిపి కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బలరామయ్య, సుధాకర్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు...

## గిరిజనుల స్మశాన వాటికను కాపాడాలని ఎమ్మార్వోకు వినతి



ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలం కోట గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీలక్ష్మమ్మ గిరిజన కాలనీ వాసులస్మశాన వాటిక స్థలం ఆక్రమణ పై టిడిపి నాయకులు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, సోమవారం కోట మండల తహసిల్దార్ జయ జయ రావు కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, షేక్ జలీల్ అహ్మద్ లు మాట్లాడుతూ.. శ్రీలక్ష్మమ్మ గిరిజన కాలనీకి సంబంధించిన స్మశాన వాటిక ఆక్రమణకు గురైందని గూడూరు శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ కి తెలియజేశామని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఈ రోజు కోట మండల తహసిల్దార్ జయ జయ రావుకు వినతి పత్రం అందించడం జరిగిందన్నారు. వెంటనే స్పందించిన తహసిల్దార్ త్వరగా సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. నిరుపేద గిరిజనులైన శ్రీలక్ష్మమ్మ గిరిజన కాలనీ వాసులకు అన్యాయం జరిగితే సహించేది లేదని తమ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజన స్మశాన వాటికకు అంత్యక్రియల సౌకర్యార్థం హ్యాండ్ బోర్ పంపును మంజూరు చేయించి కొత్త హ్యాండ్ బోర్ పంపును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లు దారా సురేష్, షేక్ షంషుద్దీన్, టీడీపీ కోట మండల ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి కోటేశ్వరరావు, జనసేన నాయకులు అల్లం బాబు, మాజీ ఎంపీటీసీ తిరుమలశెట్టి ప్రసాద్, బండి వాసు, సర్పంచ్ ఇండ్ల వెంకటరమణమ్మ, టీడీపీ నాయకురాలు పోలమ్మ, స్థానిక గిరిజనులు పాల్గొన్నారు...

## నకిలీ మద్యంతో ప్రాణాలు తీస్తున్న కూటమి ప్రభుత్వం

**-కూటమి నాయకులే విక్రయదారులు**

**-మహిళలకు రక్షణ కల్పించాలని వైకాపా నిరసన**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలను కూటమి ప్రభుత్వం తీసుకోని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణురెడ్డి ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలోని ఆయా పార్టీల నాయకులే నకిలీ మద్యం విక్రయదారులని పేర్కొన్నారు. నకిలీ మద్యం విక్రయాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం వైకాపా ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయం నుండి ఎక్సైజ్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణురెడ్డి మాట్లాడుతూ, హిందూపురం నియోజకవర్గంలో నారా వారి కల్తీ బ్రాండ్ మద్యం విక్రయాలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో బడులు, గుడులు అని తేడా లేకుండా ప్రతి పల్లెలో, వార్డులలో బెల్ట్ షాపులను కూటమి ప్రభుత్వం నాయకులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. మహిళలు ఇంటి నుండి బయటికి రావాలంటే బిక్కుబిక్కుమని భయంతో తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. అన్నమయ్య జిల్లా మొలకలచెరువులో టిడిపి నాయకులు ఏకంగా కల్తీ మద్యం తయారీ ఫ్యాక్టరీయే పెట్టి సరఫరా చేసిన ఘటన రాష్ట్రంలో మద్యం అక్రమాలకు నిదర్శనంగా నిలుస్తోందని తెలిపారు. రాష్ట్రానికి సంపద పెరగడం సంగతేమోకాని, లిక్కర్ సిండికేట్లతో, నకిలీ మద్యం తయారీల ద్వారా, ప్రజల ప్రాణాలను ఫణంగా పెట్టి టిడిపి నాయకులు గడించిన అక్రమ సంపాదనను పై నుంచి కిందివరకు అందరూ వాటాలు వేసుకుంటున్నారన్నారు. నకిలీ మద్యం తయారీ వెనుక ఎంత పెద్దవారు ఉన్నా అరెస్ట్ చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మధుమతి రెడ్డి, అనుబంధ విభాగాల నాయకులు, వైయస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్చరీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలిగా తేజస్విని

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రెండో కుమార్తె తేజస్విని రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. విశాఖపట్నంలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్ సమావేశంలో తేజస్వినిని అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అనంతరం అనంతపురం ఉమ్మడి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు మురళీకృష్ణ, కార్యదర్శి శివకుమార్, నళినిలు కలిసి తేజస్వినికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె అభినందనలు స్వీకరించి మాట్లాడుతూ, ప్రాచీన క్రీడ అయిన ఆర్చరీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. తేజస్విని రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షురాలిగా ఎంపిక కావడం పట్ల శ్రీ సత్యసాయి జిల్లా ఆర్చరీ కోచ్ జనార్దన్ రెడ్డి తదితరులు అభినందనలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో వర్తకులకు నూతన జీఎస్టీ విధానం పై అవగాహన

**నూతన జీఎస్టీ 2.0తో అన్ని వర్గాలకు మేలు-ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా**



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ఎన్డీఏ ప్రభుత్వం నూతన జిఎస్టి 2.0తో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని,సరుకుల ధరల్లో వ్యత్యాసంతో ధరలు తగ్గుదల ఉంటుందని,దీంతో ప్రజలకు కొనుగోలు శక్తి పెరుగుతుందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా అన్నారు. నియోజకవర్గ కేంద్రం అయిన ప్రత్తిపాడు లో షాపులు యజమానులతో ఎమ్మెల్యే సత్యప్రభ నూతన జీఎస్టీ విధానంపై సోమవారం చర్చించారు.గ్రామ ప్రధాన రహదారిలో ఉన్న షాపులకు నేరుగా వెళ్లిన ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా ధరల్లో హెచ్చుతగ్గులను తెలుసుకున్నారు.నూతన జిఎస్టి విధానంతో కలిగే ప్రయోజనాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించే దిశగా కరపత్రాలను ప్రజలకు అందించారు.ఇప్పటివరకు జీఎస్టీలో నాలుగు స్లాబులు గా పన్ను చెల్లించే విధానాన్ని రెండు స్లాబులుగా మార్చడంతో వ్యాపారరంగం మెరుగవుతుందన్నారు.దీంతో అన్ని వర్గాల వారికి ప్రయోజనం చేకూరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖాదీ,గ్రామీణ పరిశ్రమల బోర్డు డైరెక్టర్ కొమ్ముల కన్నబాబు,జనసేన నాయకులు మేడిశెట్టి బాబీ,సిబిఎన్ ఆర్మీ కో ఆర్డినేటర్ యాళ్ల జగదీష్,సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు,యాళ్ల విశ్వేశ్వరరావు,యర్రాబత్తుల గోవిందునాయుడు,పంచాయతీ కార్యదర్శి జ్యోతుల పద్మరాజు,ప్రత్తిపాడు వర్తక సంఘం అధ్యక్షుడు అనంతపల్లి శ్రీను,కూటమి నాయకులు గొంతిన సురేష్,వెలుగుల నాని,గోపిశెట్టి శ్రీను,రామకుర్తి కామేష్,తలపంటి బుజ్జి, ముత్యాల రాంబాబు,మదినే దొరబాబు,కీర్తి కుమార్, అంబికా,సురేష్ మొబైల్ షాపులు అధినేతలు చంటి స్వామి,సురేష్,తిరుమల ఫ్యాన్సీ షాప్ కనపర్తి శ్రీను,తదితర కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## నాయుడుపేట రైల్వే స్టేషన్ నేమ్ బోర్డు పై వివరణ ఇచ్చిన స్టేషన్ మేనేజర్

ప్రజా భూమి ప్రతినిధి - నాయుడుపేట రూరల్



ఈ నెల 10వ తేదీ అక్టోబరు 2025 నా ప్రజా భూమి పత్రికలో నాయుడుపేట రైల్వే స్టేషన్ నేమ్ బోర్డ్ లేకపోవడం పై దృష్టి పెట్టండి. అను వార్తను ప్రచురించడం జరిగింది. దీని మీద స్టేషన్ మేనేజర్ చిరంజీవి వివరణ ఇవ్వడం జరిగింది. రాబోయే రెండు మూడు వారాల లోపు నేమ్ బోర్డుని అమర్చుతామని తెలిపారు. స్టేషన్ మధ్యలో ప్రమాదకరంగా మారిన ఎండిపోయినటువంటి చెట్టుని కూడా తొలగిస్తామని వివరణ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందిలు లేకుండా ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్టేషన్ లో ఎలాంటి అవంచానియ కార్యక్రమాలు జరగకుండా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు...

## ప్రజల నుండి అందే అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:** సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ సమావేశం మందిరంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ డిఆర్ఓ కె చంద్రశేఖర రావు,కేఆర్ఆర్సి ఎస్డిసి శ్రీదేవి, మచిలీ పట్నం ఆర్డిఓ స్వాతి, హౌసింగ్ పీడీ పోతురాజు లతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక-మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.జిల్లా కలెక్టర్ అర్జీదారుల సమస్యలను ఎంతో ఓపికగా ఆలకించి సంబంధిత అధికారులను పిలిపించి సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు. ఆ ప్రకారం కలెక్టరేట్లో మొత్తం 109 అర్జీలు స్వీకరించారు. అందులో కొన్నింటి వివరాలు ఇలా ఉన్నాయి:నందివాడ మండలం కుదరవల్లి గ్రామ కాపురస్తులు బోయిన వెంకటేశ్వరమ్మ ,చేబోయిన రాణి, జి శివ నాగ మల్లేశ్వరి, నల్లుబోయిన పద్మ అర్జీ అందజేస్తూ తమ తండ్రి బోయిన భద్రాచలం 1986 లో ఆర్.ఎస్. నెంబర్ 421 లో 1.80 సెంట్లు భూమి సంక్రమించి సర్వహక్కులతో అనుభవించుచున్నారని, వారు 2008లో స్వర్గస్తులైనారని, మరణానంతరం ఇప్పటివరకు తమ సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములో ఉందని, ఆర్ ఓ ఆర్, అడంగల్ రెవెన్యూ రికార్డులలో చూసుకొనగా రెవెన్యూ తమ తండ్రి సోదరుడైన బాబురావు పేరుతో నమోదు చేసి ఉన్నారన్నారు. ఎటువంటి పత్రాలు, దస్తావేజులు పరిశీలించకుండా తమ భూమిని బోయిన బాబురావు పేరున రికార్డులు నమోదు చేసిన సంబంధిత అధికారులపైనా, అక్రమంగా రెవెన్యూ రికార్డులు నమోదు చేయించుకున్న బోయిన బాబురావుపైనా చర్యలు తీసుకుని హక్కుదారులమైన తమకు న్యాయం చేయవలసిందిగా కోరారు. కృత్తివెన్ను మండలం గరిసపూడి పంచాయతీలోని చిన్న



చందాల గ్రామ వాస్తవ్యులు బి వరలక్ష్మి, బి శివలక్ష్మి, రాజ్యలక్ష్మి నాగలక్ష్మి తమ గ్రామంలో బస్వాని పేరయ్య గారి పేరిట 46 సెంట్లు ఇళ్ల స్థలము కలదని, 2013 సంవత్సరంలో పేరయ్య బస్వాని బాలకృష్ణకి రిజిస్టర్ దాఖల పరిచారని, అతను తమకు ఒక్కొక్కరికి 9 సెంట్లు చొప్పున రాయించారని, అక్కడ ఇల్లు నిర్మించుకొని ఎవరి స్థలంలో వారు నివసిస్తున్నామని కరెంటు బిల్లులు, ఇంటి పన్నులు చెల్లిస్తున్నామని, పొసిషన్ సర్టిఫికెట్, స్వాధీన సర్టిఫికెట్లు ఇవ్వమని విఆర్ఓను, గ్రామ కార్యదర్శిని కోరగా వారు కాలయాపన చేస్తూ సర్టిఫికెట్లు ఇచ్చుటకు నిరాకరిస్తున్నందున తమకు పొసెషన్ సర్టిఫికెట్లు ఇప్పించవలసినదిగా వారు కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ కొంతమంది జిల్లా అధికారులు ఇంకను 16 అర్జీలను చూడలేదని, వెంటనే వారు అర్జీలను పరిశీలించి సకాలంలో తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరు సి ఎఫ్ ఎం ఎస్ ఐ డి కలిగిన ప్రతి ఒక్క ఉద్యోగి ఐగాట్ కర్మయోగి కోర్సులను ఎప్పటికప్పుడు తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు.

ప్రతినెల మూడు కోర్సులు పెరుగుతూ పోతాయని, ఇంకనూ పాఠశాల విద్య, పంచాయతి రాజ్, పోలీసు, ప్రజారవాణా, మునిసిపల్, భూ పరిపాలన శాఖలలో అత్యధికంగా కోర్సులు చేయవలసిన ఉద్యోగులు న్నారన్నారు.. సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి కోర్సులు పూర్తిచేసేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పశుసంవర్ధక శాఖ, ఖజానా, ఇంటర్ విద్య, దేవాదాయ, స్టేట్ ఆడిట్,ప్రజారోగ్యం, పౌరసరఫరాలు, రవాణా, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు వారికి కేటాయించిన కోర్సులు బాగా పూర్తి చేశారని అభినందించారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి మంచి ప్రయోజనాలు కల్పిస్తున్న భారతీయ స్టేట్ బ్యాంకు గాని లేదా ఇండియన్ బ్యాంక్ లలో జీతం ఖాతా ఉండేలా చూడాలన్నారు.ప్లాస్టిక్ ను నిరోధించే క్రమంలో కలెక్టరేట్లో త్వరలో ఒక నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని, జిల్లా అధికారులు వారి సిబ్బందికి కావలసిన మంచినీటి గాజు సీసాలు ఎన్ని కావాలో వెంటనే వివరాలు అందజేయాలన్నారు.సరిగా పరిష్కరించని కొన్ని అర్జీలను జిల్లా కలెక్టర్ పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ అర్జీదారులు కోరిన పని కొన్ని ఆర్థిక సంబంధమైన అంశాలతో ముడిపడి ఉన్నప్పుడు అర్జీదారునికి ఎండార్స్మెంట్ సరిగా ఇస్తున్నప్పటికీ ఆన్లైన్లో అప్లోడ్ చేయడంలో అర్జీదారు ప్రయోజనం పొందినట్లు తప్పుగా చూపిస్తున్నారన్నారు.

అలా చూపించరాదని స్పష్టం చేశారు. సరైన పద్ధతి పలుమార్లు చెప్పినప్పటికీ ఆ విధంగా అనుసరించడం లేదని కిందిస్థాయి ఉద్యోగులకు మరలా ఒకసారి అర్థమయ్యేలా వివరించాలన్నారు.సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ మాట్లాడుతూ గత నెల మూడో శుక్రవారం నిర్వహించిన ఉద్యోగుల పరిష్కార దినం సందర్భంగా వచ్చిన 22 దరఖాస్తులకు సంబంధించి తీసుకున్న చర్యలు నివేదికలు ఇంకా రాలేదన్నారు. ముఖ్యంగా డి ఆర్ డి ఏ, డిఎంహెచ్వో, ఆర్డబ్ల్యూఎస్, మున్సిపల్ కమిషనర్, పంచాయతీరాజ్, ఎక్సైజ్,బిసి, సర్వే తదితర శాఖల అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకుని నివేదికలు పంపాలన్నారు.ఈ కార్యక్రమంలో డ్వామా పిడి శివప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ పంచాయత్ రాజ్ ఎస్ ఇ లు సోమశేఖర్, రమణ రావు, నీటిపారుదల శాఖ ఇంజనీరు కిరణ్ కుమార్, డిఎస్ఓ మోహన్ బాబు, డిపిఓ డాక్టర్ జె అరుణ డీఈవో పి వి జె రామారావు, డి ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకట రావు, సర్వే రికార్డుల ఏడి జోషిల, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరాం ప్రసాద్, బీసీ సంక్షేమ అధికారి రమేష్, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ మురళీ కిషోర్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## చెత్తను సేంద్రీయ ఎరువుగా మార్చండి

### - ఆరోగ్యంగా జీవించండి కలెక్టర్ డికె బాలాజీ

**ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం**

చెత్తను సేంద్రియ ఎరువుగా మార్చి ఇంటి పరిసరాల్లోనే వివిధ రకాల మొక్కలను పెంచడం ద్వారా మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు.సోమవారం ఉదయం తెల్లవారుజామున జిల్లా కలెక్టర్ నగరంలోని గాంధీనగర్ లో ఉన్న ఉదయపు నడక మిత్రమండలి భవనంలో ఏపీ యోగాసభ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగా తరగతుల్లో జిల్లా కలెక్టర్ తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం అక్కడే కుండీలలో జిల్లా కలెక్టర్ వారి కుటుంబ సభ్యులు, యోగసభ్యులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, మన ఆరోగ్యం మన చేతిలో ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలన్నారు.

మొక్కల వలన కాలుష్యం లేని ప్రాణవాయువు లభిస్తుందన్నారు.వంట ఇంటి వ్యర్థాలను ముఖ్యంగా కూరగాయలు, ఉల్లిపాయలు, పళ్ళ వ్యర్థాల వంటి తడి చెత్తను రంధ్రాలు గల డబ్బాలలో వేసి కొంచెం మట్టి కలిపి, పుల్లటి మజ్జిగ లేదా బెల్లం నీరు చల్లితే నెలరోజుల్లో సేంద్రీయ ఎరువుగా మారుతుందన్నారు. దానిని మన పెరటి తోటలు పెంపకానికి ఉపయోగించవచ్చన్నారు. మన ఇంటి అవసరాల కోసం పంటలను సేంద్రీయంగా పండించుకోవచ్చన్నారు. వంగ, టమాటా, మిర్చి వంటి కూరగాయలు, పూల, ఫలమొక్కలను పండించుకోవచ్చన్నారు. ఇంటి ప్రాంగణంలో గాని లేదా స్థలం లేకపోతే మిద్దెపైన గాని పెరటి తోటలు పెంచుకోవచ్చన్నారు.

రసాయనాలు వాడితే వివిధ రకాల కేన్సర్లు వచ్చే ప్రమాదం ఉందన్నారు.సేంద్రీయ ఎరువులతో పండించిన పంటలను ఆహారంగా స్వీకరిస్తే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. ఇంట్లో చెత్తను బయట బహిరంగంగా పడవేయరాదన్నారు. తడి, పొడి చెత్తగా వేరుచేయటం వల్ల పొడిచెత్తను గాజు, ప్లాస్టిక్ తయారీ పరిశ్రమలకు తరలించవచ్చన్నారు. తడి చెత్తను కంపోస్ట్ ఎరువుగా తయారు చేసుకోవచ్చన్నారు. ఆ చెత్తను పశువులు తినకుండా కాపాడుకోవచ్చన్నారు.

తడి చెత్తను బహిరంగంగా పడవేయటం వల్ల ఈగలు చేరి, వాటివల్ల డయోరియా, కలరా, టైఫాయిడ్, డెంగ్యూ. అమీబిక్ డీసెంట్రి వస్తాయన్నారు. దోమలు గుడ్డు పెట్టటం వల్ల మలేరియా, ఫైలేరియా వ్యాధులు కూడా వస్తాయన్నారు. కాలువలలో ప్లాస్టిక్ క్యారీ సంచులు వేయటం వల్ల నీటి పారుదలకు అడ్డు పడి మురికి నీరు నిలిచి బయటకు పొంగుతోందన్నారు. దోమలు కూడా వృద్ధి చెందుతాయన్నారు. క్యారీ సంచులు మట్టిలో కలవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుందన్నారు. వాటి నుండి విష వాయువులు వెలువడి గాలి, నీరు, నేల కలుషితం అవుతుందన్నారు. గాంధీనగర్ లో ఉన్న పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయురాలు ఎండి ముంతాజ్ బేగం తన ఇంటిలో సేంద్రియ ఎరువు ద్వారా వివిధ రకాల పంటలు పండిస్తూ అందరికి స్ఫూర్తి దాయకంగా నిలుస్తున్నారన్నారు. ఆమె తన ఇంటి ముంగిట ఒక బోర్డు ఏర్పాటు చేసి అందులో ప్రతిరోజు పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకంపై కొన్ని నినాదాలు రాయడం ఎంతో అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో యోగా గురువులు మద్దాల చింతయ్య వడ్డే శ్రీనివాస్, యోగ సభ్యులు సమాచార శాఖ డిడి యమ్.వెంకటేశ్వర ప్రసాద్, ఆర్ దుర్గ ప్రసాద్, జగన్ మోహన్ రావు, అశోక్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపుతో బహుళ ప్రయోజనాలు

### -సామాన్యుల కష్టాలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం
### -సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ భారీ ర్యాలీలో ఎమ్మెల్యే బాలకృష్ణ

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం ద్వారా సామాన్య, తరగతి ప్రజలకు బహుళ ప్రయోజనాలు కలుగుతాయిని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, పన్నుల శాఖ సహాయ కమిషనర్ కృష్ణవేణి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం వాణిజ్య పనుల శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై ర్యాలీ నిర్వహించారు. స్థానిక పొట్టి శ్రీరాములు సర్కిల్ నుండి ప్రారంభమైన ర్యాలీ మెయిన్ బజార్ మీదుగా ఎన్టీఆర్ కూడలి వరకు సాగింది. ఈ సందర్భంగా ఎన్డీఏ ప్రభుత్వం జిందాబాద్, సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అంటూ నినాదాలు చేశారు. మార్గమధ్యలో పలు దుకాణాలను ఎమ్మెల్యే సందర్శించి గతంలో ఉన్న ధరలు ప్రస్తుతం తగ్గిన ధరల వ్యత్యాసాన్ని తెలుసుకొని ఇది ప్రజలకు ఎంత ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. అనంతరం ఔషధ




దుకాణాన్ని పరిశీలించి ఎంత శాతం జీఎస్టీ తగ్గించారని అడిగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ, ఎన్.డి.ఏ ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం వల్ల ప్రజలు పండుగ చేసుకుంటున్నారని తెలిపారు. జీఎస్టీ తగ్గించడం రాష్ట్రానికి భారమైనా ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని భరిస్తుందని తెలిపారు. జీఎస్టీ తగ్గింపు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి ప్రత్యక్షంగా ఎంతో ఉపశమనం కలుగుతుందన్నారు. దీనివల్ల ఆర్థిక భారం ప్రజలపై తగ్గుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక వాణిజ్య పన్నుల శాఖ అధికారులతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.






## లేపాక్షి దుర్గమ్మ దీవెనలు అందరిపై ఉండాలి

### -ఆలయ అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేద్దాం
### -కరణం రమానందన్ ను అభినందించిన బాలయ్య

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి దుర్గాదేవి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం, రోజు ప్రత్యేక అలంకరణలతో అమ్మవారిని పూజించడం ఎంతో సంతోషంగా ఉందని, అమ్మవారి ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆకాంక్షించారు. సోమవారం సాయంత్రం హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నివాసంలో లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేకు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దసరా ఉత్సవాలు నిర్వహణ ఏర్పాట్లు, భవిష్యత్ ప్రణాళిక గురించి క్షుణ్ణంగా చైర్మన్ తో అడిగి తెలుసుకున్నారు. దసరా ఉత్సవాలు విజయవంతం చేయడం పట్ల రమానందన్ ఆశీర్వదించి అభినందించారు. మరికొద్ది నెలల్లో జరిగే లేపాక్షి ఉత్సవాలు దేశంలోనే గుర్తింపు పొందే విధంగా జరుగుతాయని, వాటి ఏర్పాట్లు ప్రణాళికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. దసరా పది రోజుల ఉత్సవాలలో అన్న ప్రసాదం పెద్ద ఎత్తున పంపిణీ చేయడం జరిగిందని, భవిష్యత్తులో కూడా మీ ఆశీస్సులు ఉండాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే బాలకృష్ణ దేవాలయం అభివృద్ధికి దేశ గుర్తింపుకు నిరంతరం కృషి చేస్తానని ఆలయ పూజా కార్యక్రమాల్లో ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకువస్తే చేయాల్సిన పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### సామాజిక బాధ్యతగా మొక్కలను పెంచాలి....
### - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి**

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి.జి.ఆర్.ఎస్)కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, అనంతపురం డివిజనల్ ఫారెస్ట్ గురు ప్రభాకర్, స్పెషల్, డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్ ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జడ్పి సిఈఓ శివశంకర్, ఫారెస్ట్ రేంజ్ అధికారి సీతాపతి నాయుడు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కళ్యాణ్ దుర్గం విభాగం దీపా ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ... అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆయా శాఖల పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా అర్జీలను నాణ్యతగా పరిష్కారం చేయాలన్నారు.

అంతకుముందు సామాజిక వన విభాగం అటవీ శాఖ కు సంబంధించి ప్రత్యేక సమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమం కింద జిల్లాలో ఆయా శాఖల పరిధిలో 2 నుంచి 3 లక్షల మొక్కలు నాటే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఒక శాఖకు 3 నుంచి 5 వేలు మొక్కలు నాటే లక్ష్యం ఇచ్చి వాటిని పూర్తి చేయాలని, సామాజిక వన విభాగం అటవీ శాఖ పరిధిలో 1.50 లక్షల మొక్కలు నాటాలన్నారు. గ్రీనరీ జిల్లాగా రూపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా జాతీయ రహదారులు, నీటి సౌకర్యం కలిగిన మొక్కలు నాటే విధంగా హెచ్ ఎన్ ఎస్ ఎస్ , మైనర్ ఇరిగేషన్ శాఖలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద మున్సిపాలిటీలు, మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలుని ర్వహించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల



మేరకు జిల్లాలో వనం మనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా సామాజిక వన విభాగం ద్వారా ఆయా నర్సీలలో ప్రజలకు విరివిగా మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందని ప్రజలు తమకు కావలసిన మొక్కలను పొందవచ్చునని తెలిపారు.

జిల్లాలో 2024,25 సంవత్సరంలో సామాజిక వన విభాగం ద్వారా ఇప్పటివరకు 13 నర్సరీలలో దాదాపుగా 26 లక్షల మొక్కలను పెంచడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో 5 లక్షల మొక్కలను ప్రజలకు పంపిణీ చేశారని ఇంకనూ 21 లక్షల దాకా వివిధ రకాల మొక్కలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. సీతాఫలం, ఉసిరి, జామ, నీలగిరి, సుంకేసరి, సీమ తంగేడు తదితర 15 రకాల మొక్కలు నర్సరీలలో ఉన్నట్లు తెలిపారు. మొక్కల పెంపకంలో భాగంగా విద్యాశాఖ పరిధిలో ఉన్న పాఠశాలలు కళాశాలల్లో,డి ఆర్ డి ఎ ద్వారా గ్రామాలలో మహిళ స్వయం సహాయక బృందాలతో మొక్కలు నాటించాలని, సహకార శాఖ ద్వారా గ్రామస్థాయిలో ప్యాక్స్ పరిధిలో అలాగే జిల్లా పంచాయతీ శాఖ, డ్వామా, పరిశ్రమలు , రవాణా శాఖ, మునిసిపల్ మరియు మండల పరిధిలో మొక్కలను నాటి వాటి సంరక్షణకు సమన్వయ సహకారాలతో ప్రజలను, స్వచ్ఛంద సేవా సంస్థలను, విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేయాలని సూచించారు.ఇందులో జిల్లా అధికారులు వారి పరిధిలోని ఉద్యోగులతో కోర్సులను పూర్తి చేసి ఐ ఘాట్ కర్మయోగి పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, ఇందుకు సంబంధించి కింది స్థాయిలోఅవగాహనతక్కువగా ఉందని, ఉద్యోగులందరూ కోర్సులు పూర్తి చేయాలని, ప్రతి ఉద్యోగి నెలకు మూడు నుంచి ఐదు కోర్సులు చేయాల్సి ఉందని, వాటిలో ఎప్పటికప్పుడు పురోగతి సాధించాలన్నారు. కోర్టు కేసులకు సంబంధించి కౌంటర్లను ఆలస్యం చేయకుండా దాఖలు చేయాలని, ప్రాపర్ గా అఫడవిట్ చదివి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించారు. కంటెంప్ట్ కేసులకు సంబంధించిన కౌంటర్లు కూడా సమయానికి దాఖలు చేయాలన్నారు. ఆయా శాఖల పరిధిలో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలదగ్గరకుతీసుకువెళ్లాలని, ఇందులో అలస్వతం వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కృత్రిమ మేధస్సుపై శిక్షణ శిబిరం

- కృత్రిమ మేధస్సుపై ప్రతి విద్యార్థి నైపుణ్యత కలిగి ఉండాలి
- డా. డి సునీత, ప్రిన్సిపల్




**ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం**

ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు కృత్రిమ మేధస్సు పై విద్యార్థులకు 6 రోజుల శిక్షణ శిభిరాన్ని కళాశాల ప్రిన్సిపల్ డా. డి సునీత సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులను నేటి తరం మరియు రాబోయే కాలమంత కృత్రిమ మేధస్సు పై ఆధారపడి జీవిస్తారని, కృత్రిమ మేధస్సు (ఏ ఐ ) అనేక ప్రయోజనాలను అందిస్తుందని , పునరావృతమయ్యే పనులను ఆటోమేట్ చేయడం, ఉత్పాదకతను పెంచడం, ఇది విద్య నుండి వైద్యం, వ్యాపారం, వ్యవసాయం వరకు ప్రతి రంగాన్ని ప్రభావితం చేస్తుందని , సేవలతో పాటు ఉత్పత్తులను వ్యక్తిగతీకరించడానికి సహాయపడుతుందన్నారు . ఏ ఐ యొక్క ప్రాముఖ్యత రోజువారీ జీవితంలో కూడా కనిపిస్తుందని , స్మార్ట్‌ఫోన్ అన్లాకింగ్ , మానవులకు ప్రమాదకరమైన పనులను ఏ ఐ ద్వారా నిర్వహించవచ్చునని, ముఖాన్ని గుర్తించడం ( ఫేస్ ఐడి ) వంటి ఫీచర్ల ద్వారా మన రోజువారీ జీవితంలో భాగంగా మారిందని, గతంలో పరిష్కరించలేని సంక్లిష్ట సమస్యలను పరిష్కరించగలదని, భారీ మొత్తంలో డేటాను త్వరగా విశ్లేషించడానికి సహాయపడుతుందని కాబట్టి కృత్రిమ మేధస్సు పై విద్యార్థులందరు శిక్షణ పొంది ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్షణ అభియాన్ లో భాగంగా ఈ శిక్షణ శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత తెలిపారు విద్యార్థులను గ్రూప్లుగా విభజించి, 40 మంది ఒక గ్రూప్ గా శిక్షణ పొందుతారని, ఈ శిక్షణ ఎక్షిస్ పాయింట్ ,సాఫ్ట్ వేర్ ప్రైవేట్ లిమిటెడ్ విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్ వారిచే ఇవ్వబడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, జెనెరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటి, మిషన్ లెర్నింగ్ , డేటా సైన్స్ , ప్రాంప్ట్ ఇంజనీరింగ్ మొదలైన అంశాలపై శిక్షణ ఇస్తారని తెలిపారు .ఈ శిక్షణ కార్యక్రమానికి కె . వెంకటేశ్వర రావు, డా . ప్రయాగ మూర్తి ప్రగడ, కె . సురేశ్ కన్వెనెర్స్ గా ఎక్షిస్ పాయింట్ చెందిన శ్రావణి , యశశ్వి శిక్షకులుగా వ్యవహరిస్తారని తెలియజేశారు. ఇందులో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏలేశ్వరం ప్రిన్సిపల్ డి సునీత మరియు ఎక్షిస్ పాయింట్ ,సాఫ్ట్ వేర్ ప్రైవేట్ లిమిటెడ్ విజయవాడ మేనేజింగ్ డైరెక్టర్స్ ఆర్ వేణు మరియు సాయి కృష్ణ లు ఎంఓయూ కుదుర్చు కోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో అద్యాపకులు వి . రామా రావు డా. మదీనా, డా. శివ ప్రసాద్, శ్రీలక్ష్మి, వీరభద్ర రావు, డా. బంగార్రాజు, సతీశ్, మేరీ రోజలీనా, పుష్పా, రాజేష్ అధ్యాపకేత సిబ్బంది సత్యనారాయణ , ధర్మ రాజు , దివ్య,రామలక్ష్మి కమల, కళావతి , పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయములో సర్వసభ్య సమావేశం

**ప్రజా భూమి ప్రతినిధి-కొత్తపేట**




ఆత్రేయపురం - మండల ప్రజా పరిషత్ కార్యాలయములో ఎంపిపి కుండా అన్నపూర్ణ అధ్యక్షతన సోమవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు హాజరైనారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వారి చేత స్వచ్ఛత అవార్డు అందుకొని మండలానికి గౌరవం తెచ్చిన లొల్ల గ్రామ పంచాయితీ సర్పంచ్ కాయల జగన్నా ధం, పంచాయితీ కార్యదర్శి కె.ఎస్.ఆర్. కృష్ణమాచార్యులు పారిశుధ్య సిబ్బందిని ఘనంగా సన్మానించారు. వారి కృషి పట్ల ప్రశంసలు వెల్లువెత్తాయి. ఈ సమావేశములో ముందుగా మం డల విద్యాశాఖ అధికారి పి.వి.ప్రసాదరావు మాట్లాడుతూ విద్యాశాఖలో వచ్చిన మార్పులో 2వ మండల విద్యాశాఖాధికారి ఎ.సత్యనారాయణ (ఎఫ్ఎసి) గా చార్జి తీసుకున్నారని తెలియ జేసారు. ప్రస్తుతం ఎఫ్ఎ3 పరీక్షలు జరుగుతున్నాయని తెలియజేసారు. ఎస్ఈఎమ్-2, 9000 పుస్తకాలు అందరికి అందజేయడం జరుగుతుందని తెలియజేసారు. అగ్రికల్చర్ అధికారి జె.భార్గవ మహేష్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కి ఇబ్బంది లేకుండా ఆయుకట్టుకి నీరు అం దించాం అని తెలియజేసారు. వెలిచేరు యంపిటి సభ్యులు, వెలిచేరు గ్రామంలో పోల్స్ అడ్డంగా ఉన్నాయని తెలిపారు. ఈ విషయమును తప్పకుండా పూర్తి చేస్తాం అని టి. అశోక్ కుమార్, ఎ.ఇ, ఎలక్ట్రికల్ వారు తెలిపారు. ఈ సమావేశములో పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను కేంద్ర బృందం పరిశీలన

**ప్రజా భూమి ప్రతినిధి-అమలాపురం**



కేంద్ర ప్రభుత్వం ద్వారా చేపట్టిన పథకాలు గ్రౌండ్ లెవిల్లో లబ్దిదారులకు సక్రంగా వినియోగిస్తు న్నారా లేదా పరిశీలించేందుకు కేంద్ర అధికార బృందం సోమవారం ఉప్పలగుప్తం లో పర్యటించింది. కేంద్ర బృందం అధికారులు దిశా మరియు ఎన్ ఎస్ ఎ పి జాయింట్ డైరెక్టర్ ఉమేశ్ కుమార్ రామ్ ఎస్ ఓ (ఆర్) మేయుర వెర్మి పాల్గొన్నారు. ప్రధాని అవాస్ యోజన జతీయ గ్రామీణ జీవన ఆహార మిషన్ ఓల్డేజ్ దివ్యంగుల పింఛన్లు సిసి రోడ్లు చెత్తనుండి సం పద తయారీ కేంద్రాలు బేకరీ డి ఆర్ డి ఎ ద్వారా లబ్ది పొందిన వివధ పథ కాలు కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మంచిన గృహాలు ఎన్ ఆర్ జి ఎస్ పనులను పరిశీలించారు. భీమనపల్లి గ్రామ పంచాయితీలో 2021 సంవత్సరంలో నిర్మించిన చెత్తనుండి సంపద తయారీ కేంద్రంను ప్రత్యేకంగా పరిశీలిం చారు.దాని పురోగతిపై ఆరాతీసారు.అనంతరం పెదగాడవిల్లిలో పర్య టించి ఆయా గ్రామంలోని పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ పేయ్యల రాజకుమార్ పంచాయతీ రాజ్ డి ఇ ఇ.పి రాజ్ కుమార్ పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ నోడల్ అధికారి.డి రాంబాబు డి ఆర్ డి ఎ.పి డి విజయ కుమార్.ఎం డి ఓ డి కృష్ణ పంచాయితీ రాజ్ ప్రాకెక్ట్ ఏ ఇ కొండలరావు. పంచాయతీ రాజ్ ఏ ఇ రాధాకృష్ణ. ఎం వీరబాబు ఏపీవో. పంచాయతీ సెక్రెటరీ పి.నాగేశ్వరరావు.విజయ కుమార్ హౌసింగ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు .

# రాజోలు అంబేడ్కర్ కమ్యూనిటీహాల్ అభివృద్ధి కమిటీ సమావేశం

**ప్రజా భూమి ప్రతినిధి-రాజోలు**



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ అభివృద్ధి కమిటీ సమావేశం కమిటీ చైర్మన్ డాక్టర్ జి వరలక్ష్మి అధ్యక్షతన సోమవారం కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ మేరకు సమావేశంలో పాల్గొన్న అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో ప్రముఖులైన సెంట్రల్ యూనివర్సిటీ విశ్రాంత రిజిస్టర్ డాక్టర్ చింతా వెంకటేశ్వరరావు, రిటైర్డ్ ఎంఈవో నీతిపూడి చంద్రరావు, నల్లి పేరయ్య మాస్టర్ మాట్లాడుతూ అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో పడిన కష్టాలను, అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ చరిత్రను వివరించారు. ఈ సమావేశంలో డాక్టర్ జి వరలక్ష్మీ చైర్మన్ గా మట్టా సురేష్, చింతా శ్రీనివాస్, విప్పర్తి సాయిబాబు,మట్టా ఏడుకొండలు, చింతా ప్రసాద్ లతో ఏర్పడిన రాజోలు అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ అభివృద్ధి మరియు పరిరక్షణ కమిటీని కొనసాగించాలని, కొంతమంది రాజోలు మండలంలోని సభ్యులను కార్యనిర్వాహక కమిటీ సభ్యులుగా చేర్చుకోవాలని, ఇది వరకూ ఉన్న నాలుగు మండలాల కోర్ కమిటీ సభ్యులను కూడా అలాగే కొనసాగించాలని తీర్మానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమ, రాజోలు వైస్ ఎంపీపీ పొలుమూరి శ్యాం బాబు, మాలమహానాడు నాయకులు జగడం సత్యనారాయణ సమక్షంలో చింతా వెంకటేశ్వరరావు, నల్లి పేరయ్య, నీతిపూడి చంద్రరావు, కోరుకొండ శ్రీకాంత్ శర్మ, కోరుకొండ రాజాబాబు లను శాలువా, జ్ఞాపిక, పూలమాలలతో కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి నాయకులు పూలమాలలేసి నివాళులర్పించిన తర్వాత దళిత చైతన్య వ్యవస్థాపకులు బత్తుల మురళీ కృష్ణ బుద్ధవందనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా, కమిటీ సెక్రెటరీ మట్టా సురేష్ వందన సమర్పణ చేసి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్ జాలెం భాస్కరరావు, దేవా రాజేంద్రప్రసాద్, రాపాక నరసింహ స్వామి, మెడబల రాజు కుమార్,దీపాటి శివప్రసాద్, జిల్లెళ్ళ వినోద్, రావి విజయ్, బొడ్డపల్లి ప్రసాద్, బుంగ శ్రీను, కలిగితి పళ్ళం రాజు, బత్తుల జనార్దనరావు, నల్లి శ్రీనివాస్, మందపాటి మధు, మెడబల శేఖర్, గోగి మోహన్, పొన్నమాటి భాస్కర్, గొల్ల బాబీ, గోగి రవేంద్ర, కుసుమ రాజుకుమార్, బడుగు సాయిబాబు మాస్టర్, ఉంద్రు జాన్, గొల్ల ఉదయ్ భాస్కర్, మట్టా నరసింహ స్వామి, బత్తుల రాజేష్, మోకా సురేష్, కొల్లాబత్తుల సతీష్, పొలుమోరి శరత్, డాక్టర్ బాబు, పొన్నమండ శేషు, గోగి సురేష్ , మెడబల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ మద్యంపై వైఎస్సార్సీపీ పోరుబాట

**ప్రజా భూమి ప్రతినిధి-అయినవిల్లి**

నకిలీ మద్యం తయారీని ఒక పరిశ్రమలా మార్చి, దానిని రాష్ట్రవ్యాప్తంగా సరఫరా చేస్తూ, ప్రజల ప్రాణాలు హరిస్తున్న టీడీపీ నాయకుల వైఖరి, కూటమి ప్రభుత్వ మద్యం విధానాలకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ రణభేరి మోగించింది. పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆదేశాల మేరకు వైసీపీ నాయకులు ఉద్యమ కార్యాచరణ చేపట్టారు. అందులో భాగంగా.. సోమవారం పి.గన్నవరం నియోజకవర్గ కేంద్రంలో నియోజకవర్గ సమన్వయకర్త గన్నవరపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన ర్యాలీలు నిర్వహించారు. నారా వారి సారా మాకు వద్దు బాబోయ్ అంటూ పి.గన్నవరం లో వైసీపీ నేతలు, మహిళలు ర్యాలీ చేపట్టారు.పి.గన్నవరం వైసీపీ పార్టీ కార్యాలయం నుండి మూడు రోడ్ల జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు.ఆందోళన అనంతరం తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సమన్వయకర్త శ్రీనివాసరావు మాట్లాడుతూ నకిలీ మద్యం గుట్టు పూర్తిగా తేల్చేందుకు వెంటనే రాష్ట్రవ్యాప్తంగా వైన్‌షాప్‌లు, పర్మిట్‌రూమ్‌లు, బార్లు, బెల్టుషాపుల్లో ఎక్సైజ్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేసి, దీని వెనక ఎంత పెద్దవారున్నా అరెస్టుచేయాలని , నకిలీ మద్యంపై తక్షణమే సీబీఐ దర్యాప్తు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. నకిలీ, కల్తీ మద్యంవల్ల చనిపోయిన వారిని గుర్తించి, వారి కుటుంబాలను ఆదుకునేలా కూడా చర్యలు చేపట్టాలని కోరారు.ఇక వైన్‌షాప్‌ల కేటాయింపులో జరిగిన అక్రమాలు గుర్తించి, అనర్హులను తొలగించాలని.. మద్యం షాపులను మళ్లీ ప్రభుత్వమే నిర్వహించేలా చొరవ చూపాలని, మద్యం విక్రయ వేళలు కూడా తగ్గించాలని డిమాండ్ చేశారు. బడులు, గుడులు, బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటుచేసిన వైన్‌షాప్‌లు, బార్ల లైసెన్సులు రద్దుచేసేలా ప్రభుత్వానికి ఎక్సైజ్ శాఖ సిఫార్సు చేయాలని కోరారు.

# సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్‌పై అవగాహనా ర్యాలీ

- బైక్ ర్యాలీలో పాల్గొన్న మంత్రి సుభాష్ .
- జీఎస్టీ తగ్గింపుపై రామచంద్రపురంలో విస్తృత ప్రచారం.



**ప్రజా భూమి ప్రతినిధి-రామచంద్రపురం**

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జీఎస్టీ సంస్కరణలపై ప్రజల్లో, వ్యాపారుల్లో అవగాహన కల్పించేందుకు మున్సిపల్ అధికారులు, ఇతర శాఖల అధికారులు ఆధ్వర్యంలో సోమవారం రామచంద్రపురంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ బైక్ అవగాహన ప్రచార ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రారంభమై రాజగోపాల్ సెంటర్ వరకు సాగింది. జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్యతరగతి ప్రజలకు చేకూరే ప్రయోజనాలు పై వ్యాపారులకు ప్రజలకు అవగాహన కల్పించారు. ధరల వ్యత్యాసం తెలుపుతూ ప్రదర్శించిన ఎగ్జిబిషన్ ను మంత్రి సుభాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ సూపర్ జిఎస్టి - సూపర్ సేవింగ్స్ పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. దీని కోసం ఇంటింటా ప్రచార అవగాహన కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టామన్నారు. జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలు, వ్యాపారులు వద్దకు వెళ్లి సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కరపత్రాలు అందచేసి, జీఎస్టీ నూతన సంస్కరణల ద్వారా చేకూరె ప్రయోజనాలను వివరిస్తున్నామన్నారు. జీఎస్టి స్లాబులు తగ్గింపుతో నిత్యవసరాల వస్తువుల ధరలతో పాటు, సామాన్య ప్రజలకు సైతం ప్రయోజనం చేకూరేలా జీఎస్టీ రేట్లు తగ్గించారన్నారు. జీఎస్టి సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యయమని మంత్రి పేర్కొన్నారు. ఈనెల 19 వరకు జీఎస్టీ పై ప్రజలకు అవగాహన కలిగేలా అవగాహన సదస్సులు, ర్యాలీలు చేపడుతున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ పై అవగాహన కల్పించే కార్యక్రమాల్లో కూటమి పార్టీ నాయకులు పాల్గొవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మున్సిపల్ కమిషనర్ రాజు, స్టేట్ జిఎస్టి అసిస్టెంట్ కమిషనర్ పి సత్యనారాయణ, డిఈ శ్రీకాంత్, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## భార్య జ్ఞాపకార్థం ప్రభుత్వ సామాన్య ఆరోగ్య కేంద్రంలో రోగులకు పళ్ళు రొట్టె పంపిణీ చేసిన విశ్రాంతి ఉపాధ్యాయుడు ఉద్దగిరి సోమరాజు

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం**



తన భార్య సీతారత్నం జ్ఞాపకార్థం స్థానిక ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు రొట్టె బిస్కెట్స్ అందించి సంతృప్తి వ్యక్తం చేసిన 96 సంవత్సరాల విశ్రాంతి ఉపాధ్యాయులు ఉదగిరి సోమరాజు కథనం. సోమరాజు మాస్టారు తన భార్య సీతారత్నంతో ఎంతో అన్యోన్యంగా జీవించేవారు గత కొన్ని ఏండ్ల క్రితం ఆమె మృతిచెందడంతో ఆమె జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం అంత వృద్ధాప్యంలో ఉన్న ప్రభుత్వ సామాన్య ఆరోగ్య కేంద్రానికి విచ్చేసి రోగులకు పండ్లు పాలు రొట్టె లను పంచుతూ తన ప్రేమను చాటుకుంటూ పలువురికి ఆదర్శ ప్రాయంగా నిలిచారు. సోమవారం స్థానిక సిహెచ్సి చేరుకొని ఆసుపత్రి సూపర్డెంట్ కి రోగులను పరీక్షించేందుకు బీపీ మిషన్ ను కొనుగోలు చేసి వితరణంగా అందజేశారు. అలాగే ఆసుపత్రి లో పని చేస్తున్న వైద్యనిపులకు ఇతర సిబ్బందికి తన భార్య సీతారత్నం జ్ఞాపకార్థం స్వీట్లు పంచి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. సోమరాజు మాస్టర్ తో పాటు ఏలేశ్వరం మండల విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామచంద్రరావుతోపాటు విశ్రాంతి ఉద్యోగుల అసోసియేషన్ సభ్యులు జోగిరాజు మాస్టర్ విల్సన్ బాబు స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ మద్యం తయారీకి వ్యతిరేకంగా వైసిపి ర్యాలీ ఆందోళన

**-ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేత.**



**ప్రజాభూమి ప్రతినిధి-రామంద్రపురం**

కూటమి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నకిలీ మద్యం తయారీకి వ్యతిరేకంగా, రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జ్ పిల్లి సూర్యప్రకాష్ , నియోజకవర్గ అబ్జర్వర్ చింతలపాటి శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో ఆపార్టీ శ్రేణులు ఆందోళన ర్యాలి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు సోమవారం వైయస్సార్సీపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రామచంద్రపురం లో గల పార్టీ కార్యాలయం నుండిద్రొహిబిషన్ ,ఎక్సైజ్ స్టేషన్ వరకు ర్యాలీగా తరలివెళ్లి నకిలీ మద్యం అరికట్టాలంటూ నినాదా లు చేసారు. అనంతరం ఎక్సైజ్ సీఐ సి.ఐ పి. శ్రీనివాసరావుకి తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రంఅందజేశారు. అలాగే తొలుత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు పార్టీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయాలన్న తెలుగుదేశం ప్రభుత్వం నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ కోటి సంతకాల సేకరణ అనే పోస్టర్‌ను నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్‌చార్జ్ పిల్లి సూర్యప్రకాష్ , నియోజకవర్గ అబ్జర్వర్ చింతలపాటి శ్రీనివాస రాజు విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల ఎంపీపీ అంబటి భవాని , మండల కన్వీనర్లు పోలినాటి ప్రసాద్ , పెట్టా శ్రీనివాస్ , పిల్లి కృష్ణ మూర్తి ,పట్టణ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్ ,అధికార ప్రతినిధి పెమ్మిరెడ్డి మురళి ,వైస్ ఎంపీపీ లు, ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని అంగన్వాడి సమస్యలతో జిల్లా కలెక్టర్ ని కలిసిన వైసిపి యూత్ లీడర్ కరక బాబు..

**ప్రజాభూమి ప్రతినిధి-కూనవరం**

మండల వైయస్ఆర్ సిపి యూత్ లీడర్ పాడేరు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది అని వారు మాట్లాడుతూ మండలంలో అనేకమైన సమస్యలు



వివరిస్తూ ప్రధానంగా మండలంలో పైడిగూడెం గ్రామంలో అంగన్వాడి భవనం శిథిలావస్థకు చేరి 15 సంవత్సరాలు అవుతుంది సుమారు 15 సంవత్సరాల కూడా అద్దె భవనంలో పిల్లలకు చదువు చదివించే పరిస్థితి నెలకొంది గత కొన్ని నెలలుగా అంగన్వాడి భవనం బాగాలేక అద్దె భవనాలు దొరకక పోవడంతో పిల్లలు అనేకమైన ఇబ్బందులకు గురవుతున్నారు పిల్లల బాధ చూడలేక తల్లిదండ్రులు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, పైడి గూడెం గ్రామానికి కొత్త అంగన్వాడి భవనం మంజూరు చేయాలని కోరగా కలెక్టర్ వెంటనే స్పందించి సమస్యను పరిష్కరిస్తారని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది, అంతేకాకుండా మండలంలో 85 అంగన్వాడి సెంటర్స్ ఉంటే అందులో ప్రభుత్వ భవనాలు 39 మాత్రమే ఉన్నాయి, ఇంకా 38 అద్దె భవనలు మిగతాయి ఉచితంగా ఇండ్లల్లో చెబుతున్నారు 8 ఉన్నాయి దయచేసి వీటి మీద కూడా దృష్టి పెట్టాలని మండలంలో ఉన్నటువంటి అంగన్వాడి సెంటర్స్ అన్నిటిని కూడా మరమ్మతులు చేపించాలని కొరాటం జరిగింది, కలెక్టర్ ఈ సమస్యలను పరిష్కారం దిశగా ప్రయత్నాలు చేస్తానని హామీ కూడా ఇవ్వడం జరిగింది అని వారు తెలియజేసారు.

## గుండె నొప్పి వచ్చిన వ్యక్తికి సీపీఆర్ చేయడం వల్ల ప్రాణాన్ని కాపాడవచ్చు

**కోతులగుట్ట ప్రభుత్వంలో సీ.పీ.ఆర్‌పై అవగాహన**

**సూపరింటెండెంట్ డా. కె. మహేష్ బాబు.**

**ప్రజాభూమి ప్రతినిధి-కూనవరం**



మండలంలోని జక్కవరం పంచాయతీ కోతుల గుట్టలో ఉన్న ప్రభుత్వ సిహెచ్ సి ఆసుపత్రిలో గుండె నొప్పి వచ్చినప్పుడు వెంటనే సీ.పీ.ఆర్ సరైన సమయంలో చేయడం వల్ల మనిషి ప్రాణా న్ని కాపాడ వచ్చని మండలం కోతులగుట్ట సీ హెచ్ సీ మెడికల్ సూపరింటెండెంట్ డా. కె. మహేష్ బాబు తెలిపారు. సోమవారం నాడు ఆసుపత్రి లో గుండె నొప్పితో పడిపోయిన వ్యక్తి కి సీపీఆర్ ఎలా చెయ్యాలి అనే విషయం పై సిబ్బంది కి ప్రజలకు ఆయన అవగాహనా కల్పిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకస్మికం గా గుండె నొప్పి వచ్చిన వ్యక్తి స్పృహ కోల్పోయిన సందర్బంలో అతనికి సీపీ ఆర్ చేయడం మూలంగా గుండె కొట్టుకునే స్థితి కి తీసు కువచ్చే అవకాశం ఉంది అలా వచ్చి ప్రాణాలు నిలబెట్టవచ్చని తెలిపారు. ఈ విధంగా ప్రతీ ఒక్కరూ చేయవచ్చని తెలిపారు. అనంతరం మానవ జీవితం గౌరవాన్ని గౌరవిస్తూ ప్రతి ఒక్కరు వైద్య అత్యవసర పరిస్థితుల్లో ధైర్యంగా స్పం దించి సమాజాన్ని నిర్మించడానికి నేను కట్టుబడి ఉం టానని సురక్షితమైన ఆరోగ్యవంతమైన సమాజాల నిర్మాణానికి తోడ్పడే అవగాహన శిక్షణ విద్యుత్ కార్యక్రమాలకు నేను చురుగ్గా మద్దతిస్తానని నా కుటుంబ సభ్యులు స్నేహితులు సాచర్లు సమాజము లో సభ్యులందరూ సిపిఆర్ గురించి అవగాహన పొందాలని దాని ప్రాణ రక్షక ప్రాముఖ్యతను తెలుసుకొని నేను ప్రోత్సహిస్తానని ఈ సందర్భంగా ప్రమాణం చేయడం జరిగిం ది. ఈ కార్యక్రమం లో వైద్యాధికారి డా. సీ హెచ్ తేజ, హెడ్ నర్స్ బి. బొజ్జి, యూ డీ సీ శ్రీనివాస్ రెడ్డి, స్టాఫ్ నర్సులు పలీనా, అనసూర్య, తులసి, దేవి ప్రసన్న, నగేష్, జోగారావు, సతీష్, తేజ, బాపిరాజు, అఖిల్, వెంకన్న, దిలీప్ కుమార్, శ్రావని, మరియమ్మ, భువన, రమాదేవి, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలకు వంటిపల్లి పాపారావు భారీ విరాళం

**ప్రజాభూమి ప్రతినిధి-ఆలమూరు**



ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రముఖ పారిశ్రామికవేత్త వంటిపల్లి పాపారావు భారీ విరాళాన్ని అందజేశారు. కళాశాలలో నూతన ఆర్వో ప్లాంట్, జిరాక్స్ యంత్రంతో పాటు కళాశాల మైనర్ మరమ్మత్తుల కోసం మొత్తం రూ.2లక్షల విరాళాన్ని వంటిపల్లి పాపారావు సోమవారం కళాశాల ప్రిన్సిపల్ నల్లమిల్లి సురేష్ రెడ్డికి అందజేశారు.ఈ కార్యక్రమంలో పినపళ్ళ సర్పంచ్ సంగీత సుభాష్, గుణ్ణం వీర్రాజు, గన్ని విష్ణు, గారపాటి త్రిమూర్తులు,కాలా సాయిబాబు, వెంకటేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు. ప్రభుత్వ కళాశాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న దాత వంటిపల్లి పాపారావును పలువురు అభినందించారు.

ప్రజాభూమి

జనరల్ 18

మంగళవారం 14 ,అక్టోబర్ 2025

# ఆధార్ లోతప్పులు మారక పలు ఇబ్బందులకు గురవుతున్న విద్యార్థులు

## టీసీలు తెస్తేనే తప్పులు మారుస్తామంటున్న మీసేవ కేంద్రాలు

ప్రజాభూమి - కుక్కునూరు

కుక్కునూరు మండలంలో ఆధార్ కార్డులో తప్పులు నమోదు కావడంతో వాటిని మార్చుకోవటం కోసం ఏడాది కాలం నుండి విద్యార్థుల తల్లిదండ్రులు మీసేవ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు ఎప్పటికప్పుడు మీ సేవ కేంద్రంలో సరి చేసుకోవడానికి అప్లై చేయటం కొంతకాలం తర్వాత మీరు అప్లై చేసుకున్న దరఖాస్తు రిజెక్ట్ అయిందని మీ సేవ కేంద్రాలు చెప్పడంతో మరల గత్యంతరం లేక వెనకకు తిరిగి రావటం ఇలా సంవత్సర కాలం నుండి విద్యార్థుల తల్లిదండ్రులు వేచి చూడవలసిన పరిస్థితి నెలకొంటుంది పాఠశాలలో ఆధార్ లో తప్పు ఉంటే అపార చేయటం అనేది కష్టమవుతుంది దీనితో అపార్ కాకపోవడం వల్ల పై అధికారుల నుండి పాఠశాలలకు ఒత్తిడి రావడంతో దానిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల తల్లిదండ్రులకు వెంటనే ఆధార్ లో ఉన్న తప్పులు మీసేవ కేంద్రాల కెళ్ళి వెంటనే మార్చుకోండి అంటూ చెబుతున్నప్పటికీ ఫలితం లేక నేటికీ కొందరి విద్యార్థుల ఆధార్ లోని తప్పులు సరికాక అపార్ పూర్తి కాలేదు దీనితో 10వ తరగతి విద్యార్థుల ఎగ్జామ్ ఫీజు కట్టే సమయం దగ్గరికి రావడంతో ఏమి చేయాలో అర్థం కాక కొందరు ఆధార్ లో తప్పులు మారాలంటే ఎలా చేయాలని మీసేవ కేంద్రాల కెళ్ళి నిలదీయడంతో చదువుతున్న స్కూల్ నుండి టీసీలు తీసుకొని రండి అప్పుడే మారతాయి అంటున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు తెలుపుతున్నారు చదువుతున్న విద్యార్థుల టీసీలు ఇస్తే వారు చదువు మధ్యలో ఆగిపోతుందని టి సి అంటే బదిలీ సర్టిఫికెట్ ఒక స్కూల్ నుండి మరొక స్కూలుకి జాయిన్ అవ్వటానికి తీసుకునే దానినే టి సి అంటారని విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల వారు తెలియజేస్తున్నారు ఈ టి సి ల తో ముడిపెట్టి ఇప్పటికి ఇంతవరకు ఆధార్ కాక ఆధార్లోనే తప్పులు మారక నేటికీ విద్యార్థులు మరియు వాళ్ళు తల్లిదండ్రులు కాళ్లు అరిగే లాగా మీసేవ కేంద్రాల చుట్టూ తిరుగుతున్న ఫలితం శూన్యంగా మారుతుంది ఇప్పటికైనా పై అధికారులు దీని విషయంలో విద్యార్థుల ఆధార్లోని తప్పులను ఏ విధంగా సరి చేయాలనేది మీసేవ కేంద్రాలకు ఖచ్చితమైన సర్కులర్ జారీ చేసి వెంటనే విద్యార్థుల ఆదాల తప్పులను సరి చేసే విధంగా పై అధికారులు చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# శివ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం

### జనసేన కన్వీనర్ ఈశ్వరయ్య



ప్రజాభూమి - కామవరపుకోట

శివ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం అని జనసేన పార్టీ చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ ఈశ్వరయ్య అన్నారు. జనసేనపర్టీ కామవరపు కోట మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మేరువు శివ బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించడం పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని ఆయుర్వేదన వ్యక్తం చేశారు. ఈ వార్త చింతలపూడి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలు అందరికీ కూడా ఒక చేదు వార్త గా మిగిలిపోతుంది అని అన్నారు. వారి కుటుం బానికి జనసేన పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము... శివ అన్న చివరి అంత్యక్రియ వేడుకల్లో పాల్గొన్న చింతలపూడి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మేక ఈశ్వరయ్య చింతలపూడి మండలం జనసేనపార్టీ అధ్యక్షులు చీదరాల మధుబాబు, కామరకోట మండల అధ్యక్షులు షేక్ వల్లి, తడికలపూడి జనసేన పార్టీ అధ్యక్షులు సింగవరపు హరీష్ బాబు, కామవరపు కోట మండల నాయకులు చింతలపూడి మండల నాయకులు అంత్యక్రియ వేడుకల్లో పాల్గొన్నారు.

స్త్రీ శక్తి పథకం విలీన మండలాలకు వర్తింప చేయండి

# ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు జనసేన నాయకుల వినతి



ప్రజాభూమి - కుక్కునూరు

కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్త్రీ శక్తి పథకం విలీన మండలాలకు దూరమైంది స్త్రీ శక్తి పథకం రాకముందు రాజమండ్రి నుండి భద్రాచలానికి నిత్యం ఎక్స్ప్రెస్ సర్వీసులు ఉండేవి కానీ వాటి స్థానంలో స్త్రీ శక్తి ఉచిత బస్సు సర్వీస్ వర్తించకుండా అల్ట్రా డీలక్స్ సర్వీసులు రాజమండ్రి డిపో నుండి నడిపిస్తున్నారు ఉన్న జంగారెడ్డిగూడెం నుండి వచ్చే ఆర్డినరీ సర్వీసులు కూడా తీసేసి అల్ట్రా డీలక్స్ బస్సులు నడపడం వల్ల మహిళలు డబ్బులు చెల్లించి టికెట్ తీసుకుంటున్నారు ఈ సమస్యను జనసేన మండల అధ్యక్షులు మొలశెట్టి యుగంధర్ సూచన మేరకు ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ ఎమ్మెల్యే చెర్రీ బాలరాజు దృష్టికి తీసుకెళ్లి సమస్య అంతా వివరించారు దానికి ఎమ్మెల్యే స్పందిస్తూ విజయవాడ సౌత్ జోన్ ఆర్టీసీ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు ఆర్టీసీ అధికారులతో మాట్లాడారు దానికి వారు విలీన మండలాలు ఇంటర్ స్టేట్ సర్వీస్ బస్సులు నడుపుతున్నామని దానికి ప్రభుత్వ జీవో కూడా ఉందని ఎమ్మెల్యే చెర్రీ బాలరాజుకు అధికారులు వివరించారు భద్రాచలం పక్కనే కిలోమీటర్ దూరంలో ఆంధ్ర అయినా ఎట్టపాక వరకు సర్వీస్ నడిపితే వెంటనే బస్సు సర్వీస్ టెక్నికల్గా రాదని గోపాలకృష్ణ ఎమ్మెల్యేకి తెలుపగా దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ ఈ విలీనం మండలాల సమస్యను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి సమస్యను తీసుకుని విలీన మండలాల అయిన కుక్కునూరు వేలేరుపాడు మండలాల మహిళలకు స్త్రీ శక్తి పథకం వర్తింపజేశాల చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జనసేన ఉపాధ్యక్షులు మంత్రి గోపాల కృష్ణ జనసేన నాయకులు చల్ల కోటి నాయుడు గాడిద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లా నూతన జాయింటు కలెక్టర్ భాద్యతల స్వీకారం

ప్రజాభూమి - ఏలూరు జిల్లా ప్రతినిధి



ఏలూరు జిల్లా జాయింటు కలెక్టరుగా యం. జె. అభిషేక్ గౌడ సోమవారం పదవీ భాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్విని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ, ఏలూరు జిల్లాలో పౌరసరఫరాల శాఖ మరింత పట్టిష్టంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రైతుసేవా కేంద్రాలు ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభంకానున్న దృష్ట్యా ప్రతీ రైతుకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర అందేలా, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లాలో వారం రోజులు పాటు జరిగే హేలాపురి ఉత్సవాలు విజయవంతం అయ్యేలా చూడాలని సూచించారు. అంతకుముందు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడని జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు,ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్ లు పూలమొక్కలు అందించి, ఘన స్వాగతం పలికారు.

# లబ్ధిదారులకు రూ.16 లక్షల 10 వేల సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



ప్రజభూమి - జీలుగుమిల్లి

పోలవరం నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల లబ్ధిదారులకు సోమవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంప కార్యాలయంలో సీఎం సహాయనిధి కింద మొత్తం ?16,10,000 విలువైన చెక్కులను పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు స్వయంగా అందజేశారు. పేద, మధ్య తరగతి కుటుంబాల వైద్య ఖర్చులకు ఆర్థికంగా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఇప్పటికే వందలాది కుటుంబాలు లబ్ధి పొందినట్లు ఎమ్మెల్యే తెలిపారు. "కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యంపై పూర్తి భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతోందని,సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఎవ్వరూ ఆర్థిక ఇబ్బందులతో చికిత్స లేక ఇబ్బందులు పడకూడదనే సంకల్పంతో సీఎం సహాయనిధి పథకం అమలు అవుతోందన్నారు. ప్రతి లబ్ధిదారుడి ఆనందం మాకు ప్రేరణగా మారుతోందని,ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఆరోగ్య సదుపాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తోంది. పోలవరం నియోజకవర్గంలో ఇప్పటికే పలు గ్రామాల్లో హెల్త్ సబ్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆధునిక పరికరాలతో అభివృద్ధి చేయబడుతున్నాయి," అని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలవరం మండల ప్రెసిడెంట్ గుణపర్తి చిన్ని, బుట్టాయిగూడెం మండల ప్రెసిడెంట్ మెట్ట బుచ్చిరాజు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పసి ప్రాణం నిలిపిన ఎంపీ.. సొంత డబ్బులతో వైద్యం

- సమస్య తన దృష్టికి రాగానే స్పందించిన ఎంపీ మహేష్ యాదవ్
- సొంత డబ్బులతో చిన్నారికి గుండె ఆపరేషన్ చేయించిన ఎంపీ



ప్రజా భూమి - ఏలూరు జిల్లా ప్రతినిధి

మానవత్వాన్ని చాటుకున్నారు ఏలూరు ఎంపీ మహేష్ యాదవ్. గత నెల 27న జంగారెడ్డిగూడెం పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా తమ 5 నెలల చిన్నారి శాన్వి రియాన్షిక ఆరోగ్య సమస్యను ఎంపీ మహేష్ యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. పేద దళిత కుటుంబానికి చెందిన గొడ్ల ముత్యాలరావు, వినీత దంపతులు. గుండెలో రంధ్రం ఉన్న ఆ చిన్నారికి ఆపరేషన్ చేయాలని, అందుకు దాదాపు 4 లక్షలు ఖర్చు అవుతుందని, సీఎం ఆర్ఎఫ్ నుంచి ఎంపీ ద్వారానే 1.7 లక్షలు మంజూరు అయ్యాయని గుర్తుచేసిన బాలిక తల్లిదండ్రులు, మిగిలిన డబ్బులు లేక వైద్యం చేయించలేకపోతున్నామని కన్నీరు మున్నీరు అయ్యారు. చలించిన ఎంపీ అప్పటికప్పుడు స్థానిక ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడారు. డబ్బుల సమస్య ఉంటే తాను చూసుకుంటానని, ఆ చిన్నారికి వెంటనే వైద్యం చేయాలని కోరటం జరిగింది. కేవలం 5 నెలల వయసున్న బాలికకు ఆపరేషన్ విజయవాడలోనే సాధ్యం అవుతుందని స్థానిక ఆసుపత్రిలో చెప్పగా, చిన్నారిని విజయవాడ రమేష్ ఆసుపత్రికి తరలించారు. కొద్ది రోజుల కిందట రమేష్ ఆసుపత్రిలో వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స చేయగా సోమవారం చిన్నారిని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. చిన్నారి శాన్వి ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన విషయం తెలుసుకున్న ఎంపీ మహేష్ యాదవ్ బాలిక తల్లిదండ్రులతో ఫోన్ లో మాట్లాడారు. చిన్నారి పూర్తిగా కోలుకున్న తర్వాత తాను స్వయంగా పరామర్శిస్తానని చెప్పిన ఎంపీ, మంచి చదువులు చదువుకుని బాలిక భవిష్యత్తులో డాక్టర్గా కావాలని కోరు కుంటున్నట్లు చెప్పారు. ఏ సహాయం కావా లన్నా తనను సంప్రదించాలని చెబుతూ, ఎంపీ మహేష్ యాదవ్ బాలిక తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా చిన్నారి శాన్వి తల్లిదండ్రులు మాట్లాడుతూ, ఎంపీ గారి మేలు ఈ జన్మలో మరిచిపోలేమని, తమ బాధను ఎంపీ గారి దృష్టికి తీసుకువచ్చిన వెంటనే, ఆసుపత్రి వర్గాలతో మాట్లాడి సకాలంలో ఆపరేషన్ జరిగేట్లు చేసి, తమ బిడ్డ ప్రాణం కాపాడిన దేవుడు ఎంపీ మహేష్ యాదవ్ కి జీవితాంతం రుణపడి ఉంటామని, సొంత డబ్బులతో వైద్యం చేయించిన ఇటువంటి ఎంపీని ఎప్పుడూ చూడలేదని, ఇటువంటి ఎంపీ ఇక్కడ ఉండటం తమ అదృష్టం, ఏలూరు ప్రజల అదృష్టం అంటూ ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

# కల్తీ మద్యంపై సిబిఐ విచారణ జరిపించాలి : మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు






ప్రజాభూమిప్రతినిధి - పోలవరం

రాష్ట్రవ్యాప్తంగా కలకలం సృష్టించిన కల్తీ మద్యంపై వెంటనే సిబిఐ విచారణ జరిపించాలని పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు డిమాండ్ చేశారు. మండలంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో కల్తీ మద్యంపై నిరసనగా సోమవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు, అనంతరం ఎక్సైజ్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి ఎక్సైజ్ సీఐ వీర బ్రహ్మంకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా తెల్లం బాలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని కల్తిమద్యం తాగి ప్రజలు చనిపోతున్న ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, తక్షణమే కల్తీ మద్యం పై సిబిఐ విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిడిపి నాయకులే అక్రమ మద్యం తయారీ చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కూటమి ప్రభుత్వం పట్టించుకోకవడం దారుణమని అన్నారు. బడి, గుడి అన్న తేడా లేకుండా ఎక్కడ చూసినా మద్యం ఏరులై పారుతుందని, వీధి వీధినా బెల్టు షాపులు విచ్చలవిడిగా ఉన్నాయని తక్షణమే వీటిని తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. ప్రజలకు కావలసిన వైద్యం, విద్య, అత్యవసరాలను తీర్చడంలో ప్రభుత్వం విఫలమైందని, మద్యం మాత్రం మూడు పూటలా, అన్ని వేళలా అందుబాటులోకి తెచ్చి ప్రజల ప్రాణాలను అరిస్తుందని విమర్శించారు. నకిలీ మద్యాన్ని అరికట్టి, బెల్ట్ షాపులను తక్షణమే తొలగించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. పోలవరం ఎంపిపి సుంకర వెంకటరెడ్డి, వైఎస్ ఆర్సిపి మండల కన్వీనర్ బుగ్గ మురళీకృష్ణ, జడ్పిటిసి సభ్యురాలు కలుం హేమకుమారి, వైస్ ఎంపీపీ మిడియం సింగరాజు, వైసీపీ నాయకులు ఆరేటి సత్యనారాయణ, సయ్యద్ బాజీ,సుంకర కొండబాబు, సొబ్బనమోహన్, ఫాతి మున్నిసా, బల్దిరెడ్డి అప్పారావు, దత్తి కొండలరావు, పొడుం శ్యామ్, ఈర్నాల జాన్, పాల్గొన్నారు.

# వైభవంగా కోట 1994 - 99 బ్యాచ్ సిల్వర్ జూబ్లి

ప్రజాభూమి - కామవరపుకోట



మండల కేంద్రమైన కామవరపుకోట జిల్లా పరిషత్ హైస్కూల్లో 1994 – 99 బ్యాచ్ 6వ తరగతి నుంచి పదో తగరతి వరకు చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. కామవరపుకోట జిల్లా పరిషత్ హైస్కూల్ చరిత్రలో మొట్టమొదటి సారిగా 6వ తరగతి నుంచి పదో తరగతి వరకు ఐదేళ్ల పాటు కలిసి చదువుకున్న నాటి విద్యార్థిని, విద్యార్థులు 130 మంది వరకు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. చెన్నై, హైదరాబాద్, బళ్లారి, బెంగళూరుతో పాటు ఏపీ, తెలంగాణలో వివిధ ప్రాంతాల్లో సెటిల్ అయిన నాటి మిత్రులు అందరూ తరలి వచ్చి ఈ సిల్వర్ జూబ్లి ఫంక్షన్ ను విజయవంతం చేశారు. ఉదయం 10 గంటలకే ప్రారంభమైన ఈ అపూర్వ కలయికలో బ్యాచ్లో చదువుకుని మృతి చెందిన 18 మంది తమ మిత్రులతో పాటు నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పి దివి నుంచి భువికేగిన ఉపాధ్యాయులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆట పాటలతో ఆ బ్యాచ్ మిత్రులు అందరూ సాయంత్రం 5.30 గంటల వరకు నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటే ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు.

# జీలుగుమిల్లి మండలంలో సెక్షన్ 144 అమలు

## ఈనెల 30వ తేదీ వరకు ఆంక్షలు



ప్రజాభూమి - జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా భద్రతా కారణాలతో సెక్షన్ 144 అమలులోకి తీసుకువచ్చినట్టు ఎస్ఐ క్రాంతి కుమార్ తెలిపారు. ఈ ఆదేశాలు ఈ నెల 30వ తారీకు వరకు అమలులో ఉండనున్నట్లు స్పష్టం చేశారు. సెక్షన్ 144 ప్రకారం, ప్రజలు మూకుమ్మడి సభలు, బహిరంగ ర్యాలీలు, వ్యక్తిగత ఘర్షణలకు దారితీసే ఏవైనా సమావేశాలు నిర్వహించరాదు. ఐదు మందికి మించి గుంపులు కూడడం, బహిరంగంగా నిరసనలు చేపట్టడం, లేక ప్రజలలో కలహం రేకెత్తించే చర్యలు చేపట్టడం పూర్తిగా నిషేధించబడింది. ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తకుండా చూడటానికి ఈ చర్యలు తీసుకున్నామని ఎస్ఐ తెలిపారు. ప్రజలు శాంతియుతంగా వ్యవహరించాలని, పోలీసులకు సంపూర్ణంగా సహకరించాలని కోరారు. ఆదేశాలను ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అందరూ అర్థం చేసుకుని పోలీసుల సూచనలను గౌరవించాలని, ఎలాంటి అసౌకర్యం జరిగినా పోలీసులను సంప్రదించాలని సూచించారు.

# మాల ధారణ ధరించిన వారు కఠోర దీక్ష పాటించాలి

### ముక్కామల శ్రీశ్రీశ్రీ శ్రీధర్ స్వామి



ప్రజాభూమి, కామవరపుకోట

ముక్కామల శ్రీధర్ స్వామీజీ స్వా ములకు బిక్షను వడ్డించి, అయ్యప్ప మాల గురించి స్వాములకు వివరించారు. పదో రోజు మాల దీక్షా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మాల ధారణ చేసిన స్వాములు నియమ నిష్టలతో కఠోర దీక్ష చేసి స్వామి అనుగ్రహం పొందవలె నని అన్నారు. మాల ధరించాలంటే స్వామి అనుగ్రహం తప్పక ఉండాలన్నారు. ప్రజలు ఆధ్యాత్మిక చింతనవైపు అడుగులు వేయటం సంతోషకరంగా ఉందన్నారు. గత తొమ్మిది రోజులుగా నిర్విరామంగా సేవలందిస్తున్న అన్నదాన కమిటీ సభ్యుల సేవలను కొనియాడారు. అనంతరం స్వామివారి ప్రసాదమును స్వీకరించి, ఇంతటి చక్కటి రుచికరమైన బిక్షను తీసుకోవడం సంతృప్తికరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ సభ్యులు కడిపి పాపారావు, కానూరి సతీష్లు, ఆంజనేయరాజు, నాగబాబు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు రెండు చూడి ఆవుల మృతి



ప్రజాభూమి - బుట్టాయగూడెం

ఉరుములు, మెరుపులతో అకస్మాత్తుగా కురిసిన భారీ వర్షం, పిడుగుపాటుకు రెండు చూడి ఆవులు మృతి చెందాయి. మండలంలోని బుట్టాయగూడెం దేవుడి మాన్యం సమీపంలోని పొలాల్లో కట్టి ఉంచిన ఆవులపై సోమవారం ఉదయం పిడుగులు పడటంతో సుమారు 6 నెలల చూడితో ఉన్న రెండు ఆవులు మృతి చెందాయి. మృతి చెందిన ఆవులను చూసి పలువురు కంటతడి పెడుతున్నారు. బుట్టాయగూడెంకి చెందిన పశువుల కాపరి దిగమర్తి శ్రీను కుటుంబం ఆవులను మేపుకుంటూ జీవనం సాగిస్తుంది. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం ఆవులను ఇంటికి సమీపంలోని పొలాలలో కట్టివేశాడు. అకస్మాత్తుగా సోమవారం ఉదయం పిడుగుపాటుకు సుమారు రూ.1.50లక్షలు విలువ చేసే రెండు ఒంగోలు జాతి ఆవులు మృతి చెందాయని తెలిపాడు. మరో మూడు దూడలు కట్లు తెంచుకుని పారిపోవడంతో ప్రాణాలతో బయటపడ్డాయని పశువుల కాపరి దిగమర్తి సాయి తెలిపాడు. తన కుటుంబానికి జీవనాధారమైన రెండు ఆవులు మృతి చెందడంతో శ్రీను కన్నీరు మున్నీరవుతున్నాడు. జీవనాధారం కోల్పోయిన తన కుటుంబాన్ని ప్రభుత్వాన్ని విధాల ఆదుకోవాలని శ్రీను వేడుకుంటున్నాడు. సంఘటన స్థలాన్ని స్థానిక పశుసంవర్ధక, రెవెన్యూ శాఖ సిబ్బంది సందర్శించి, సంఘటనపై విచారణ చేశారు. శ్రీను కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రజాభూమి

**జనరల్** 19


**మంగళవారం 14 ,అక్టోబర్ 2025**


## ఊరిమీద పడ్డ కొండముచ్చు

**ప్రజాభూమి,అయినవిల్లి**



ప్రశాంతంగా ఉన్న ఆ గ్రామాన్ని కొండముచ్చులు, కోతులు వణికిస్తున్నాయి. పొలంలోకి వెళ్ళి వ్యవసాయ పనులు చేద్దామన్న, పిల్లలు పాఠశాలలకు వెళ్లాలన్న, మహిళలు ఇళ్ళవద్ద ఉండాలన్న భయమే.ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తాయో తెలియదు.ఇప్పటికే ఎంతో మందికి గాయాలుపాలై ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు.అధికారులకు కొండముచ్చుల బెడద కోసం ఫిర్యాదు చేసినా పట్టించుకున్న నాథుడే



లేడు.అయినవిల్లి మండలం మాగం గ్రామంలో సుమారు ఐదువేల మంది జీవిస్తున్నారు.రెండేళ్ళ నుంచి ఈ గ్రామాన్ని కొండముచ్చు వేధిస్తోంది.పగలురాత్రి అనే తేడాలేకుండా కొండముచ్చు ఊరిలో కొచ్చి భయాందోళనలకు గురిచేస్తోంది.కొంతకాలంగా ఓ కొండముచ్చు తరచూ భయపెట్టేది.కానీ కరిచేది కాదు.పదిరోజులుగా దాడులు చేయడం ప్రారంభించింది.జనం బాగా నిద్రపోతున్న సమయంలో అర్ధరాత్రి ఊరిమీద పడి జనాన్ని కొరికేది.పొలాల్లో ఉన్న రైతుల మీద దాడులు చేసేది. ఒంటరిగా వెళ్ళుతున్న వారిని వదిలేది కాదు. ఇప్పుడు వరకు సుమారు 20 మందిపై దాడి చేసి గాయపరిచింది.వారందరూ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. విషయాన్ని అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయిందని బాధితులు ఆరోపిస్తున్నారు.తాజాగా సోమవారం సాయంత్రం బొడపాటి రాజేష్ , బి.సత్యనారాయణ , కొత్తల శ్రీనివాస్ లోనై కొండముచ్చు దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది.ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు , స్థానిక ప్రజాప్రతినిధులు మేల్కొని ప్రజలపై దాడి చేసి గాయపరుస్తున్న కొండముచ్చును బందించి అటవీ ప్రాంతంలాకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు.

## యోగ నరసింహునిగా శ్రీనివాసుడు

**వాడపల్లిలో 4వ రోజు బ్రహ్మోత్సవ వేడుకలు**

**ఎమ్మెల్యే బండారు తరపున పట్టు వస్త్రాలు సమర్పించిన డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు**

**గోవింద నామస్మరణతో మార్మోగిన వాడపల్లి**

**ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి**





ఆత్రేయపురం – కోనసీమ తిరుమల వాడపల్లిలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు నయన మనోహరంగా జరుగుతున్నాయి. నాలుగవ రోజైన సోమవారం ఉదయం విష్వక్సేన పూజతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఋత్వికులు పుణ్యాహవచనము, అష్టకళశారాధన, మహా స్నపనము, ప్రధాన హోమములు నిర్వహించారు. జగత్ కళ్యాణ నిమిత్తం శ్రీ శ్రీనివాస కళ్యాణం జరిపారు. కొత్తపేట ఎమ్మెల్యే



బండారు సత్యానందరావు తరపున ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు పట్టు వస్త్రాలను స్వామి వారికి సమర్పించారు. అనంతరం దిగ్దేవతా బలిహరణ, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం స్వస్తి వచనము, ప్రధాన హోమములు, విశేషార్చన, చతుర్వేద స్వస్తి, దిగ్దేవతా బలిహరణ, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ జరిపారు. వాహన సేవలో భాగంగా శ్రీనివాసుడు యోగ నారసింహ స్వామి అలంకరణలో సింహ వాహనంపై పురవీధుల్లో ఊరేగారు. ప్రహ్లాద రక్షకుడైన యోగ నారసింహ రూపంలో స్వామివారి దర్శనానికి భక్తజనం పోటెత్తారు. భక్త బృందాల గోవింద నామస్మరణ, మహిళల కోలాటాల నడుమ స్వామి వారి వాహన సేవ అంగరంగ వైభవంగా జరిగింది.

## ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు బి.దుర్గారాణి

**ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం**



పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలోమహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి హెచ్ లక్ష్మి ఆదేశాల మేరకు పిఠాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ దుర్గాదేవి ఆధ్వర్యంలో స్థానిక పిఠాపురం జగ్గయ్య చెరువు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం




పాఠశాల నందు ఐ సి డి యస్ ప్రాజెక్ట్ పిఠాపురం మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంయుక్తంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం అంతర్జాతీయ బాలికా




దినోత్సవం అక్టోబర్ 11న నిర్వహించడం జరుగుతుంది.ప్రతీ సంవత్సరం ఒక అంశంపై అవగాహన కల్పించడం, ఈ సంవత్సరం "బాలికగా నాతోనే మార్పు – రండి ముందుకు " అనే అంశం పై అవగాహన కల్పించడం జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు, విద్య, పోషణ, చట్ట పరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్య వివాహం పై, వివక్షత పై అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు ఈ వేడుకలు అక్టోబర్ 11 నుండి 18 వరకు జరగనున్నాయని ఈ సమావేశాలలో బాలికలకు వ్యాసరచన పోటీలు మరియు ఆటల పోటీలు కూడా నిర్వహించి వారికి అధికారులచే బహుమతులు అందజేయనున్నారని తెలిపారు.బాల్య వివాహాలు ఎక్కడైనా జరుగుతున్నట్టు సమాచారం తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా పోలీసు 112 కి ఫోన్ చేసి సమాచారం అదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐ సి డి యస్ సూపర్వైజర్ కె. ఎస్ అరుణ ,గురుకులం ప్రిన్సిపల్ పి సుజాత, స్టాఫ్ నర్స్ సి.హెచ్. సుసన్న , తెలుగు టీచర్ శాంతి, అంగన్వాడీ కార్యకర్తలు టీ.వెంకటలక్ష్మి పి.నాగమణి, మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్న వైసీపీ నేతలు

**కూటమి ప్రభుత్వంపై జగన్ విష ప్రచారం.**

**ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి**



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రభుత్వం పై జగన్ విషప్రచారం ప్రారంభించారని, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి ధ్వజమెత్తారు. సోమవారం ఆయన మీడియా తో మాట్లాడుతూ జగన్ పాలనలో కల్తీ మద్యంతో అమాయకులైన వేల మంది ప్రజల ప్రాణాలు కోల్పోయారన్నారు. వారిలో అత్యధికులు నిరుపేదలు కాదా, వేలకోట్ల అవినీతి జరిగింది ఇది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. నాసిరకం మద్యాన్ని అరికట్టి నాణ్యతతో కూడిన మద్యాన్ని అందించే లక్ష్యంతో, ప్రభుత్వం పారదర్శకంగా మద్యం షాపులకు వేలం నిర్వహించి కేటాయింపులు చేసిందన్నారు. వైసీపీ నేతలు కూడా మద్యం వ్యాపారంలో ఉన్నారని, వారు నిర్వహించే షాపుల్లో కల్తీ మద్యం విక్రయిస్తున్నారో, లేక నాణ్యమైనది విక్రయిస్తున్నారో తెలియదా అని, బెల్ట్ షాపులు నియోజకవర్గంలో ఎక్కడెక్కడ ఉన్నాయో చూపించి వాటిపై ఫిర్యాదులు చేయాలని సూచించారు. వైసిపి నేతలు ఎక్సైజ్ కార్యాలయాలు ఎదుట ధర్నా చేయడం సిగ్గుచేటు అన్నారు. మొండి గోడలు ఖాళీ స్థలాలను చూపంచి మెడికల్ కాలేజీలు కట్టేసామని వైసిపి నేతలు అసత్యాలు చెబుతున్నారు అన్నారు. రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీ ల కోసం కేంద్రం ఇచ్చిన1950 కోట్లు ఎందుకు ఖర్చు చయ్యలేక పోయారని ప్రశ్నించారు. ఇప్పుడు పిపిపి పద్ధతిలో వాటిని నిర్మిద్దాం అంటే ప్రైవేట్ పరం చేస్తున్నారంటూ గగ్గోలు పెడుతున్నారని, వైసీపీ నేతల తీరును ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. పద్ధతి మార్చుకోకపోతే మరలా ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.

## గిరిజన గ్రామాలు చీకటి ...

**కూనవరం ప్రజాభూమి ప్రతినిధి**

మండలంలోని సబ్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది అందరూ రాష్ట్ర విద్యుత్ కార్మికుల రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు విజయవాడ ధర్నా లో పాల్గొనడానికి వెళ్లడం జరిగింది సమాచారం,రెండు మండలాలకు ఒకటే సబ్ స్టేషన్ కావడంతో రెండు మండలాలలో సుమారు 120 గ్రామాలకు విద్యుత్ అందించాల్సిన అవసరం ఉంది కానీ ప్రస్తుతం కొన్ని గ్రామాలు అంధకారంలో ఉన్నాయి విద్యుత్ సబ్ స్టేషన్ సిబ్బందికి ఫోన్ ద్వారా విద్యుత్ లేదు ఫోన్ చేయడానికి ప్రయత్నం చేస్తే వారెవరు ఫోన్ ఎత్తడం లేదు విద్యుత్ సిబ్బందికి ఫోన్ చేద్దాము అంటే ఆ ఫోను పని చేయడం లేదు సరే కదా అని స్థానికంగా ఉన్న ఏ ఈ కి ఫోన్ ద్వారా సమాచారం అందించడానికి ప్రయత్నించగా వారి ఫోన్ పని చేయకపోవడంతో విద్యుత్ వినియోగదారులు ఉదయం నుండి విద్యుత్ లేకపోవడంతో ఈ రాత్రి కుడా అంధకారంలో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది గిరిజన గ్రామాల్లో గోదావరి వరదలు అధిక వర్షాల వల్ల విష సర్పాలు విషపురుగులు ఉన్నాయి వాటి వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది,అలాగే విపరీతమైన దోమలు విద్యుత్తు లేకపోవడంతో అధిక దోమల కారణంగా డెంగ్యూ మలేరియా వచ్చే అవకాశాలు ఉన్నాయి, అక్టోబర్ 13 సాయంత్రం రాష్ట్ర జేఏసీ నాయకులు విద్యుత్ కార్మికులతో చర్చలు జరుగుతున్నాయని సమాచారం, చర్చలు సఫలీకృతం అయితే విద్యుత్ కార్మికులు మరలా వారి విధులలో చేరతారు, లేని పక్షాన అక్టోబర్ 15వ తేదీ నుండి సమ్మెలో పాల్గొంటారని సమాచారం,ఉన్నతాధికారులు స్పందించి తాత్కాలిక సిబ్బందిని ఏర్పాటు చేసి విద్యుత్ నిరంతరం వచ్చే విధంగా చూడాలని వినియోగదారులు కోరుకుంటున్నారు.

## నకిలీ మద్యంపై ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన

**నిరసన కార్యక్రమం చేపట్టిన వైఎస్ఆర్సిపి వంగా గీత**

**ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం**




పిఠాపురం నియోజకవర్గ రాజుగారు కోటలో వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నుంచి నియోజకవర్గ ఇన్చార్జి వంగ గీత మాట్లాడుతూ కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో కూటమీ ప్రభుత్వం చెలగాటమాడుతోందని మండిపడారు.కల్తీ మద్యంకు వ్యతిరేకంగా పార్టీ శ్రేణులతో కలిసి పిఠాపురం ఎస్సైజ్ కార్యాలయం వద్ద బయటయించి ఆందోళన చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ ఇప్పర్తి వేణు గోపాల్ విచ్చేసారు.తక్షణమే కల్తీ మద్యాన్ని అరికట్టి అక్రమ మద్యం తయారీకి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత వైయస్ జగన్ ప్రభుత్వం పై కక్షతో రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను రద్దుచేసి కూటమి ప్రభుత్వం సునకానందం పొందుతుందని ఆమె అన్నారు నకిలీ మద్యం తయారీని ఒక పరిశ్రమలా మార్చి, దానిని రాష్ట్రవ్యాప్తంగా సరఫరా చేస్తూ, ప్రజల ప్రాణాలు హరిస్తున్న టీడీపీ నాయకుల వైఖరి, కూటమి ప్రభుత్వ మద్యం విధానాలకు వ్యతిరేకంగా పిఠాపురం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ రణభేరి మోగించింది. నకిలీ మద్యం గుట్టు పూర్తిగా తేల్చేందుకు వెంటనే రాష్ట్రవ్యాప్తంగా వైన్‌షాప్‌లు, పర్మిట్‌రూమ్‌లు, బార్లు, బెల్టుషాపుల్లో ఎక్సైజ్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేసి, దీని వెనక ఎంత పెద్దవారున్నా అరెస్టుచేయాలని.నకిలీ మద్యంపై తక్షణమే సీబీఐ దర్యాప్తు జరిగేలా చూడాలని డిమాండ్ చేసారు.నకిలీ, కల్తీ మద్యంవల్ల చనిపోయిన వారిని గుర్తించి, వారి కుటుంబాలను ఆదుకునేలా కూడా చర్యలు చేపట్టాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు మహిళా నాయకులు పెద్ద ఎత్తున మహిళలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్ కోచ్స్ కమిటీ వైస్ చైర్మన్ గా లక్ష్మణరావు

**ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం**



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పిఠాపురానికి చెందిన పి లక్ష్మణరావును ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్ కోచ్ కమిటీ వైస్ చైర్మన్ గా లక్ష్మణ్ రావును నియమించారు. ఆదివారం విశాఖపట్నం హోటల్ రాయల్ పోర్ట్ హోటల్ లో ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు నూతన అధ్యక్షురాలుగా నందమూరి బాలకృష్ణ కుమార్తె నందమూరి తేజస్విని ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ కోచ్స్ కమిటీ వైస్ చైర్మన్ గా పి లక్ష్మణరావు ఆర్చరీ క్రీడ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను గుర్తించి లక్ష్మణరావు వైస్ చైర్మన్ గా ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షురాలు నందమూరి తేజస్విని వైస్ చైర్మన్ గా నియమించారు.

## నాడు నేడు పనులు పూర్తి చేయాలి

**2026–27 బడ్జెట్ ఏకగ్రీవ ఆమోదం.**

**ఆలమూరు ప్రజాభూమి**




గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న నాడు నేడు పనులను పూర్తి చేయడంతో పాటు జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని పార్టీలకతీతంగా ప్రజా ప్రతినిధులు ధ్వజమెత్తారు. ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఏ రాజు ఆధ్వర్యంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది.ఈసందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెట్టారు. రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయని కోఆప్షన్ సభ్యుడు షేక్ షరీఫ్, అర్హులకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని పినపళ్ల సర్పంచ్ సంగిత సుభాష్, ఉచిత బస్సు పథకం అధ్వాన్నంగా తయారైందని మోదుకూరు ఎంపీటీసీ చంద్రు సునీత, మూతబడిన ఆర్వోప్లాంట్‌ను పునరుద్ధరించాలని సంధిపూడి సర్పంచ్ తోట భవానీ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం 2026%-%27 బడ్జెట్ మిగులు బడ్జెట్ సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. తహసీల్దార్ కెజె.ప్రకాష్‌బాబు, ఏడీఏ సీహెచ్‌కెవి.చౌదరి, సీడీపీఓ అధికారి గజలక్ష్మి, ఏఓ బి.మీనా, గృహనిర్మాణశాఖ జేఈ దర్నాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సూర్యరాయ విద్య గ్రంథాలయం కార్యదర్శి కొండేపూడి శంకర్రావుకి జన్మదిన వేడుకలు

**ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం**



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో శ్రీ సూర్యనారాయణ కార్యదర్శి కొండేపూడి శంకర్రావు కి విద్యార్థులు ఉద్యోగస్తులు రాజకీయ నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అల్లవరం నగేష్ పదో వార్డ్ కౌన్సిలర్ మాట్లాడుతూ మానవతవాది మానవతమే ఈశ్వరత్వమే వ్యక్తి అందరి నోట్లోనే నాలుగు లాంటివారు మరియు ఎంతోమంది విద్యార్థులు జీవితాల్లో వెలుగు నింపిన మహోన్నత వ్యక్తి శ్రీ సూర్యరాయ విద్యా గ్రంథాలయం కార్యదర్శి కొండెపూడి శంకర్రావుకి పుట్టినరోజు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది అలాగే గ్రంథాలయం కమిటీ మరియు విద్యార్థులు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరిగాయి .

## బిజేపి జిల్లా అధ్యక్షులు అడబాలకు నాగిరెడ్డి సతీష్ రావు శుభాకాంక్షలు

**అమలాపురంలో పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ నాగిరెడ్డి**

**బొకే అందజేసి ఘనంగా సత్కరించిన బిజేపి నేత నాగిరెడ్డి**

**ప్రజాభూమి,రామచంద్రపురం**



డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పుట్టినరోజు పురస్కరించుకుని హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు శుభాకాంక్షలు తెలియజేసారు.ఈమేరకు బిజెపి నాయకులు ,సర్పంచ్ సతీష్ రావు జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణను సోమవారం అమలాపురంలో కలిసి శాలువా కప్పి బొకే, అందజేసి ఘనంగా సత్కరించారు అలాగే కేకు కట్ చేసి ఆయనకు తినిపించి తన అభిమానాన్ని చాటుకున్నారు.అనంతరం స్వీట్లు పండ్లు అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## డ్రైన్ పనులను ముంపు ప్రాంతాలను పరిశీలించిన సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ

**అమలాపురం,ప్రజాభూమి ప్రతినిధి,**



అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం లోని డ్రైన్లను డ్రెడ్జింగ్ పనులు ముంపు ప్రాంతాలను సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ ఉప్పలగుప్తం డి సి , అల్లవరం డి సి పరిధిలోని ఓల్డ్ సమనస మైనర్ డ్రైన్ న్యూ సమనస మైనర్ డ్రైన్ రంగరాజు కోడు మీడియం డ్రైన్, గొరగనముడి మైనర్ డ్రైన్ పాయకరావు కోడు చిర్రయానం వద్ద కూనవరం మేజర్ డ్రైన్ అక్కడ జరుగుతున్న డ్రెజ్జింగ్ పనులను సోమవారం పరిశీలించారు. డ్రైన్లు తో పాటు ముంపుకు గురైన పంట భూములను కూడా పరిశీలించారు కూనవరం మేజర్ డ్రైన్ డ్రెజ్జయింగ్ ను సముద్రము వైపు కాకుండా చిర్రయానం పర్రవైపుకు మళ్లించిన ట్లయితే శాశ్వత పరిష్కారం లభిస్తుందని రైతులు వారి యొక్క అభిప్రాయాన్ని తెలియజేసారు. ప్రస్తుతం ముంపునీరు చిర్ర యానం పర్రమీదకే దిగటం పరిశీలించినారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కలెక్టర్ తోను ,జలవనరుల శాఖ మాత్యులు నిమ్మల రామానాయుడు అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు మమ్మిడి వరం శాసనసభ్యులు దాట్ల బుచ్చి బాబు సంప్రదించి ముంపు సమస్యను పరిష్కరి స్తానన్నారు. వీరితో పాటు డ్రైన్ ఇ ఇ కిషోర్ ఎ ఇ ఇ సునీత రాష్ట్ర అగ్రికల్చర్ డెవలప్మెంట్ అథారిటీ డైరెక్టర్ అయితా బత్తుల ఉమామహేశ్వర రావు,ఉప్పలగుప్తం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ దంగేటి చిట్టిబాబు అల్లవరం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ గోపి రాజు అల్లవరం డిసి వైస్ చైర్మన్ బండారు వెంకన్న బాబు ఉప్పలగుప్తం డిస్ట్రిబ్యూ టరీ వైస్ చైర్మన్ గుత్తుల శ్రీనివాసరావు గొల్లవిల్లి నీటి సంఘం చైర్మన్ నల్లా సత్యనారాయణ ఉప్పలగుప్తం నీటి సంఘం చైర్మన్ మోటూరి రవి చినగాడవిల్లి నీటి సంఘం చైర్మన్ బండారు ఏసుబాబు గోపవరం నీటి సంఘం చైర్మన్ ఆకుల వెంకటరమణ ఎస్. యానం నీటి సంఘం చైర్మన్ పోలిశెట్టి ఉమామహేశ్వర రావు అరిగెల నానాజీ. సత్తి వెంకటరత్నం రవణం మధు పేయ్యల దుర్గా రావు చికం భీముడు ఆకులసూర్యనారాయణమూర్తి చిక్కంసూర్య మోహన్ అడబాల సత్యనారాయణ సత్య శ్రీను చిక్కం పెద్దబ్బులు మంచెం బాలకృష్ణ పెమ్మిరెడ్డి సత్యనారా యణ పేయ్యల చిట్టిబాబు ,మం చెంశ్రీనివాసరావు సలాది శ్రీనివాసరావు మట్టా ప్రభాకర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య లో సందడి చేసిన కిరణ్ అబ్బవరం

**ప్రజాభూమి గండేపల్లి.**




గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ : "కే రాంప్ " కిరణ్ అబ్బవరం, యుక్తి తరేజా జంటగా నటించిన ఈ సినిమా ను జైన్స్ నాని దర్శకత్వం వహించారు, ఈ చిత్రం అక్టోబర్ 18న థియేటర్లలో విడుదల కానుంది.సాయి కుమార్, వెన్నెల కిషోర్ చంద్రికా రవి వంటివారు నటించిన ఈ చిత్రం ప్రమోషన్ లో భాగంగా ఆదిత్య యూనివర్సిటీ కి వచ్చిన కిరణ్ అబ్బవరం కు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా,మేడపాటి శ్రీనివాస రెడ్డి పుష్పగుచ్ఛము అందించి సాదర స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించిన హీరో ఆదిత్య తో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని ఆదిత్య అంటే తన సొంత సంస్థగా భావిస్తానని అన్నారు. ఈ నెల 18 న థియేటర్ లలో సందడి చేయనున్న తన "కే రాంప్" మూవీ అందరూ థియేటర్ లోనే చూసి అఖండ విజయం అందించాలని కోరారు. గత వైవిధ్య భరితమైన చిత్రాలవలె ఈ చిత్రం కూడా అందరికీ నచ్చుతుందని అన్నారు. ఆదిత్య ప్రో.ఛాన్సలర్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆదిత్య యూనివర్సిటీ లో చిత్ర ప్రమోషన్ కు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేసారు. హీరో ను ఆనందంలో విద్యార్థులు ఉత్సాహంగా సెల్ఫీ లకు, ఫోటోలకు ఎగబడటం తో క్యాంపస్ లో సందడి వాతావరణం నెలకొంది.. ఈ కార్యక్రమంలో డీన్ లు డా. డి. కిషోర్,ప్రో. వి.సత్యనారాయణ, హాస్టల్ ఇంచార్జ్ జి. హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు ముసుగులో నాటు సారా అమ్మకాలు పట్టించుకోని ఎక్సేంజ్ అధికారులు

**ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం**

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో మరియు పిఠాపురం పట్నంలో మద్యం మాదకద్రవ్యాల ప్రచార కమిటీ, ప్రజా సంఘాలు, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పిఠాపురం పాడ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో పాడ అధికారులకు వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మద్యం మాదకద్రవ్యాల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్ ఎన్. సూర్యనారాయణ, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో మండల గ్రామాల్లో బెల్ట్ షాపులు ముసుగులో విచ్చలవిడిగా నాటు సారా, , వందకి నాలుగు ప్యాకెట్లు ఇస్తున్నారని స్థానికులు అంటున్నారు, జోరుగా అమ్మకాలు కొనసాగిస్తున్నారని ఎక్స్చేంజ్ అధికారులు చూసి ఉన్నట్టు ఎవరు ఇస్తున్నారని అన్నారు. బ్రాందీ షాపులు ముసుగులో బెల్ట్ షాపులు తీసుకుని నాటు సారా అమ్మకాలను కొనసాగిస్తున్నారని.వీటిని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా బ్రాందీ షాపులు పనివేళలు జీవోలు ఇచ్చిన టైమింగ్స్ అమలు జరపాలని ప్రభుత్వం చెబుతున్న అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవరిస్తున్నారని విమర్శించారు అనేకసార్లు పాడాలో ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులకు విన్నవించిన ఫలితం లేదని ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కరణం విశ్వనాథం, మద్యం మాదకద్రవ్యాలు వ్యతిరేక ప్రచార కమిటీ కన్వీనర్ వనపర్తి సూర్యనారాయణ, సాక రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ నాయకులు మరియు దళిత బహుజన పార్టీ నాయకులు రవికుమార్, రాజాల నాగేశ్వరరావు, జన విజ్ఞాన వేదిక నాయకులు ఏలేటి నాని బాబు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ మద్యంపై వైఎస్సార్సీపీ పోరుబాట



**అయినవిల్లి , ప్రజా భూమి**

నకిలీ మద్యం తయారీని ఒక పరిశ్రమలా మార్చి, దానిని రాష్ట్రవ్యాప్తంగా సరఫరా చేస్తూ, ప్రజల ప్రాణాలు హరిస్తున్న టీడీపీ నాయకుల వైఖరి, కూటమి ప్రభుత్వ మద్యం విధానాలకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ రణభేరి మోగించింది. పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆదేశాల మేరకు వైసీపీ నాయకులు ఉద్యమ కార్యాచరణ చేపట్టారు. అందులో భాగంగా.. సోమవారం పి.గన్నవరం నియోజకవర్గ కేంద్రంలో నియోజకవర్గ సమన్వయకర్త గన్నవరపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన ర్యాలీలు నిర్వహించారు. నారా వారి సారా మాకు వద్దు బాబోయ్ అంటూ పి.గన్నవరం లో వైసీపీ నేతలు,మహిళలు ర్యాలీ చేపట్టారు.పి.గన్నవరం వైసీపీ పార్టీ కార్యాలయం నుండి మూడు రోడ్ల జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు.ఆందోళన అనంతరం తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సమన్వయకర్త శ్రీనివాసరావు మాట్లాడుతూ నకిలీ మద్యం గుట్టు పూర్తిగా తేల్చేందుకు వెంటనే రాష్ట్రవ్యాప్తంగా వైన్‌షాప్‌లు, పర్మిట్‌రూమ్‌లు, బార్లు, బెల్టుషాపుల్లో ఎక్సైజ్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేసి, దీని వెనక ఎంత పెద్దవారున్నా అరెస్టుచేయాలని , నకిలీ మద్యంపై తక్షణమే సీబీఐ దర్యాప్తు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. నకిలీ, కల్తీ మద్యంవల్ల చనిపోయిన వారిని గుర్తించి, వారి కుటుంబాలను ఆదుకునేలా కూడా చర్యలు చేపట్టాలని కోరారు.ఇక వైన్‌షాప్‌ల కేటాయింపులో జరిగిన అక్రమాలు గుర్తించి, అనర్హులను తొలగించాలని.. మద్యం షాపులను మళ్లీ ప్రభుత్వమే నిర్వహించేలా చొరవ చూపాలని, మద్యం విక్రయ వేళలు కూడా తగ్గించాలని డిమాండ్ చేశారు. బడులు, గుడులు, బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటుచేసిన వైన్‌షాప్‌లు, బార్ల లైసెన్సులు రద్దుచేసేలా ప్రభుత్వానికి ఎక్సైజ్ శాఖ సిఫార్సు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరీ దేవి,యన్నాబత్తుల ఆనంద్,మిండగుదిటి రాంబాబు,మిండగుదిటి సిరి,మేడిశెట్టి శ్రీనివాస్,గుత్తుల నాగబాబు, మందపాటి కిరణ్ కుమార్,చేట్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## బాణసంచా అమ్మకాల్లో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు.

**అనుమతి పొందిన ప్రదేశాల్లోనే దుకాణాలు తప్పునిసరి**

**ఆర్డీవో దేవరకొండ అఖిల**




**ప్రజాభూమి,రామచంద్రపురం**


రానున్న దీపావళి దృష్ట్యా మందుగుండు సామగ్రి అమ్ముకునేందుకు అధికారులు అనుమతి ఇచ్చిన చోటే తప్పనిసరిగా దుకాణాలు వేయాలని నిబంధనలు అతిక్రమించినచో చర్యలు తప్పవని రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ సూచించారు.ఈమేరకు రామచంద్రపురం రెవెన్యూ డివిజినల్ అధికారి, కార్యాలయము నందు ఆర్డీవో దేవరకొండ అఖిల, డిఎస్పీ బి.రఘువీర్,అధ్యక్షతన దీపావళి పండుగ దృష్ట్యా మందుగుండు సామగ్రి విక్రయములపై తీసికోవలిసిన తగు జాగ్రత్తలు , భద్రతా చర్యలు నిమిత్తం డివిజన్ పరిధిలో గల తహసిల్దార్ లు, మండల పరిషత్ అభివృధి అధికారులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ , స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, అగ్నిమాపక అధికారులు, వాణిజ్య పన్ను శాఖ అధికారులు సహాయ లేబర్ అధికారులు తదితర అధికారులతొ సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో ఆర్డవో అఖిల మాట్లాడుతూ రాబోవు దీపావళి పండుగ దృష్ట్యా మందుగుండు సామగ్రి విక్రయముల కొరకు దరఖాస్తుదారులకు ఇచ్చు నిబంధనలకు అనుగుణంగా పరిమితులతొ కూడిన తాత్కాలిక లైసెన్సు ఇవ్వబడునని, అనుమతించబడిన ప్రదేశాలలో మాత్రమే దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని, ఒక దుకాణానికి మరొక దుకాణానికి మధ్య కనీసం మూడు మీటర్ల దూరం ఉండాలని, దుకాణానికి ఎదురుగా మరొక దుకాణం ఉండరాదని నిబంధనలు అతిక్రమినిచినచొ చర్యలు తెసుకోబడునని తెలియజేసారు. డిఎస్పీ బి.రఘువీర్, మాట్లాడుతూ మందుగుండు సామగ్రి విక్రయ దుకాణాలలో చిన్న పిల్లలు, వృద్దులు, వికలాంగులు పని చేయరాదని, విక్రయాల అనంతరం మిగిలిపోయిన స్టాక్ ని గృహాములలో నిల్వ చెయ్యరాదని, ఉఊరు చివర అనుమతులతో కూడిన గోదాము నందు భద్రపరుచుకోవలని సూచించారు . విక్రయదారులను పోలీస్ శాఖా వారి కి బైన్డోవర్ చెయ్యబడునని తెలిపారు .అగ్నిమాపక అధికారులు మాటాడుతూ మందుగుండు సామగ్రి విక్రయ దుకాణం నందు 200 లీటర్ల నీటి నిల్వతో కూడిన డ్రమ్ము, ఇసుక బకిట్లు మరియ ఫైర్ ఎక్టింగ్యూషర్ మొదలగు బద్రత పరమైన ఏర్పాట్లు ఉండాలని సూచించారు . అదే విధంగా సంబదిత అధికారులు ఆయా శాఖ పరమైన బద్రత సూచనలు తెలియజేశారు.

## కౌలు రైతులకు రుణాల మంజూరులో పారదర్శకత

**ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలి**

**– కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాలు**

**ప్రజా భూమి ప్రతినిధి**
**రాజమహేంద్రవరం**



జిల్లాలో కౌలు రైతులు కూడా భూమి యజమానులతో సమానంగా పంట రుణాలు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు.సోమవారం రాత్రి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో 7వ జిల్లా కోఆపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ (డీసీడి సి ) సమావేశం ఆమె అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రైతులకు రుణాల మంజూరులో ఎదురవుతున్న అడ్డంకులు, భూముల మార్టిగేజ్ ప్రక్రియ, కౌలు రైతుల గుర్తింపు వంటి అంశాలను సమీక్షించారు. కౌలు రైతులకు సకాలంలో పంట రుణాలు అందేలా సహకార సంస్థలు, బ్యాంకులు సమన్వయంగా పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.



కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, యజమాని రైతులు ఉన్న చోట కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వడం తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. రుణాల మంజూరులో పారదర్శకతతో పాటు ఎన్ పి ఏ లు లేకుండా ఒక సమగ్ర ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని ఆదేశించారు. భూములపై మార్టిగేజ్ ప్రక్రియ సులభతరం చేయాలని, సహకార సంఘాలు రైతులకు మార్గదర్శకత్వం ఇవ్వాలని ఆమె సూచించారు.

అలాగే, సీ సీ ఆర్ కే కార్డుదారులైన రైతులకు రూ.2 లక్షల నుండి రూ.5 లక్షల వరకు పంట రుణాలు మంజూరు చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. సహకార బ్యాంకులు సభ్యత రుసుము చెల్లించిన కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయాలని ఆమె సూచించారు. రైతులు, భూ యజమానులు పరస్పర అవగాహనతో వ్యవహరించి సహృదయంగా రుణాల మంజూరును సులభతరం చేయాలన్నారు.

జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ, సహకార బ్యాంకులు మరియు డీసీసీబీ శాఖలు కౌలు రైతుల రుణాల మంజూరులో స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. రైతుల ఆర్థిక స్థితి బలోపేతం అవ్వడానికి, వడ్డీ భారం తగ్గేందుకు సహకార రంగం కీలక పాత్ర పోషించాలన్నారు. అన్ని రుణాలు నిజమైన అర్హులకు మాత్రమే చేరేలా పర్యవేక్షణ క్రమం తప్పకుండా జరగాలని తెలిపారు.

సహకార, వ్యవసాయ, పశుసంవర్ధక, పంచాయతీరాజ్ శాఖల అధికారులు గౌతమి కోఆపరేటివ్ సూపర్ బజార్‌లో ఉన్న భూ సమస్యలపై వివరించారు. ఆ స్థలానికి సంబంధించిన లీజు ఒప్పందం, బకాయిలు, కోర్టు వ్యవహారాలు, మరియు ఆస్తుల రక్షణ చర్యలపై వివరించారు. ఆర్థిక నష్టం నివారించేందుకు, లీజు అమలులో లోపాలను పరిశీలించేందుకు సెక్షన్ 52 కింద తనిఖీ జరుగుతోందని అధికారులు తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, జిల్లా సహకార అధికారి ఎం. వెంకట రమణ, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవ రావు, జిల్లా పశు సంవర్ధక అధికారి టి. శ్రీనివాస రావు, పంచాయతీ రాజ్ ఎస్.ఈ బాలకృష్ణ, తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాల డీసీసీబీ బ్యాంకు అధికారులు సి ఈ వో లు మాధవి (ఏలూరు) ప్రవీణ్ కుమార్ (కాకినాడ) గౌతమి సూపర్ బజార్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## నకిలీ మద్యం కేసులో చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్

**– వైయస్ఆర్‌సీపీకి బురద అంటించేందుకు కుట్రలు**
**– పథకం ప్రకారం ఏ1 జనార్థన్ రావుతో వీడియో రిలీజ్ చేయించారు**
**– జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న జనార్థన్ రావు వీడియో ఎలా రిలీజ్ చేశాడు?**
**– నకిలీ మద్యం కేసులో అరెస్ట్ అయిన వారంతా చంద్రబాబు, లోకేష్‌కు అత్యంత సన్నిహితులు**
**– వ్యవస్థలను మేనేజ్ చేయడంలో చంద్రబాబు దిట్ట**
**– సిట్ ఏర్పాటుతోనే ఈ వ్యవహారాన్ని నీరుగారుస్తున్నారనేది తేలిపోయింది**
**– నకిలీ మద్యం తయారీలో టీడీపీ పెద్దల పేర్లు బయటకు రాకుండా డైవర్షన్**
**: వైయస్ఆర్‌సీపీ నేతలు మనోహర్‌రెడ్డి, టీజేఆర్ సుధాకర్‌బాబు ఆగ్రహం**

**ప్రజాభూమి ప్రతినిధి తాడేపల్లి**

నకిలీ మద్యం కేసులో చంద్రబాబు, లోకేష్‌లకు అత్యంత సన్నిహితులుగా ఉన్న టీడీపీ నేతలు పట్టుబడుతుండటంతో భయపడ్డ కూటమి ప్రభుత్వం మరోసారి తనకు అలవాటైన డైవర్షన్ పాలిటిక్స్‌ను బయటకు తీసిందని వైయస్ఆర్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వ పెద్దల సహకారంతో టీడీపీ నేతలు నకిలీ మద్యం రాకెట్‌ను నడిపిస్తున్న వైనంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతుండటంతో ఈ బురదను వైయస్ఆర్సీపీకి అంటించేందుకు మాస్టర్ ప్లాన్ వేశారని ధ్వజమెత్తారు. ఈ కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న జనార్థన్‌రావుతో ఒక వీడియోను తీయించి, దానిలో మాజీ మంత్రి జోగి రమేష్ పేరు చెప్పిండంతో ఈ కుట్ర బయటపడిందని అన్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న జనార్థన్‌రావు ఎలా వీడియో తీయగలడని, దానిని ఎల్లో మీడియాకు ఎలా చేర్చగలిగాడని వారు ప్రశ్నించారు. ఇంకా వారేమన్నారంటే..

కుటీర పరిశ్రమలా నకిలీ మద్యం తయారు చేస్తూ, ఆధారాలతో సహా బయటపడినప్పటి నుంచి, దాన్ని ఎలాగైనా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అంటించేందుకు టీడీపీ పెద్దలు, ఎల్లో మీడియా చేస్తున్న కుట్రలు పరాకాష్టకు చేరాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న జనార్థన్‌రావు వీడియో ఒకటి ఈ సాయంత్రం లీక్ చేశారు. నిజానికి ఆయన ఇప్పుడు జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నాడు. అలాంటప్పుడు ఆయన వీడియో ఎలా బయటకు వచ్చింది? అంటే ఇదంతా ఒక కుట్రలో భాగంగా జరుగుతోంది. ఈ కేసుపై నిన్న రాత్రి మీడియాతో మాట్లాడిన సీఎం చంద్రబాబు, దీనిపై 'సిట్' ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించగానే, కేసును ఎలా నీరుగార్చబోతున్నారు? వైయస్సార్‌సీపీకి ఎలా అంటగట్టబోతున్నారు? అనేది తేటతెల్లమైంది. పైగా ఈ కేసులో లోతులోకి వెళ్లేసరికి విస్తుపోయే నిజాలు తెలుస్తున్నాయన్న చంద్రబాబు మాట.. ఆయన కుట్రను బయట పెట్టింది. సరిగ్గా 24 గంటలు కూడా గడవక ముందే, కేసులో ప్రధాన నిందితుడైన జనార్థన్ రావు నోటి నుంచి వైయస్సార్‌సీపీ నేత జోగి రమేష్ పేరు పలికించి, ఆయన్ను ఈ కేసులో ఇరికించే పని మొదలు పెట్టారు. నిజానికి నకిలీ మద్యం తయారు చేస్తున్న, ఈ కేసులో ఉన్న ప్రధాన నిందితులు జనార్థన్ రావు, జయచంద్రా రెడ్డి, సురేంద్ర నాయుడు తదితరులు.. స్వయంగా చంద్రబాబు, నారా లోకేష్‌తో దిగిన ఫోటోలు ఉన్నాయి. అంటే వారంతా పార్టీ, ప్రభుత్వ పెద్దలకు దగ్గరగా ఉన్నారు. కాబట్టే అంత పెద్ద రాకెట్ నడిపించారు. ఇంకా చెప్పాలంటే.. ముందు నుంచి మా పార్టీ చెబుతున్నట్లు ప్రభుత్వ, పార్టీ పెద్దల కనుసన్నల్లోనే నకిలీ మద్యం దందా కొనసాగుతోంది, ఇది వాస్తవం. ఇదంతా టీడీపీ ప్రభుత్వం వచ్చాక, మొదలైన దందా. ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యాన్ని పట్టించడమే జోగి రమేష్ చేసిన నేరమా? ఆఫ్రికా నుంచి దర్జాగా పిక్నిక్ నుంచి తిరిగి వచ్చినట్లు జనార్థన్‌రావు రావడం.. అంతకు రెండు, మూడు రోజుల ముందు ఒక వీడియో రిలీజ్ చేసి, నకిలీ మద్యం తయారీలో ఎవరి ప్రమేయం లేదని చెప్పడం.. ఇదంతా ఒక వ్యూహం ప్రకారం జరిగింది. ఆఫ్రికా నుంచి దర్జాగా వచ్చిన జనార్థన్‌రావును గన్నవరం విమానాశ్రయం నుంచే ఎక్సైజ్ అధికారులు ఎక్కడికో తరలించారు. ఏం చెప్పాలో, ఎవరిపై నింద వేయాలో.. అన్నీ ఒక పథకం ప్రకారం ఆయన్ను ప్రిపేర్ చేశారు.

**– వైయస్ఆర్‌సీపీ ఆందోళనలతో కంగారుపడ్డ చంద్రబాబు**

రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు వైయస్సార్‌సీపీ ఎక్సైజ్ కార్యాలయాల ఎదుట నిరసన, ధర్నా కార్యక్రమం పెట్టుకోవడం, కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేయడంతో భయపడిన, చంద్రబాబు నిన్న రాత్రి హడావిడిగా ప్రెస్‌మీట్ పెట్టి, చాలా విషయాలు మాట్లాడి, ఈ కేసులో వైయస్సార్‌సీపీ నాయకుల ప్రమేయం ఉందని చెప్పకనే చెప్పినట్లు ఆరోపించి, సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. రెడ్ హ్యాండెడ్‌గా అన్ని ఆధారాలతో దొరికినా, నకిలీ మద్యం తయారీ ఈ స్థాయిలో జరుగుతున్నా.. అందులో ప్రభుత్వ, పార్టీ పెద్దల ప్రమేయం స్పష్టంగా కనిపిస్తున్నా.. ఇంత నిస్సిగ్గుగా, నిర్లజ్జగా నిందను వైయస్సార్‌సీపీపై వేయడం అత్యంత దారుణం హేయం. అసలు మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా? భారత రాజ్యాంగ పరిధిలో ఈ రాష్ట్రం లేదా? ఇంత కంటే నిర్లజ్జగా అధికార దుర్వినియోగం ఎక్కడైనా ఉంటుందా? ఇవి దర్యాప్తు సంస్థలా? లేక చందమామ కథలు చెబుతున్నారా? బేతాళ కథలు అల్లడంలో సిద్ధహస్తులయ్యారు. ఏ రాష్ట్రంలోనూ ఇంత దగుల్బాజీ వ్యవస్థ లేదు. చంద్రబాబు మాదిరిగా వ్యవస్థలను ఎవరూ నాశనం చేయడం లేదు. చట్టం, న్యాయం, కోర్టులు అంటే ఏ మాత్రం గౌరవం లేదు. రాష్ట్రంలో సంచలనం కలిగిస్తున్న నకిలీ మద్యం తయారీలో కీలకపాత్ర పోషిస్తున్న టీడీపీ నేతలు జయచంద్రారెడ్డి, జనార్థన్, సురేంద్రనాయుడు తదితరులపై కేసు నమోదు చేశారు. ఒక పథకం ప్రకారం ముందుగా మాట్లాడుకున్న తరువాత జనార్థన్ నాయుడిని దక్షిణాఫ్రికా నుంచి ఏపీకి రప్పించారు. ఎంత దర్జాగా ఆయన విదేశాల నుంచి ఏపీకి వచ్చారో కూడా ప్రజలు చూశారు. ఆ తరువాత ఒక కుట్రపూరితంగా ఈ రోజు విడుదల చేసిన ఒక వీడియోతో అధికార తెలుగుదేశం పార్టీ అడ్డంగా బుక్కయ్యింది. జనార్థన్‌ను ఈ నెల 11వ తేదీన అరెస్ట్ చేశారు. 12వ తేదీన కోర్ట్ కు రిమాండ్‌కు పెట్టారు. ఈ రోజు విడుదల చేసిన వీడియోలో 'నకిలీ మద్యం వ్యవహారంలో మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ నేత జోగి రమేష్‌కు సంబంధం ఉందని, టీడీపీకి ఎలాంటి సంబంధం లేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత చంద్రబాబుకు చెడ్డపేరు రావాలని, తంబళ్ళపల్లి నియోజకవర్గం ములకలచెరువులో నకిలీ మద్యం ఫ్యాక్టరీని పెట్టి, ఊరూరా ఆ మద్యాన్ని సరఫరా చేయాలి' అని జోగి రమేష్ చెప్పినట్లుగా ఆ వీడియోలో చూపించారు. ములకలచెరువులో ఈ వ్యవహారం బయటపడిన తరువాత దాని డిపో ఇబ్రహీంపట్నంలో బయటపడింది. దీనిని కూడా తమకు అనుకూలంగా చేసుకుని మాజీ మంత్రి జోగి రమేష్ సలహా మేరకే ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం డిపోను ఏర్పాటు చేశారని, ములకలచెరువు మద్యం తయారీ బయటపడిన వెంటనే, జోగి రమేష్ ఇబ్రహీంపట్నం లోని డిపో గురించిన సమాచారంను ఒక పథకం ప్రకారం లీక్ చేయించారంటూ జనార్థన్‌తో చెప్పించిన వీడియోను బయటకు విడుదల చేశారు. ఈ వీడియో గురించి పూర్తి వాస్తవాలు బయటపెట్టాలి. సిట్ దర్యాప్తు జరుపుతున్న సమయంలోనే ఎల్లో మీడియా ఈ వీడియోను ఎలా విడుదల చేసిందో చెప్పాలని పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్‌బాబు డిమాండ్ చేశారు.

## విజయవాడలో రోడ్ సేఫ్టీపై హోం మంత్రి అనిత సమీక్ష

**ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ,**

హోం మంత్రి వంగలపూడి అనిత విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో రోడ్ సేఫ్టీపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రోడ్ సేఫ్టీ ఏడీజీ కృపానంద త్రిపాఠి (ఐపిఎస్), డీఐజీ విజయరావు (ఐపిఎస్), మల్లికా గార్గ్ (ఐపిఎస్ %–% టెక్నికల్ సర్వీసెస్)తో పాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా అమలులో ఉన్న ట్రాఫిక్ చలానా సిస్టమ్, సీసీ కెమెరాల ఏర్పాటు, నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. ట్రాఫిక్ నియంత్రణ మరియు నిర్వహణ కోసం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%) వినియోగంపై హోం మంత్రి అధికారులకు పలు సూచినలు చేశారు.రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించి, ప్రజల ప్రాణాలకు ముప్పు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.



## అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికల హక్కులపై అవగాహన కార్యక్రమం

**ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం**




అంతర్జాతీయ బాలికల దినోత్సవం (ఇంటర్నేషనల్ డే అఫ్ ది గర్ల్ చైల్డ్) లేదా "సేవ్ గర్ల్ చైల్డ్ డే " సందర్భంగా బొమ్మూరులో జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి కార్యలయం నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ కే. వెంకటేశ్వరరావుర్యాలీ ప్రారంభయించారు. అదేవిధంగా ఆయన ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల బాలికల ఉన్నత పాఠశాల మరియు ఆంధ్రప్రదేశ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల/కాలేజ్ లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో బాలికల హక్కులు, ఆడపిల్ల పుట్టుకకు సంబంధించిన సామాజిక దృక్పథం, టీనేజ్ ప్రెగ్నెన్సీ (టీనేజ్ ప్రెగ్నన్సీ ), పిసిపి ఎన్డిటి పిసిపి ఎన్డిటి చట్టం ( ప్రీ కంస్ట్రక్షన్ అండ్ నేతాల్ డైగ్నోస్టిక్ టెక్నిక్యూస్ యాక్ట్ ), గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలపై నిషేధం వంటి ముఖ్య అంశాలపై విద్యార్థినులకు విపులంగా అవగాహన కల్పించారు.ఆడపిల్ల పుట్టుకను అడ్డుకోవడం చట్ట విరుద్ధమని స్పష్టంగా వివరించారు. పి సి పి ఎన్ డి టి చట్టం ప్రకారం గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నేరంగా పరిగణించబడతాయని వివరించారు.టీనేజ్ ప్రెగ్నెన్సీ వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, సామాజిక ప్రభావాలు, బాలికల భవిష్యత్తుపై వాటి ప్రతికూల ఫలితాలను విద్యార్థినులకు తెలియజేశారు.బాలికల విద్య, భద్రత మరియు సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది అని హైలైట్ చేశారు.ప్రతి బాలికకు సమాన హక్కులు, సమాన అవకాశాలు ఇవ్వడం సమాజ బాధ్యత అని తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రసంగించిన అధికారులు బాలికలు ధైర్యంగా చదువుకోవడం, ఉన్నత లక్ష్యాలు సాధించడం ద్వారా సమాజంలో మార్పు తేవాలని పిలుపునిచ్చారు. ఒక ఆడపిల్ల చదువుకుంటే, ఒక కుటుంబం ఎదుగుతుంది అనే సందేశాన్ని విద్యార్థినులు హృదయపూర్వకంగా స్వీకరించారు.ఈ కార్యక్రమంలో డి ఐ ఓ డాక్టర్ పి కోమల,డిపి ఎం ఓ డాక్టర్.కే . శ్రీవల్లి, డిప్యూటీ డెమో ( డిప్యూటీ డి ఈ ఎం ఓ) ఎన్.ఆర్.పి.ఎస్. సత్య కుమార్, హెల్త్ సూపర్వైజర్స్ శ్రీనివాస్, ప్రసాద్ పాల్గొని విద్యార్థినులను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు హర్షం వ్యక్తం చేశారు.

## నకిలీ మద్యంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రణభేరి

**రాష్ట్ర వ్యాప్తంగా ఎక్సైజ్ కార్యాలయాల వద్ద నిరసన, ధర్నా**
**అనంతరం అధికారులకు డిమాండ్ పత్రాల అందజేత**
**పెద్ద ఎత్తున తరలి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు**
**పలు చోట్ల అడ్డుకున్న పోలీసులు. కాస్త ఉద్రిక్త పరిస్థితి**
**అయినా వెనక్కి తగ్గని వైయస్సార్‌పీపీ శ్రేణులు**
**నకిలీ మద్యం దందాపై సీబీఐ దర్యాప్తు జరగాల్సిందే**
**బాధ్యులపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి**
**: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్**
**నకిలీ మద్యంపై 'సిట్' దర్యాప్తు హాస్యాస్పదం**
**కేసును నీరు గార్చేందుకే సిట్ ఏర్పాటు**
**తప్పుచేసిన వాళ్లే సిట్ వేస్తే ఎలా?**
**వాస్తవాల సమాధి కోసమే చంద్రబాబు 'సిట్' లు**
**చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే సీబీఐ దర్యాప్తు కోరాలి**
**వాస్తవాలను వెలికి తీస్తున్నందుకే 'సాక్షి' పై కేసులు**
**చంద్రబాబు ఒక నియంతలా వ్యవహరిస్తున్నాడు**
**పత్రికాస్వేచ్ఛను ఎవ్వరూ అడ్డుకోలేరు**
**చంద్రబాబు బెదిరింపులు, కేసులు ఎవ్వరినీ భయపెట్టలేవు**
**నిరసన, ధర్నాలో తేల్చి చెప్పిన వైయస్సార్‌సీపీ శ్రేణులు**

**ప్రజాభూమి ప్రతినిది,తాడేపల్లి:**

నకిలీ మద్యం తయారీని ఒక కుటీర పరిశ్రమలా మార్చి, రాష్ట్రమంతా సరఫరా చేస్తూ, ప్రజల ప్రాణాలు హరిస్తున్న అధికార తెలుగుదేశం పార్టీ నాయకుల వైఖరి, కూటమి ప్రభుత్వ మద్యం విధానాలకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రణభేరి మోగించింది. మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కార్యాచరణ చేపట్టిన వైయస్సార్‌సీపీ సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లోని ఎక్సైజ్ కార్యాలయాల ఎదుట నిరసన, ధర్నా నిర్వహించింది. అనంతరం స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులకు వైయస్సార్‌సీపీ నాయకులు డిమాండ్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని చోట్లా పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నందిగామలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావును అడ్డుకున్న పోలీసులు, ఆయనను అదుపులోకి తీసుకుని బలవంతంగా తరలించారు. ఇంకా పలుచోట్ల వైయస్సార్‌సీపీ నాయకులను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినా ఎక్కడా పార్టీ నాయకులు, కార్యకర్తలు వెనక్కు తగ్గలేదు.

కాగా, నకిలీ మద్యం గుట్టు తేల్చేందుకు వెంటనే రాష్ట్రంలో వైన్‌షాప్‌లు, పర్మిట్‌రూమ్‌లు, బార్లు, బెల్టుషాప్‌ల్లో ఎక్సైజ్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేసి, దీని వెనక ఎంత పెద్ద వారున్నా అరెస్టు చేయాలని.. నకిలీ మద్యంపై తక్షణమే సీబీఐ దర్యాప్తు జరిగేలా చూడాలని.. నకిలీ మద్యం వల్ల చనిపోయిన వారిని గుర్తించి, వారి కుటుంబాలను ఆదుకునేలా చర్యలు చేపట్టాలని.. వైన్‌షాప్‌ల కేటాయింపులో జరిగిన అక్రమాలు గుర్తించి, అనర్హులను తొలగించాలని.. మద్యం షాప్‌లను మళ్లీ ప్రభుత్వమే నిర్వహించేలా చొరవ చూపాలని, మద్యం విక్రయ వేళలు కూడా తగ్గించాలని.. బడులు, గుడులు, పబ్లిక్ ప్లేస్‌ల్లో ఏర్పాటు చేసిన వైన్‌షాప్‌లు, బార్ల లైసెన్సులు రద్దు చేయమని ఎక్సైజ్ శాఖ ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని వైయస్సార్‌సీపీ డిమాండ్ చేసింది.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677